ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
## LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

★★★★★

మంగళవారము, 5సెప్టెంబర్, 2000

వాల్యూం -VI నంబరు -6

శకసంవత్సరము - 1922, భాద్రం -14

TUESDAY, THE 5th SEPTEMBER, 2000

VOL -VI, NO.6

14 - BHADRA, 1922 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT

PUBLIC GARDENS

HYDERABAD

**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీమతి కె. ప్రతిభా భారతి

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | ః | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ టి.వి. సత్యానారాయణ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( మూడవ సమావేశము ః పద్దెనిమిదవ రోజు )

**మంగళవారము, 5 సెప్టెంబర్, 2000**

**సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

**విషయ సూచిక**


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. ప్రభుత్వ బిల్లులు
    1. 2000, హైదరాబాదు నగరపాలక సంస్థల (సవరణ) బిల్లు
    2. 2000, భారత విద్యుచ్ఛక్తి (ఆంధ్ర ప్రదేశ్ సవరణ) బిల్లు

( ప్రవేశపెట్టబడినవి )

7. 304వ నియమం క్రింద ప్రస్తావించబడిన అంశములు

1. రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ పథకాల అమలు గురించి
2. రాష్ట్రంలో విద్యుత్‌రంగ సంస్కరణలపై ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు చేసిన ప్రకటనను గురించి

---------

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర): అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రైవేట్‌పరం చేస్తున్నారు( 'వార్త' దినపత్రికను చూపించారు)

శ్రీ టి.జీవన్‌రెడ్డి(జగిత్యాల): కొత్త ఫ్యాక్టరీలను ప్రక్కన పెట్టండి, ఉన్న ఫ్యాక్టరీలను మూసేస్తున్నారు.

శ్రీ కె.ఆర్ .సురేష్‌రెడ్డి(బాలకొండ): నిన్ననే ఇండస్ట్రియల్ పాలసీ గురించి మంత్రిగారు చెప్పారు .

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్): నిన్న విద్యాధరరావుగారు మాట్లాడుతూ, ఇండస్ట్రీస్‌ను ఈ రాష్ట్రంలో అట్రాక్ట్ చేయడానికి సింగిల్ విండో సిస్టమ్ పెట్టమన్నారు. వాటి ద్వారా కొత్త ఇండస్ట్రీస్‌ను అట్రాక్ట్ చేస్తున్నామన్నారు. కాని ఉన్న పరిశ్రమలు ఈనాడు పోతున్నాయి.

శ్రీ పి.గోవర్ధన్‌రెడ్డి(మన్‌టోడ్): ఉన్న పరిశ్రమలను మూసివేసి ఈ ప్రభుత్వం ఏమి చేయాలనుకొంటున్నది? సభను అడ్జర్న్ చేసి, ముందుగా దీని గురించి చర్చించండి.

శ్రీ డి.     శ్రీనివాస్(నిజామాబాద్): ఇది సౌత్ ఏషియాలోనే ఫస్ట్ ఫ్యాక్టరీ మేడమ్.

మేడమ్ స్పీకర్: నన్ను చదవనీయండి.  One notice of adjournment motion was given by Dr.Y.S.Rajasekhar Reddy and others in regard to privatisation of Nizam Sugar Factory in the State. It has been disallowed.

శ్రీ డి.నాగేందర్ : ఎందుకు చేశారో చెప్పండి మేడమ్. నిన్ననే విద్యాధరరావుగారు చెప్పారు ఇండస్ట్రీస్‌ను అట్రాక్ట్ చేస్తున్నామని.

MADAM SPEAKER:  Please come in another form, I will allow it.

శ్రీ డి.శ్రీనివాస్: దీనికి గొప్ప చరిత్ర ఉంది.

శ్రీ టి.జీవన్‌రెడ్డి: శాసనసభ సమావేశాల్లో ఉండగా ఇటువంటి నిర్ణయం తీసుకోవడం దారుణం .

శ్రీ పి . గోవర్ధన్‌రెడ్డి: నిజాం షుగర్ ఫ్యాక్టరీని అమ్ముకోవాలని చంద్రబాబు నిర్ణయించడం చాల దురదృష్టకరం .

మేడమ్ స్పీకర్ : క్వశ్చన్ నంబరు 303 మినిస్టర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్...

శ్రీ కె.ఆర్ .సురేష్‌రెడ్డి: మేడమ్, నేను రూల్ 67 కోట్ చేస్తున్నాను...

MADAM SPEAKER: I have disallowed it. Please come in another form, I will allow it.

శ్రీ కె..ఆర్.సురేష్‌రెడ్డి: మేడమ్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ...

మేడమ్ స్పీకర్: ఈ రోజు చాల ఎజెండా ఉంది.  దయచేసి కోఆపరేట్ చేయండి.

శ్రీ డి.శ్రీనివాస్: మేము తప్పకుండా కోఆపరేట్ చేస్తాం మేడమ్....

శ్రీ కె.ఆర్ .సురేష్‌రెడ్డి: మేడమ్ ఐ యామ్ ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్...

మేడమ్ స్పీకర్: ప్లీజ్ కూర్చోండి.

SRI K.R.SURESH REDDY:  I want to quote para two of Rule 67 which says that  " Provided that the Speaker may, if necessary, hear the member concerned before refusing his consent under Rule 63 or holding the motion as not being in order '

" Provided further that where the Speaker has refused his consent under Rule 63 or is of opinion that the motion proposed to be disucssed is not in order he may, if he thinks it necessary, read the notice of motion and state the reasons for refusing consent or holding the motion as not being in order. " So please tell us the reasons for disallowing the adjournment motion.

MADAM SPEAKER: I have disallowed your notice of adjournment motion. Please come in another form.

శ్రీ కె.ఆర్ సురేష్‌రెడ్డి: నిన్ననే మినిస్టర్‌గారు మాట్లాడుతూ, ఈ రోజు ఇండస్ట్రీస్ పెంచడానికి అనేక రకాల చర్యలు తీసుకుంటున్నామని ఈ హౌజ్‌లో చెప్పారు. ఈ రోజు నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం చేస్తున్నారు నేను రూల్ 67 కోట్ చేస్తున్నాను మేడమ్...

MADAM SPEAKER: Every day you are quoting Rule 67, I know it. I am disallowing it. Please come in another form. Now, I will take up question hour.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి: మీరు డిస్‌అలౌ చేయడానికి రీజన్స్ ఎచెప్పండి. నిన్న హౌజ్‌లో చెప్పి, రాత్రికి రాత్రి ఫ్యాక్టరీని మూసేశారు. ఇదెక్కడి న్యాయం ? నిన్న హౌజ్‌లో అస్యూరెన్స్ ఇచ్చారు.

MADAM SPEAKER: Please come in another form, I will allow it.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి: మంత్రిగారు అస్యూరెన్స్ ఇచ్చి 24 గంటలు కూడా కాలేదు, ఇంత వేవరింగ్‌గా ప్రభుత్వం జరిగితే ఎట్లా?

మేడమ్ స్పీకర్: నేను డిస్‌అలౌ చేశాను, మీరు ఇంకొక ఫార్మ్‌లో వస్తే తప్పకుండా అలౌ చేస్తాను.

శ్రీ టి.జీవన్‌రెడ్డి: డిస్‌అలౌ కాదు, విషయం యొక్క ప్రాధాన్యతను గుర్తించండి.

మేడమ్ స్పీకర్: మీరు దయచేసి కూర్చోండి.

శ్రీ టి.జీవన్‌రెడ్డి: మీరు సబ్జెక్టు యొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని, అజెండా అంతా ప్రక్కన పెట్టి దీనిపై చర్చించడానికి అనుమతి ఇవ్వండి . దిస్ ఈజ్ నాట్ పాలిటిక్స్. తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్యాక్టరీని ప్రైవేట్‌పరం చేస్తున్నారు.

మేడమ్ స్పీకర్: మినిస్టర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్.

శ్రీ టి.జీవన్‌రెడ్డి: మేడమ్ మీరు విషయం యొక్క ప్రాధాన్యతను గుర్తించండి. ఒక ప్రక్కన తీవ్రవాదంతో తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందడం లేదంటారు, మరో ప్రక్క ఉన్న ఫ్యాక్టరీలను మూసేస్తున్నారు.

ఉ.8.40

# నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## కౌన్సిలింగ్ ద్వారా ఉపాధ్యాయుల బదిలీలు

ప్రశ్న నంబర్ 81 (303)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి, శ్రీ ఎన్..తిప్పేస్వామి(పలమనేర్): గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(ఏ) ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల బదిలీలను కౌన్సిలింగు ద్వారా చేస్తున్న మాట వాస్తవమేనా?

(బి) అయితే, అందుకు గల కారణాలేమిటి?

( సి) కౌన్సిలింగు కారణంగా, మారుమూల ప్రాంతాలలోని అనేక పాఠశాలలు, బోధనా సిబ్బంది లేనందువలన మూతపడిన మాట కూడ వాస్తవమేనా?

(డి) అయితే, ఈ ఇబ్బందిని అధిగమించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి(శ్రీ కడియం శ్రీహరి ):**

(ఏ) అవునండీ.

(బి) బదిలీల ప్రక్రియను క్రమబద్ధం చేయడానికై, మండల ప్రజా పరిషత్తు/జిల్లా పరిషత్తులు , ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలను నియమానుసారంగా చేయడానికి గానూ, ప్రభుత్వం 6-7-1998 తేదీ గల విద్యా శాఖ ఎం .ఎస్.నంబరు 205 జి.ఓ .లో ఒక నియమావళిని రూపొందించింది. ఈ నియమావళి, సీనియరు ఉపాధ్యాయులకు, మారుమూల ప్రాంతాలలో పనిచేసిన వారికి ప్రాదాన్యతను ఇస్తుంది.

(సి) ఉపాధ్యాయులు, ఇతర జిల్లాలకు/మండలానికి బదిలీ అయిన కారణంగా, మారుమూల ప్రాంతాలలోని కొన్ని పాఠశాలలను మూసివేయడం జరిగిందని, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల నుండి ఫిర్యాదులు అందాయి.

(డి) ఫిర్యాదులు అందిన తరువాత, అవసరమున్న పాఠశాలలకు అదే మండలం నుండి ఉపాధ్యాయులను డెప్యూటేషన్‌పై పంపాలని మెదక్, ఆదిలాబాద్‌లలోని జిల్లా విద్యాశాఖాధికారులను ఆదేశించడమయింది.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, కౌన్సిలింగ్ అనే విధానాన్ని వీరు ఏదో స్వర్గం నుండి ఒక సిస్టమ్‌ను తీసుకొనివచ్చినట్లుగా ప్రభుత్వం భావిస్తు న్నది . సరే కౌన్సిలింగ్‌కు మేము వ్యతిరేకం కాదు కాని, కౌన్సిలింగ్ అనేటువంటిది అన్ని పాఠశాలల్లోనూ టీచర్స్ పూర్తిగా ఉండి, సీనియార్టీని దృష్టిలో పెట్టుకొని చేస్తే బాగానే ఉంటుంది. మంత్రిగారు చెప్పినట్లు, రిమోట్ ఏరియాల్లో పనిచేసిన వారిని అర్బన్ ఏరియాకు దగ్గరగా నియమించడం బాగుంటుంది . ఎంత మీరు తిప్పినా అప్పుడు అన్ని స్కూల్స్‌ల్లో టీచర్స్ ఉండటానికి అవకాశం ఉంటుంది. అట్లా కాకుండా,వేలాది టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పుడు మీరు ఈ కౌన్సిలింగ్ పెట్టడం వల్ల అందరూ వాళ్లకు కావలసిన ప్రాంతాలకు వెళ్లిపోతే, కొన్ని స్కూల్స్ టీచర్స్ లేకుండా, మూత పడే ప్రమాదం ఉంది. దానిని మంత్రిగారే ఒప్పుకున్నారు రెండు జిల్లాల్లో స్కూల్స్ మూతపడ్డాయని. అది కూడ సభను తప్పుదోవ పట్టించేదే. అయినా, వారు చెప్పిన ప్రకారం, ఫర్ ఆర్గ్యుమెంట్ సేక్ ఒప్పుకొన్నా, ఇది ఎంతవరకు న్యాయం? స్కూల్స్ మూతపడటానికి మీ విధాన లోపం

కాదా? ఈ లోపభూయిష్టమైన నిర్ణయం వల్ల ఆదిలాబాద్, మెదక్ జిల్లాల్లో స్కూల్స్ అన్నీ మూతపడ్డాయని మీ మాటల్లో అన్నారు. ఈ జిల్లాల్లోనే కాదు, అనంతపురం, విజయనగరం, కరీంనగర్ ఇంకా చాల జిల్లాల్లో స్కూల్స్ మూతపడ్డాయి. ఒక్క చిన్న ఎగ్జాంపుల్ చెపుతాను. అనంతపురం జిల్లా మడకశిర నా అసెంబ్లీ నియోజకవర్గం . అక్కడ 300 స్కూల్స్ ఉన్నాయి. నేను కేవలం ప్రైమరీ స్కూల్స్ మాత్రమే కోట్ చేస్తున్నాను, హైస్కూల్స్ కాదు, అందులో 765 శాంక్షన్డ్ పోస్టులుంటే, 460 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే కేవలం 305 మంది టీచర్లు మాత్రమే పనిచేస్తున్నారు 300 స్కూల్స్‌లో. మా దగ్గర 'వలస ' అనే గ్రామం ఉంది .అక్కడ ఉన్న స్కూల్‌లో 302 మంది పిల్లలున్నారు. ఆ స్కూల్ అంతటిని ఒక్క టీచరే నడుపుతున్నాడు. ఒక్క నా నియోజకవర్గంలోనే 80 స్కూల్స్ మూతపడ్డాయి. ఈ విషయం మరి మంత్రిగారికి తెలుసో లేదో తెలియదు. ప్రభుత్వానికి, మంత్రిగారికి అధికారులు ఏ విధమైన సమాచారం ఇస్తున్నారో నాకు అర్థం కావడం లేదు . ఆ విధంగా అనంతపురం జిల్లాలో మెత్తం 200 స్కూల్స్ పైగా మూతపడ్డాయి. ఇటువంటి పరిస్థితుల్లో మరి ప్రభుత్వం విద్యను ఏ విధంగా ప్రోత్సహిస్తుందో ఆలోచన చేయమంటున్నాను. డెప్యూటేషన్ మీద టీచర్స్‌ను వేస్తున్నామన్నారు. మా దగ్గర ఒక మొరటు సామెత ఉంది. మూరెడు ఇల్లు, బారెడు కట్టె ఎట్లా కొడతావో చెప్పు అని అంటారు. అట్లా ఉంది ఇక్కడి పరిస్థితి. 300 స్కూల్స్‌కు 300 మంది టీచర్స్ ఉన్నారు . మరి డెప్యూటేషన్ మీద ఎక్కడి నుండి ఎక్కడకు వస్తారు? దీనివల్ల అందరూ కూడ అర్బన్ ఏరియాలకే డెప్యూటేషన్ అడుగుతారు. దాని వల్ల మారుమూల గ్రామాల్లో ఉన్న స్కూల్స్ మూతపడతాయి....

మేడమ్ స్పీకర్: ప్రశ్న వేయండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: మేము మా దగ్గర ప్రయివేట్ ఆర్గనైజేషన్స్ ద్వారా కొంత మందిని మొబిలైజ్ చేశాం 'విద్యా జ్యోతి' కార్యక్రమం క్రింద. పోలీసు డిపార్టుమెంట్ వాళ్లు కూడా ఇనీషియేటివ్ తీసుకొని 92 మంది టీచర్స్‌ను తీసుకోవడం జరిగింది. ఇంకా 50 స్కూల్స్ ముతపడ్డాయి. ఈ విధంగా కాకుండా, మంత్రిగారిని నేరుగా కోరుతున్నాను డెప్యూటేషన్ విధానం అనేది సరిపోదు. మీరు అడ్‌హక్ పద్ధతిలో టీచర్స్‌ను రిక్రూట్ చేసుకొంటున్నారు. దాని వల్ల కొంత మంది కోర్టులకు పోవడం వల్ల ఏమి చేయలేని పరిస్థితి వస్తున్నది. మేము డి.ఇ.ఓ కు, జిల్లా కలెక్టరుకు రిప్రజెంట్ చేశాం . అయినా కూడ ఏమి ఉపయోగం లేదు. రేషియో ప్రకారం కాకపోయినా కనీసం ఒక స్కూల్‌కు ఇద్దరు టీచర్స్‌ను అయినా ఖచ్చితంగా వేసేటట్లు చేస్తే బాగుంటుంది. అదే విధంగా మూతపడిన స్కూల్స్‌ను ఎన్ని రోజుల్లో మీరు తెరిపిస్తారు? టీచర్స్‌ను ఎన్ని రోజుల్లో రిక్రూట్ చేస్తారో ఖచ్చితమైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, 1998 కు ముందు ఉపాధ్యాయుల బదిలీల్లో అక్రమాలు జరిగాయని అనేక ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చిన సందర్భంగా, ఉపాధ్యాయ బదిలీలను క్రమబద్దం చేయాలని, ట్రాన్స్‌పరెంట్ ట్రాన్స్‌ఫర్స్ చేయాలని చెప్పి జి.ఓ.నెం .205 తీసుకొనిరావడం జరిగింది. అయితే మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసేదేమిటంటే, కౌన్సిలింగ్ విధానంలో రూపొందించిన గైడ్‌లైన్స్ , గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఉపాధ్యాయులకు ఉపయోగపడ్డాయే తప్ప, గవర్నమెంట్‌కు అనుకూలంగా లేవని మా ఎక్స్‌పీరియన్స్‌లో తెలిసింది. దానిని దృష్టిలో పెట్టుకుని ఇప్పుడు 205 జి.ఓను మాడిఫై చేస్తున్నాం . ఆ జిఓ ను ఆధారంగా చేసుకొని 1995 లో ట్రాన్స్‌ఫర్స్ విషయంలో కౌన్సిలింగ్ విధానం ప్రవేశపెట్టడం జరిగింది. అయితే ప్రస్తుతానికి ట్రాన్స్‌ఫర్స్ మీద బ్యాన్ ఉంది. ప్రస్తుతం ట్రాన్స్‌ఫర్స్ చేయడం లేదు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు ఉండే విధంగా గైడ్‌లైన్స్ రూపొందిస్తున్నాం .

అదే విధంగా అనంతపురం జిల్లా మడకశిర నియోజకవర్గంలో దాదాపు 460 వేకన్సీలున్నాయని చెప్పారు. డిఎస్‌సి –2000 ద్వారా ఒక్క అనంతపురం జిల్లాలోనే 1866 ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ ఇచ్చాం . ఎగ్జామ్స్ కంప్లీట్ అయ్యాయి. గౌరవసభ్యులను నేను కోరేదేమిటంటే, ఒకవేళ ఎవరైనా కోర్టుకు వెళ్లుతుంటే, వారికి నచ్చచెప్పి, ఆ ఆలోచన

సరైనది కాదని వారికి నచ్చచెప్పవలసిందిగా కోరుతున్నాను. దయచేసి మీరు ప్రభుత్వంతో సహకరించవలసిందిగా కోరుతున్నాను. దాదాపు 27 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయబోతున్నాం, నియామకాల ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేసి, అపాయింట్‌మెంట్ ఉత్తర్వులు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం . ఈ నియామక ఉత్తర్వులిచ్చేటప్పుడు మారుమూల ప్రాంతాల్లో ఉన్న వేకన్సీలకు ఫస్ట్ ప్రయార్టీ ఇచ్చి, భర్తీ చేసే విధంగా గైడ్‌లెన్స్ రూపొందించాం . గతంలో అర్బన్, సెమీ అర్బన్ ఏరియాలో ఉండే స్కూల్స్‌కే ఎక్కువగా ఇంటరెస్టు చూపించేవారు . ఈవేళ అలా కాకుండా, ఒక్కొక్క జిల్లాను ఎ,బి,సి,డి లుగా వర్గీకరించి, ముందుగా మారుమూల ప్రాంతాల స్కూల్స్‌లో టీచర్స్‌ను రిక్రూట్ చేసిన తరువాతే మిగతా ప్రాంతాల్లోని స్కూల్స్‌ల్లో టీచర్లను అపాయింట్ చేయడం జరుగుతుంది.

శ్రీ టి.జీవన్‌రెడ్డి: అధ్యక్షా, టీచర్ల నియామకం, బదిలీలు జరుగుతున్నప్పుడు అవకతవకలను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కౌన్సిలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది అని మనవి చేయడం జరిగింది. చాల సంతోషం . అయితే కౌన్సిలింగ్ విధానాన్ని అమలు చేయడంలో అనేక పొరపాట్లు చేస్తున్నారు. వాస్తవానికి పోస్టింగ్స్ చేసేటప్పుడు ప్రయార్టీ బేసిస్‌గా ముందుగా ఖాళీలు భర్తీ చేయాలని మీరు నోటిఫై చేసి, ఆ పోస్టులో ప్రయార్టీ ప్రకారం ఎక్కడయితే ఖాళీలున్నాయో వాటిని భర్తీ చేసే విధానమే కౌన్సిలింగ్‌అని నేను అర్థం చేసుకున్నంతవరకు. కాని వాస్తవానికి అమలులో ఎక్కడా జరగడం లేదు గతంలో కరీంనగర్ జిల్లాపరిషత్‌లో టీచర్స్ నియామకాల్లో, బదిలీల్లో అక్రమాలు జరిగిన విషయాన్ని రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడం జరిగింది .అయితే అవకతవకలను సరిదిద్దడం గాని, బాధ్యులైన వారి మీద యాక్షన్ తీసుకోవడం కాని ఇంతవరకు ప్రభుత్వం చేయలేదు. ఈనాడు టీచర్స్‌ను డెప్యూటేషన్ మీద పంపడం జరుగుతుందని మనవిచేస్తున్నారు. నాకు ఆశ్చర్యం కల్గుతున్నది ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ డెప్యూటేషన్ లను అనుమతించకూడదని నిర్దిష్టమైన ఆదేశాలను మీరు క్రింది స్థాయి అధికారులకు ఇస్తూ, ఇంకొక వైపు డెప్యూటే షన్ మీద టీచర్లను భర్తీ చేస్తామని చెప్పడం ఆశ్చర్యం కల్గిస్తు న్నది. దయచేసి డెప్యూటేషన్ విధానం కాకుండా, కౌన్సిలింగ్ విధానం ద్వారా ముందుగా మీరు నింపదలచుకున్న ఖాళీల కొరకు మీరు నోటిఫై చేయండి. అందులో భర్తీ చేసిన తరువాతే, ఇంకా వేరే దగ్గరకు పోయి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చినట్లయితే కౌన్సిలింగ్ యొక్క విధానం ద్వారా రిజల్ట్సు వస్తాయని, దయచేసి ఆ విధంగా చర్యలు తీసుకోమని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: కౌన్సిలింగ్ ద్వారా వివిధ జిల్లాలో ప్రాథమిక పాఠశాలలో మారుమూల ప్రాంతాల్లో ఎక్కడయితే సింగిల్ టీచర్స్ ఉన్న పాఠశాలలు మూతపడ్డాయో వాటి అన్నింటికి డెప్యూటీషన్ మీద ఉపాధ్యాయులను భర్తీ చేయాలని అన్ని జిల్లా అధికారులకు ఆదేశాలివ్వడం జరిగింది. దాదాపు అన్ని స్కూల్స్‌ల్లో ఆ డెప్యూటేషన్ కార్యక్రమం కొనసాగుతున్నది. అలా కాకుండా, ఇతరత్రా చేసే డెప్యూటేషన్స్ చేయవద్దని మాత్రం ఆదేశాలిచ్చాం .
ఉ.8.50

కౌన్సిలింగ్ ద్వారా వేకెన్సీస్ వచ్చి, ఎక్కడైతే స్కూళ్లు క్లోజ్ అయ్యాయో అక్కడ డెప్యుటేషను మీద భర్తీ చేయమని క్లియర్‌గా డి.ఇ.ఓ.లకు, సి.ఇ.ఓ.లకు ఆదేశా లిచ్చాము. అదే విధంగా జీవన్‌రెడ్డి గారు చేసిన సూచనలను దృష్టిలో ఉంచుకుని మారుమూల ప్రాంతాలలో ఉన్న వేకెన్సీలను మాత్రమే డిఎస్‌సి-2000 ద్వారా ముందుగా ఫిలప్ చేసి, గైడ్‌లైన్సు మార్చుతున్నాం . తప్పకుండా వారు చేసిన సూచనలను దృష్టిలో ఉంచుకుని ఫిలప్ చేస్తాము.

శ్రీ జి. నగేష్ (బోథ్):- అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలో మారుమూల ప్రాంతాలలో దాదాపు 131 పాఠశాలలు మూతబడ్డాయి. పాఠశాలలు మూతబడకుండా లోకల్‌గా మండలాల్లో ఉన్న ఉపాధ్యాయులను పోస్టుచేసేలా డి.ఇ.ఓ.లకు ఆదేశాలు ఇచ్చామని గౌరవ మంత్రి గారు చెప్పారు. అయితే ఆ విధంగా ఎన్ని పాఠశాలలకు ఉపాధ్యాయులను డెప్యుటేషను మీద పంపించి, ఎన్ని పాఠశాలలు మూతపడకుండా చూశారో తెలియజేయాలని కోరుతున్నాను. అంతే కాకుండా వచ్చే డి.ఎస్.సి.లో

మారుమూల ప్రాంతాలలో వేకెన్సీలున్న పాఠశాలలను ప్రయారిటీగా తీసుకుని ఆ పోస్టులను భర్తీ చేస్తామని మంత్రి గారు చెప్పారు. అయితే నేను కోరేది, ముఖ్యంగా డి.ఎస్.సి.లో ఎవరైతే ఫస్టు ర్యాంకు వచ్చి క్వాలిఫై అవుతారో ఆ అభ్యర్థి మారుమూల ప్రాంతానికి వెళ్లడానికి ఇష్టపడడు. ఎందుకంటే అతడు ఫస్టు ర్యాంకులో వచ్చాడు కాబట్టి. ఎక్కడైనా ప్లెయిన్ ఏరియాలో రోడ్లు, మంచి పాఠశాల ఉన్న చోటును కోరుకుంటాడు. మరి ఏ విధంగా వచ్చే డి.ఎస్.సి.లో మారుమూల ప్రాంతాలలోని పాఠశాలలకు ప్రయారిటీ ఇచ్చి భర్తీ చేస్తారో మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

అట్లాగే అన్ని ఖాళీలను భర్తీ చేస్తామంటున్నారు. మా జిల్లాలో డి.ఎస్.సి.లో అభ్యర్థులు క్వాలిఫై కాని పరిసితి గతంలో జరిగింది. దాదాపు వెయ్యికి పైగా ఖాళీలున్నాయి. మరి, డి.ఎస్.సి.లో క్వాలిఫై కాకపోతే ఖాళీలను ఎలా భర్తీ చేస్తారు?

శ్రీ ఎస్. విజయరామరాజు :- అధ్యక్షా, ఇప్పుడే విద్యాశాఖ మంత్రి గారు సెలవిచ్చారు, ఉపాధ్యాయుల బదిలీలు కౌన్సిలింగ్ ద్వారా జరిగి, వాటి వల్ల ఉపాధ్యాయులు ఎక్కువ లాభపడుతున్నారని. కాని ఇందుకు విరుద్ధంగా విజయనగరం జిల్లాపరిషత్‌లో జరిగిన విషయం వీరి దృష్టికి కూడా వచ్చింది. అక్కడ ఉండే సి.ఇ.ఓ. అవినీతికి లోనై చాలామంది ఉపాధ్యాయులను బదిలీ చేయడం జరిగింది. ఉపాధ్యాయులు ఇందుకు 10 – 15 రోజులు ధర్నా కూడా చేశారు. దీనిని గౌరవ మంత్రి గారి దృష్టికి కూడా తేవడం జరిగింది. దీని మీద ఒకసారి జిల్లాపరిషత్ సర్వసభ్యసమావేశంలో చర్చ కూడా జరిగింది. ఎంక్వయిరీ వేశారో ఏమి చేశారో గాని, ఇప్పటి వరకూ అక్రమ మార్గంలో కౌన్సిలింగ్ కి విరుద్ధంగా చేసిన ట్రాన్స్‌ఫర్స్ రీబ్యాక్ కాలేదు. దయచేసి ఈ విషయంలో మంత్రి గారు ఆలోచించి, వాటిని రీబ్యాక్ చేసే ఆలోచన చేస్తారా?

శ్రీ రమేష్ రాథోడ్ (ఖానాపూర్):- అధ్యక్షా, కౌన్సిలింగ్ ద్వారా రాష్ట్రంలో గిరిజన ప్రాంతాలలో మారుమూల ప్రాంతాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను బదిలీ చేయడం జరిగింది. కాని వారి రిలీవర్సును మాత్రం అక్కడ భర్తీ చేయడం జరగలేదు. ఎప్పటిలోగా వీరిని భర్తీ చేస్తారు? అంతేకాకుండా, రాష్ట్రంలో గిరిజన ప్రాంతాలలో ఇప్పటివరకూ ఖాళీలను డి.ఎస్.సి. ద్వారా భర్తీ చేయలేదు. అయితే మంత్రి గారిని కోరేది, ఇప్పటివరకూ ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తారా? అంతేకాకుండా ఉట్నూరు ఏజెన్సీ ప్రాంతంలో డి.ఇ.ఓ. పోస్టు వేకెంట్‌గా ఉంది. ఆ పోస్టును ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి):- అధ్యక్షా మీద్వారా మంత్రి గారికి ఒక సజెషను. మీరు రేపు టీచర్సును సెలక్టు చేసి మారుమూల ప్రాంతాలకు పంపినా అన్ని స్కూల్సు సక్రమంగా నడిచే విధానం లేదు. ఎందుకు చెబుతున్నానంటే, మారుమూల గ్రామాలలో ఆ టీచర్సుకు వసతి సౌకర్యాలు ఏమీ లేవు. వసతి సౌకర్యాలు లేనందువల్ల వారందరూ మండల్ హెడ్‌క్వార్టర్సులో గాని, తాలూకా హెడ్‌క్వార్టర్సులో గాని ఉంటూ రోజూ వెళ్లివస్తున్నారు. పైగా మారుమూల ప్రాంతాలకు బస్సులు సక్రమంగా టైము ప్రకారం పోయే పరిస్థితి లేదు. ప్రభుత్వం అక్కడ హౌసింగ్ స్కీము ద్వారా ఇళ్లు కట్టించి ఒకటి, రెండు వారికి కేటాయించి వసతి కల్పించే ఆలోచన చేయండి.

శ్రీ ఎన్. నరసింహయ్య (నక్రేకల్):- అధ్యక్షా, ఈరోజు మంత్రి గారు ఒక మాట చెప్పారు. స్పెసిఫిక్‌గా తమ ద్వారా కోరేది, ఇంతకు ముందే, మండలాల్లో ఉన్న ఉపాధ్యాయ పోస్టులు సక్రమంగా సమపాళ్లలో ఉండాలని నిబంధన ఉన్నా అది ఎందుకు అమలు జరగలేదు? అసలు పంతుళ్లు లేని చోట్ల బదిలీ ఉత్తర్వులు ఇచ్చినా రిలీవ్ చేయవద్దని ఉంది. మరి రిలీవ్ ఎందుకు చేశారు? విశాఖపట్నం జిల్లాలో 40 వేల మంది గిరిజన విద్యార్థులు ఉపాధ్యాయులు లేక ఇబ్బంది పడుతున్నారు. ఒక్క మాట. నల్గొండ జిల్లాలో 308 జడ్‌పి హైస్కూల్సు ఉంటే, 100 పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్సు లేరు. మరి వాస్తవాలు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి :- అధ్యక్షా, మరి క్వశ్చను వచ్చింది కాబట్టి చెబుతున్నాను. As a matter of coincidence, today happens to be the Teachers' Day - కాబట్టి ఈ సభ ద్వారా రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయు లందరికీ టీచర్సుడే సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ, హైస్కూల్సులో ఇంతకు ముందు విద్యార్థులకు, టీచర్సుకు రేషనలైజింగ్ ఉండాలని ఏ విధంగా నిర్ణయానికి వచ్చారో దాని ప్రకారం రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల సంఖ్యకు, టీచర్సు సంఖ్యకు 1 : 40 ప్రకారం రేషియో మెయిన్‌టైన్ అవుతోందా లేదా? మెయిన్‌టైన్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఒకవేళ మెయిన్‌టైన్ కాని పరిస్థితులలో విద్యార్థుల కంటే తక్కువ నిష్పత్తిలో టీచర్సు ఉండి, అదనపు భారం భరిస్తున్న టీచర్సు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, 1998లో జరిగిన కౌన్సిలింగ్ సందర్భంగా కొన్ని అవకతవకలు జరిగినట్లు, కొన్ని పాఠశాలలు మూతబడినట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఉత్తర్వులను మోడిఫై చేసి, మారుమూల ప్రాంతాలలో ఉపాధ్యాయులు ఉండే విధంగా ప్రతిపాదన రూపొందిస్తున్నాము. అంతేకాకుండా ఈ డిఎస్‌సి, 2000 ద్వారా చేసే కొత్త నియామకాలలో అభ్యర్థులు మారుమూల ప్రాంతాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నాము.

అదే విధంగా విజయరామరాజు గారు విజయనగరంలో ఉపాధ్యాయుల బదిలీలలో అవకతవకలు జరిగేయని చెప్పారు. అది మా దృష్టికి వచ్చింది. ఎంక్వయిరీ చేస్తున్నాము. రిపోర్టు రాగానే తగు విధంగా చర్యలు తీసుకుంటాము. కరీంనగరు విషయంలో రిపోర్టు వచ్చింది, యాక్షను కూడా తీసుకున్నామనే అనుకుంటున్నాను. అయినా వెరిఫై చేస్తాను. తగు చర్య తీసుకుంటాను.

ఉ 9 .00

అన్నింటికంటే మించి సురేష్‌రెడ్డిగారు అడిగిన ప్రశ్న 1 :40 రేషియోలో ఉపాధ్యాయుల నియామకం జరుగుతోందా అని అన్నారు . మన రాష్ట్రంలో వున్న ప్రాథమిక విద్యావ్యవస్థ గురించి అందరికీ తెలుసు . గత నాలుగు సంవత్సరాలుగా ప్రాథమిక విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాము. పాఠశాల భవనల నిర్మాణం, కొత్త ఉపాధ్యాయుల నియామకం మునుపెన్నడూ లేని విధంగా చేస్తున్నాము . గత నాలుగు సంవత్సరాలలో 75 వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీచేయడం జరిగింది . మరల డిఎస్‌సి –2000 ద్వారా 27,600 పోస్టులు భర్తీ చేస్తున్నాము . అయినా ఇంకా రేషియో మీట్ కాలేదు . అందువలన అదనంగా విద్యా వాలంటీర్లను కూడా ఏర్పాటు చేసున్నాము . ఈ విధంగా ప్రాథమిక విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తూ విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నాము . ఉపాధ్యాయులను నియామకం చేస్తున్నాము, ఉపాధ్యాయులు లేనిచోట విద్యా వాలంటీర్లను నియమిస్తున్నాము . విద్యార్థుల రేషియో ఎక్కువ ఉన్నచోట విద్యా వాలంటీర్లను కొనసాగించడం జరుగుతుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

## రామానందతీర్థ గ్రామీణ సంస్థకు నిధుల విడుదల

ప్రశ్న నెం . 82 (104)

సర్వశ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి), శీతంశెట్టి వెంకటేశ్వర రావు(ఎల్లవరం), కె . జయరాం(సింగనమల), జి . బుచ్చయ్య చౌదరి,(రాజమండ్రి) పల్లె రఘునాథ రెడ్డి(నల్లమడ), ఎన్ . ఆంజనేయులు(ఎల్లారెడ్డి), శ్రీమతి పి . వరలక్ష్మి (విశాఖ పట్నం): గౌరవనీయులైన చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ) పశ్చిమ గోదావరి జిల్లాలో రు 8 కోట్ల ఖర్చుతో ఎర్రకాల్వ నదిపై రెండు ఎత్తిపోతల సాగునీటి పథకాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్న విషయం నిజమేనా ?

బి) ఈ పథకాలు నర్సాపూర్ మండలంలోని 4950 ఎకరాల భూములకు సాగునీరును సమకూరుస్తున్నాయనే విషయం కూడా నిజమేనా ?

సి) అయితే, సదరు పథకాలను అమలుపరచేందుకు తీసుకొన్న చర్యలేమిటి ?

**చిన్నతరహా సాగునీటి శాఖమంత్రి (శ్రీ కె . ఇ . కృష్ణమూర్తి,)**

ఎ) పశ్చిమ గోదావరి జిల్లాలో ఎర్రకాల్వ రిజర్వాయరు (నందమూరి విజయ సాగర్ చెరువు)పై రు 5,2284 కోట్ల వ్యయంతో, రెండు దశలలో బండంచెర్ల ఎత్తిపోతల సాగునీటి పథకం అనే ఒక ఎత్తిపోతల సాగునీటి పథకం మాత్రమే ప్రభుత్వ పరిశీలనలో వుంది .

బి) సదరు పథకం రెండు దశలలో టి నర్సాపూర్, బండంచెర్ల, జగ్గవరం, రాజుపోతలపల్లి గ్రామాలలోని 3,000 ఎకరాలకు సాగునీటి సదుపాయాలను సమకూరుస్తుంది .

సి) ఈ పథకం కోసం నాబార్డు, నిధులు సమకూర్చే ఇతర ఏజెన్సీ నుండి ఆర్థిక సహాయం పొందడం కోసం కృషిచేయడం జరుగుతున్నది .

శ్రీ గద్దె బాబూరావు : మేడమ్ స్పీకర్, ఆయన చెప్పింది వినపడలేదు . గౌరవసభ్యులు కూర్చుంటే మంత్రిగారు చెప్పింది వినపడుతుంది .. మొదటి ప్రశ్నకు ఇంత సమయం తీసుకొని ....

శ్రీ కె. విశ్వనాథం (ఉంగుటూరు): మేడమ్ స్పీకర్, ఈ ఎర్రకాల్వ గతనెల 23,24,25 తేదీలలో కురిసిన వర్షాల వలన మా జిల్లాలో 1 లక్ష, 79 వేల ఎకరాలు ముంపుకు గురైన సంగతి మీ అందిరికీ తెలిసిందే . ఈ ఎర్రకాల్వ ప్రాజెక్టు 1977 లో ప్రారంభించి 1988 సంవత్సరంలో పూర్తయినా, ఈనాటి వరకు కూడా కుడికాల్వ త్రవ్వకపోవడం వలన వేలాది ఎకరాలు ముంపుకు గురైన విషయం మొన్న కూడా ప్రత్యక్షంగా అనుభవించాము . మీద్వారా మంత్రిగారిని అడిగేది దీనికి కుడికాల్వను 45.5 కిలోమీటర్లు త్రవ్వితే ఇది పూర్తిగా ఉంగుటూరు, తాడేపల్లి గూడెం, మా జిల్లా మంత్రివర్యులు శ్రీ విద్యాధర రావు గారి నియోజకవర్గమయిన చింతలపూడి, మరియు గోపాలపురం నియోజకవర్గాలను ముంపు నుండి రక్షించడమే కాకుండా 30 వేల ఎకరాలకు సాగునీరు, ఆ ప్రాంతాలకు మంచినీరు అందుతుంది . అందువలన ఈ కాల్వను తేవాలని కోరుతూ, మీద్వారా వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నాను .

శ్రీ కె . ఇ. ప్రభాకర్: మేడమ్ స్పీకర్, ఈ ప్రశ్న పశ్చిమ గోదావరి జిల్లాలో ఎర్రకాల్వ మీద లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించింది . ఇది మేజర్ ఇరిగేషన్‌మంత్రిగారికి సంబంధించిన ప్రశ్న . ఇది సెపరేట్‌గా అడిగితే సంబంధిత మంత్రిగారు సమాధానం చెబుతారు .

శ్రీ గద్దె బాబూ రావు : మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను . ఈ ఎర్రకాల్వకు సంబంధించి మొన్న 30 వ తేదీన ముఖ్యమంత్రిగారు సందర్శించి వరదను నిరోధించడం కోసం నిపుణుల కమిటీ వేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది దీనికి రు 28 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు . మెట్ట ప్రాంతాల కోసం రెండు ఎత్తిపోతల పథకాలు ఈ

ఎర్రకాల్వకు సంబంధించిన ప్రతిపాదనలు ఉన్నాయా ? అది ఎప్పుడు ప్రారంభించారు ? దీనికి నిధులు ఎక్కడనుండి తెద్దామని ప్రతిపాదించారు ? రెండవది ఈ ఎర్రకాల్వ లిఫ్ట్ ఇరిగేషన్‌ను నాబార్డు వారు పరిశిలించారా ? పరిశీలించితే వారు ఇచ్చిన నివేదిక ఏమిటి ? చివరగా ఈ పథకానికి హైడ్రాలజీ క్లియరెన్స్ ఉందా ? ఎవరు ఇచ్చారు ? ఇప్పుడు ప్రస్తుతం ఏ దశలో ఉంది ? దీనిని పూర్తిచేసే అవకాశం ఉందా ? లేదా ?

శ్రీ కె . ఇ . ప్రభాకర్ : మేడమ్ స్పీకర్, ఈ బండంచెర్ల ఎత్తిపోతల పథకం 1993-94 లో రెండు వేల ఎకరాలు సాగులోకి తేవడానికి రు 96.3 లక్షల ప్రాథమిక అంచనాతో తయారుచేయబడింది . దీనికి 19.3.1998 తేనీ హైడ్రాలజీ క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది 14.5.1999 న నాబార్డువారు స్వయంగా పరిశిలించి దీనిమీద డీటెయిల్డ్ రిపోర్టు పంపాలని ఎపిఎస్ ఐడిసి వారిని ఆదేశించగా, వారు పంపడం జరిగింది . ప్రస్తుతం ఇది నాబార్డువారి పరిశీలనలో ఉంది .

శ్రీ జి . బుచ్చయ్య చౌదరిః మేడమ్ స్పీకర్, ప్రశ్న మెట్టప్రాంతాలలో ఎర్రకాల్వ క్రింద ఎత్తిపోతల పథకం ద్వారా పరిశీలన గురించి అడగడం జరిగింది . సభలో ముఖ్యమంత్రిగారు కూడా వున్నారు కనుక దీనిని అడగడం జరుగుతోంది. ఈ ఎర్రకాల్వ పశ్చిమ గోదావరి జిల్లా దుఃఖదాయినిగా ఉంది . దీనిపై వెంగళరాయ సాగర్ కట్టి దాదాపు 12 సంవత్సరాలు అయింది అక్కడ బెండ్స్ లేవు . రైల్వే వంతెన గానీ, నందమూరి అక్విడక్ట్ గాని సరిపోనందున వరదలు వచ్చినపుడు మేటవేస్తుంది . దీనివలన వేలాది ఎకరాలు మునిగిపోతుండగా, ఉంగుటూరు, గోపాలపురం, తాడేపల్లిగూడెం, చింతలపూడి ప్రాంతాలకు త్రాగడానికి కూడా నీరు లేదు మీద్వారా ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే, దీనికి కుడికాల్వ నిర్మాణం చేసి దానిని రైతులకు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేయాలి ఎత్తిపోతల పథకానికి సంబంధించి ....

శ్రీ కె. ఇ . ప్రభాకర్ : ఎర్రకాల్వకు సంబంధించి రైట్ కెనాల్ విషయంలో గౌరవసభ్యులు చెబుతున్నారు ముఖ్యమంత్రిగారు అక్కడకు వెళ్లిన మాట వాస్తవం . ఇది మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించినందున సెపరేట్ క్వశ్చన్ వేయాలని గౌరవసభ్యులను కోరుతున్నాను .

ఉ.9.10

## స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థకు నిధుల విడుదల

ప్రశ్న నెం . 83 (1092)

సర్వశ్రీ పల్లె రఘునాధ రెడ్డి, గద్దె బాబూరావు, జి.బుచ్చయ్య చౌదరి, సి.ముత్యం రెడ్డి(దొమ్మాట), ఎస్.చంద్రమోహన్ రెడ్డి (సర్వేపల్లి) శితంశెట్టి వెంకటేశ్వర రావు, కె.కోటేశ్వర రావు(మధిర), రమేష్ రాథోడ్, శ్రీమతి పి.వరలక్ష్మి :

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(1) స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ (ఎస్.ఆర్.టి.ఆర్.ఐ.) కి తక్షణమే రు.7.87 కోట్ల మొత్తాన్ని విడుదల చేయవలసిందిగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారిని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించిన విషయం నిజమేనా?

(బి) నిధుల కొరత మూలంగా ఆ సంస్థ కార్యకలాపాలకు ఆటంకం కలుగుతుందనే విషయాన్ని ఆ అభ్యర్థనలో పేర్కొన్నారా?

(సి) రాష్ట్ర ప్రభుత్వం, 1999-2000 సంవత్సరానికి స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ బడ్జెట్ ప్రతిపాదనను ఆమోదించిందని, దాని ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం సుమారు రు.4.37 కోట్లు మంజూరు చేయవలసి వున్నదని ఎన్.సి.ఆర్.ఐ. రు.7.87 కోట్లను కేటాయించవలసి వున్నదనే మాట నిజమేనా?

(డి) అయితే కేంద్రం నుండి నిధులను విడుదల చేయించడం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**ముఖ్యమంత్రి తరపున గనులు మరియు భూగర్భ శాఖా మంత్రి (శ్రీ పి. శ్రీనివాస రెడ్డి)**

(ఎ) అవునండి

(బి) అవునండి

(సి) అవునండి

(డి) ఈ విషయాన్ని గురించి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించడం జరుగుతున్నది.

శ్రీ పల్లె రఘునాధ రెడ్డి : అధ్యక్షా, స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ముఖ్యోద్దేశ్యమేమిటంటే, సైన్స్ అండ్ టెక్నాలజీని మారుమూల గ్రామాలకు కూడా విస్తరింపజేసి, చేతి వృత్తులవారి నైపుణ్యాన్ని పెంచి, వారి ఆర్థిక స్థితిగతులను పెంచాలని. ఈ లక్ష్య సాధనలో ఆ సంస్థ ఎంతవరకు సఫలీకృతమైంది? 1995వ సంవత్సరంలో అప్పటి ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి గార్ల ఆశీస్సులతో ప్రారంభమైన ఈ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కాని, ఎన్.సి.ఆర్.ఐ. నుంచి కాని వచ్చిన నిధులెన్ని? గత నాలుగున్నర సంవత్సరాలుగా ఈ సంస్థ ఎన్ని ప్రోగ్రామ్స్ నిర్వహించింది, ఎంత మంది ప్రజలకు స్కిల్స్ ఏర్పాటు చేసింది? ఈ శాఖను జిల్లాలకు కూడా విస్తరింపజేసే అవకాశం పరిశీలనలో వుందా? ఆ విధంగా విస్తరింపజేస్తారా?

శ్రీ పి.శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, స్వామి రామానంద తీర్థ ఇన్‌స్టిట్యూట్ గ్రామీణ ప్రాంతాలలో వున్న పేద వారికి కొన్ని స్కిల్స్ నేర్పి, ట్రైనింగ్స్ ఇచ్చి, వారి కాళ్లమీద వారు నిలబడే కార్యక్రమాన్ని చేపట్టడానికి స్థాపించబడిన సంస్థ. ఇది 1995లో జలాల్‌పూర్ గ్రామం, పోచంపల్లి మండలం, నల్గొండ జిల్లాలో స్థాపించబడింది. ఈ సంస్థ స్థాపించబడినప్పటి నుంచి గౌరవ సభ్యులు అడిగినట్లుగా అక్కడ రు.118.00 లక్షలతో ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ బిల్డింగ్స్ కట్టడం జరిగింది. నిధులకు సంబంధించి 1999-2000 సంవత్సరానికి, ఇన్‌స్టిట్యూట్ వారు రు.12.25 కోట్ల బడ్జెట్ అడిగారు. దాంట్లో కేంద్ర ప్రభుత్వం రు.7.87 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రు.4.37 కోట్లు భర్తీ చేయాలి. అందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రు.50.00 లక్షలు ఇచ్చింది కాని కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాలేదు.

ఈ ఇన్‌స్టిట్యూట్ ఎంతమందికి ఇప్పటి దాకా ట్రైనింగ్ ఇచ్చిందని అడిగారు. 1999-2000 సంవత్సరానికి గాను, 24 ట్రైనింగ్ కోర్సెస్‌ను ఏర్పాటు చేసి, రెండు వారాల నుంచి 6 వారాల వరకు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది. దీంట్లో ఇప్పటి వరకు వివిధ ట్రైనింగ్ క్యాంప్స్ క్రింద 334 మంది ట్రైనింగ్ పొందారు. డ్రస్ మేకింగ్ 4, ఎంబ్రాయిడరీ-4, మెషిన్ ఎంబ్రాయిడరీ-2, టాయ్ మేకింగ్-1, రేడియో అండ్ టి.వి. రిపేర్-4, వెల్డింగ్-1, పెయింటింగ్-1, కంప్యూటర్స్-2, ఎంటర్‌ప్రెన్యూర్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్-1, రిపేర్స్ టు హోం అప్లయన్సెస్-4 --- ఈ విధంగా రు.8.96 కోట్ల ఖర్చుతో 334 మందిని 1999-2000 సంవత్సరంలో ట్రెయిన్ చేయడం జరిగింది. 2000-2001 సంవత్సరంలో 120 మందికి వివిధ కోర్సుల క్రింద ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.

## శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ వరద నీటి కాలువ

ప్రశ్న నెం. 84 (391)

సర్వశ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి, కె.వెంకట రెడ్డి(నల్గొండ), ఎస్.రామయ్య, ఎన్.నరసింహయ్య : గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ నుండి వరద నీటిని ఉపయోగించుకోడానికి 'వరద ప్రవాహ కాలువను' ఉద్దేశించిన మాట నిజమేనా?

(బి) అయితే, సాగునీటి సామర్థ్యం క్రింద ఉద్దేశించిన ప్రాంతం ఎంత, ఏ మేరకు నిధులు కావలసి వుంటుంది, అది ఎప్పటికి పూర్తవుతుంది?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ ఎం .వెంకటేశ్వర రావు)**

(ఎ) అవునండి

(బి) వరద ప్రవాహ కాలువ పథకం కరీంనగర్, వరంగల్, నల్గొండ జిల్లాలలోని 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. 1వ దశ కోసం 1998-99 ఎస్.ఎస్.ఆర్.తో రు.1680.00 కోట్లు కావలసి వుంటుంది. భూసేకరణ సమస్యలు పరిష్కారమైన వెంటనే, ఈ పథకాన్ని చేపట్టి, పూర్తి చేయడమవుతుంది.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి : మేడమ్ స్పీకర్, ఈ వరద కాలువ విషయానికి వస్తే, శ్రీరాం సాగర్ ప్రాజక్ట్ వద్ద చూస్తే, గత 10 సంవత్సరాల యావరేజ్ వరద ఎంత వుందనేది ఒకటవ ప్రశ్న. రెండో విషయం మహారాష్ట్ర నుంచి ఆంధ్ర ప్రాంతానికి వస్తోంది. కాబట్టి మహారాష్ట్రలో ఇల్లీగల్గా ఈనీటిని ఆపే ప్రయత్నాలు జరిగాయి, జరుగుతున్నాయి. దానిపై ప్రభుత్వానికి అవగాహన వుందా? వుంటే, సెంట్రల్ వాటర్ కమిషన్ దృష్టికి తీసుకొచ్చి, ఈ రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరాన్ని సెంట్రల్ వాటర్ కమిషన్కు తెలిపారా? ఇంక మూడవ విషయానికి వస్తే, ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా 2.20 లక్షల ఎకరాల భూమి తెలంగాణా ప్రాంతంలో సాగులోకి వస్తుంది, రు.1680 కోట్లు అవసరం వుంటుందనే వి షయాన్ని చెప్పారు. మీరు గత 3 సంవత్సరాల నుంచి ఈ ప్రాజక్ట్ పైన ఎన్ని రూపాయలు కేటాయించారు? కేటాయించిన అమౌంట్లో ఎంత ఖర్చు పెట్టారు?

భూ సేకరణే సమస్యగా వారి సమాధానంలో చెప్పారు. మీరు అక్కడ భూమిని సేకరించడానికి ఎటువంటి చర్యలు తీసుకున్నారు? మీరు భూసేకరణ కార్యక్రమం చేపట్టిన నాటినుంచి ఆ ప్రాంతంలో ఒక సోషల్ ప్రాబ్లమ్ క్రియేట్ అయింది. ఏఏ గ్రామాల నుంచి కాలువ పోతుందో, ఆ గ్రామాలు మునిగిపోతాయి కాబట్టి, ఆ గ్రామానికి సంబంధించిన పెండ్లి సంబంధాలు కాని, ఇంకా వివిధ విషయాలు తెగిపోయే పరిస్థితిని ఈ రాష్ట్ర ప్రభుత్వం క్రియేట్ చేసింది కాబట్టి సమస్యను తీర్చే బాధ్యత ప్రభుత్వం మీద వుంటుంది. ఈ లాండ్ అక్విజిషన్ పైన, నిజామాబాదు జిల్లాలో ఎంత

భూమిని సేకరించవలసిన అవసరం వుంటుంది? భూసేకరణ సమస్య అని అన్నారు, మీకు ఎంత భూమి అవసరం వుంటుంది? దాని కోసం అక్కడ వున్న రైతులు ఏ రేట్లను అడిగారు? మీరు ఆ రేట్లను ఇవ్వడానికి ముందుకు వచ్చారా?

ఇక మూడవ విషయానికి వస్తే, ఈ రోజు ఫ్లడ్ ఫ్లో కెనాల్‌ను చేపట్టడంవల్ల మిగతా కెనాల్స్ తెగి నీరుపోయే ప్రమాదం వుందా? వుంటే, ఆ మిగతా కెనాల్స్ క్రింద వున్న రైతులను ఆదుకోవడానికి మీరు తీసుకున్న చర్యలు ఏమిటో చెప్పాలని మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం .వెంకటేశ్వర రావు : అధ్యక్షా, ఎస్.ఆర్.ఎస్.పి. నుంచి వచ్చే ఫ్లడ్ ఫ్లో గురించి అడిగారు. ప్రభుత్వం దగ్గర పూర్తి రికార్డ్ వుంది. ఒక యూనిఫార్మిటీ లేదు. కొన్ని సంవత్సరాలలో కొంత లేకపోయినా, యావరేజ్‌గా 100 టి.ఎం .సి.లు రికార్డ్ అవుతోంది. వారు అడిగినట్లుగా పైన వున్న మహారాష్ట్రలో మేజర్ ప్రాజెక్ట్స్ ఏమీ కట్టడం లేదు, మైనర్‌గా కొన్ని స్కీమ్స్ వున్నాయి. అవి కూడా 1, 2 సార్లు సెంట్రల్ వాటర్ కమిషన్‌కు రిఫర్ చేయడం జరిగింది. దాని మీద కూడా వాచ్ అండ్ వార్డ్ జరుగుతోంది. ఈ ప్రాజక్ట్ వచ్చిన తరువాత ఎంత ఖర్చు పెట్టారని అడిగారు. సెంట్రల్ వాటర్ కమిషన్ ఇచ్చిన క్లియరెన్స్‌లో కొన్ని షరతులతో కూడిన అనుమతులను ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించి ఆర్ అండ్ ఆర్ కు మినిస్ట్రీ నుంచి పర్మిషన్ కాని, పర్యావరణం నుంచి తీసుకోవలసిన క్లియరెన్స్ గురించి కాని, ఆఖరికి అక్కడ వున్న మిర్చి రేటు వంటి వివరాలను కూడా వారు అడగడం జరిగింది. అవన్నీ కూడా పంపించడం జరిగింది. దానితోపాటు ఇ.పి.టి.ఆర్.ఐ. వారికి కూడా కొన్ని రిపోర్ట్స్ తయారు చేయడం కోసం మనం రు.23.00 లక్షలను ఇవ్వడం జరిగింది ఎ.పి.ఇ.ఆర్.ఎల్. వారికి రిపోర్ట్స్ తెప్పించుకోవడం కోసం రు.2.00 లక్షలను ఇవ్వడం కూడా జరిగింది.

ఎప్పుడైతే పర్మిషన్ వచ్చిందో, అప్పుడు అమౌంట్ కట్టి రిపోర్ట్స్ కోసం మనం పే చేయడం జరిగింది. రీసెంట్‌గా మార్చిలో మనకు ఆ రిపోర్ట్స్ కాపీస్ మనకు వచ్చాయి. అవన్నీ అప్రూవ్ చేసి సంబంధిత ప్లానింగ్ కమిషన్‌కు క్లియరెన్స్ కోసం పంపించడం జరుగుతోంది. నిజామాబాదు జిల్లాలో ఎంత ల్యాండ్ పోతోందని అడిగారు. వారు అక్కడ స్థానికంగా వున్నవారు, వారికి కూడా బాగా తెలుసు. గతంలో పి.వి.నరసింహా రావుగారు వచ్చినపుడు కూడా రైతులందరూ వచ్చి మా రేట్లను గురించి క్లియర్‌గా చెబితేనే పనులను మొదలు పెట్టడానికి అంగీకరిస్తామని చెప్పడం జరిగింది.
ఉ. 9.20

రైతులు కోర్టుకి వెళ్లి ఇంటీరియం డైరెక్షన్ తెచ్చుకొన్నారు. 80% పే చేస్తేనే తప్ప పనులు చేయవద్దని, ట్రయల్ పిట్స్ కూడా కట్టవద్దనే విధంగా డైరెక్షన్ తెచుకొన్నారు. దానికనుగుణంగా కోర్టుకి వెళ్లడం జరిగింది. అది ఇంకా వెకేట్ కాలేదు. అక్కడ ఉన్న ల్యాండ్ అక్విజిషన్ ఆఫీసరు ఎకరానికి 40 వేల రూపాయలుగా ల్యాండ్‌ని నిర్ణయం చేయగా, జిల్లా కలెక్టరు 8౦ వేల రూపాయల చొప్పున ఇవ్వడానికి అంగీకరించడం జరిగింది. రైతులు రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. దాదాపు 34 వేల ఎకరాల భూమి మొదటి దశ క్రిందకి కావాల్సి వస్తుంది. ఏ రేషియో ప్రకారంగా తీసుకొన్నా, కోట్లాది రూపాయలౌతోంది. ఈ రెంటిని సింక్రనైజ్ చేసి రైతుల కన్‌సెంట్ తీసుకొని ముందుకు పోవడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి :- మంత్రి గారి సమాధానంలో ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ లేదనీ, కేంద్ర అనుమతి లేదని మూడు, నాలుగు విషయాలు చెప్పడం జరిగింది. ఇది కేవలం తెలంగాణా రైతాంగాన్ని తప్పుదారి పట్టించడానికే అన్న ప్రయత్నంలో వీరు ఉన్నారని తెలియజేస్తున్నాను. ఆరుగురు మంత్రులు వచ్చి భూమి పూజలు చేశారు. శ్రీ పి.వి. నరసింహారావుగారు ప్రధానిగా ఉండి ఇక్కడ శంకుస్థాపన చేసినప్పుడు రైతులు నిరసన ఎందుకు తెలియజేశారంటే, శ్రీరాంసాగర్ క్రింద ముంపుకు గురైన వారికి ఇంతవరకు రిహాబిలిటేషన్ దొరకలేదు. అదే పరిస్థితి తమకు వస్తుందన్న

ఉద్దేశ్యముతో వారు నిరసన తెలియజేశారు. భూమి పూజ చేయడానికి వచ్చిన ఆరుగురు మంత్రులను ఆరు గంటలసేపు వారు ఆపారు. మంత్రిగారు అదే జిల్లాకి సంబంధించిన వారు కాబట్టి వారు ఇచ్చిన వాగ్దానాన్ని బట్టి భూమి పూజ ఆ రోజు చేయడం జరిగింది. జిల్లా కలెక్టరు 80 వేల చొప్పున ఎందుకు రికమండ్ చేసి పంపించారంటే, ఆయన పరిధిలో అంతకంటే ఎక్కువగా రికమండ్ చేయడానికి వీలు లేదు. Because that is the limitation of the District Level Comittee. Then the proposals were sent to the State Committee. ఈ విషయంలో నిర్ణయం తీసుకోకుండా, నిజామాబాద్ రైతులు ఆపుతున్నారు కాబట్టే, మేము పని చేయడం లేదని నల్గొండ, వరంగల్ ప్రజలకు చెప్పడం బాగాలేదు. మీరు 'స్టేట్ లెవల్ కమిటీని ' ఎప్పటిలోపు కాన్‌స్టిట్యూట్ చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- అధ్యక్షా, ఈ ప్రాజక్టు విషయంలో చాలా కాలయాపన జరుగుతోందన్న విషయం అందరికీ తెలుసు. అయినా, భూసేకరణ విషయాన్ని సాధ్యమైనంత త్వరలో పరిష్కరించి ప్రాజక్టుని ప్రారంభించాలని కోరుతున్నాను. నేను రెండు అంశాలను చెపుతాను. కేంద్ర జలవనరుల సంఘం అనుమతి పొందిన ప్రాజక్టులు రాష్ట్రములో ఎన్ని ఉన్నాయి? ఒక్కోదానిపై ఎంత మొత్తం డబ్బులు ఖర్చు చేశారు ? కేంద్ర జలవనరుల సంఘం అనుమతి లేని ప్రాజక్టులు రాష్ట్రములో ఎన్ని ఉన్నాయి ? వాటికి ఎంతెంత ఖర్చు చేశారు? ఈ సమాధానం చెపితే తెలంగాణా ప్రాంతాన్ని ఎంత నిర్లక్ష్యం చేశారో తెలుస్తుంది. ఎస్.ఆర్.ఎస్.పి.లో సిల్ట్ రావడం వల్ల స్టోరేజీ కెపాసిటీ తగ్గుతోంది. వరదకాలువకు సహాయంగా ఇది కూడా ఉంటుందని స్పష్టమైన సమాధానం ఇవ్వాలి. డీ సిల్టింగ్ విషయమై డబ్బు ఖర్చు చేయడానికి అంచనాలు ఏమైనా వేశారా ? వేస్తే ఎంతౌతుందని చెప్పారో తెలియజేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, గౌరవ మంత్రిగారి సమాధానం అంత స్పష్టముగా లేకపోయినా, 20 టి.ఎం.సి. ల నీటితో 2.20 లక్షల ఎకరాలు సేద్యం చేయడానికి నిర్దేశించిన కాలువ ఇది. దీనికి గాను బడ్జెటులో రూ.15 కోట్లు మాత్రమే కేటాయించారు. రూ. 1680 కోట్లు దీనికి అవసరమౌతాయని అంటున్నారు. ఈ కేటాయింపులు ఎట్లా ఉనాయంటే **'బెల్లం లేకుండా బూరెలు చేసినట్లు'** గా ఉన్నాయి. 12 సంవత్సరాల నుండి కాంగ్రేస్ ప్రభుత్వం ఏమీ చేయలేదని అన్నారు. మరి ఈ 12 సంవత్సరాల నుండి మీరేమి చేశారో దయచేసి ఆలోచించాలని కోరుతున్నాను. గోదావరి జలాలకు సంబంధించి లిఫ్ట్ ద్వారా 50 ఎకరాల భూమికి నీరు పారుతోంది. నల్గొండ జిల్లా లాంటి కరవు జిల్లాలకు గోదావరీ జలాలు వినియోగించుకోడానికి అవకాశం ఉంది.

(అంతరాయం)

ఒకవైపు ప్రాంతీయ అసమానతలు రెచ్చిపోతున్నాయి. గోదావరీ జలాల విషయంలో ప్రధానమైన స్టాండు తీసుకొని ప్రజలకు అందించకపోతే రేపు గోదావరీ వరదలలో ఈ ప్రభుత్వం కూడా కొట్టుకు పోయే ప్రమాదం ఉందని మనవి చేస్తున్నాను.

డా.ఎన్. సుధాకరరావు (చెన్నూరు) :- అధ్యక్షా, వరద కాలువ పనులు ప్రారంభించడానికి ఈ ప్రభుత్వం చేసిన సన్నాహాలకు కొంత మంది అడ్డు పడడం జరిగింది. తోటి శాసనసభ్యులు కూడా ఒప్పుకొన్నారు. దీనిని త్వరగా పరిష్కారం చేయాలి. ఈ పనులు ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తున్న ముఖ్యమంత్రి గారిని మంత్రిగారిని అభినందిస్తున్నాను. అనావృ ష్టి ప్రాంతాలకు, జనగాం, పాలకుర్తి , కోడకండ్ల, దేవరుట్ల మండలాలకు వరదకాలువ కావాల్సిన అవసరం ఉంది. ఇది వస్తుందా ? రాదా? తెలియజేయాల్సినదిగా మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ ఆర్. పాపారావు(సిరిసిల్ల) :- అధ్యక్షా, ప్రతి ఎన్నికల ముందు ఈ వరద కాలువ విషయం చెప్పి రాజకీయంగా దీనిని ఉపయోగించుకొంటున్నారు. ఈ వరద కాలువ బిగ్ మానేరు రిజర్వాయర్‌గా నా నియోజకవర్గంలోని 9 గ్రామాలు ముంపుకు

గురౌతున్నాయి. శ్రీ సురేష్‌రెడ్డి గారు చెప్పినట్లు ఆ గ్రామాల వారితో పెండ్లి సంబంధాలు చేసుకొందామని అనుకొన్నా పిల్లని కూడా ఇచ్చే పరిస్థితి లేదు. నా నియోజకవర్గంలో 9 గ్రామాలు జలమయమౌతున్నాయి. 20 వేల ఎకరాలు ముంపునకు గురౌతున్నాయి. దీని ద్వారా 6o వేల ఎకరాలకు సేద్యం అందుతుంది. ప్రతి ఎన్నికల సందర్భంగా వరద కాలువకు 8 వందల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని చెపుతుంటారు. ప్రజలను తప్పుదారి పట్టిస్తోంది ఈ ప్రభుత్వం అని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- అధ్యక్షా వెనుకబడిన ప్రాంతాలకు సాగునీరు అందించాలన్న ఉద్ధేశ్యముతో వరద నీటి కాలవని ప్రతిపాదించడం జరిగింది. దీనికి కేంద్ర జల వనరుల సంఘం ఆమోదము లభించినా కూడా కేవలం భూసేకరణ అనే సమస్యను సృష్టించి రాష్ట్ర ప్రభుత్వం ప్రాజక్టు నిర్మాణాన్ని దాటవేస్తోంది. దయచేసి రైతాంగంతో మ్యూచ్‌వల్ కన్‌సెంట్ పొందే విధంగా లోక్ అదాలత్ ఏర్పాటు చేసి, గతంలో శ్రీశైలం ప్రాజక్టులో ముంపుకి గురైన రైతాంగానికి మ్యూచ్‌వల్ కన్‌సెంట్ ద్వారా ఎట్లా అయితే చెల్లించారో అలాగే కన్‌సెంట్ అవార్డు పాస్ చేసే విధంగా లోక్ అదాలత్ ఏర్పాటు చేస్తే సమస్యా పరిష్కారమౌతుంది.

మహారాష్ట్రలో గోదావరీ జలాలను మళ్లించడం జరుగుతోందని చెప్పారు. దీనిపైన కేంద్ర జలవనరుల సంఘంకి మీ అబ్జక్షన్ చెప్పారని అన్నారు. దీనిపైన కేంద్ర జలవనరుల సంఘం తీసుకొన్న చర్యలేమిటో చెప్పడం లేదు.

ఉ. 9.30

(విద్యుత్ మీద చర్చ కొనసాగాలి అని అధికార పక్ష సభ్యుల నుండి నినాదాలు )

(అంతరాయం)

(వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గించాలని కాంగ్రేస్ సభ్యున నుండి నినాదాలు)

(INTERRUPTIONS)

శ్రీ ఎన్. చంద్రబునాయుడు:అధ్యక్షా, విద్యుత్ మీద చర్చ గురించి వచ్చినప్పుడు బి .ఎ.సి.లో అపోజిషన్ పార్టీ లీడరు ఉన్నారు. ఆల్ పార్టీ లీడర్సు ఉన్నారు.

SRI ASADUDDIN OWAISI: I was not there.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :అధ్యక్షా, శుక్రవారం జరిగిన బి.ఎ.సి. గురించి కాదు మొదటి రోజు జరిగిన బి.ఎ.సి.గురించి మాట్లాడుతున్నాను ఒవైసీగారు. ఆరోజు అందరం ఉన్నాము. విద్యుత్ చార్జీల విషయ్మై చర్చిద్దామని అడిగినప్పుడు నేను దానికి ఒప్పుకొన్నాను. క్వొశ్చన్ అవర్ లేకుండా చర్చ జరగాలని అన్నారు దానికి ప్రభుత్వం తరుపున చర్చించుకోమని చాలా స్పష్టంగా చెప్పాను. ఇప్పటికి చర్చపైన 9మంది మాత్రమే మాట్లాడారు. అపోజిషన్ పార్టి లీడరు రెండున్నర మూడు గంటలు మాట్లాడారు. మైసూరారెడ్డిగారు గంటన్నర మాట్లాడారు. శుక్రవారం రోజున రవీంద్రనాద్‌రెడ్డిగారు మాట్లాడుతుంటే హౌస్‌లో అందరిని అడిగి రెండు గంటలకు ఎడ్జెరన్ చేసి సోమవారం రోజున మొదట వారికి అవకాశం ఇద్దామని హౌస్‌లోనే కమిట్ చేయడం జరిగింది.దానిని బేస్ చేసుకొని స్పీకర్‌గారు ఆల్ ఫ్లోర్ లీడర్సుని పిల్చారు అప్పుడు ఒవైసీగారు లేరు మిగతా అందరు

ఉన్నారు. అసెంబ్లీ ప్రారంభమైనప్పటినుంచి చరిత్రలో ఇప్పటివరకు ఎప్పుడు కూడా క్వొశ్చన్ అవర్ సస్పెండు చేసింది లేదు. ప్రతిపక్షపార్టీల వారు వద్దు అంటే మూడవ రోజున కూడా క్వొశ్చన్ అవర్ లేకుండా మనం విద్యుత్ మీద చర్చ పెట్టుకోవడం జరిగింది .నేను అయితే రెండు రోజులు కూడా ఉదయం నుంచి ఎప్పటికప్పుడు సమాధానం చెప్పడానికి రెడీగా ఉన్నాను. చర్చ పూర్తి అయితే నేను సమాధానం చెబుతాను. ఈ రోజు చర్చ జరగనీయకుండా అడ్డుపడడం డెమాక్రసీ కాదు. నేను అందరిని ఒకటే కోరుతున్నాను. ఈ రోజు ఇంకా రెండున్నర గంటలు మాత్రమే ఉన్నది రవీంద్రనాథ్‌రెడ్డిగారు మాట్లాడుతున్నారు . ఇంకా కొంతమంది సభ్యులు మాట్లాడాలి అని అంటున్నారు. చర్చ జరగనీయండి చర్చ జరిగిన తరువాత స్పీకర్‌గారు ఆదేశాలు ఇస్తే నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పి మీకు తెలియచేసుకొంటున్నాను. దయచేసి చర్చ జరగనీయండి అడ్డుకోవద్దు అదేవిధంగా కొంతమంది పోడియం దగ్గరకు వస్తున్నారు . ఎథిక్స్ కమిటి పెట్టుకొన్నాము. సత్‌సంప్రదాయాన్ని మనం నెలకొల్పుకొంటున్నాము . ఆ విధంగా దగ్గరకు రావడంవల్లనే సమస్యలు వచ్చేటట్టు చేసుకోవడం కరెక్టు కాదు. మన అందరం కూడా సభను హుందాగా జరుపుకోవలసిన అవసరం వుంది. డెమాక్రసీలో చాలా పద్ధతులు ఉన్నాయి డెమొక్రటిక్‌గా పోవలసిందిగా మరొక్కసారి మిమ్ములందరిని కోరుకొంటున్నాను. మనం చర్చించవలసిన అవసరం ఉందనిచెప్పి ఈ హౌసును కూడా అపీలు చేస్తున్నాను .రెండు రోజుల నుంచి కూడా స్పీకర్‌గారు ఎప్పుడు సమాధానం చెప్పమంటే అప్పుడు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. దయచేసి చర్చను కొనసాగించవలసిందిగా నేను మిమ్ములను కోరుతున్నాను.

డా .వై.ఎస్.రాజశేఖరరెడ్డి(పులివెందుల):అధ్యక్షా, ఈ విద్యుత్ సమస్య చాలా తీవ్రమైన సమస్య . అసెంబ్లీ సమావేశాలు మొదలైతే ఇది తప్ప మరొక సమస్య చర్చించడానికి అవకాశమే లేదు. ఈ సమస్యను చర్చించ వలసిన అవసరం చాలా వుంది. మేము కోరాము ఆ మేరకు అసెంబ్లీలో రెండు రోజులు చర్చ జరిగింది. అంతకుముందు 70 రోజుల నుంచి............

(అంతరాయం)

రెండు రోజులు మాట్లాడిన తరువాత మేము అడిగిన దానికి జవాబు రావడంలేదు. అన్నిటికంటే ముఖ్యంగా అసలీ ప్రయివేటీకరణ రిస్ట్రక్చరింగ్ రిఫారమింగ్ అనేది కేవలం ఉన్న ధరలను తగ్గించడానికి అని బడ్జెటు స్పీచిలో మాట్లాడతారు.ముఖ్యమంత్రిగారు ఫ్లోర్ ఆఫ్‌ది హస్‌లో చెబుతారు. కాని అడ్డగోలుగా ధరలు పెంచుతున్నారు.గత రెండు రోజులుగా రాష్ట్రంలోకి పోతే ప్రజలు ఏమంటున్నారు అంటే మీ సభా హక్కులను కాదు మాకు కావాలసింది ప్రజల హక్కులను కాపాడమని అంటున్నారు. ప్రజల హక్కులను కాపాడవలసిన అవసరం ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులపైన నూటికి నూరుపాళ్లు వుంది. కాబట్టి హక్కులను కాపాడండి చర్చలు కాదు కావలసింది . పెంచిన ధరలు తగ్గిస్తారా లేదా రెండు ముక్కలు చెప్పండని కోరుతున్నాను. ఇంతకంటే ప్రజలు ఇంకా, ఇంకా,ఇంకా చర్చలు వినడానికి సిద్ధంగా లేరు. పెంచిన చార్జీలు తగ్గిస్తారా లేదా ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పండి . మేము కొత్తగా ఏమి చెప్పడంలేదు మీరు అన్నమాట నిలబెట్టుకోమని కోరుతున్నాను.

మీ బడ్జెటు స్పీచిలో అసెంబ్లీలో చెప్పిన మాటలు నిలబెట్టుకోమని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.ఇవాళ 12 గంటలకు అసెంబ్లీలో బడ్జెటు ప్రవేశపెట్టబోతున్నారు. బడ్జెటు ప్రవేశపెట్టడానికి ముందే తీర్మానం చేయవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పాలి. ముఖ్యమంత్రిగారు చెప్పిన జవాబు బడ్జెటులో ప్రతిబింబింపచేసే పరిస్థితి రావాలి. ఇప్పుడు చార్జీలు ఉపసంహరించి ఆ మేరకు బడ్జెటు ప్రొవిజన్ చేస్తే తప్ప రాష్ట్ర ప్రజలు అంగీకరించే పరిస్థితిలోలేరు. కాబట్టి 12 గంటలకు బడ్జెటు ప్రజంటు చేస్తున్నారు అంతకంటే ముందుగానే ఉపసంహరించుకొంటారా లేదా జవాబు చెప్పండి .జవాబు చెప్పనంతవరకు ఈ రాష్ట్ర అసెంబ్లీలో బడ్జెటు ప్రవేశపెట్టే సమస్య లేదు, లేదు, లేదు అని మనవిచేస్తున్నాను.

(కాంగ్రెస్ సభ్యులు బల్లలు చరిచారు)

Now the ball is in the CM's Court. ముందు విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకోండి తరువాత బడ్జెటు ప్రవేశపెట్టుకోండి. మీకు చర్చ కావాలంటే మాకు అభ్యంతరంలేదు బడ్జెటు వాయిదా వేయండి. రేపు బడ్జెటు ప్రవేశపెట్టుకొందాము. ఇవాళ అంతా చర్చించుకొందాము మాకు ఏమి అభ్యంతరంలేదు. బడ్జెటు ప్రజంటు చేయకముందే క్యాటగ్యారికల్‌గా జవాబు చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది, ఉంది, ఉంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి(మలక్‌పేట): అధ్యక్షా, ఈయొక్క అసెంబ్లీ సమావేశాలు మొదటి రోజున బి.ఎ.సి.లో టైము టేబుల్ ఫిక్స్ చేసిన తరువాత రాజశేఖరరెడ్డిగారు విద్యుచ్ఛక్తి మీద ప్రత్యేకంగా చర్చించుకోవాల అన్నప్పుడు క్వొశ్చన్ అవర్ కూడా క్యాన్సిల్ చేద్దామని చెప్పారు. ఆ రోజు మనందరం సభా సమయాన్ని పాటించకుండా పూర్తి చేసుకొన్నప్పుడు మరుసటి రోజు ఈయొక్క చర్చ కంటిన్యూ చేయాలనుకొన్నప్పుడు క్వొశ్చన్ అవర్ ఉన్నది దానిని క్యాన్సిల్ చేయకూడదు అని చెప్పాను . క్వొశ్చన్ అవర్ క్యాన్సిల్‌చేస్తే వాళ్లవాళ్ల నియోజక వర్గాలలో ఉండేట టువంటి సమస్యలు ఇక్కడ ప్రశ్నించే అవకాశం పోతుంది. రెండవ రోజున క్వొశ్చన్స్ సర్క్యులేటు చేసి మళ్లీ దానిని క్యాన్సిల్ చేశారు. రెండవ రోజు కూడా చర్చ జరిగింది. చివరికి దీనిని పూర్తి చేయాలి ముఖ్యమంత్రిగారు సమాధానం ఇవ్వాలి,మా సభ్యులు మాట్లాడాలి ఎంత త్వరగా పూర్తిచేస్తారని చెప్పినప్పుడు చర్చ పూర్తికాకపోతే ఇంకో రోజు పెట్టుకొందామని చెప్పినప్పుడు ఈ సభలో నేను ఒక్కడినే ఆ రోజునే పూర్తి చేయాలని చెప్పాను.
ఉ.9.40

DR. Y.S.RAJASEKHARA REDDY: Madam, we want to register our strong protest on this. 1996వ సంవత్సరంలో సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ వచ్చిన ప్రాజెక్ట్ ఇది. ప్రతి సంవత్సరం కంటినీటి తుడుపు చర్యగా రూ.10 కోట్లు బడ్జెట్‌లో కేటాయించటం జరుగుతోంది. ఒక్క ఎర్ర ఏగాణి కూడా ఖర్చుచేయకపోవటం ప్రభుత్వానికి ఆనవాయితీ అయినది. ఓరిజినల్‌గా రూ.800 కోట్లు ఎస్టిమేట్ ఉండగా అది ఈరోజుకి రూ.1680 కోట్లు అయింది. ప్రాజెక్ట్ కాస్ట్ పేపర్ మీద పెరుగుతుంది కాని ఫీల్డ్‌లో ఏ పనీ జరగటంలేదు. ఇంతకుముందు దీనిపై అసెంబ్లీలో రెండు, మూడుసార్లు డిస్కస్‌చేశాము. కాని ఏవిధమైన ప్రోగ్రెస్ కనబడలేదు. నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ మరియు బాగా వెనుకబడ్డ ప్రాంతమైన నల్గొండ జిల్లాలకు సంబంధించిన సమస్య ఇది. దీనికి సంబంధించి ఫైనాన్షియల్ టైఆప్స్ నిర్ణయించి, ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్‌పెట్టి, బడ్జెట్‌లో ఎలొకేషన్ చూపించి చేస్తే తప్ప ఇది పూర్తి కాదు. ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ తీసుకోవటంలో ప్రభుత్వం చొరవచూపటంలేదు. మహారాష్ట్రకు సంబంధించి ఇల్లీగల్ ట్యాపింగ్ ఆఫ్ వాటర్‌గురించి ప్రభుత్వం పట్టించుకోవటంలేదు. దీనిపై మా స్ట్రాంగెస్ట్ ప్రొటెస్ట్ రిజిస్టర్ చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారికి నా సలహా ఏమంటే దీనిపై నాలుగు జిల్లాలకు సంబంధించి శాసనసభ్యులతో ఒక సమావేశం ఏర్పాటుచేయాలి. బడ్జెట్ ఎలొకేషన్స్, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్, మహారాష్ట్రకు సంబంధించిన ప్రాబ్లమ్స్ విషయంలో కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోండి. నల్గొండ, వరంగల్‌వంటి వెనుబడిన జిల్లాలను గమనించాలని కోరుతున్నాను. ఈ విషయంలో మా ప్రొటెస్ట్‌ను రిజిస్టర్‌చేస్తున్నాను.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు: వారు చెప్పిన ఎస్టిమేట్స్ 1992-93 సంవత్సరంలో ఎస్.ఎస్.ఆర్. ప్రకారం ఇచ్చిన ఎస్టిమేట్స్. దానిని బేరీజు వేసుకుని సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ ఇచ్చింది. ఇవి రివైజ్ చేసిన తరువాత వచ్చిన ఎస్టిమేట్స్ అని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ముఖ్యమంత్రిగారు తుంగతుర్తికి సంబంధించిన స్టేజ్-2కు ప్రారంభోత్సవం చేశారు. ఇది కంటిన్యూటి. దీనిపై చర్చించటానికి ఎమ్.ఎల్.ఎ.లను అసెంబ్లీ సెషన్స్ లోపల పిలిచి మాట్లాడితే క్లారిటీ వస్తుంది. అప్పుడే ప్రజలలో

ఉన్నటువంటి అనుమానాలకు తావులేకుండా చేసినవారవుతారని నేను తెలియచేస్తున్నాను. ఎప్పుడు పిలుస్తారో ఇప్పుడే డేట్ కూడా పేర్కొంటే బాగుంటుందని భావిస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, తప్పకుండా ఈ 4, 5 జిల్లాలకు సంబంధించిన శాసనసభ్యులతో మాట్లాడతాను. ఈరోజో, రేపో టైమ్ చూసుకుని డేట్‌ను నేను ఇన్‌ఫాం చేస్తాను. వీలైనంత తొందరలో పిలిపించి ఏవిధంగా చేస్తే బాగుంటుందో ఆలోచించి నిర్ణయం తీసుకుని దీనిపై యాక్షన్ తీసుకుంటాను.

## మహబూబ్‌నగర్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు త్రాగునీటి సరఫరా

ప్రశ్న నెం. 85 ( 476 )

✓ సర్వశ్రీ శ్రీ జి. జైపాల్‌యాదవ్ (కల్వకుర్తి): గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) రామన్నపాడు ప్రాజెక్ట్‌నుండి మహబూబ్‌నగర్ జిల్లాలోని నాగర్‌కర్నూలు, అచ్చంపేట, కల్వకుర్తిలకు త్రాగునీటిని సరఫరాచేయడానికి ప్రతిపాదన ఏదైనా ఉందా?

(బి) అయితే, దానిని ఎప్పుడు చేపడతారు?

**ముఖ్యమంత్రి తరఫున గనులు, భూగర్భశాఖామంత్రి (శ్రీ పి. శ్రీనివాసరెడ్డి) :**

(ఎ) అవునండీ.

(బి) మహబూబ్‌నగర్ జిల్లాలోనది నాగర్‌కర్నూలు, కల్వకుర్తి, అచ్చంపేట ప్రాంతాలకు త్రాగునీటిని సరఫరా చేసే ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

శ్రీ జి. జైపాల్‌యాదవ్: అధ్యక్షా, కేవలం బోర్లపై ఆధారపడిన మహ బూబ్‌నగర్ జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, ఆత్మకూరులలో మరియు నా నియెజకవర్గంలోకల 208 గ్రామాలకు ఇటీవల రాజీవ్ టెక్నాలజీ మెషిన్ ద్వారా రూ.142 కోట్లకు సంబంధించి ప్రాజెక్ట్ ఒకటి రూపకల్పన చేయటం జరిగింది. రామన్నపాడు ప్రాజెక్ట్‌నుండి పైప్‌లైన్ ద్వారా ఆ గ్రామాలకు మంచినీరు అందించే అవకాశం ఉన్నదా? కల్వకుర్తికి సంబంధించి సత్యసాయిబాబాగారి ద్వారా రూ.12 కోట్లు మంచినీటి కొరకు అందచేయటం జరిగింది. ఈ విషయంలో ఏమైనా ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదా? లేక ఆ ఫండ్స్‌ను ఎక్కడికైనా డైవర్ట్ చేశారా? మహబూబ్‌నగర్‌లో ఉన్నటువంటి ఎన్నో గ్రామాల్లో సి.పి.డబ్ల్యు., ఆర్.డబ్ల్యు.ఎస్., టి.డబ్ల్యు.ఎస్. మొదలగు స్కీమ్స్ గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగించబడుతున్నాయి. ఇంకా ఎన్నో గ్రామాలకు మంచినీరు సరఫరా చేయవలసిన అవసరం ఉంది. 2000-01 సంవత్సరంలో ఆర్.డబ్ల్యు.ఎస్. నుండి మాకు బడ్జెట్ కేటాయించటానికి ఏమైనా అవకాశాలు ఉన్నాయా?

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు జైపాల్‌యాదవ్‌గారు కోరినట్లు రామన్నపాడు బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌నుండి నాగర్‌కర్నూల్, వనపర్తి, కల్వకుర్తి మరియు అచ్చంపేట ప్రాంతాలలో ఉన్నటువంటి 208 గ్రామాలకు మంచినీరు సరఫరాచేయటానికి రూ.142 కోట్లతో ఎస్టిమేట్ తయారుచేయటం జరిగింది. అది ప్రభుత్వ పరిశీలనలో ఉందనే విషయం

ఇదివరకే చెప్పాను. అదేవిధంగా జిల్లాలోని సి.పి.డబ్ల్యు. స్కీమ్స్ మరియు ఇతర స్కీమ్స్‌గురించి గౌరవసభ్యులు అడిగారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మంచినీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి ప్రొటెక్టెడ్ వాటర్ సప్లై చేయటం కోసం 6 స్కీమ్స్ ఇదివరకే మంజూరుచేసి పనులు పూర్తిచేశాము. ఈ 6 స్కీమ్స్ క్రింద 119 గ్రామాలు కవర్ అయ్యాయి. దాదాపు రూ.22 కోట్లు ఖర్చుచేసి పూర్తిచేసిన ఈ స్కీమ్స్ అన్నీ పనిచేస్తున్నాయని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఇతర స్కీమ్స్‌గురించి కూడా వారు అడిగారు. మహబూబ్‌నగర్ జిల్లాలో వివిధ గ్రామాలకొరకు పి.డబ్ల్యు.డి. స్కీమ్స్ 1805 వరకు పనిచేస్తున్నాయి. సత్యసాయిబాబా వాటర్ సప్లై పథకం గురించి అడిగారు. దానికి కూడా ప్రతిపాదన ఉంది. రూ.12 కోట్లు విలువగల ఈ పథకం కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని గ్రామాలకు నీరు అందిస్తుంది. అయితే సోర్స్ అందుబాటులో లేనందున ఇది ఇంకా పరిశీలన స్థాయిలోనే ఉంది.

## విశాఖపట్టణంలో ఇళ్లస్థలాల పట్టాల పంపిణీ

ప్రశ్న నెం . 86 (1118)

Sarvasri K.Hari Babu (Visakhapatnam), N.Indrasena Reddy and M.Dharma Rao(Hanamkonda)

a) Whether it is a fact that thousands of poor people were given house-site pattas in Visakhapatnam city during 1996?

b) Whether the land was handed over to all the Patta-holders; and

c) If not, the reasons therefor?

**MINISTER FOR REVENUE(SRI P.ASHOK GAJAPATHI RAJU):**

a) Yes Madam. About 1029 pattas have been distributed during 1996.

b) No Madam.

c) During 1996, it was proposed to provide house-sites to Weaker Sections in Visakhapatnam city by acquiring certain lands in Vepagunta Village of Visakhaptanam District under L.A.Act 1894. At that time due to certain litigation, the L.A. Proceedings could not be processed further and ultimately the L.A. proceedings were dropped. Due to the fixation of targets for distribution of 3 lakh house-sites by 31-3-1996 the pattas were issued in good faith that Endowment land is available. But due to tenure and other disputes, the possession of land could not be taken. Action is now being taken for allotment of land in Vepagunta village now vested with Simhachalam Devasthanam, which is proposed to be handed over to V.U.D.A.

శ్రీ కె. హరిబాబు: విశాఖపట్నం నగరంలో 1996వ సంవత్సరంలో దాదాపు 1029 మందికి ఇళ్ల స్థలాలు మంజూరుచేయటం జరిగింది, కాని ఇప్పటివరకు వారికి భూములు అందచేయలేదనే విషయాన్ని గౌరవ మంత్రివర్యులు సమాధానంలో చెప్పారు. సింహాచలం దేవస్థానంనుండి భూములను తీసుకుని ఈ పట్టాదారులందరికీ భూములు ఇవ్వటానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సింహాచలం దేవస్థానం భూమి ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్‌వారు చూస్తున్నారా, లేక రెవెన్యూవారు చూస్తున్నారా? రెవెన్యూవారు ఆ భూములను సింహాచలం దేవస్థానంవారివని నిర్ణయించారు. ఎండోమెంట్స్

మినిష్టర్‌గారు ఇక్కడే ఉన్నారు. సింహాచల దేవస్థానం భూములను రక్షించుకోలేకపోతున్నామని వారు విశాఖపట్నంలో ప్రకటించారు. దేవస్థానం భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి కాబట్టి వాటిని అమ్మటానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు.

**ఉ. 9.50**

ఎండోమెంట్స్‌వారు ఆభూమిని అమ్మడానికి ప్రతిపాదన చేసినట్లయితే, మీరు ఎలాగూ పట్టాదారులకు భూమిని ఇవ్వాలని అనుకుంటున్నారు కాబట్టి ఆ భూమిని ఎండోమెంట్స్ నుంచి కొనడానికి ప్రయత్నం చేస్తారా? అమ్మడానికి ఎండోమెంట్స్‌వారు సిద్ధంగా వున్నారా? మీరు ఆ భూమిని కొనడానికి సిద్ధంగా లేకపోయినా దానికి ప్రత్యామ్నాయంగా ఎక్కడైనా పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూమిని కేటాయించడానికి చర్యలు తీసుకుంటారా? వారికి పట్టాలు ఇచ్చి ఇప్పటికే నాలుగు సంవత్సరాలైంది. ఆభూమిని ఎంతకాలంలో వారికి ఇవ్వడానికి మీరు చర్యలు తీసుకుంటారు? ఇది నా మొదటి ప్రశ్న.

రెండవ ప్రశ్న ఏమంటే, రెవెన్యూ మంత్రిగారు రెవెన్యూ సదస్సుల్లో 10 లక్షల పట్టాలు ఇవ్వబోతున్నామని అన్నారు, ఈ అనుభవాన్ని దృష్టిలో వుంచుకుని, ఈ భూసమస్యలు ఉత్పన్నం కాకుండా, రాబోవు కాలంలో ఈ 10 లక్షల పట్టాలకైనా సరే ఇటువంటి సమస్యలు ఎదురుకాకుండా చర్యలు తీసుకుంటారా?

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, 1029 పట్టాలైతే ఇచ్చారు, మొదట భూమి ఉందన్నారు, అయితే తర్వాత లిటిగేషన్‌లో ఇరుక్కుపోయింది, అందుకే it was not possible. They required roughly about Ac.40 of land to accommodate these beneficiaries. We will be trying to scout for land and as soon as we get the land, it will be given.

With regard to the dispute of lands at Simhachalam, the same has been resolved. This land vests with the Devasthanam and the Devasthanam in turn, is governed by the Endowments Act. It is not a Government property. Either way, if it is possible to acquire, we will acquire. Otherwise, we are trying to scout 40 acres of land to accommodate these beneficiaries. If the Hon'ble Member has any suggestion with regard to the availability of lands, he can bring the same to our notice and we will definitely try to accommodate it. It is really unfortunate that at that time when three lakh pattas were given, these 1029 people could not be accommodated. Such things should not arise. We should be more careful in future to get undisputed lands.

## ఎం .సి. హెచ్. సమగ్ర ప్రణాళికలు

క్వశ్చన్ నెం . 87 (256)

సర్వశ్రీ డి .ఉమామహేశ్వరరావు(నందిగామ), ఎ .పి.సూర్యనారాయణరాజు(రాజోల్), పల్లె రఘునాథరెడ్డి, గద్దె బాబూరావు, శీతంశెట్టి వెంకటేశ్వరరావు, ఎన్.ఆంజనేయులు, సి.ముత్యంరెడ్డి, కె.ఆర్.సురేష్‌రెడ్డి, కె.వెంకటరెడ్డి, శ్రీమతి పి.వరలక్ష్మి

గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) హైదరాబాదు మున్సిపపల్ కార్పోరేషన్ ఘనవ్యర్థ పదార్థాల పరిష్కారం, ఆధునిక వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి, కాలువలను శుభ్రపరచడం కోసం కొన్ని సమగ్ర ప్రణాళికలను రూపొందించిన మాట వాస్తవమేనా?

బి) అయితే, ఒక్కొక్క ప్రణాళికకు చేసే నిధుల కేటాయింపుతోబాటు సదరు ప్రణాళికల వివరాలేమిటి?

## మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి( శ్రీ ఎస్. ఎండి.ఫరూక్)

ఎ) అవునండీ.

బి) హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ ఈ క్రింద తెలియజేసిన కార్యక్రమాలను చేపట్టింది.

1) మెగాసిటీ పథకం క్రింద రూ.2800 లక్షల ఖర్చుతో ఘన వ్యర్థ పదార్థాల పరిష్కారం ఆధునీకరణ
2) రూ.1245 లక్షల ఖర్చుతో 66 రోడ్లపై ఆధునిక వీధి దీపాల కార్యాచరణ ప్రణాళిక
3) రూ. 1959 లక్షలతో 5 పెద్ద పార్కులు, 117 కాలనీ పార్కుల అభివృద్ధి
4) కాల్వల అభివృద్ధి కొరకై ఒక ప్రాజెక్టు తయారీలో వుంది.

శ్రీ డి.ఉమామహేశ్వరరావుః- అధ్యక్షా, ఎం .సి.హెచ్ .పరిధిలో ఎంత చెత్త ఉత్పత్తి అవుతోంది, ఎన్ని సానిటరీ కేంద్రాలు పనిచేస్తున్నాయి, గార్బేజ్ తరలింపుకు ఎన్ని ప్రైవేటు సంస్థలు కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్నాయి? తెలియజేయాలని కోరుతున్నాను. బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీము క్రింద ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి? ఎన్నింటిని క్లియర్ చేశారు, ఫైర్ సర్వీస్ సర్టిఫికేట్లు కావాలని బిల్డింగ్ రెగ్యుల రైజేషన్ కోసం వచ్చిన వారిని కార్యాలయాల చుట్టూ తిప్పుతూ, ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం మీదృష్టికి వచ్చిందా? సెమి హైమాస్ట్ లైట్స్ ఎన్ని జంక్షన్ కేంద్రాల్లో ఏర్పాటు చేశారు? మోడరన్ స్ట్రీట్ లైటింగ్ ఎన్ని రోడ్లలో ఏర్పాటు చేయాలి? నాలాలను కబ్జా చేయడం వల్ల మొన్న వచ్చిన భారీ వర్షాల వల్ల కలిగిన ఇబ్బందులను మనం చూశాం, కావున డ్రెయినేజీకి సంబంధించి ఏదైనా యాక్షన్‌ప్లాన్ తయారుచేశారా? నాలాల మీద బిల్డింగులు కట్టిన వారిమీద, అందుకు పర్మిషన్ ఇచ్చిన అధికారుల మీద చర్యలేమైనా తీసుకున్నారా? అని ఈ సభాముఖంగా మంత్రిగారిని అడుగుతున్నాను, దయచేసి సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్ .ఎండి.ఫరూక్ః- వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి నాలుగు ట్రాన్స్‌పోర్టు స్టేషన్స్ వున్నాయి, అవి 1. యూసఫ్‌గూడ, 2.ఇమ్లిబన్, 3. లోయర్ ట్యాంక్‌బండ్, 4.మూసీ రివర్. అదేవిధంగా డంపింగ్ యార్డ్స్ ఆటోనగర్, గోల్కొండ మరియు గంధంగూడలో వున్నాయి. బిఆర్ఎస్, సెల్ఫ్ అసెస్‌మెంట్ గురించి అడిగారు, దానికి సంబంధం లేదు,
వేరే ప్రశ్న వేస్తే సమాధానం చెప్పడం జరుగుతుంది. నాలాల గురించి అడిగారు, ఈమధ్యన కురిసిన భారీ వర్షాల వల్ల, నాలాలు కబ్జాలకు గురి కావడం వల్ల డ్రెయిన్ సరిగా పోవడం లేదు కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు ఈవిషయంపై ప్రత్యేకంగా అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కమిటి రిపోర్టు వచ్చిన తర్వాత నాలాలపై ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్‌గాని, అక్విజిషన్స్ గాని తీసేయడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## మలేరియా నివారణ

క్వశ్చన్ నెం . 88 (325)

శ్రీ డి. గోపాల్(సూర్యాపేట్), డా .ఎం .వి .మైసూరారెడ్డి (కమలాపురం) గౌరవ నీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) ఆంధ్రప్రదేశ్‌లో మలేరియా పాజిటవ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరిగిన విషయం వాస్తవమేనా?
బి) అయితే, దానిని నిర్మూలించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి(డా. ఎస్.అరుణ)**

ఎ) లేదండీ. 2000, జనవరి నుండి ఆగస్టు 18 వ తేదీవరకు, 37,462 మలేరియా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కాగా, 1999లోని అదే కాలంలో 77,099 కేసులు నమోదయ్యాయి. 2000 సంవత్సరంలో మలేరియా పాజిటివ్ కేసులలో 51.4శాతం తగ్గుదల ఏర్పడింది.

బి) మలేరియా నివారణ, నియంత్రణ కోసం ప్రభుత్వం ఈ క్రింది చర్యలను చేపట్టింది.

1. ముందుగానే కేసులను కనుగొని, సకాలంలో చికిత్స చేయడం
2. ఇండోర్ రెడిడ్యూయల్ స్ప్రే కార్యకలాపాలు
3. యాంటీ లార్వల్ చర్యలు
4. ఫాగింగ్ కార్యకలాపాలు
5. ఆరోగ్య విద్య.

డా .ఎం .వి.మైసూరారెడ్డి:– స్పీకర్ మేడమ్, ఆంధ్రప్రదేశ్‌లో మలేరియా పాజిటివ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరిగిన విషయం వాస్తవమేనా? అని మేము అడిగితే, లేదండీ అని మంత్రిగారు సమాధానం చెప్పారు. ఈ విషయానికి సంబంధించి హిందుస్థాన్ టైమ్స్‌లో "కాగ్" రిపోర్టు వచ్చింది. వీరి అంచనా ప్రకారం కేసులు ఇంకా ఎక్కువగా వున్నాయి. This must be much higher అని అందులో ఇవ్వడం జరిగింది. The number of malaria positive cases increased sufficiently in Andhra Pradesh. Andhra Pradesh, Arunachal Pradesh, Haryana, Orissa, Rajasthan and Tripura were identified as epidemic prone and worst affected States. అని కాగ్ రిపోర్టులో ఇచ్చిన తర్వాత కూడా మంత్రిగారు ఈసభలో సమాధానం చెబుతూ కేసులు లేవని చెప్పడం చాలా అన్యాయంగా వుంది. నివారణ చర్యల గురించి చెప్పారు. ఆ రిపోర్టు ప్రకారం కూడా there was severe shortage of staff particularly laboratory staff and anti malarial programmes were affected.

మంత్రిగారేమో స్ప్రేయింగ్ చేయిస్తున్నామని అంటున్నారు. రాష్ట్రంలో దోమపోటు, కరెంటు పోటు ఈ రెండు పోటులతో ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. మంత్రిగారు దీనిమీద చొరవ తీసుకుని చర్యలు తీసుకుంటే గాని మలేరియా ఇరాడికేట్ కాదు. ఎక్కడపడితే అక్కడ చాలామంది ఈ మలేరియా వల్ల బాధ పడుతున్నారు. ట్రైబల్ ఏరియాల్లో అయితే ఈ మలేరియా వ్యాధి బారిన పడిన వారికి బియ్యం ఇస్తుండేవారు, ఇప్పుడు ఆ బియ్యం కూడా ఇవ్వడం లేదు. స్ప్రేయింగ్‌గాని, యాంటీ లార్వల్ చర్యలు ఏమాత్రం తీసుకోవడం లేదు. పర్సనల్‌గా నేను కూడా మలేరియా బాధితున్నే. ఒక శాసనసభ్యునికి నాకే ఈవిధంగా

వుంటే, రాష్ట్రంలో  ఇంకా ఎన్ని ఎక్కువ పాజిటివ్ కేసులున్నాయో ఒకసారి అర్థం చేసుకుని, దానిమీద కాన్‌సన్ట్రేషన్ చేసి రాష్ట్రంలో మలేరియా ఇరాడికేషన్ ప్రోగ్రాముకు ఏమైనా ఖర్చు చేయడానికి చర్యలు తీసుకుంటారా?

ఉ. 10.00

దీనియొక్క కంట్రోల్ ప్రోగ్రామ్ పోయింది.  మలేరియా ఎరాడికేషన్ ప్రోగ్రామ్ చేయవలసిన అవసరం ఉంది.  ప్రభుత్వం మలేరియా ఎరాడికేషన్ ప్రోగ్రామ్ చేపడుతుందా?  ఊరికే జన్మభూమిలో వైద్య సలహాలు ఇస్తారా?

డా.ఎస్.అరుణః అధ్యక్షా మలేరియా నివారణ క్రింద 1999-2000 సంవత్సరంలో రు.62.13కోట్లు కేటాయించబడింది. జాతీయ మలేరియా నివారణ కార్యక్రమంలో 1999-2000 సంవత్సరంలో రు.6కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వాటా క్రింద ప్లాన్ బడ్జెట్‌లో కేటాయించబడింది.    మలేరియా నిర్ధారణ కొరకు  రెండు సార్లు పాజిటివ్‌గా వచ్చినట్లయితే, అది పాజిటివ్ సెక్టార్ క్రింద గుర్తించడం జరుగుతుంది.  అటువంటి వారు 60వేల మంది ఈ సెక్టార్‌లో ఉన్నారు.  ముఖ్యంగా హైరిస్క్ ఏరియాలను హైదరాబాదు, విశాఖపట్టణం, విజయవాడ, వరంగల్, నల్గొండ, ఖమ్మం, కృష్ణా, గుంటూరు, కర్నూలు పట్టణాలలో గుర్తించడం జరిగింది.  అక్కడ ప్రత్యేక శ్రద్ధ చేపట్టడం జరిగింది.  గౌరవసభ్యులు చెప్పినట్లుగా గ్రామీణ ప్రాంతాలలో, గిరిజన ప్రాంతాలలో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్సును అపాయింట్ చేయడం జరిగింది.  వారు, వారికి కేటాయించిన ప్రాంతాలను సందర్శించి వ్యాధి నిర్ధారక పరీక్షలు చేయడం, మందులు ఇవ్వడం, ప్రివెంటివ్ మెజర్స్   తీసుకోవడం జరుగుతుంది.  గిరిజన ప్రాంతాలలో 6008 మంది ఆరోగ్య సామాజిక కార్యకర్తలను నియమించడం జరిగింది.  అంతే కాకుండా ఫీవర్ ట్రీట్‌మెంట్ డిపోల ద్వారా టీచర్స్ దగ్గర ప్రివెంటివ్ మెడిసెన్సును పంపకం చేయడం జరుగుతుంది.  అటువంటివి 2662 సెంటర్సును పెట్టడం జరిగింది.  డ్రగ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్ ద్వారా సర్పంచ్‌ల  వద్ద ఈ యాంటీ మలేరియా మందులు పెట్టడం జరుగుతుంది.  అటువంటివి 4606 గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో పెట్టడం జరిగింది.  అడిషనల్ మైక్రోస్కోపిక్  సెంటర్సు ప్రీవియస్‌గా తక్కువగా ఉన్నందు వల్ల, ఓపెన్ చేయడం జరిగింది.  ఇటువంటివి 1232 సెంటర్లను రాష్ట్ర వ్యాప్తంగా ఓపెన్ చేయడం జరిగింది.  రాష్ట్ర వ్యాప్తంగా  యాంటీ లార్వెల్ మెజర్స్, యాంటీ వెక్టర్ మెజర్స్, మాలథోన్ స్ప్రే, బెతిక్స్ స్ప్రే చేయడం జరిగింది.  అలాగే జంబూజియా ఫిష్‌ను వేయడం జరుగుతుంది.  ఫాగింగ్ కూడా జరుగుతుంది.  యాంటీ మలేరియా మంత్ క్రింద ఒక నెలను తీసుకొని, ఆ నెలలో దీని గురించి, ప్రజల అవగాహన కొరకు ఆరోగ్య శిబిరాలు కండక్ట్ చేయడం జరుగుతుంది.  లాస్ట్ జూలైలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగింది.  పిల్లలకు అవగాహన కొరకు ఎస్సే రైటింగ్, డిబేట్, ర్యాలీస్ పెట్టడం జరిగింది.  అలాగే స్వచ్ఛంద సంస్థలు, ఇతర ప్రభుత్వ శాఖలు దీనిలో సమర్థవంతంగా పనిచేస్తున్నాయి.  అదే విధంగా ప్రభుత్వం అన్ని విధాల చర్యలు  తీసుకోవటం, ప్రతి వారం కూడా ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేయడం జరుగుతుంది.  లాస్ట్ ఇయర్ మీద కంటే ఇప్పుడు 51.2 శాతం తగ్గింది. గౌరవ సభ్యులు, వారిది పాజిటివ్ కేస్ అని చెబుతున్నారు.  నేను డాక్టర్‌నే కాబట్టి వారికి ట్రీట్‌మెంట్  చేయడానికి రెడీగా ఉన్నాను.

డా.ఎమ్.వి .మైసూరారెడ్డిః నేనూ డాక్టర్‌నే కాబట్టి వారి వైద్యం నాకు అవసరం లేదు.  వారు చెప్పిన ప్రోగ్రామ్ రాష్ట్రం అంతా ఇంప్లిమెంట్ అవుతుందా?  ఏ ఒక్క శాసనసభ్యుడు ఒప్పుకున్నా, నేను కూడా ఒప్పుకుంటాను.  ఆ ప్రోగ్రామ్ ఎక్కడా కూడా ఇంప్లిమెంట్ కావడం లేదు.

## కదిరి, ముష్కిన్ షా బాబా దక్కనీ దర్గాలో అక్రమ నిర్మాణం

క్వశ్చన్ నెం .  90  (1110)

సర్వశ్రీ అసదుద్దీన్ ఒవైసీ (చార్మినార్), అక్బరుద్దీన్ ఒవైసీ(చాంద్రాయణగుట్ట), సజ్జాద్ (కార్వాన్)
గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎ. అనంతపురం జిల్లా, కదిరిలో ముష్కిన్‌షా ఆలీబాబా దక్కనీ వద్దగల దర్గాకు సర్వే నెం .54-2లో 3 ఎకరాల 92 సెంట్ల విస్తీర్ణం గల భూమి ఉన్నమాట వాస్తవమేనా?

బి. ఆ సంస్థకు చెందిన సదరు భూమిపై అక్రమ శాశ్వత భవన నిర్మాణాలు వెలసిన మాట కూడా వాస్తవమేనా?

సి. అయితే అక్రమ నిర్మాణాలపై తీసుకున్న చర్య ఏమిటి?

డి. తీసుకోనట్లయితే అందుకు గల కారణాలేమిటి?

**మున్సిపల్ పరిపాలన, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖా మంత్రి(శ్రీ ఎన్.ఎమ్‌డి.ఫరూక్)**

ఎ. లేదండీ

బి. లేదండీ

సి. ఈ ప్రశ్నకు తావు లేదు.

డి. ఈ ప్రశ్నకు తావు లేదు.

جناب سید سجاد - کدرری کے پاس جو زمین ہے وہ او قاف کی زمین ہے لیکن منسٹر صاحب اپنے جواب میں کہا کہ یہ زمین او قاف کی نہیں ھے - یہ زمین درج رجسٹر ڈ ہے - اس کا ذکر خود گورنمنٹ گزٹ میں ہے - وقف بورڈ میں کس طریقہ سے دھاندلیاں ھو رہی ھے عوام کو معلوم ھو رہا ہے - خود کدرری کے مسلمانوں نے ھمیں گزٹ لا کر بتایا ہے - میں حکومت سے مطالبہ کرتا ھوں کہ شہر حیدرآباد سے ایک آفیسر کو بھیج کر اس کی انکوائری کروائی جائے - حقائق معلوم ھو جائینگے - او قاف کی کروڑہا روپیوں کی جائیدادیں تباہ و برباد ہو رہی ہیں - منسٹر صاحب نے شہر حیدرآباد کے ایم ایل ایز کی ایک میٹنگ طلب کرنے کا وعدہ کئے تھے لیکن وہ میٹنگ آج تک بھی طلب نھیں کی گئی - محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ حکومت کی توجہ مبذول کروانا چاھتا ھوں کہ شہر حیدرآباد سے کدرری کیلئے ایک آفیسر کو روانہ کریں وہ تحقیقات کر کے اس کی رپورٹ آپ کو دیگا - اس سے تمام حقائق معلوم ھو جائینگے - او قاف کے اندر کئی دھاندلیاں ھو رہی ھیں -

جناب این ایم فاروق - سید سجاد صاحب نے کدرری کی زمین کے تعلق سے کہہ رہے ھیں کہ اس کا اندراج گزٹ میں موجود ہیں - او قاف کے ریکارڈ کے مطابق یہ زمین گورنمنٹ کی ہے - اگر سجاد صاحب آپ کے پاس گزٹ ہے تو مجھے دیجئے میں ضرور اس پر کاروائی کرونگا -

جناب سید سجاد - موسی رام باغ کی زمین کے تعلق سے جواب دیجیے -

جناب این ایم فاروق - موسی رام باغ کے تعلق سے جو سوال پوچھے ہیں یہ او قاف کے ریکارڈ کے مطابق گورنمنٹ کی زمین ہے -

శ్రీ ఎన్.ఎమ్.డి.ఫరూక్‌: నేను ఆల్‌రెడీ చెప్పాను. ఆ భూమి గవర్నమెంటుకు సంబంధించినది. వారు వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ల్యాండ్ అని అంటున్నారు. ఆ విధంగా వక్ఫ్ రికార్డ్సులో మాత్రం లేదండి.

## ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీలో స్త్రీలకు శిక్షణ

క్వశ్చన్ నెం . 89 (650)
సర్వశ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎ . మహిళలకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో శిక్షణనిచే పథకం అమలు చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నదా?

బి.	ఉంటే వివరాలేమిటి?

**ముఖ్యమంత్రి తరపున ఆర్థిక శాఖామంత్రి (శ్రీ పై.రామకృష్ణుడు)**

ఎ .	అవును, మహాశయా.

బి.	ఒక పథకం ఆంధ్ర ప్రదేశ్ మహిళా కోపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ వారి ఆధ్వర్యంలో 88-89 నుంచి అమలులో ఉన్నది.

తెలుగు బాల మహిళా ప్రగతి ప్రాంగణం వారు ఒక కంప్యూటర్ డిప్లొమా కోర్సు నిర్వహిస్తున్నారు. ఈ పథకం నార్వేజియన్ ఏజన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భారత ప్రభుత్వం, సమగ్ర గ్రామీణాభివృద్ధి సంస్థ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ మరియు పట్టణాభివృద్ధి శాఖల సంయుక్త సహకారంతో అమలు జరుగుతున్నది.

1988-89 నుండి 1999-2000 వరకు 12 సంవత్సరాలలో 1870 మంది విద్యావంతులైన మహిళలకు రు.298.31లక్షల ఖర్చుతో కంప్యూటర్ ప్రోగ్రామ్‌లో శిక్షణ నివ్వటం జరిగింది.

ప్రస్తుత సంవత్సరమునకు 372 మంది మహిళలకు రు.22.41లక్షల ఖర్చుతో శిక్షణనిస్తున్నారు.

ఇంకా 20 మంది మహిళలకు ఆర్థిక స్వావలంబన కలిగించే ఉద్దేశ్యంతో ఇంటర్నెట్ కేఫ్‌లు ఏర్పాటు చేసుకుని నిర్వహించుకునే సామర్థ్యం కలిగే రకంగా నేషనల్ ఇండస్ట్రీస్ కార్పోరేషన్ ద్వారా శిక్షణ నిర్వహించబడుతోంది.

శ్రీ శీతంసెట్టి వెంకటేశ్వరరావు: అధ్యక్షా, ఇవి రాష్ట్ర స్థాయిలో మాత్రం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలోను, ఇంకా చదువుకున్న విద్యావంతులైన స్త్రీలు చాలామంది ఉన్నారు. వారి గురించి జిల్లాస్థాయిలో, గ్రామీణ స్థాయిలో కూడా ఈ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారా? ముఖ్యమంత్రిగారు దావోస్ పర్యటన ముగించుకొని వచ్చిన తరువాత ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని అన్ని ప్రాంతాలలో విస్తరింప చేస్తామన్నారు. అది ఏ దశలో ఉంది? గౌరవ మంత్రిగారు తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పై .రామకృష్ణుడు: మహిళలలో కూడా ఈ కంప్యూటర్ నాలెడ్జి పెరగవలసిన అవసరం ఉంది. అందు చేత ఆల్‌రెడీ స్టార్ట్ చేయడం జరిగింది. రాష్ట్రంలో పలు గ్రామీణ ప్రాంతాలలో ఇది విస్తరింపచేయడానికి ప్రభుత్వం పరిశీలిస్తుంది.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము 1)

## జీరో అవర్

శ్రీ టి.జీవన్‌రెడ్డి: అధ్యక్షా, ఇది గౌరవ హోమ్ మంత్రిగారికి సంబందించినది. రాష్ట్రంలో పెంచిన విద్యుచ్ఛక్తి చార్జీలకు నిరసనగా గత మాసం 28వ తేదినాడు కాంగ్రెసు పార్టీ, వామపక్ష పార్టీలు కలిసి ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు .

ఉ. 10.10

'చలో అసెంబ్లి ' కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా జలియన్‌వాలాబాగ్ సంఘటనను మరిపించే విధంగా , బషీర్ భాగ్ చౌరస్తాలో, రాష్ట్రప్రభుత్వం పాశవికంగా, పోలీసు మాన్యుయల్‌కు విరుద్దంగా, ప్రత్యక్షంగా కాల్పులు జరిపిన దారుణ మారణ కాండను 'తేజ ' టివి . ప్రత్యక్షంగా ప్రసారం చయడంతో ప్రజలు వీక్షించడం జరిగింది . ఈ సందర్భంగా సభలో చర్చ జరిగినప్పుడు వాస్తవాలను వెలికితీయడానికి ఒక సిట్టింగ్ జడ్జిచేత న్యాయవిచారణ జరిపిస్తే బాగుంటుందని ప్రతిపక్షాలు సూచించినప్పుడు గౌరవ హోం మంత్రిగారు తేజ టి.వి. వాస్తవాలను ప్రత్యక్షంగా ప్రసారం చేయడం జరిగింది – రాష్ట్రప్రజలు కుడా వీక్షించారు – కాబట్టి, న్యాయవిచారణ అవసరం లేదని చెప్పారు . కాని, వాస్తవంగా , ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్నది ఏమిటంటె, – తేజ టి.వి . బషీర్‌భాగ్ చౌరస్తాలో రాష్ట్రప్రభుత్వం జరిపిన మారణకాండను ప్రత్యక్షంగా ప్రసారం చేయడంతోబాటుగా, రికార్డు చేసిన క్యాసెట్స్‌ను పలు ప్రాంతాలలో స్థానిక ంగా వుండె, కేబుల్ ఆపరేటర్స్ వారియొక్క ప్రసారసాధనాల ద్వారా ప్రసారం చేయాలని అంటె, స్థానికంగా వున్న పోలీసు అధికారులు అక్కడి కేబుల్ ఆపరేటర్స్‌పై ఒత్తిడి తీసుకువచ్చి, కేవలం ప్రభుత్వానికి అనుకూలంగా వున్న సంఘటనలను మాత్రమే చూపాలంటున్నారు . రాష్ట్రప్రభుత్వ దమన నీతికి నిదర్శనంగా నిలిచిన సంఘటనలు, అమాయక పేద ప్రజల ప్రాణాలను బలిగొన్న సంఘటనలను ప్రదర్శించకుండా పోలీసులు ఒత్తిడి తీసుకువస్తున్నా . నిన్నటిరోజున ఖమ్మం జిల్లాలో కేబుల్ ఆపరేటర్స్ అందరు కూడా ఇందుకు నిరసన వ్యక్తంచేశారు . స్థానికంగా వుండె పోలీసు అధికారయంత్రాంగానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తంచేశారు . ఒకవైపు ప్రభుత్వం తాము పారదర్శకతకు నిదర్శనంగా నిలుస్తామని అంటూ వాస్తవాలను తెలియచేయడంలేదు . టివి రాకార్డెడ్ క్యాసెట్స్‌ను ప్రదర్శించకుండా ఒక కేబుల్ ఆపరేటర్‌పై పోలీసు యంత్రాంగమే కాకుండా, స్వయంగా జిల్లాకలక్టర్సు కుడా కొన్ని సంఘటనలను ఎడిట్‌చేసి, ఏవి అయితే ప్రభుత్వానికి అనుకూలంగా వున్నాయో వాటిని మాత్రం ప్రదర్శించేవిధంగా వారు ఒత్తిడి తీసుకురావడం జరిగిందని మీద్వారా గౌరవ హోం మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను . సిట్టింగ్ జడ్జిచేత న్యాయవిచారణ దానిపై చేయించండి? ఎప్పుడు అయితే అసెంబ్లి ప్రొసీడింగ్సు లైవ్‌గా చూపిస్తున్నారో, అలాగే దీనిని కూడా , వాస్తవాలు రికార్డు అయి వున్నాయి కాబట్టి, అటువంటి సంఘటనలను ఎందుకు ప్రదర్శించనీయడంలేదు . న్యాయవిచారణకొరకు ఈ ప్రభుత్వం ఎందుకు వెనుకడుగువేస్తోంది . నిన్న రాత్రి 10 గంటలకు తేజ టివి . ప్రత్యేక వార్తల్లో ఒక ఐదు నిముషాలు దీని గురించి చూపడ ం జరిగింది . ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరువాలి . ఇప్పటికైనా మీకు ప్రజాస్వామ్యంపై విశ్వాసం వుంటె, నిజంగా పోలీసు యంత్రాంగం తొందరపాటుగా కాల్పులు జరిపాయనే అభిప్రాయం వుంటె, మీరు న్యాయవిచారణకు ఆదేశించాలి . వాస్తవాలను వెలుగులోకి తేవాలని మీ ద్వారా కోరుచున్నాను .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ – దయచేసి, జీరో అవర్‌లో ఒక సబ్జెక్టు అనేది వుండదు . జీరో అవర్‌లో నార్మల్‌గా మెన్షన్ చేయడానికి మీరు అవకాశం ఇస్తుంటారు . సబ్జెక్టు డీటేల్స్‌లోకి పోవాలంటె టైమ్ పడుతుంది . అందుకని మేము నోట్ చేసుకున్నాము . కాబట్టి, మీరు ఒక ప్రొసీజరును ఎడాప్టు చేసి, గైడ్ చేయండి? అప్పుడు మేము ప్రిపరేషన్‌లో వస్తాము . కరక్టు జవాబు చెప్పగలుగుతాము . స్పెసిఫిక్‌గా ఏది అయితే చెప్పగలుగుతారో దానిని నోట్ చేసుకున్నాము . దాని విషయంలో ఎక్కడ కూడా ఎవరు కూడా ఆపలేదు . ఎక్కడా చెప్పలేదు . స్పెసిఫిక్‌గా వుంటె చెప్పండి? మీరు ఏవిధంగా చూశారో మేము కూడా అదే విధంగా చూశాము .

(అంతరాయం )

శ్రీ వి . వెంకటేశ్వరరావు(కొత్తగూడెం) :- మా ఖమ్మం జిల్లాలో ఎస్పిగారు చెప్పారు - కలక్టరు చెప్పారు .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ :- నేను కుడా చూశాను . ఖమ్మం జిల్లా గురించి ప్రత్యేకంగా చెప్పారు . ఎంక్వయిరి చేయుస్తాను . ఎవరూ , ఎవరిని ఎక్కడా ఆపడానికి వీలు లేదు . మేము కొంత చూశాము . ఎందుకు ఆపారనేది కనుక్కుంటాను . ఆ ఇన్ఫర్మేషన్ తెప్పిస్తాను .

శ్రీ టి . జీవన్ రెడ్డి;- మీరు న్యాయవిచారణకు ఎందుకు అంగీకరించడం లేదు . ఒక వైపు పారదర్శకత వుందని, ఇంకోవైపు ఆపుతున్నారు ...

(అంతరాయం )

శ్రీ డి . నాగేందర్ :- స్పెసిఫిక్‌గానే ఇన్ఫర్మేషన్ అడిగారు .

శ్రీ జి . రామకృష్ణారెడ్డి (పెద్దపల్లి):- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో వివిధ పట్టణాలలో చాలా కార్పొరేట్ కళాశాలలు వస్తున్నాయి . నలంద, నారాయణ, వికాస్ లాంటి కళాశాలలు కోకొల్లలుగా వెలసి, విద్యార్థుల నుండి అధికంగా ఫీజులు వసూలు చేసి, మానసికంగా ఆందోళనకు గురి చేసి, వివిధరకాలుగా ఇబ్బంధులకు గురి చేస్తున్నారు . వారు ఏవిధంగా ఇబ్బంధుల పాలు చేస్తున్నారో నేను ఒక సంఘటనను మీ దృష్టికి తెస్తున్నాను . మా కరింనగర్ జిల్లాలో, హుజూరాబాద్ పట్టణంలో, కట్టా సుహాసిని అనే అమ్మాయి ఇంటర్‌మీడియేట్‌లో అత్యధికంగా మార్కులు సంపాధించి, విజయవాడ దగ్గర న్యూ చైతన్యకాలేజీలో జాయిన్ అయింది . జాయిన్ అయిన తరువాత అక్కడ ఎన్నో ఇబ్బందులకు గురి చే యడం జరిగింది . ఆ ఇబ్బంధులకు తట్టుకోలేక ఆమె తల్లిదండ్రులకు ఉత్తరం వ్రాసింది . తల్లిదండ్రులకు ఉత్తరం పోకుండా చేశారు . ఒక అమ్మాయిచేత లెటర్ పంపిస్తే, అక్కడికి ఆమె తండ్రి ఆ కళాశాలకు వచ్చాడు . ఆగస్టు 5వ తారీఖున కళాశాల గేటు దగ్గర వుంటె, ఉదయం 11 .00 గంటలకు వస్తే, అక్కడ వున్నవారు కాలేజీలోకి ఎంటర్ కానీయకుండా చేసి, కనీసం ఆ అమ్మాయి తండ్రి అక్కడకు చేరుకున్నాడనే విషయం కూడా అమ్మాయికి చేరకుండా చేశారు .

ఉ. 10.20

ఈ అమ్మాయి తండ్రి కళాశాల ముందు ఉన్నప్పుడే, ఆ అమ్మాయి ఉరి వేసుకున్న సంఘటన జరిగింది. అయినా కూడా ఆ విషయాన్ని అమ్మాయి తండ్రికి చెప్పకుండా, విజయవాడలోని ఒక లాడ్జిలో ఆ తండ్రిని రెండు రోజుల పాటు బంధించారు. హోంమంత్రిగారు వినాలని కోరుతున్నాను. ఆ రకంగా రెండు రోజుల పాటు బంధించిని తరువాత, ఆ కుటుంబ సభ్యులను పోలీసుల ద్వారా పిలపించి, శవాన్ని తెచ్చిన తరువాత, పోలీసు యంత్రాంగం డెడ్ బాడీని అక్కడే పెట్టి, పది అంకెలు లెక్కపెట్టేలోగా తీసుకుపోకపోతే, అక్కడే ఖననం చేస్తామని బెదిరించారు. పోలీసులు కళాశాల సిబ్బందితో కుమ్మక్కయి, కేసులను ఎత్తివేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటువంటి కళాశాల సిబ్బంది మీద చర్య తీసుకోవాలి. రు. 20 వేల నుంచి రు. 40 వేల వరకూ సంవత్సరానికి ఫీజుల రూపంగా వసూలు చేస్తూ విద్యార్థులకు సరైన వసతులు కల్పించడం లేదు. గవర్నమెంటు కాలేజీలలో 10 సీట్లు పెంచాలంటే సెక్రెటరీ పర్మిషన్, గవర్నమెంట్ పర్మిషన్ కావాలి. దానిని చాలా ఇబ్బందులు ఉన్నాయి. కానీ ప్రయివేటు కాలేజీలలో వేల మంది విద్యార్థులను చేర్చుకుంటున్నారు. 4౦ వేల మంది వరకూ రాష్ట్రవ్యాప్తంగా ఈ కళాశాలలో చదువుతున్నారు. ఏ విధంగా వారికి పర్మిషన్ లభిస్తుంది, విద్యార్థులకు ఇచ్చే సౌకర్యాలు ఎట్లా ఉంటున్నాయి, అనే విషయాన్ని పరిశీలించాలని

కోరుతున్నాను. అన్ని కాలేజీలలో ఏ విధంగా ఇబ్బందులు ఉన్నాయో, విద్యార్థులు ఏ విధంగా మానసికంగా వేదనకు గురి అవుతున్నారో చూడాల్సిన అవసరం ఉంది. అసలు ఈ కళాశాలలను ఇంటర్‌మీడియెట్ బోర్డు నడుపుతున్నదా, ప్రయివేటు వారు నడుపుతున్నారా అనేది ఆలోచించవలసి వచ్చేట్లుగా పరిస్థితి తీవ్రంగా ఉంది. పోలీసుల నిర్లక్ష్య వైఖరితో అమాయకులు ఆత్మహత్యలు చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. వీటిపై సమగ్రంగా విచారణ చేసి, వారి మీద చర్యలు తీసుకోవాలి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: వారు చెప్పిన సమాచారాన్ని నోట్ చేసుకున్నాను. సమాచారం తెప్పించుకుని దానిపై గౌరవ సభ్యునికి వివరాలు అందచేస్తాను.

جناب سید سجاد-طوفانی بارش کی وجہ سے درگم چیرو کے پاس ایک مسجد شہید ہوگئی ہے-وہاں پر ایک درگاہ حضرت جلال الدین صاحب رحمتہ اللہ علیہ کی ہے -اس مسجد کو دیکھنے کیلئے نہ ہی چیرمن وقف بورڈ اور نہ ہی وقف منسٹر صاحب کو توفیق ہوئی-میں حکومت سے مطالبہ کرتا ہوں کہ اس مسجد کی فوری تعمیر کی جائے-کیونکہ دوسرے محکموں کی نظر اس زمین پر ہے- اگر اس مسجد کو دوبارہ تعمیر نہیں جائیگی تو مسلمان احتجاج کرینگے- ہماری پارٹی بھی احتجاج کریگی- یہ مسجد 450 سالہ پرانی ہے اس مسجد کی تعمیر تاناشاہی کے دور کی ہے- مسجد جہاں چاہے وہاں پر تعمیر نہیں کی جاتی- اگر کوئی مسلمان زمین خرید کر مسجد بنانے کیلئے تحفہ دیتا ہے تو وہاں پر مسجد تعمیر کی جاسکتی ہے-لیکن کوئی ناجائز زمین پر مسجد تعمیر نہیں کی جاسکتی- میں وزیر اوقاف سے مطالبہ کرتا ہوں کہ وہ مسجد کو جاکر دیکھیں اور اس مسجد کو حکومت کے پیسے سے تعمیر کریں- وقف بورڈ کے چیرمن کو توفیق نصیب نہیں ہوئی اور نہ ہی منسٹر صاحب کو توفیق نصیب ہوئی کہ اس مسجد کو جاکر دیکھیں-میں حکومت سے مطالبہ کرتا ہوں کہ فوری اس مسجد کو دوبارہ تعمیر کی جائے اور اس مسجد کے پاس جو درگاہ ہے اس کو بھی تعمیر کریں -

جناب این ایم فاروق- سجاد صاحب جو کہہ ہیں میں اس کو نوٹ کرلیا ہوں- آپ بالکل بے فکر رہیئے میں خود جاکر معائنہ کرونگا- میرے اسمبلی حلقہ میں طوفانی بارش کی وجہ سے کافی نقصانات ہوئے تھے میں اس دورہ میں مصروف تھا میں معافی چاہتا ہوں میں ضرور اس مسجد کو جاکر دیکھونگا-

\- ___

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా, మన రాష్ట్రంలో రేషన్ బియ్యం సరఫరా చేసేందుకు గాను ఉన్న రేషన్ కార్డుల వ్యవస్థకు బదులుగా దాని స్థానంలో కూపన్ల విధానం పెట్టి, కూపన్ల ద్వారా నిత్యావసర వస్తువులను పంపిణీ చేసే విధానం తెస్తున్నట్లు మంత్రి జనార్ధన రెడ్డిగారు ప్రకటించారు. దీని వల్ల రాష్ట్రంలో గల పేదలు, మధ్యతరగతి వారు, బడుగు, బలహీన వర్గాల వారికి తీరని నష్టం కలిగే ప్రమాదం ఉంది. సెప్టెంబరు, 1వ తేదీ నుంచి ఈ పద్ధతిని అమలు చేస్తామని ప్రభుత్వం

చెబుతున్నది. దాని వల్ల పేదలకు తీరని నష్టం కలుగుతుంది. ఈ విధానం ప్రపంచ బ్యాంకు ఒప్పందం మేరకు జరుగుతున్నది. రేషన్ కార్డులను ఎత్తివేయడం, బియ్యం ధర పెంచడం జరిగింది అనేది స్పష్టంగా అర్థం అవుతున్నది. 1997 జులై 26న మన రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఒప్పందంలో భాగంగా తీసుకుంటున్న నిర్ణయమా? ఈ కూపన్ల పద్ధతి ద్వారా నిత్యావసర వస్తువులు అందరికీ అందవు. మధ్యదళారులు, వ్యాపారులకు ధారాదత్తం చెయ్యడానికి ఈ ప్రభుత్వం పూనుకుంటున్నది. కూపన్ల విధానాన్ని నిలిపేసి, యథాతథంగా ప్రజా పంపిణీ వ్యవస్థను గతంలో మాదిరిగానే అమలు జరపాలి. రేషన్ కార్డుల ద్వారానే అమలు చెయ్యాలి ఇదంతా ప్రపంచ బ్యాంకు ఒప్పందంలో భాగంగా చేస్తున్నారు.

డా. ఎన్. జనార్దన రెడ్డిః ఇది సత్యదూరం . అయినా నోట్ చేసుకున్నాను.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, వారికి మైక్ కట్ అయింది. మైక్ ఇవ్వండి.

శ్రీ సున్నం రాజయ్యః లక్షలాది కుటుంబాలు బజారున పడి నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఉంది. ప్రజా పంపిణీ వ్యవస్థ బాగా ఉండాలంటే రేషన్ కార్డుల విధానమే ఉండాలి. ప్రపంచ బ్యాంకు విధానాలు కాదు. 8 కోట్ల కుటుంబాలు బజారున పడతాయి. శాసన సభ జరుగుతోంది. ఇక్కడ చెప్పకుండా, అఖిల పక్ష సమావేశం పెట్టకుండా, ఈ రకంగా చేస్తున్నారు. చర్య తీసుకోవాలి.

శ్రీ నోముల నర్సింహయ్యః వారికి మైక్ రాలేదు. ఇవ్వండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః సత్యదూరం అయినా కూడా నోట్ చేసుకున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. డేవిడ్ రాజు(సంతనూతలపాడు)ః అధ్యక్షా, గత నెలలో వచ్చిన భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రకాశం జిల్లాలో పంచాయతీ రాజ్ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు అన్నీ కూడా చాలా ఘోరంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా చెన్నేరు రిజర్వాయరు మీద ఓగేరు మీద క్రొత్తగా వంతెన నిర్మాణం జరుగుతోంది. వరదల వల్ల రవాణా పూర్తిగా స్థంభించిపోయింది. ప్రకాశం జిల్లాలో అనేక పంచాయతీ రాజ్ , ఆర్ అండ్ బి రోడ్లలో రవాణా స్థంభించిపోతున్నది. మా జిల్లాలో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. అక్టోబరు, నవంబరు నెలలలో తిరిగి వర్షాలు, తుఫానులు వచ్చే ప్రమాదం ఉంది కనుక వెంటనే ఈ జాతీయ రహదారి మీద ఓగేరు మీద వంతెన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చెయ్యాలి. మా నియోజక వర్గంలో చాలా రోడ్లు దెబ్బతిన్నాయి. మా నియోజక వర్గంలోని చీమకుర్తి మండల కేంద్రంలో దర్శి ముఖ్యమైన రోడ్డు. 50 గ్రామాల ప్రజలకు సంబంధించి ట్రాన్స్‌పోర్ట్ జరుగుతుంటుంది. మొన్న వచ్చిన వరదల వల్ల ఆ మధ్యలో గల భూమపల్లి వాగు మీద అయిదు, ఆరు అడుగుల వరకు నీరు ప్రవహించి, వారం రోజుల పాటు పూర్తిగా రవాణా స్థంభించిపోయింది. ఆప్రాంత ప్రజలందరూ చాలా ఇబ్బందులు పడడం జరిగింది.

ఉ. 10.30

ప్రతి సంవత్సరం కూడా వర్షాల వల్ల, వరదలు వచ్చినప్పుడు ఇలాంటి పరిస్థితి సంభవిస్తున్నది. కాబట్టి భీంపల్లి వాగు మీద హై లెవల్ బ్రిడ్జిని నిర్మాణం చేయించి ఈ సమస్యను పరిష్కారం చేయించవలసిందిగా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే చీమకుర్తి మండల్ పరిషత్తుకు సంబంధించి కోట్లాది రూపాయలు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన గెలాక్సీ గ్రానైట్ గనుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నది. మండల పరిషత్తుకు సంబంధించి రావలసిన 37.5 శాతం సెస్ నిధులు ప్రభుత్వం నుంచి దాదాపు రు. 4.00 కోట్లు మా చీమకుర్తి మండలానికి రావలసిన అవసరం ఉంది. ఆ నిధులు రానందువల్ల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ కూడా చాలా కుంటుపడుతున్నాయి. ప్రస్తుతం వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు పునరుద్ధరించాలంటే వెంటనే నిధులు విడుదల చేయించవలసిందిగా గౌరవ మైన్స్ మినిస్టర్ గారిని, ఆర్థికశాఖా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేయడం జరిగింది. ఇటీజ్ ఫర్ ఫర్దర్ యాక్షన్.

కుమారి అరుణ తార(జుక్కాల్):- అధ్యక్షా, నిజామాబాదు జిల్లాలో జుక్కల్ కాన్స్టిట్యుయన్సీలో జుక్కల్ మండలంలో కౌలాసనాల ప్రాజెక్టు నిర్మించడం వల్ల ఎన్నో గ్రామాలు ముంపుకు గురయ్యాయి. అన్ని గ్రామాలను రీహేబిలిటేషన్ క్రింద తీసుకోవడం జరిగింది. కాంపన్సేషన్ కూడా పే చేశారు. కానీ బాబుల్గాన్ ఒక్క విలేజీ మాత్రం ఇంకా రీహేబిలిటేషన్ క్రింద తీసుకోలేదు. కాంపన్సేషన్ కూడా పే చేయలేదు. మొన్న పడిన భారీ వర్షాలకు ఆ గ్రామం ఇంకా దయనీయమైన పరిస్థితిలో ఉండడం జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. దయచేసి ఆ గ్రామాన్ని రీహేబిలిటేషన్ క్రింద తీసుకుని కాంపన్సేషన్ పే చేయాలని కోరుతున్నాను. అదే విధంగా మొన్న కురిసిన భారీ వర్షాలకు కూడా నిజామాబాదు జిల్లాలో మా ఒక్క కాన్స్టిట్యుయన్సీలో దాదాపు 16 గ్రామాలు వర్షం తాకిడికి గురయ్యాయి. ఎంతో పంట నష్టం కూడా జరిగింది. కాబట్టి త్వరగా నష్ట పరిహారం కూడా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి:- అది కౌలాసనాల కాదు. సంజయ్ ప్రాజెక్టు.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- గౌరవ సభ్యురాలుచెప్పింది నోట్ చేసుకున్నాను. Madam Speaker, if one Member speaks on one subject, the other Member is not expected to quantify, clarify or even certify such version. He is not expected to do that. తమరు ఒక బులిటెన్ ఇచ్చారు. దాని ప్రకారం the Members are expected to maintain some standards.

## అర్జీల సమర్పణ

శ్రీమతి కె. సురేఖ(శ్యాంపేట):– అధ్యక్షా, నేను చెప్పబోయేది నా కాన్‌స్టిట్యుయన్సీకో, జిల్లాకో సంబంధించింది కాదు. ఆంధ్ర రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ఉన్న ఖైదీలకు సంబంధించిన ఇస్యూ. నేను రాఖీ పౌర్ణిమ నాడు మాజిల్లాలోని సెంట్రల్ జైలుకు వెళ్లాను. వారు ఇచ్చిన పిటిషన్‌ను మి ద్వారా హోం మినిస్టర్ గారి దృష్టికి తీసుకు వస్తున్నా ను. జైలులో ఉన్నటువంటి ఖైదీలు 5 సంవత్సరాల కాలం వారి యొక్క శిక్ష అనుభవించినట్లయితే వారు పరిపూర్ణంగా మార్పు వచ్చిన వారు అని గాంధీజీ గారు చెప్పడం జరిగింది.

మేడమ్ స్పీకర్:– ప్లీజ్ సెండ్ ది పేపర్స్.

శ్రీమతి కె. సురేఖ:– నన్ను ఒక్క నిముషం చెప్పనివ్వండి మేడమ్. ఇది జైలులో ఉన్న ఖైదీలందరికీ సబంధించిన విషయం.

మేడమ్ స్పీకర్:– పిటిషన్ అంటే మెన్షన్ చేసి పంపించేయాలి. ఉపన్యాసం కాదు. సెండ్ పేపర్స్.

(పిటీషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ టి. జీవన్ రెడ్డి:– అధ్యక్షా, ఇది శాసన సభ సభ్యుల హక్కులకు సంబంధించిన విషయం. ఎప్పుడైతే శాసన సభ సమావేశాలు జరుగుతుంటాయో అప్పుడు ప్రభుత్వ కార్యక్రమాలు గానీ, స్థానిక సంస్థల సమావేశాలు కానీ ఏవీ కూడా నిర్వహించకూడదు. కేవలం హాలిడేస్‌లోనే నిర్వహించాలని ఉంది. కానీ దీనికి విరుద్ధంగా . . . .

(పిటీషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

మేడమ్ స్పీకర్:– పిటిషన్ అంట్ మెన్షన్ చేసి పంపించాలి. మీరుగ స్పీచ్ ఇస్తే ఎలా?

శ్రీమతి కె. సురేఖ:– మెన్షన్ చేయడానికి కూడా మీరు అవకాశం ఇవ్వడం లేదు కదా?

## ప్రభుత్వ బిల్లులు

## 1. 2000 హైదరాబాదు పురపాలక సంస్థల (సవరణ) బిల్లు

MADAM SPEAKER : Now, I would request the Minister for Municipal Administration to move for Introduction the Hyderabad Municipal Corporations ( Amendmentmt ) Bill, 2000.

SRI ASADUDDIN OWAISI : Madam Speaker, our Party wants to oppose the introduction of this Bill.

MADAM SPEAKER : Speak on.

SRI ASADUDDIN OWAISI : Madam Speaker, we are opposing the introduction of this very Bill. The reason being that by issuing successive Ordinances, the Government is denying the people of Hyderabad to elect their local representatives. It seems that the Government has no value for democracy.

SRI N.Md. FAROOK : Madam Speaker, with your permission, I beg to move :

" That leave be granted to Introduce the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 2000."

MADAM SPEAKER : Motion moved.

Now, the question is :

" That leave be granted to Introduce the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 2000."

(Pause)

The Motion was adopted and the Bill was Introduced.

## 2. 2000, భారత విద్యుఛ్ఛక్తి (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

SRI P. ASHOKA GAJAPATHI RAJU (Deputising the Minister for Power) : Madam Speaker, I beg to move :

" That leave be granted to Introduce the Indian Electricity ( Andhra Pradesh Amendment) Bill, 2000."

MADAM SPEAKER : Motion moved.

Now, the question is :

" That leave be granted to Introduce the Indian Electricity ( Andhra Pradesh Amendment) Bill, 2000."

( Pause )

The motion was adopted and the Bill was Introduced.

SRI K.R. SURESH REDDY : Madam Speaker, in today's list of business, the Statutory Resolution is also posted. Are we going to take it up today or are we going to postpone it ?

MADAM SPEAKER : We will take it up after 304.

శ్రీ వై. రామకృష్ణుడు:- రిజల్యూషన్ తీసుకోవడానికి అభ్యంతరం లేదు కానీ జనరల్‌గా మన దగ్గర ప్రాక్టీస్ స్టాట్యూటరీ రిజల్యూషన్ is a Constitutional obligation. We are not going to introduce any Bill here. Bill will be introduced in the Parliament. As a formality, here, only discussions will take place. అందుచేతఫార్మాలిటీనే కాబట్టి, ఫార్మాలిటీగా రిజల్యూషన్ పాస్ చేస్తే బాగుంటుంది. సురేష్ రెడ్డి గారు అనుకున్నటువంటి డిస్కషన్ కాదు అది.

మేడమ్ స్పీకర్:- నౌ 304.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- నిన్నటి రోజు వాయిదా తీర్మానం ఇచ్చినప్పుడు మీరు ఇంకో రూపంగా రండి. మొదటి 304 గా తీసుకుంటాము అన్నారు. కానీ ఇది రెండవ 304 గా వచ్చింది. మేము ఏదైతే ఇచ్చామో మా పార్టీ రొటేషన్‌లో చూసినా మొదటిదిగా రావాలి. నిన్న మీరు హామీ ఇచ్చారు.

## 304వ నియమము క్రింద ప్రస్థావించబడిన అంశములు

### (1) రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ పథకాల అమలు గురించి

ఉ. 10-40

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా , 304 లను కూడా రెగ్యులేట్ చేసి టైమింగ్స్ పెట్టవలసిన అవసరం వున్నది. ఎందుచేతనంటే మనం ఎజెండా ఫిక్స్ చేసుకునేటప్పుడు ఉదయం 5 గంటలు కూడా రకరకాలైన బిజినెస్ మనం పెడుతూ వుండడంతో బిజినెస్ అంతా చేయవలసి వున్నది. ఒక్క 304 ఉదయం, సాయంత్రం తీసుకుంటే చాలా నష్టపోయే ప్రమాదం వుంటుంది. అందుచేత నిన్న చూసిన తరువాత ఉదయం గంటన్నర, సాయంత్రం గంటన్నర ఒక్క 3o4నే తీసుకుంటే మిగతా ఎజెండా అంతా కూడా చర్చకు రాకుండా పోతుంది ఎజెండా అంతా పూర్తి చేయాలి. రెండు 3o4లు వున్నాయి. వాటికి టైమ్ ఫిక్స్ చేయండి. వారు ఎంత మాట్లాడుతారో మాట్లాడమనండి. తొందరగా పూర్తి చేస్తే బాగుంటుంది. ఇంకా గవర్నమెంట్ బిల్స్ వున్నాయి. డిమాండ్స్ వున్నాయి. డిమాండ్స్ మీద ఇప్పటివరకు చర్చ ప్రారంభం కాలేదు. కనీసం కొన్నిడిమాండ్స్ అయినా పాస్ చేయకపోతే ప్రజలు హర్షించరు.

శ్రీ పి. విజయకుమార్‌రెడ్డి:-( గిద్దలూరు) అధ్యక్షా, ఈనాటి 304 చర్చ రాష్ట్రంలో ప్యామిలీ ప్లానింగ్ ఇంప్లిమెంటేషన్ మీద. ఈ టాపిక్ మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందులకు ముందుగా తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజు ప్యామిలీ ప్లానింగ్ ఒక రాష్ట్ర సమస్య కాదు. ఇది దేశ వ్యాప్తంగా పాటించవలసిన సమస్య. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశ జనాభాను తగ్గించడానికి ఎన్నో ప్రయత్నాలు జాతీయ స్థాయిలో జరుపుకున్నాము. అదే విధంగా మన రాష్ట్రంలో కూడా

ముఖ్యంగా తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే ఫ్యామిలీ ప్లానింగ్‌కు ప్రాముఖ్యత ఎక్కువగా వున్నదని చెప్పుకోవలసిన అవసరం ఈ రోజు వున్నది.

Madam Speaker, with regard to implementation of family planning schemes in the State, with your permission, I would like to read out a news item from the Hindu Newspaper, which was published on 23rd of this month.

Madam Speaker, it was published under the caption that " A.P. State Population Control Policy commended." It says that " Andhra Pradesh Population Control Policy was recommended for implementation in northern States by the leaders participating in the maiden meeting of the National Population Commission, held in New Delhi."

నేషనల్ బాడీయే ఆంధ్ర రాష్ట్రంలో చేపట్టిన ఈ ఫ్యామిలీ ప్లానింగ్‌ను ఇతర రాష్ట్రాలు కూడా రోల్ మోడల్ పద్ధతిలో తీసుకుంటే బాగుంటుందని పత్రికల ద్వారా ప్రకటించడం ఈ ప్రభుత్వానికి ఎంతో గర్వకారణమైన విషయం. ఈ రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేటు ఈ రోజు 2. 25 శాతానికి తీసుకురాగలిగామని తెలియజేస్తున్నాను. ఒకసారి ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఉత్తర ప్రదేశ్‌లో ఈ రోజు దాదాపు 4.8 శాతం వున్నది. ఆ విధంగా ఈ రాష్ట్రంలో ఫ్యామిలీ ప్లానింగ్ కార్యక్రమంలో చక్కటి ఫలితాలను మనం సాధించగలిగామని తెలియజేస్తున్నాను. ఫ్యామిలీ ప్లానింగ్ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమం కాబట్టి అన్ని రాష్ట్రాలు కూడా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాయి. ఈరోజు ఫ్యామిలీ ప్లానింగ్ విషయంలో కేరళ, తమిళనాడు రాష్ట్రాల తరువాత ఆంధ్ర రాష్ట్రం మూడవ స్థానంలో నిలబడి వున్నది. ఫ్యామిలీ ప్లానింగ్ అనేది ఎడ్యుకేటివ్ మోటివేటింగ్ ప్రోగ్రాము. ముఖ్యంగా ఎక్కువ ఇల్లిట్రేట్స్ వున్న చోట ఎడ్యుకేట్ పాలసీ క్రింద తీసుకువస్తే దీనిలో మంచి ఫలితాలు సాధించగలుగుతాము. ఎప్పుడు కానీ బలవంతంగా ఈ ఫ్యామిలీ ప్లానింగ్ కార్యక్రమం రుద్దితే అది తప్పకుండా ఫేల్ అవుతుందని తెలియజేస్తున్నాను. గతంలో దేశ స్థాయిలో ఎమర్జెన్సీ పీరియడ్‌లో ప్రయత్నాలు జరిగాయి. ఆ రోజు ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా పరిపాలన చేసినప్పుడు వారి కుమారుడు సంజయ్‌గాంధీ బలవంతంగా ఫ్యామిలీ ప్లానింగ్ ప్రజల మీద రుద్దడంతో ఆ ప్రభుత్వం కూలిపోవడానికి కారణమయిందని తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలో 8 కోట్ల జనాభా వున్నదని వినవడుతున్నది. ఇంకో పది సంవత్సరాలలో అది 10 కోట్లకు పెరిగే ప్రమాదం వున్నదని తెలియజేస్తున్నాను. అయితే ఎఫెక్టివ్ ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రాము ద్వారా ఇది 8.8 కోట్లకు తగ్గించగలుగుతాము. దాని కోసం అన్ని విధాల ఈ రాష్ట్ర ప్రభ ుత్వ ప్రయత్నాలు చేస్తుందని తెలియజేస్తున్నాను. ఫ్యామిలీ ప్లానింగ్ విధానాలు అమలు చేయవలసిన అవసరం ఎందుకు వచ్చిందనేది ఒకసారి ఆలోచంచాలి. ఈ రోజు 8 కోట్ల జనాభాలో ఎక్కువ శాత దారిద్ర రేఖంకు దిగువన వున్న వారే. ఇంత జనాభా వున్నప్పుడు వారికి అవసరమైన సౌకర్యాలు ముఖ్యంగా తిండి, బట్ట, ఇల్లు, విద్య, వైద్యం, ఉద్యోగం ఇవే గాకుండా యాక్సెస్ టు బెటర్ లైఫ్ ఇవన్నీ కూడా ప్రొవైడ్ చేయాలంటే మనకున్న రిసోర్సెస్‌ను దీనికి డైవర్ట్ చేసి ఈ సౌకర్యాలు అందరికి కల్పించేటట్లు చేయగలుగుతాము కాబట్టి ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా ఫలితాలు సాధించడానికి జనాభాను గణనీయంగా తగ్గించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలియజేస్తున్నాను. ఒక్కసారి మనం ఆలోచన చేయవలసింది ఈ రాష్ట్రానికి బ్యాలెన్స్ పాపులేషన్ అవసరమయింది. దేశంలోని అనేక రాష్ట్రాలలో ఎప్పుడయితే బ్యాలెన్స్ పాపులేషన్ వుంటుందో ఆ రోజే ఈ రాష్ట్ర ప్రజానీకానికి బెటర్ ఫెసిలిటీస్ అందుబాటులోకి తీసుకురావడానికి వీలుపడుతుంది. బెటర్ ఫెసిలిటీసే గాకుండా రాష్ట్రంలోని జనాభాకు ఈ రోజు మనం పవర్, వాటర్, ఫెసిలిటీస్ ఇవ్వాలి. ఎంప్లాయ్‌మెంట్ ప్రొవైడ్ చేయాలి. ఇవన్నీ చేయాలంటే ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రాములతోటే అది సాధించగలమని తెలియజేస్తున్నాను. గతంలో ఈ జనాభాను తగ్గించడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికి కూడా అనుకున్నంత వేగంగా ఫలితాలు సాధించలేకపోతున్నాము. దీనికి

కొన్ని కారణాలు వున్నాయి. వాటిని ఐడెంటిఫై చేయడానికి ప్రయత్నాలు చేస్తే తప్పకుండా కొంత ఫలితాన్ని ముందు రోజులలో సాధించగలుగుతాము.

ఉ. 10.50

ముఖ్యంగా ఈ రాష్ట్రంలో నిరక్షరాశ్యత ఎక్కువగా వుంది. ఈ ప్రభుత్వం 2005 సంవత్సరం నాటికి సంపూర్ణ అక్షరాస్యతను సాధించడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తూ వుంది. సంపూర్ణ అక్షరాస్యతను సాధించిన నాడు మాత్రమే ఈ రాష్ట్ర జనాభాకు ఫ్యామిలీ ప్లానింగ్ పట్ల చక్కని అవగాహన ఏర్పడి, దాని ఫలితాల పట్ల చక్కటి అవగాహన ఏర్పడి ఆ రకంగా యింప్లిమెంట్ చేయడం, తద్వారా ఫ్యామిలీ ప్లానింగ్ ఎఫెక్టివ్‌గా యింప్లిమెంట్ కావడం జరుగుతుంది. సంపూర్ణ అక్షరాశ్యతను సాధించడం కోసం ప్రయత్నాలు చేస్తున్న ముఖ్యమంత్రిగారికి నా అభినందనలు.

(బెల్ )

మన జనాభాలో ఎక్కువ మంది పల్లె ప్రాంతాలలో నివశిస్తున్నారు. వీరికి ప్రాపర్ ఎడ్యుకేషన్, ఫ్యామిలీ ప్లానింగ్ పట్ల చక్కని అవగాహన, మోటివేషన్ కల్పించవలసిన అవసరం వుంది. ఈనాడు రిలీజియస్ బిలీఫ్స్ వల్ల కూడా ఫ్యామిలీ ప్లానింగ్ వెనుకబడుతోంది. వీరిలో కూడా అవగాహన కల్పించే ప్రయత్నాలు చేయాలి. అధ్యక్షా, వైద్యం విషయంలో మన రాష్ట్రం చాలా అభివృద్ధి చెందింది. ఈరోజు రాష్ట్రంలో ఎన్నో పబ్లిక్ హెల్త్ సెంటర్స్‌ను స్థాపించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం 354 రిఫరల్ హాస్పిటల్స్‌ను పెట్టడమే కాకుండా ప్రభుత్వం ఫ్యామిలీ ప్లానింగ్‌ను సక్సెస్ చేయడం కోసం రు. 60 కోట్ల ఇన్‌సెంటివ్ కూడా యివ్వడం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ స్కీమును ఎఫెక్టివ్‌గా అమలుచేయడం కోసం అన్ని విధాలుగా ప్రయత్నిస్తూ ముందుకు పోతోంది.

ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల ఫ్యామిలీ ప్లానింగ్ ఫెయిల్ అవుతోంది. స్త్రీలలో 64 శాతం మందికి 18 సంవత్సరాల లోపు వయసులోనే వివాహాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, పల్లె ప్రాంతాలలో కూడా రిజిష్టర్ ఫర్ మేరేజెస్ అని పెట్టి వివాహాలను రిజిస్టర్ చేసి, 18 సంవత్సరాలలోపు స్త్రీలకు వివాహం చేసినట్లయితే పీనల్ యాక్షన్ కూడా తీసుకునే విధంగా చేయడం జరుగుతుందని చెప్పారు. అంతే కాకుండా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం '' సుఖీభవ '' అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని కూడా ప్రవేశపెట్టింది. గర్భిణీ స్త్రీలలో 50 శాతం మందికి ఆసుపత్రులలో కాన్పులు అవుతున్నాయి . మిగతా వారికి ఇంటిదగ్గర ప్రసవాలు కావడం వల్ల పుట్టిన బిడ్డలకు ప్రమాదాలు కలుగుతున్నాయి . '' సుఖీభవ '' పథకం క్రింద ఆసుపత్రులలో కాన్పులను ప్రోత్సహిస్తూ అందుకోసం యిన్సెంటివ్స్ కూడా యిస్తోంది. మరో మూడు, నాలుగు సంవత్సరాల్లో ఆసుపత్రులలో జరిగే కాన్పులను 75 శాతానికి తీసుకురావడానికి మన ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఏప్రిల్ 2001 నుండి రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ఫ్యామిలీ ప్లానింగ్‌ను అమలుచేస్తూ యిద్దరికంటే ఎక్కువమంది బిడ్డలను కనని వారికి హౌసింగ్, ఎడ్యుకేషన్, ఇతర సదుపాయాలు మొదలైనవి అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం వినూత్న విధానాన్ని తీసుకువచ్చింది. కానీ యింకా కొన్ని యిన్సెంటివ్స్ రాష్ట్ర ప్రభుత్వం యివ్వవలసిన అవసరం వుంది.

ఈనాడు చైనా బర్త్ కంట్రోల్ విషయంలో విజయం సాధించింది. మొదట అధిక జనాభా వున్నప్పటికీ ఎఫెక్టివ్ ఫ్యామిలీ ప్లానింగ్ విధానాల వల్ల, యిన్సెంటివ్స్ ప్రొవైడ్ చేయడం వల్ల ఈ కంట్రోల్‌ను చైనా సాధించగలిగింది. వన్ ఛైల్డ్ పాలసీని అవలంబించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని యిన్సెంటివ్స్ యివ్వాలి. జాబ్ ఆపర్ట్యూనిటీస్, ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఆయా యిన్‌స్టిట్యూషన్స్‌లో సీట్స్ కేటాయింపు మొదలైనవి చేస్తే తప్పక మనం మంచి ఫలితాలను సాధించే అవకాశం వుంది. 1999- 2000 సంవత్సరంలో ఈ రాష్ట్రంలో 7.9 లక్షల స్టెరిలైజేషన్ ఆపరేషన్స్ జరిగాయి. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ ప్లానింగ్

ఎఫెక్టివ్‌గా యింప్లిమెంట్ కావడం కోసం ఎంతో కృషి చేస్తోంది. దీన్ని రాష్ట్ర అభ్యుదయానికి తోడ్పడే కార్యక్రమంగా గుర్తించి సహాయపడవలసిందిగా కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, కుటుంబ నియంత్రణ అనేది మన అభివృద్ధికి చాలా దోహదపడే అంశం . ఈరోజు రాష్ట్ర పురోభివృద్ధికి, దేశ పురోభివృద్ధికి ప్రతిబంధకంగా జనాభా పెరుగుదల తయారయింది. ఏ ప్రభుత్వాలు అధికారంలో వున్నా దీని గురించి ఎక్కువగా మాట్లాడడం జరుగుతోంది. చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నామని చెబుతున్నామే తప్ప అనుకున్న ఫలితాలు సాధించడంలో మాత్రం యింకా వెనుకబడే వున్నాము. గత సంవత్సరం ఏడురోజుల పైబడి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగాయి , మంచిదే. గత అసెంబ్లీలో కూడా దీని మీద చర్చించాము. కుటుంబనియంత్రణకు సంబంధించి సభ్యులందరూ ముఖ్యమంత్రిగారికి యునానిమస్‌గా హామీ యివ్వడం జరిగింది. కుటుంబ నియంత్రణకు సంబంధించి ప్రోత్సాహం యివ్వడమే కాకుండా , ఎవేర్‌నెస్ తీసుకురావడమే కాకుండా అవసరమయితే వారికి యిస్తున్న రేషన్ కార్డ్స్, మరొకటి, మరొకటి, కుటుంబనియంత్రణ పాటించనివారికి ఆపు చేయడానికి ప్రభుత్వం పూనుకుంటే మేము సంపూర్ణంగా సహకరిస్తామని చెప్పడం జరిగింది. ఈ యిస్యూకి సంబంధించి ఎటువంటి విబేధాలు లేవు. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది కానీ మెజర్స్ తీసుకోవడంలో యింకా వెనుకబడే వుంది. దీనికి సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మహిళలలో లిటరసీ రేట్ పెరగకపోతే ఎంత డబ్బు ఖర్చు చేసినా కుటుంబ నియంత్రణ సాధ్యం కాదు. ఈనాడు కూడా మన రాష్ట్రంలో స్త్రీల లిటరసీ రేటు కేవలం 33. 7 శాతం మాత్రమే. ఈనాడు కేరళలో కానివ్వండి, చైనాలో కానివ్వండి ఈ పథకం సక్సెస్ కావడానికి కారణం అక్కడ లిటరసీ రేటు 90 శాతానికి మించి వుండడమే. 2020 నాటికి సాధించాలనే లక్ష్యం పెట్టుకొని , దాని కోసమే మనం పరిమితం చేసుకోకుండా వీలైనంత త్వరగా యుద్ధప్రాతిపదిక మీద స్త్రీల లిటరసీ రేటును నూటికి నూరు పాళ్లు పెంచవలసిన అవసరం వుంది. దీనికి సంబంధించి మంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటున్నారో సెలవీయాలి. స్త్రీ విద్యకు లిటరసీకి డైరెక్ట్ సంబంధం వుంది. ఈనాటికి కూడా బర్త్ రేట్ మన రాష్ట్రంలో 22.3 వుంది. దాన్ని గణనీయంగా తగ్గించవలసిన అవసరం వుంది. ఈనాడు గ్రామీణ ప్రాంతాల్లో పుట్టిన బిడ్డ ఖచ్చితంగా బ్రతుకుతుందనే నమ్మకం యివ్వలేకుండా వున్నాము. అందువల్లనే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకోవడానకి ప్రజలు అసహనం ప్రదర్శిస్తూ అందుకు నిరాకరిస్తున్నారు. అందువల్ల నేను మంత్రిగారిని కోరుతున్నాను. ఈనాటికి కూడా వెయ్యిమంది పిల్లలు పుడితే అందులో 60 మంది చనిపోతున్నారు మన రాష్ట్రంలో . దాన్ని జీరో పర్సెంట్‌కు తీసుకురావలసిన అవసరం వుంది. అందుకోసం ఏమి చర్యలు తీసుకుంటున్నారు? కావలసిన చర్యలు తీసుకోవడంలో చాలా వెనుకంజలో వున్నారు. దానికి సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అధ్యక్షా .

ఉ. 11.00

లిటరసీ రేటు స్త్రీలలో తక్కువగా వుండడం వల్ల పాపులేషన్ గ్రోత్‌ను కంట్రోల్ చేయడంలో వైఫల్యం చెందుతున్నాము. కేవలం చట్టాలు చేసుకుంటే సరిపోదు. అమ్మాయిలకు 18 సంవత్సరాల వయసు దాటితేనే పెళ్లి చేయాలి. మన రాష్ట్రంలో ఈరోజు యావరేజ్ వయసు 15 సంవత్సరాలు వివాహం విషయంలో వుంది. పదేళ్ల పిల్లలకు కూడా నేడు వివాహాలు జరుగుతున్నాయి. ఇది చాలా దయనీయమైన విషయం . మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎవేర్‌నెస్ క్యాంప్స్ పెట్టవలసిన అవసరం వుంది. స్త్రీలలో ఎవేర్‌నెస్ తేవడంలో బాగా వెనుకబడి వున్నామనేది చాలా స్పష్టంగా తెలుస్తోంది. ఫ్యామిలీ ప్లానింగ్ అవేర్‌నెస్ అనేది నేషనల్ లెవెల్‌లో తీసుకుంటే 97 శాతం వుంది. అంటే పెళ్లయిన జంటల్లో ఫ్యామిలీ ప్లానింగ్ పట్ల అవగాహన ఆ విధంగా వుందన్నమాట. మన రాష్ట్రంలో ఆపరేషన్స్ ఎక్కువ సంఖ్యలో చేస్తున్నట్లుగా చెబుతున్నాము. ఈనాటికి కూడా పెళ్లయిన జంటల్లో 47 శాతం మందికి మాత్రమే ఫ్యామిలీ ప్లానింగ్ పట్ల అవేర్‌నెస్ వుంది. 53 శాతం జంటలకు ఫ్యామిలీ ప్లానింగ్ ఎట్లా అమలుచేయాలో తెలియకపోవడం చాలా శోచనీయమైన విషయం . అదేవిధంగా బిడ్డకు బిడ్డకు మధ్య మూడు, నాలుగు సంవత్సరాల ఎడం

వుండాలంటున్నాము. వాల్‌పోస్టర్స్ వేస్తున్నాము. ఈనాటికీ ఆంధ్ర రాష్ట్రంలో అటువంటి అవగాహన నూటికి నాలుగు జంటలకు మాత్రమే వుంది. దీన్ని బట్టే అర్థం అవుతోంది దీని గురిరిచి ఎలా ప్రయత్నం చేస్తున్నామనేది. ఈ పథకం కోసం డబ్బు కేటాయిస్తున్నాము. ప్రతి హాస్పిటల్‌కు ప్రతి ఫ్యామిలీ ప్లానింగ్ సెంటర్‌కు, కేటాయిస్తున్నాము. ఎంఎల్‌ఏలకు కాంపిటీషన్ కూడా పెట్టారు. ముఖ్యమంత్రిగారు ఎంఎల్‌ఏలకు లెటర్స్ కూడా వ్రాశారు. ఏ నియోజక వర్గంలో ఎక్కువ ఆపరేషన్స్ జరుగుతే ఆ నియోజక వర్గ ఎంఎల్‌ఏకి మెడల్స్ కూడా యిస్తామన్నారు. మేము ఆసుపత్రుల నుండి డాక్టర్స్‌ను పిలిపించి ప్రతి ఒక్కరికి ఫ్యామిలీ ప్లానింగ్ చేయాలనే విధంగా చేయవలసిందిగా చెప్పాము. అంతేకాకుండా డోర్ టు డోర్ అవేర్‌నెస్ తీసుకురావలసిన అవసరం వుంది. దానికోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా ఈ సందర్భంగా కోరుతున్నాను. ''సుఖీభవ '' అనే మంచి కార్యక్రమం పెట్టినందుకు హర్షిస్తున్నాము. ఆకార్యక్రమం తెచ్చి సంవత్సరం పైగా అయింది. దానికి సంబంధించిన మార్గదర్శక సూత్రాలు, యింప్లిమెంటేషన్ యిప్పటికీ అయోమయంగా వుంది. కుటుంబనియంత్రణ ఆపరేషన్ చేసుకుంటే కేంద్రప్రభుత్వం రు. 300, రాష్ట్ర ప్రభుత్వం రు. 200, సుఖీభవ పథకం క్రింద రు. 300, మొత్తం రు. 800, ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్న బిలో పావర్టీ లైన్ వున్న నిరుపేదలకు యివ్వవలసి వుండగా , చాలా చోట్ల కేవలం రు. 150 మాత్రమే యిచ్చి వారితో వేలిముద్ర వేయించుకుంటున్నారు. లేదా బినామీ సంతకాలు చేయించి రు. 150 మాత్రమే వారికి యిచ్చి మిగతా రు. 650 వారేకాజేస్తున్నారు. అనేక ప్రాంతాలలో అలాగే జరుగుతోంది. ఇది మంత్రిగారి దృష్టికి వచ్చిందో లేదో గాని యిది వాస్తవం . కర్నూలు జిల్లాలో దీనికి సంబంధించి రు. 40 లక్షలు దుర్వినియోగం అయింది. పశ్చిమ గోదావరి జిల్లాలో కూడా రు. 50 లక్షలు దుర్వినియోగం అయింది. ప్రతి జిల్లాలో రు. 40 లక్షలో రు 50 లక్షలో దుర్వినియోగం అవుతోంది. అలా కాకుండా నిరుపేదలకు రు. 800 నేరుగా అందించవలసిన అవసరం వుంది. ఈ పేమెంట్‌కు సంబంధించి ఎంఆర్‌వో నుండి సర్టిఫికేట్ కావాలని డాక్టర్లు అడుగుతున్నారు. బిలో పావర్టీ లైన్ అంటే ఏమిటో ఆల్‌రెడీ డిఫైన్ చేయడం జరిగింది. రు. 11,000, అంతకంటే తక్కువ ఆదాయం వున్న వారు ఆ కోవకు చెందుతారు. బిలో పావర్టీ లైన్ వున్న వారికే వైట్ కార్డ్స్ యిచ్చారు. వైట్ కార్డ్స్‌ను ప్రొడ్యూస్ చేస్తే నిమ్స్‌లో కూడా ఫ్రీగా ఆపరేషన్లు చేస్తారు. ఛీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ నుండి డబ్బు వచ్చే అవకాశం కూడా వుంది. కానీ రు. 800 యిచ్చే విషయంలో వైట్ రేషన్ కార్డ్ ప్రొడ్యూస్ చేసినాసరే, ఎంఆర్‌వో సర్టిఫికేట్ కావాలని అడుగుతున్నారు. ఆ డబ్బులో ఎంఆర్‌వోకు కూడా కొంత ముట్టచెప్పడానికే కదా. ఎందుకు ఈ డూప్లికేషన్? అందువల్ల వైట్ కార్డ్ ప్రొడ్యూస్ చేస్తే రు. 800 నేరుగా వచ్చే విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను.

బడ్జెటులో కూడా మంచి అంశమే పెట్టారు. వచ్చే సంవత్సరం నుండి ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి వీకర్ సెక్షన్స్ హౌసింగ్ క్రింద ఇళ్లు కేటాయిస్తామని చెప్పారు. మేము పూర్తిగా కోఆపరేట్ చేయడానికి సిద్ధంగా వున్నాము. వచ్చే సంవత్సరం దాకా ఎందుకు? ఈ సంవత్సరమే యింప్లిమెంట్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఈరోజు నుంచే యింప్లిమెంట్ చేయండి. ఇందువల్ల చాలా మంచి ఫలితాలు వచ్చే అవకాశం వుంది. తప్పకుండా యిప్పటినుండే యింప్లిమెంట్ చేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారికి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

## <u>ప్రకటన</u>

MADAM SPEAKER; I am to announce to the House that the 15th Sports and Cultural Meet of legislators of Andhra Pradesh Legislative Assembly will be held from 05-09-2000 to 16-09-2000. I am also to announce to the House that the inaugural function of the Meet will be held at L.B.Stadium at 3.30 p.m. on 05-09-2000 by the Hon'ble Chief Minister. All the Members are therefore requested to

attend the inaugural function and also participate in the sports and games. The entry forms for participation are kept on the Secretary's table .

ఉ.11.10

## 304వ నియమం క్రింద ప్రస్తావించబడిన అంశము
## రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ పథకాల అమలు గురించి

(కొనసాగింపు)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, గత సమావేశాల్లో ముఖ్యమంత్రి గారున్నపుడు ఫ్యామిలీ ప్లానింగ్ విషయం చర్చకు వచ్చింది. ఆ రోజు హౌసు యునానిమస్‌గా , ఈ పెరుగుతున్న జనాభా విషయంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి గారు దానికి స్పందిస్తూ దాని విషయంలో చర్చ చేయాలని, అందరూ మాట్లాడాలని, వారి అభిప్రాయం తీసుకుని ఆచరణలో పెట్టడానికి చర్యలు తీసుకోవాలని వారు చెప్పడం జరిగింది. ఆ రోజు నుంచి ఈ రోజుకు, ఆ హౌసు నుంచి ఈ హౌసుకు మధ్యలో సమయం గడచింది గాని ఏ రకమైన మీటింగు కండక్టు చేయలేదు. ప్రభుత్వం తరపున దీనికి సంబంధించిన కార్యాచరణ గాని, దానికి సంబంధించిన ఇష్యూస్ లేవనెత్తడం గాని, చర్చలకు పిలిచినట్లు గాని కనిపించలేదు. అంటే ఆ రోజు జరిగిన చర్చకు ఈ ప్రభుత్వం ఏ మాత్రం స్పందించనపుడు, ముందుకు పోనపుడు ఈ రోజు చర్చ చేయడంలో మళ్లీ ఇక్కడికే వస్తామనే అభిప్రాయం కలుగుతుంది. ఏది ఏమయినప్పటికీ ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి అందరినీ పిలిచి, ఈ హౌసులో ఉన్నవారినే కాకుండా, ఇంట్రెస్టు ఉన్న వారిని కూడా పిలిచి, వారి సలహాలు తీసుకుని తద్వారా ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ యొక్క ఫ్యామిలీ ప్లానింగు విషయంలో కొన్ని కులాల వారు, మతాల వారు మత మౌఢ్యంలో ఉండి, ఫ్యామిలీ ప్లానింగు చేసుకుంటే దేవుడికి అన్యాయం చేసినట్లు వారు విశ్వసిస్తున్నట్లు , ఆ అభిప్రాయం కొంతమందిలో ఉంది. కాబట్టి వాటిని తొలగించవలసిన అవసరం ఉందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. వాళ్లందరినీ కూడా ఎడ్యుకేట్ చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఒకే దేశం, ఒకే ప్రజ, ఒకే చట్టం అన్నదాని ఆధారంగా కఠిన చర్యలు తీసుకోవాలని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆ రకంగా అమలు చేయడమనేది అత్యవసరమని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఉద్యోగాల మోజులో వాటికి కావలసిన అర్హతలతో బాటు కొన్ని కండిషన్సు కూడా పెట్టవలసిన అవసరం ఉంది. ఒక బిడ్డ కంటే ఎక్కువ ఉన్న వాళ్లు ఉద్యోగాలకు అనర్హులని ప్రకటించి, ఆ పద్ధతి అమలు చేస్తే, కొంతవరకూ పాపులేషను తగ్గుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే రకంగా ఒకే బిడ్డ అయితే వారికి ఏదైనా ప్రమాదం జరిగితే, ఏమవుతుందోనన్న దురభిప్రాయం, భయం కొంతమందిలో ఉంది. దానిని కూడ మనం దూరం చేసి ఇప్పుడున్న చిన్నపిల్లల రక్షణకు కూడా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందనే విశ్వాసాన్ని వారిలో కల్పించాలని మనవి చేస్తున్నాను.

అదే రకంగా ఆపరేషను చేయించుకున్న వారికి అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాము. వాటిని పెంచాలని, అది ఫైనాన్సు రూపంలో గాని, మరో రూపంలో గాని, రేషను కార్డ్సు ఇవ్వడంలో గాని, ఇళ్ల పట్టాలు ఇవ్వడంలో గాని, ఇళ్లు

కట్టించడంలోగాని, ప్రాధాన్యత నిచ్చే విధంగా ఆలోచన చేసినట్లయితే ఆ రకంగా ఇక్కడనుండే చెప్పాలి. క్రింద ఉన్న అధికారులు వారు వారికిష్టం ఉన్న పద్ధతులలో చేస్తున్నారు. దానికి చట్టబద్ధత కల్పించవలసిన అవసరం ఉంది.

ఈ రకంగా మనం ఈ పాపులేషనును కంట్రోల్ చేయనట్లయితే రాబోయే జనరేషనుకు, పుట్టబోయే బిడ్డలకు మనం మరిన్ని కష్టాలు, నష్టాలు తెచ్చిపెట్టినట్లవుతుందని, కాబట్టి వీటిని మనం దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుండే ఈ జాగ్రత్తలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో హౌసులో అందరూ యునానిమస్‌గా ఉన్నారు కాబట్టి ప్రభుత్వం కాలయాపన చేయకుండా వాటి విషయంలో అందరి సజెషన్సు తీసుకుని, అధికారులు ఉంటే వారి సమస్యలు విని, సరైన నిర్ణయాలు అక్కడికక్కడే తీసుకునే అవకాశం ఉంది కాబట్టి, వెంటనే ప్రభుత్వం మీటింగు పెట్టి కార్యాచరణ ప్రణాళికను తయారుచేసి, అమలు చేయాలని, ఆ రకమైన స్పందన ఇప్పుడే వస్తుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. రాజయ్య :- అధ్యక్షా, కుటుంబ నియంత్రణ కార్యక్రమం చాలా మంచిది. జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టం చాలా స్పష్టంగా కనిపిస్తుంది. కాని ఈవేళ సమాజంలో ఉన్న అట్టడుగు వర్గాలలో ఉన్న, గిరిజన, దళిత, బలహీనవర్గాలలో ఉన్న , గ్రామీణ జీవనంలో ఉన్న ప్రజానీకాన్ని సరైన మార్గంలో కుటుంబ నియంత్రణ వైపు మళ్లించాలనే ప్రయత్నం చేయాలంటే ఆర్థిక పరిపుష్టి చేయకుండా సామాజికంగా అవగాహన కల్పించకుండా మనం ఏమీ చేయలేము. ప్రభుత్వం ఇప్పటివరకూ ఆ దిశలో వెళ్లలేదు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు, ఉపాధి కల్పించి, అవగాహన కల్పిస్తూ, వ్యవస్థను పరిపుష్టం చేస్తూ, సరైన మోటివేషను చేయాలి. కాని అలా చేయకుండా ప్రభుత్వం వైఫల్యం చెందింది. అందుకనే గ్రామసీమలలో కుటుంబ నియంత్రణ వైఫల్యం చెందింది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సరైన పరిపుష్టి కల్పించవలసిన అవసరం ఉంది. దాని ద్వారానే మనం ఇచ్చే అవగాహన, స్పిరిట్ అందుకోగలుగుతారు. కాబట్టి ప్రభుత్వం సరైన పద్ధతులలో గ్రామసీమలలో పేద, బలహీన వర్గాలకు సరైన అవకాశాలు, ఆర్థిక పరిపుష్టి, వెసులుబాటు కల్పించినపుడే తీసుకున్న లక్ష్యం నెరవేరుతుంది. దీనిని ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉంది .

అయితే ఈవేళ ఉన్న పరిస్థితులలో ఆపరేషను అనంతరం నేలపై ఈడ్చుకు వెళ్లడం వంటి సంఘటనలు జరిగేయి. హైదరాబాదు మహానగరంలో మార్చి నెలలో రాష్ట్ర ప్రభుత్వం ఒక కార్యక్రమం తీసుకుంది. రాజధాని నగరంలో హిమాయత్‌నగర్ ప్రాంతంలో ఆపరేషను చేసుకున్న మహిళను సిబ్బంది ఇష్టం వచ్చినట్లు ఈడ్చుకు వెళ్లారు. శోభారాణి అనే మహిళను ఈ విధంగా ఈడ్చుకు వెడితే, రక్తం కారి అయోమయ స్థితిలో ఉన్న ఆమె పరిస్థితి గురించి ఆమె తల్లిదండ్రులు వెంకటమ్మ, రామిరెడ్డి అధికారులైన సత్యనారాయణమూర్తిని అడిగితే గదిలో నిర్బంధించి, చంపుతామని అంటే మరి కుటుంబ నియంత్రణ ఆపరేషను చేయించుకున్నవారి కిచ్చే ప్రోత్సాహం ఇదేనా? అట్లానే, ఈవేళ ఆపరేషను చేయించుకున్న వారిని రెండు గదులలో 50 మందిని, 2 గదులలో 12 మందిని కూర్చోబెట్టి ఇబ్బంది పెడుతున్నారు.

అనేక మారుమూల ప్రాంతాలలో ఆపరేషను చేసేది ఒకటి, ఇచ్చేది ఒకటి. ఉదాహరణకు ఖమ్మం జిల్లా చెర్ల మండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టరు నిర్లక్ష్యం వల్ల ఒకరి నిండు ప్రాణం పోతే, గ్రామస్థులు తిరుగుబాటు చేసి, ఆందోళన చేస్తే, నేను కలగజేసుకుని జిల్లా అధికారులకు విన్నవించి, ఆపరేషను సక్సెస్ చేయించాల్సిన పరిస్థితి వచ్చింది. ఇట్లా అన్ని చోట్లా జరుగుతోంది. ఈరోజు పెద్దలు చెప్పారు, రూ.35 కోట్లు వెచ్చించి ఆపరేషన్సు చేయిస్తున్నామన్నారు. రూ.7 కోట్లు ఒక్క కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ప్రభుత్వ ధనం దండుకు తింటే, ' తిలాపాపం తలా పిడికెడు ' అన్నట్టు వైద్యశాఖ పరిస్థితి ఉంది. ఆపరేషన్సు చేయించుకున్న మహిళలకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకం రూ.500 అని అంటూ ప్రభుత్వం ఊదరగొట్టేస్తోంది. ' సుఖీభవ ' పథకంలో రూ.800 ఇచ్చినట్లు రాసుకుని రూ.500 ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఇలా అనేక జిల్లాలలో మహిళలు ముందుకు వచ్చి, ఈ పథకం ఆచరణలో లేదని చెబుతున్నారు. అలాగే ' బాలికా సంరక్షణ పథకం ' లో

రూ.5 వేలు ఇస్తున్నామని సంవత్సరం, రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వం ఊదర గొట్టేస్తోంది. ఇద్దరు పిల్లలున్న వారికి ఎక్కడా ఇది అమలు జరగడం లేదు.
ఉ. 11 .20

అలాగే స్పెషల్ డ్రైవ్ పేరుతో చీటికి మాటికి ఆర్భా టం తప్ప ఆచరణ లేదు . హైదరాబాదులో మార్చి నెల 16వ తేదీన 14 వేల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు లక్ష్యంగా పెట్టుకున్నారు చేసింది మాత్రం కేవలం 4,432 మాత్రమే . కేవలం ప్రచారం తప్ప అమలులో పటిష్టంగా, కట్టుదిట్టంగా చర్యలు తీసుకొని అమలు జరపాలంటే గ్రామసీమలలో పేద మహిళలకు సరైన ఆర్థిక పరిపుష్టి కల్పించడం ద్వారా అన్ని గ్రామాలలో పేద ప్రజానీకానికి కుటుంబ నియంత్రణ చేసేదానికి పూనుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అనేకచోట్ల జరుగుతున్న అవకతవకలు విశదీకరించి, పరిశీలించాలని మీద్వారా కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను .

డా . ఎస్ . అరుణ : అధ్యక్షా, రాష్ట్రంలో గానీ , కేంద్రంలో గానీ ప్రభుత్వం సాధించివలసిన అతి ముఖ్యమయిన లక్ష్యం ఏమిటంటే, 2020 నాటికి జాతీయ పెరుగుదల రేటును 0.7 శాతానికి తగ్గించాలని భావించడం జరిగింది . పెరుగుదల రేటును తగ్గించడానికి శాశ్వత పద్ధతి అయిన స్టెరిలైజేషను విధానం రాష్ట్రప్రభుత్వ ప్రధాన ప్రయత్నంగా ఎన్నుకున్నది ఈ కార్యక్రమానికి మహత్తరమైన ప్రతిస్పందన వచ్చింది . 1999-2000 సంవత్సరంలో 7.9 లక్షల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడం జరిగింది జనాభా పెరుగుదలను అదుపులో ఉంచడానికి, రాష్ట్రనిధుల నుండి 15 కోట్లు బడ్జెట్ కేటాయింపుతో నిర్దిష్ట సమయంలో సాధించవలసిన డిమోగ్రాఫిక్ లక్ష్యాలను, స్పష్టమైన పరిమితమైన , సాధించదగిన నిబంధనలను, నిర్దేశిస్తూ ముఖ్యమైన ప్రాంతాలలో ఉద్యమించడానికి మన రాష్ట్రంలో 1997-98 లో జనాభా స్థిరీకరణ విధానాన్ని రూపొందించడం జరిగింది ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, పోషకాహారంతో పాటుగా మహిళల, శిశుసంక్షేమ అభివృద్ధి కోసం ఒక సమగ్రమైన జనాభా విధానాన్ని తీసుకువచ్చిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్, భారతదేశంలోనే మొదటిస్థానంలో ఉంది . ఇప్పటి అవసరాలకు అనుగుణంగా సురక్షితమైన మాతృత్వం, శిశువు మనుగడ అనేది కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను ప్రోత్సహించడానికి ప్రధాన అంశంగా ఉంది గ్రామీణప్రాంతాలలో సంస్థాగతమైన కాన్పులను ప్రోత్సహించడాని కోసం, ప్రభుత్వం సుఖీభవ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకున్న వారు వేతనం కోల్పోయినందుకుగాను నష్టపరిహారాన్ని కేంద్రప్రభుత్వం ఇచ్చే రు 120 కి తోడుగా రాష్టప్రభుత్వం అందించే మొత్తంతో కలిపి రు 500 లుగా పెంచడమయింది .ఇదికాక, సర్వీసెస్ చేసే ప్రైమరీ హెల్త్ సెంటర్లను 285కు పెంచడం జరిగింది మొదటి విడత హాస్పటల్స్ స్పెషల్ సర్వీసుల కోసం ప్రత్యేకమయిన ఇన్సెంటివ్స్ ఇచ్చి, ప్రత్యేకంగా గైనకాలజిస్ట్లను, పీడియాట్రీషియన్‌ను పెట్టడం జరిగింది . అలాగే డబుల్ పంచర్ లాప్రోస్కోపీ గానీ, నాన్ స్కాపెబుల్ వేసక్టమీ గానీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు ఇష్టమైన బుర్రకథలు, చిన్నచిన్న డ్రామాలు, హరికథలు, ఒగ్గుకథలు వీటిద్వారా ఫ్యామిలీ ప్లానింగ్ ఆవశ్యకతను పెంచడం జరుగుతోందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

అలాగే గ్రామీణ ప్రాంతాలకు వివాహవయసు, తల్లీ, బిడ్డకు పోషకాహారం, బిడ్డకు బిడ్డకు ఎడం ఉంచే విధానాలు, పిల్లలకు ఇమ్యునైజేషన్, విటమిను ఎ ఇవ్వడం, చిన్నకుటుంబ ఆదర్శాలు, పురుషుల బాధ్యత, అతిసారవ్యాధికి ఇంటివద్ద చేసే వైద్యం, ఏ.ఆర్ . ఐకి సత్వర చికిత్స, సంతానోత్పత్తి ప్రదేశాలకు సంబంధించిన అంటురోగాలు, సుఖవ్యాధులు, హెచ్ ఐవి, ఎయిడ్స్ వీటి ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఇంప్రూవ్ చేయడం జరుగుతుంది .

ఈ క్రింది విభాగాలతో కుటుంబ నియంత్రణ పథకాన్ని ప్రచారం చేయడానికై గ్రామీణ ప్రాంతాలలోని మారుమూల ప్రాంతాలతో సహా రాష్ట్రమంతటా ఐ ఐసి కార్యకలాపాలను చేపట్టడం జరుగుతున్నది . ఇవి కాక పర్సన్ టు పర్సన్ కటాక్ట్

ఉండడం కోసం మహిళా మండలుల సభ్యులు,  సిఎంఇపై బృందాలు, డ్వాక్రా బృందాలు, యువజన క్లబ్బులు, మహిళాస్వస్థ సంఘాలు, స్థానిక నియత, అనియత నాయకులు, మత సంబంధ నాయకులు, పంచాయతీల మునిసిపలు కౌన్సిళ్ల సభ్యులు, ప్రయివేటు మెడికల్ ప్రాక్టీషనర్లు, ఎన్.జి ఓలు, పొదుపు సంఘాలను భాగస్వాములను చేయడం జరిగింది. ఆరోగ్య, వైద్య సిబ్బంది పెద్ద నెట్‌వర్కు ద్వారా సమాచారం సమకూరుస్తూ అవగాహన చేయడం జరుగుతోంది . ఇవి కాక ప్రజలు పర్యటించే ప్రదేశాలలో ముఖ్య ఇతివృత్తాలతో ఆకర్షనీయమైన బొమ్మలతో నినాదాలు, ఇతివృత్తాలు, సందేశాలను పోస్టర్లు, స్టిక్కర్లు, హోర్డింగులు, గోడలపై వ్రాతల ద్వారా ప్రదర్శించడం జరుగుతున్నది . సాంప్రదాయమైన సామూహిక ప్రచార సాధనాల ద్వారా ఆకాశవాణి, టెలివిజన్, వార్తాపత్రికల ద్వారా ప్రకటనలు ఇవ్వడం కూడా జరుగుతున్నది .

గౌరవసభ్యులు రఘువీరా రెడ్డిగారు మాట్లాడుతూ, రెలిజియస్ బిలీఫ్‌ను తీసివేయాలని చెబుతున్నారు . మనది ఎన్నో కు లమతాలు ఉన్న సెక్యులర్ స్టేట్ అయినందున వీటిని అమలుచేసే విధానంలో చాలా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది కనుక తప్పకుండా వీటిని ఎంకరే జ్ చేస్తాము . లిటరసీ పెరిగినపుడు వారే ఆపరేషన్లు చేయంచుకొనేందుకు ముందుకు వస్తారు . మహిళ లిటరసీ రేటును గురించి మాట్లాడారు . ప్రతి కుటుంబంలోనూ ఒక పురుషుడు మహిళ వెనుక ఉంటారు లిటరసీ పురుషునికి ఎక్కువ ఉంది కనుక అతను మహిళను కుటుంబనియంత్రణ ఆపరేషన్‌కు తీసుకొని వెళ్లవలసిన బాధ్యత ఉంది పురుషులలో 6 నుండి 9 శాతం వరకే ఈ ఆపరేషన్లు చేయించుకొంటున్నందున కూడా కొంత వెనుకబడడం జరిగింది . రాబోయే తరాలలో పురుషులు ఎక్కువగా పార్టిసిపేట్ చేసి నట్లయితే, జనాభా నియంత్రణ చాలావరకు ముందుకు వెళుతుందని తెలియజేస్తున్నాను . కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని అన్ని విధాల ముందుకు తీసుకొని పోవడానికి ప్రయత్నం చేస్తున్నాము . ఇక ఇన్సెంటివ్స్ గురించి తెలిపారు ఈ విషయంతో ఎటువంటి పరిస్థితిలోనూ అవకతవకలు జరిగే అవకాశం లేదు ఏ హాస్పిటల్‌కు వెళ్లినా, ఎంత ఇల్లిటరేట్ మహిళను అడిగినా చాలా క్లియర్‌గా చెబుతోంది ఇది గ్రూప్‌గా జరుగుతుంది కాబట్టి అవకతవకలు జరగడానికి నూటికి నూరు శాతం అవకాశం ఉండదు ఇక ఎంఆర్ వో సర్టిఫికెట్ గురించి మాట్లాడారు సాధారంణంగా వైట్ కార్డు హోల్డర్స్‌కు ఇది అవసరం లేదు . కొంతమంది బీదవారు, రేషన్‌కార్డు లేనివారికి మాత్రమే ఎంఆర్‌వో దగ్గర సర్టిఫికెట్ తెచ్చుకోవాలని కోరడం జరుగుతోందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . ఇంద్రసేనా రెడ్డిగారు అడిగారు దీనిమీద ఇంటరెస్ట్ ఉన్నవారితో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని అన్నారు తప్పకుండా మేము సమావేశం ఏర్పాటుచేసి అందులో మీ అభిప్రాయాలను కూడా తీసుకొని ముందుకు వెళ్లడం జరుగుతుంది . సింగిల్ చైల్డ్ సమస్య గురించి తెలిపారు అది కూడా రాష్ట్రప్రభుత్వ పరిశిలనలో ఉంది గౌరవసభ్యులు రాజయ్యగారు చెప్పారు . బడుగు, బలహీన వర్గాలు కుటుంబ నియంత్రణ పాటించేందుకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలు ఏమిటి అన్నారు. 2001 ఏప్రిల్ నుండి జరుగబోయే ప్రతి స్కీము కార్యక్రమంలోనూ ఫ్యామిలీ ప్లానింగ్‌ను ముడిపెట్టడం ద్వారా ఈ విషయాలు పేదప్రజానీకానికి తెలియజేయడం జరుగుతుంది . తద్వారా వారిని ఆర్థికంగా ముందుకు తీసుకొని వెళ్లే అవకాశం ఉంటుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలుపుతున్నాను ఇది బాలికా సంరక్షణ పథకం, మహిళా జన్మభూమికి రు 12.50 కోట్లు పంపిణీ చేయడం జరిగింది . శోభారాణి అనే అమ్మాయి గురించి ప్రత్యేకంగా చెప్పారు . అటువంటి కేసులు మాదృష్టికి వస్తే, చేసిన ఆఫీసు మీద తప్పకుండా కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుంది . వసతులను కూడా మెరుగుపరుస్తూ, పురుషులను కూడా ఇందులో భాగస్వాములు కావాలని కోరుకొంటూ, డాక్టర్లకు ఆ విధంగా శిక్షణ ఇస్తూ, అన్ని విధాల ఆంధ్రరాష్ట్రాన్ని గత మూడు సంవత్సరాలుగా భారతదేశంలోనే రోల్ మోడల్‌గా తయారయే విధంగా తీర్చి దిద్దాము .

ఉ.11.30

ఈవాళ పేపర్లో వచ్చింది. Andhra Pradesh is dilly-dallying in family planning. So, literacy rate is 33.7%, school drop-outs rate is 78% and 64% of women are getting married before the age of 18 years. In

spite of all the problems, the government is going ahead to prove its wonderful role and trying to become a model state in India.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు (కడియం) : అధ్యక్షా, మంత్రిగారి దృష్టికి ఇది వచ్చిందో లేదో కాని, ఒక ముఖ్యమైన విషయాన్ని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. క్రిందటి నెల 19వ తారీఖున కడియం నియోజక వర్గం, రాజానగరం మండలం పి.హెచ్.సి.లో 23 మంది మహిళలకు ఆపరేషన్స్ చేస్తామని, ఎనిమా ఇవ్వడం వంటి ప్రిపరేషన్స్ చేసి, డాక్టర్‌గారు అక్కడ కొందరు స్టాఫ్‌తో కలిసి మార్నింగ్ షో సినిమాకు వెళ్లి కన్‌టిన్యువస్‌గా మ్యాటినీ సినిమాకు కూడా వెళ్లిపోయారు. సాయంత్రం వరకు ఆపరేషన్ చేయించుకోడానికి వచ్చిన పేషంట్స్‌లో నలుగురు సొమ్మసిల్లి పోవడం, ఊర్లో అందరూ అక్కడకు వచ్చి ధర్నాలు చేయడం, డి.ఎం .అండ్ హెచ్.ఒ., డెప్యూటీ డి.ఎం .అండ్ హెచ్.ఒ. అక్కడకు రావడం, ఈస్ట్ గోదావరి జిల్లా అధికారులందరూ రావడం, మరునాడు ప్రజలయొక్క ఆగ్రహాన్ని చవి చూడడం జరిగింది.

తప్పకుండా వారిపై చర్య తీసుకుంటున్నామని ఆర్.డి., మెడికల్ అండ్ హెల్త్‌కు రికమండ్ చేసి ఈవాల్టికి సుమారుగా 12 రోజులైంది, ఏవిధమైన చర్యా తీసుకోలేదు. ఇప్పటివరకు కూడా అక్కడ పత్రికలన్నీ ఘోషిస్తున్నాయి. ఫామిలీ ప్లానింగ్‌కు సంబంధించిన విషయాలలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తునందుకు వీరి మీద చర్య తీసుకోకపోతే ఇంత కంటె దారుణమైన విషయం ఇంకొకటి వుండదు. ఆ డాక్టరుగారు సంబంధిత అధికారులను డబ్బులతో మానేజ్ చేసి ఏ విధమైన చర్యా తీసుకోకుండా చేసారనే ఆరోపణ కూడా వుంది. తూర్పుగోదావరి జిల్లా డి.ఎం .అండ్ హెచ్ .ఒ. గారి దగ్గర నుంచి అవసరమైన వివరాలను మంత్రిగారు తెప్పించుకుని యాక్షన్ తీసుకోమని కోరుతున్నాను.

(డా. ఎం .వి కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

ఇక, రెండో విషయమేమిటంటే, 'బటన్ హోల్ ఆపరేషన్స్' గురించి పత్రికలలో చూస్తున్నాము. ఈ కొత్త విధానాన్ని గ్రామీణ ప్రాంతాలలో అమలు చేయడానికి మొబైల్ యూనిట్లను ఏర్పాటు చేసుకునేటటువంటి ప్రత్యేకమైన చర్యలు తీసుకునే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వుందా? తరువాత రాజమండ్రి, కాకినాడ వంటి ప్రాంతాలలోని హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రులలో అడ్వైజరీ కమిటీలను వేయలేదు. ఆ కమిటీలను వేసినట్లయితే, కొంత చెక్ వుండేది. ఇటువంటి ఆపరేషన్స్ చేయడంలో జాగ్రత్త తీసుకోవడానికి, రెవ్యూ చేసుకోవడానికి ఆస్కారం వుండేది. అటువంటి విషయాలలో చర్య తీసుకోవడానికి ప్రభుత్వానికి ఏమైనా ఇంటరెస్ట్ వుందా?

తరువాత, ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్న పేషంట్లకు ఇచ్చే 'ఇన్‌సెన్టివ్స్' విషయంలో అశ్రద్ధ చేస్తున్న ప్రాంతాలలో యాక్షన్ తీసుకునే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వుందా? ఇన్‌సెన్టివ్స్ ఇచ్చే విషయంలో చాలా చోట్ల తప్పులు జరిగాయి. చాలా చోట్ల మంజూరు చేసుకుని, పేషంట్ల వేలి ముద్రలు తీసుకుని, సంతకాలు తీసుకుని, వారికి అమౌంట్ ఇవ్వలేదని 'ఈనాడు' తదితర పత్రికలలో వచ్చింది. 'కుటుంబ నియంత్రణలో అంతులేని అవినీతి', 'చేతులు మారుతున్న కోట్లాది రూపాయలు', 'జనాభాపై జనజాగృతిలో వెనులుబాటు' 'సుఖీభవకు మార్గదర్శకాలు ఏవి'? -- ఇటువంటి ఐటమ్స్ పేపర్లలో వచ్చాయి. వీటిని మీద్వారా మంత్రిగారికి పంపిస్తున్నాను. ఇటువంటి విమర్శలు పత్రికలలో హెల్త్ డిపార్ట్‌మెంట్ మీద వస్తున్న నేపధ్యంలో, మీరు ఏదో ఒక్క మాటతో ఖండించకుండా, క్షుణ్ణంగా పరిశీలించి చర్య తీసుకోవాలని కోరుతున్నాను. రాజానగరం ఇన్‌సిడెంట్ మీద మంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ జె.బాబాజీ రావు (గోపాలపురం): అధ్యక్షా, మీద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఫామిలీ ప్లానింగ్ ప్రోగ్రామ్ అనేది ఫామిలీ వెల్ఫేర్ ప్రోగ్రామ్‌గా వుండాలనేది నా కోరిక. ఎందుచేతనంటే, ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్ అయిన తరువాత కుటుంబంలో వచ్చే కష్టాలు ఎక్కువ అవుతున్నాయి. అందుకు కారణం ఫాలో అప్ లేకపోవడం ఒకటి కాగా, రెండవది ఏమిటంటే, ఫామిలీ ప్లానింగ్ ప్రోగ్రామ్ అవేర్‌నెస్ అనేది పబ్లిక్‌లో తీసుకురావాలని మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ముఖ్యంగా దీనికి సంబంధించి హెల్త్ ఎడ్యుకేషన్ అనేది ప్రజలలో తీసుకురావాలి. ఇల్లు కాలేటపుడు నుయ్యి త్రవ్వే పద్ధతిని మానుకుని ముందుగానే ఈ కార్యక్రమం మనం చేపట్టాలి. అందులో మొదటి భాగంగా మనం లేట్ మ్యారేజెస్‌ను ఎంకరేజ్ చేయాలి. బిడ్డకు, బిడ్డకు మధ్య ఎడం వుండాలి.

పిల్లలు పుట్టిన తరువాత ఏ కారణం చేతనైనా వారు చనిపోతే రీకెనలైజేషన్ ఆపరేషన్‌కు ఏర్పాటు చేయాలి. ఎందుచేతనంటే ఇది అందుబాటులో వుండడంలేదు. హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రులలో రీ-కెనలైజేషన్‌ను ఉచితంగా ఏర్పాటు చేస్తే, బిడ్డలు పోయిన వారు మళ్లీ సంతానాన్ని పొందే అవకాశం వుంటుంది. ప్రివెన్షన్ ఈజ్ బెటర్‌దేన్ క్యూర్ అనేది మనకు తెలుసు. అందుచేత ప్రివెంటివ్ వాక్సిన్స్ ఏర్పాటు చేయాలి. తద్వారా వ్యాధులు రాకుండా, వున్న బిడ్డలు క్షేమంగా వుంటారు. నిరోధ్ ఎట్లా వాడాలనేది కొన్ని పల్లె ప్రాంతాలలో ప్రచారం చేస్తూ వుంటే వారు వేలికి తగిలించుకుంటున్నారు, సంతానాన్ని ఇస్తూనే వున్నారు . Health education is more important.

ఈ బడ్జెట్‌లో మనకు రు.1500/- కోట్లను కేటాయించడం మంచిదే. మనం క్వాలిఫైడ్ డాక్టర్లను ఎపాయింట్ చేసుకోవాలి. క్వాలిఫైడ్ డాక్టర్లు వున్నా, సర్జరీ చేసే డాక్టర్లు తక్కువగా వున్నారు. వారికి సర్జరీలో తర్ఫీదు ఇప్పించి, అన్ని పి.హెచ్.సి.లలో డాక్టర్లను నియమించాలని మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ టి.వెంకట రమణా రెడ్డి (మెట్‌పల్లి): అధ్యక్షా, ఈ శాసన సభలో లైవ్ టెలికాస్ట్ చేస్తున్న సిటీ కేబుల్, తేజా టి.వి.ల వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇంత మంచి కార్యక్రమం సభలో జరుగుతూ వుంటే, ప్రజలంతా ఎంతో ఆశక్తిగా చూస్తున్నారు. అదే విధంగా మా శాసన సభ్యుల కుటుంబాలు మాత్రం నవ్వుతున్నారనుకుంటాను. ఎందుకంటే ఆ కాలంలో కుటుంబ నియంత్రణ వుండి వున్నట్లయితే ఈ శాసన సభలో 90 శాతం మంది ఇక్కడ వుండేవారు కాదు. నేను కూడా మా కుటుంబంలో ఐదవ వాడిని, నేను కూడా వుండే వాడిని కాదు. నాకు జన్మనిచ్చిన తల్లితండ్రులకు నా ధన్యవాదాలు తెలియజేస్తూ, మా బాధ్యతగా కుటుంబ నియంత్రణకు అన్ని విధాలా సహకరిస్తామని, ఎవరి పర్మిషన్ లేకున్నా, మా శాసన సభ్యుల తరపున మాట ఇస్తున్నాను.

ముఖ్యంగా కరీంనగర్ జిల్లా ఆంధ్ర ప్రదేశ్‌లోనే అత్యధికంగా ఆపరేషన్స్ చేసిన జిల్లా. కలెక్టర్‌గారు, ఇతర అధికారులు, మా తోటి శాసన సభ్యులు, సర్‌పంచ్‌లు, అందరూ కూడా ఎంతో శ్రద్ధ వహించి లక్ష ఆపరేషన్ల లక్ష్య సాధనకు కృషి చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మంత్రిగారు కూడా మహిళా మంత్రిగారు కాబట్టి వారికి కొన్ని సూచనలు ఇస్తున్నాను.

ముఖ్యంగా ఈ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల విషయంలో అధికార యంత్రాంగాన్ని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇది పద్ధతి కాదని అనుకుంటాను. ఎందుకంటే సర్‌పంచ్‌లు, 'డ్వాక్రా ' గ్రూప్ మహిళలను వాడుకున్నట్లయితే, ప్రజలలో చైతన్యం వస్తుంది. ప్రభుత్వ యంత్రాంగం వారి వారి పనులను సక్రమంగా చేసుకోవచ్చు. ముఖ్యంగా 'డ్వాక్రా' గ్రూప్ మహిళలు 40.00 లక్షల మంది వున్నారు. వారికందరికీ కూడా ఇన్‌సూరెన్స్ ఫెసిలిటీని కల్పించాలని కూడా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

CHAIRMAN: Only clarifications. Don't give speech.

శ్రీ టి.వెంకట రమణా రెడ్డి : సర్, కు.ని. ఆపరేషన్ల గురించి మాట్లాడుతుంటే, కొత్తవాళ్లను ఖూనీ చేస్తున్నారు. నేను కొన్ని సూచనలను ఇస్తున్నాను.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

డా. జి.కుతుహలమ్మ (వేపంజేరి) : అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ కుటుంబ నియంత్రణను సక్రమంగా అమలు పరుస్తామని, సంతోషకరమైన ఫలితాలు వస్తున్నాయని అన్నారు. సుఖ ప్రసవం, అందమైన మాతృత్వం కోసం మేము పాటు పడతామని కూడా సెలవిచ్చారు. ఈ సందర్భంలో ఒక విషయాన్ని నేను సభ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. కొండ నాలుకకు మందు వేస్తే, వున్న నాలుక పోయిందని ఒక సామెత వుంది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌కు వెళితే, మూత్రనాళం కట్ చేసిన సంఘటన 10-8-2000 నాడు జరిగింది.

ఉ. 11.40

కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లన్న సామెతలా నా నయోజకవర్గంలో జరిగిన సంఘటనను మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. 10.8.2000న వేపంజెరి నియోజకవర్గంలోని గంగాధర నెల్లూరు మండలంలో, తూగొండ్రం పి.హెచ్.సి.కి శ్రీమతి మంజుల అనే పేషంట్ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నిమిత్తం వెళితే, ఆ పి.హెచ్.సిలో ఉన్న దయాళన్ అనే డాక్టరు, ఆమె మూత్రనాళాన్ని కట్ చేస్తే కేసు కాంప్లికేట్ కాగా, ఆమె చిత్తూరు జిల్లా గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్లి చిక్కిత్స చేయించుకొంది. వీరిది చాలా పేద కుటుంబము. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మగ పిల్లవాడి గురించి చూడమని కుటుంబ సభ్యులు చెప్పినా వినకుండా ***'సుఖీభవ '*** కార్యక్రమం క్రింద ఆపరేషన్ చేయించుకొంటే ప్రభుత్వ సహాయం లభిస్తుందని ఆశించిన ఆమెకు కాంప్లికేటెడ్ సర్జరీ కావడం వల్ల అప్పుల పాలయ్యింది. అసలే వారిది పేద కుటుంబం కాబట్టి ప్రభుత్వం వెంటనే ఎక్స్‌గ్రేషియాని ప్రకటించాలని కొరుతున్నాను. అవకతవకలు చేసిన డాక్టరుపై తప్పకుండా చర్య తీసుకొని పనిష్మెంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ డాక్టర్‌ని అక్కడ నుండి వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయాలని కుడా కోరుతున్నాను.

ఈ కార్యక్రమం క్రింద ఇచ్చే ఐదువందల రూపాయలు ముడు నుంచి ఆరు నెలల వరకు పంపించడం లేదు. గ్రామ సభలో, ఎమ్.ఆర్.ఓ, ఎం.డి.ఓ. లు హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన వారు వచ్చినప్పుడు పంపిణీ చేస్తున్నారు. మేము ఈ విషయాన్ని ఋజువు కుడా చేయగలము. ఆపరేషన్స్‌లో అవకతవకలు జరుగుతున్నాయి. కాబట్టి సిబ్బందికి నిర్దిష్ట కాల పరిమితి పెట్టి ట్రైనింగ్ ఇచ్చే అవకాశం ఉందా ? లేదా ? ఇటువంటి చర్య ప్రభుత్వం తీసుకొంటుందా ? లేదా ? తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు) : అధ్యక్షా, ***' ఆరోగ్య రక్ష పథకం '*** అనే మంచి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఈ కార్యక్రమం అమలులో గ్రామసీమల్లో కొన్ని ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఎవరైతే ఇద్దరు పిల్లలు కలిగి ఉండి, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకొన్నారో వారిక్కి ***' ఆరోగ్య రక్ష పథకం '*** గుర్తింపు కార్డు ఇస్తున్నామని అన్నారు. ఈ కార్డు ద్వారా గుర్తింపు పొందిన కొన్ని ఆసుపత్రులలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకొన్నవారికి ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తారు. కానీ వాస్తవానికి అలా జరగడం లేదు. ఈ కార్డు పట్టుకొని ఆయా ఆసుపత్రికి వెళితే అక్కడ ఉన్న డాక్టర్లు మేము వైద్యం చేయమని వారిని వెనుకకు పంపిస్తున్నారు. ఇటువంటి సందర్భాలు అనేకం ఉన్నాయి. జన్మభూమి, గ్రామసభల్లో

ప్రజలు ఈ సమస్యను మా దృష్టికి తీసుకురావడం కూడా జరిగింది. మేము గతంలో మంత్రి గారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. ఇప్పుడైనా మంత్రి గారు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి జి. ఉమ (తెనాలి):- అధ్యక్షా, కుటుంబనియంత్రణ ఆపరేషన్లు నూటికి నూరు శాతం సక్సెస్ రేటు ఉందని ఎటువంటి సర్జికల్ బుక్స్‌లో లేకపోయినా, ఈ రోజు టెక్నిక్‌లో తేడా ల వల్ల కానీ, డాక్టర్ల అశ్రద్ధ వల్ల కానీ ఫేల్యూర్స్ లేకపోయినా, ఈ రోజు కొంత మంది కోర్టులను ఆశ్రయించి డాక్టర్లపై వత్తిడి తెస్తున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ద్వారా ఒక ప్రాతిపదికగా పెట్టి ఇటువంటి కేసులు లేకుండా చేసుకొంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ఎక్కడైనా ఇటువంటి కేసు వస్తే , సంబంధిత కుటుంబానికి ఫ్రీగా వైద్యం చేస్తే బాగుంటుందని మీద్వారా మంత్రి గార్కి తెలియజేస్తున్నాను. జన్మభూమి, దీపం తదితర పథకాల ద్వారా ఇచ్చే సహాయాన్ని ఎవరైతే ఆపరేషన్ చేయించుకొన్నారో వారికి మాత్రమే ఇవ్వడం జరుగుతుందని మేమందరం చెప్పడం జరిగిందని తెలియజేస్తున్నాను.

శ్రీ గద్దె బాబూరావు :- అధ్యక్షా, టీచర్లందరికీ, ఎలిమెంటరీ స్కూల్ నుండి హై స్కూల్ స్థాయివరకు స్టేట్ అవార్డులు, రాష్ట్రపతి అవార్డులు ఇస్తున్నారు. అలాగే ఫ్యామిలీ ప్లానింగ్‌లో జిల్లాలో ఫస్ట్ వచ్చిన వారికి లేదా ఇంకా కొత్త పద్ధతుల్లో ఎక్కువగా చేసిన వారికి టీచర్స్ మాదిరిగానే స్టేట్ అవార్డులు, నేషనల్ అవార్డులు ఇస్తారా ? అవి ప్రవేశ పెడితే ఎక్కువగా ప్రయోజనకరంగా ఉంటుందని నా సూచన. వెంటనే మంత్రిగారు ప్రవేశ పెట్టడానికి ప్రయత్నం చేస్తారని అనుకొంటున్నాను. పి.హెచ్.సి లో పేద వారు, వైట్ కార్డులు కల వారు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకొంటారు. వైట్ కార్డులు కల వారికి ఎక్కువగా ప్రోత్సాహకాలు ఇచ్చి అవి లేని వారికి తక్కువ కాకుండా ఒకే రకమైన ప్రోత్సాహకాలు ఇస్తారా ?

డా. ఆర్. రవీంద్రనాథరెడ్డి (అలంపూర్):- అధ్యక్షా, 11.5.2000న బిలియన్ జనాభాని క్రాస్ అయినాము. దీనిని ఎచీవ్‌మెంట్‌గా అనుకొంటే, 2.4 % ల్యాండ్ పైన ఒక బిలియన్ పాపులేషన్ గా మనం ఉంటున్నాము.

CHAIRMAN: Please make it short.

DR. R. RAVINDRANATH REDDY: I will make it short. Family Planning Department is converted into Family Welfare Department. ఈ మధ్య కాలంలో ఆర్.సి.హచ్. ప్రోగ్రాం క్రింద తీసుకొంటున్నాము. మదర్ అండ్ ఛైల్డ్‌ని ప్రొటెక్ట్ చేస్తేనే, పాపులేషన్ కంట్రోల్ అవుతుంది. మదర్స్‌లోఅవేర్‌నెస్ క్రియేటైతేనే they will go for family planning operation అది క్రియేట్ చేస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ ఆ విధంగా ఎఛీవ్ అయిందని యూనియన్ గవర్నమెంట్ మనని అప్రీషియేట్ చేసింది. 215 పి.హెచ్.సి.లు రౌండ్ ది క్లాక్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీలు ఇస్తున్నారు. కానీ అక్కడ సఫీషియంట్ మెడిసెన్స్, డాక్టర్లు లేరు. ఈ ఆర్.సి.హెచ్.లు 215 ఉన్నాయి. వీటిని ఇంకా పెంచాలని కోరుతున్నాను. సఫీషియంట్ మెడిసిన్స్‌ని, డాక్టర్ల అవేలబిలిటీ ఎప్పుడూ ఉండేట్లు మంత్రి గారు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. పెదరత్తయ్య (ప్రత్తిపాడు) :- అధ్యక్షా, ప్రభుత్వం కుటుంబ నియంత్రణ అమలు విషయంలో అవేర్‌నెస్ క్రియేట్ చేయడానికి గాను ఇన్‌సెంటీవ్‌లు ఇవ్వడం జరుగుతోంది. ఇద్దరు ఆడపిల్లలున్న వారు మగ పిల్లవాడు కావాలనీ, ఇద్దరు మగ పిల్లలు ఉన్నవారు ఆడ పిల్ల కావాలని అనుకొంటుంటారు. జన్మభూమి తదితర కార్యక్రమాల్లో ఇటువంటి వారికి ఇచ్చే ప్రోత్సాహకాలను కట్ చేయడం జరుగుతుందని చెప్పే ఆలోచన ప్రభుత్వానికేమైనా ఉందా ? గ్రామాలలో ఒకరు లేక ఇద్దరు పిల్లలు అనే నినాదంతో ఈ కుటుంబ నియంత్రణా కార్యక్రమాన్ని ప్రచారం చేస్తున్నారు. ఇద్దరు అని ఎత్తివేసి ఒక్కరనే రోజులు నేడు వచ్చాయి. కాబట్టి ఈ విషయమై కూడా ఆలోచిస్తారా ?

ఉ.11.50

శ్రీ అల్లు వెంకటసత్యనారాయణ(పాలకొల్లు): అధ్యక్షా, చైనాలో కుటుంబ నియంత్రణ బాగా అమలు జరుగుతోంది అక్కడ ఎక్కువగా పిల్లలను కనడానికి వీలులేదు. ప్రభుత్వం అనుమతి పొంది రక్త పరీక్ష చేసిన తరువాతనే పెండ్లికి అనుమతి ఇస్తారు. వికలాంగుల లాగా పుట్టకుండా ఉండడానికి ఆ విధంగా జరుగుతున్నది. ఆ రకమైన పరిస్థితి తాత్కాలికంగా మన రాష్ట్రంలో కూడా కల్పించమని కోరుతున్నాను. పాలకొల్లులో ఈ మధ్యన అన్నీ పార్టీల వారం కలసి ఆర్‌డిఒ, ఎం ఆర్‌ఒల ఆధ్వర్యంలో ఆపరేషన్ చేయించుకొన్న వాళ్లకి బహుమతులు ఇవ్వడం వలన కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్ విషయంలో రాష్ట్రంలోనే రెండవ స్థానానికి వచ్చిన పరిస్థితి ఉన్నది. అక్కడ 8 మంది డాక్టర్సు వుంటే డాక్టర్సు ట్రాన్సఫర్సు వలన కాని లేక రిటైరుమెంటు వలన 4గురు డాక్టర్లు మాత్రమే ఉన్నారు. హెడ్ క్వార్టర్సులో 50 పడకల ఆసుపత్రి అది కుటుంబ నియంత్రణ బాగా చేయాలంటే డాక్టర్సు లేని పరిస్థితి ఉన్నది. మంత్రిగారికి చాలా సార్లు చెప్పాము ఇదివరకు స్థాయిలోనే ఆసుపత్రి ఉన్నది. పేరుకు మాత్రమే కన్సల్‌టేటివ్ కమిటీస్ ఉన్నాయి క్లీనింగ్ చేసే స్టాఫ్‌ను వేసుకోవాలంటే హైద్రాబాదులో ఉన్న కమీషనర్ లెటరు వ్రాయాలి. అక్కడ స్టాఫ్ లేని పరిస్థితి ఉన్నది. మంత్రి విజయరామారావు వచ్చినప్పుడు వారి దృష్టికి తీసుకొని రావడం జరిగింది. కన్సల్‌టేటివ్ కమిటీస్‌కు పవర్ లేకుండా ఉండడంవలన హైద్రాబాదుకు కాగితం రాస్తే కాగితాలు కదలని దుస్థితి వస్తున్నది . అటువంటి పరిస్థితులు బాగుచేసే టటువంటి పని చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.ఎం .ఎస్.పార్థసారధి(కదిరి):అధ్యక్షా, మంత్రిగారు ఎం .ఆర్ .ఒ . సర్టిఫికెటు ఇన్‌సిస్టు చేయడం లేదని చెబుతున్నారు. గ్రౌండ్ రియాలిటీ పూర్తిగా విరుద్ధంగా ఉన్నది. రేషన్ కార్డు ఉన్న కూడా ఎం ఆర్‌ఒ సర్టిఫికెట్ కంపల్‌సరిగా అడుగుతున్నారు. అది లేకుండా వెంటనే ఆదేశాలు జారీ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జె .రత్నాకరరావు(బుగ్గారం): అధ్యక్షా, కరీంమ్‌నగర్ జిల్లాలో లక్ష ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్సు చేశారు. గిరిజనులు ఉన్న ప్రాంతాలలో ఆపరేషన్సు అంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటేనే మాకు జీవనోపాధి కల్గుతుంది ఒకరు ఇద్దరు పిల్లలు ఉంటే మాకు బ్రతుకుతెరువు లేదనే మాట చెబుతున్నారు. ఇది వాస్తవమైన మాట. ప్రభుత్వ పరంగా ఏదైనా ఆశ కల్పిస్తే వారు ఆపరేషన్ చేసుకొనే దానికి ముందుకు వస్తారు. కొన్ని మండలాల్లో పి.హెచ్.సి.లు లేవు అవి లేని చోట వెంటనే ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి కె .సురేఖ: అధ్యక్షా, అధిక జనాభా దేశాభివృద్దికి అడ్డుకట్ట అనేది వాస్తవమైన విషయం . మండలాలకు టార్గెట్సు పెట్టడం జరుగుతోంది. ఆ టార్గెట్సు రీచ్ కావాలని చెప్పి ప్రభుత్వం వారు ఆర్డర్సు కూడా ఇవ్వడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకొని స్థానికంగా ఉన్న డాక్టర్ బినామీ పేర్లతో స్వతహాగా పేర్లు వ్రాసి,వేలు ముద్రలు వేసి ప్రభుత్వానికి సబ్‌మిట్ చేయడం జరుగుతోంది. కుటుంబ నియంత్రణ కోసం విడుదల చేసిన డబ్బును కూడా స్వాహా చేయడం జరుగుతోంది. ఈ రకంగా అవకతవకలు జరుగుతున్న విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందో, లేదో కాని దీని విషయంలో కాన్‌సెంట్రేషన్ చేసి ఆపరేషన్సు విషయంలో ఇల్లీగల్‌గా రిజిస్టరు చేసిన విషయంలో ఎంక్వైరీ చేసి వారి మీద తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా . ఎస్ . అరుణ: అధ్యక్షా, గౌరవ సభ్యులు రామమోహనరావు మాట్లాడుతూ డబుల్ పంక్చర్ ల్యాప్రోస్కోప్ ఇంకా కొద్దిగా విస్త ృతం చేయాలని చెప్పడం జరిగింది. వీటిలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి హైటెక్నాలజిలో ఏదైనా ప్రాబ్లమ్ వచ్చినట్లయితే చాలా నష్టం అవుతుంది. అందువల్ల లాస్టు టైము సింగిల్ పంక్చర్ ల్యాప్రోస్కోప్‌లో కొన్ని ఇబ్బందులు కలిగి అసలు కుటుంబ నియంత్రణ ప్రొసీజర్‌లోనే వెనక్కువెళే పరిస్థితి వచ్చింది అందుకని చాలా జాగ్రత్తగా ముందుకు తీసుకొని వెళే

ఆవశ్యకత ఎంతైనా ప్రభుత్వం మీద ఉన్నది. ట్రైనింగ్ ఇచ్చిన తరువాత ఫెసిలిటీస్ ఉన్న సెంటర్సులో ఫెర్ఫార్మన్సు చేస్తున్నారు. ఇది స్లోగా అన్నీ సెంటర్సుకు సప్లయి చేయడం కోసం ప్రభుత్వం కూడా ముందుకు వెళుతోంది.

బాబాజీరావుగారు రిక్యానలైజేషన్ ఫ్రీగా చేయించ మన్నారు. అవసరమైనప్పుడు రిక్యానలైజేషన్ ఆపరేషన్సు ఫ్రీగా చేసేందుకు అన్నీ చోట్ల డాక్టర్సు ముందుకు వెళుతున్నారు. మీ దృష్టిలో ఏమైనా ఉన్నట్లయితే తప్పకుండా రిక్యానలైజేషన్ ఆపరేషన్ చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని తెలియచేస్తున్నాను. వ్యాక్సినేషన్సు వల్ల పుట్టిన బిడ్డకు రక్షణ లేదని ఆపరేషన్సుకు రావడం లేదని తెలియచేశారు. దానివలన పల్సుపోలియో కార్యక్రమం ఒక యజ్ఞం లాగా తీసుకోవడం జరిగింది. అన్నీ ఇమ్యునైజేషన్ సెంటర్సులో వ్యాక్సినేషన్ ఫ్రీగా వేస్తారని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. వెంకటరమణ చెప్పిన దానిని నోటు చేసుకొన్నాను పరిశీలిస్తామని తెలియచేస్తున్నాను.

కుతూహలమ్మగారు మాట్లాడుతూ ఆపరేషన్ చేస్తూ మూత్రనాళం కట్ చేశారని చెప్పారు సాధారణంగా సర్జికల్ ప్రొసీజర్లో కొంతవరకు అపశ్రుతులు దొర్లే అవకాశం వున్నది . మనం చేసే స్టెర్‌లైజేషన్సులో.0089 శాతం ఇటువంటి కాంప్లికేషన్సు ఉన్నాయి. వారికి తప్పకుండా ఆపరేషన్ సరిచేయడానికి మెడికల్ అండ్ హెల్తు డిపార్టుమెంటు ద్వారా మెడికల్ ఎయిడ్ ఇస్తామని తెలియచేస్తున్నాను. నరేంద్ర గారు ఆరోగ్య రక్షణ పథకం గురించి చెప్పారు . నేను ప్రయివేటు ప్రాక్టీషనర్‌గా ఉన్నప్పుడు ఇబ్బంది పడిన మాట వాస్తవమే. మొన్న జులై 9వ తేదీన ఇన్‌సూరెన్సు కంపెనీ వారితో మీటింగ్ పెట్టి మాట్లాడి ఖచ్చితంగా ప్రతి ఆసుపత్రికి వెళ్లి కంపల్‌సరిగా వారితో మాట్లాడి సర్వీస్ ఇవ్వవలసిందిగా వారిని కోరడం జరిగింది. ప్ర తి జిల్లాలో కూడా బ్రాంచి మేనేజర్సు ఏ ఆసుపత్రని నోటిఫై చేశారో ఆ ఆసుపత్రిలో కంపల్‌సరిగా వారు మాట్లాడి సదుపాయం సరిగా జరుగుతుందా లేదా చూడాల్సిందిగా చెప్పడం జరిగింది. తొందరలోనే ఒక మీటింగ్ పెట్టి ఎంతవరకు సఫలీకృతం అయ్యామో పర్యవేక్షించడం జరుగుతుంది. Tubectomy failures from 0.2 % to 0.4% , Vasectomy failures from 0.1 % to 1.2% and Laproscopy failures from 0.2% to 0.65 % ఉన్నాయని తెలుస్తోంది. దానికి ప్రొసీజరల్ పాయింటులో ఏ ప్రాబ్లమ్ లేకపోయినట్లయితే కోర్టులో ఎటువంటి ఇబ్బంది ఉండదు. ప్రభుత్వం లా నుంచి తప్పకుండా సహాయం చేస్తాము. మొన్న పాపులేషన్ కమీషన్ మీద ఢిల్లీ వెళ్లినప్పుడు సెంట్రల్ మినిస్టర్‌గారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. బాబురావుగారు అందరికి ఒకే రకమైన ప్రోత్సాహకరం ఇవ్వమని అన్నారు . వారు పనిచేయకపోవడంవలన లాస్ ఆఫ్ వేజస్ కోసం ఇచ్చే ప్రోత్సాహకరం కాని ట్యూబెక్టమీ కోసం ఇచ్చేటటువంటి కాంపెన్‌జేషన్ కాదని గౌరవ సభ్యులు తెలుసుకోవాలి.

మ.12.00

పావర్టీలైన్‌కు పైన ఉన్నవారికి అవసరం ఉండదు కాబట్టి వారికి రూ.120 మాత్రమే ఇస్తున్నాము. పావర్టీలైన్‌కు క్రింద ఉన్నవారికి రూ.500 ఇస్తున్నాను. ఆరు రోజులు వారు ఉద్యోగభృతి కోల్పోతారు కాబట్టే వారికి రూ.500 ఇస్తున్నాము. ఈ డిస్క్రిమినేషన్ వారి లాస్ ఆఫ్ పే దృష్టిలో పెట్టుకుని మాత్రమే ఇస్తున్నామని తెలియచేస్తున్నాను. రవీంద్రనాథ్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఆర్.సి. హెచ్.గురించి చాలా బాగా చెప్పారు. ఆర్.సి.హెచ్. ప్రోగ్రామ్స్ అమలుచేయాలన్నారు. మీరు చేసిన సూచనలు తీసుకుంటాము. కాకపోతే అన్నింటిలో అమలుచేయాలని సూచనచేశారు. ముఖ్యంగా ఎక్కడైతే ప్రయాణ సౌకర్యాలు ఉండి రిఫర్డ్ సెంటర్స్‌కు రీచ్ అవ్వలేని హాస్పటల్స్‌ను ఫస్ట్ ఫేజ్‌లో తీసుకుంటున్నాము. ఫస్ట్ ఫేజ్‌లో 285 సెంటర్స్‌ను 24 అవర్స్ సెంటర్స్‌క్రింద మార్చటం జరిగింది. మిగతా సెంటర్స్‌లో there are ambulances. There is a way. They can quickly go to Upper

Centres. అటువంటి సెంటర్స్‌ను 24 అవర్స్ సెంటర్స్‌గా మార్చటానికి కొంత టైమ్ పడుతుంది. పెద రత్తయ్యగారు మాట్లాడుతూ తెలియచేసిన ప్రాబ్లమ్ మేము కూడా ఫేస్‌చేస్తున్నాము. ఇద్దరు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు కాకుండా మూడవ పిల్ల కావాలని అనటం జరుగుతోంది. ఫోర్సిబుల్‌గా మనం ఏ మెథడ్‌ను అమలుచేయాలని చూసినా కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. నిదానంగా లిటరసీవల్లగాని, జన్మభూమి కార్యక్రమం ద్వారాగాని తీసుకురావాలి. జన్మభూమి కార్యక్రమంలో ఒక చిల్డ్రన్‌తో ఆపరేషన్ చేయించుకున్నవారిని చూపించి పాజిటివ్ స్టోరీ తెలియచేస్తే మార్పురావటానికి అవకాశం ఉంటుంది. ఆవిధంగా నెమ్మదిగా మార్పు తీసుకురావాలిగాని ఫోర్సిబుల్‌గా మార్చటానికి ప్రయత్నించినట్లయితే కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవలిసి వస్తుంది.

అల్లు సత్యన్నారాయణగారు మాట్లాడుతూ కమ్యూనిస్ట్ దేశమైన చైనాలోని ఏదైనా కంపెనీలో పనిచేసే వారికి ప్రెగ్నెన్సీ వస్తే వారికి వెంటనే ఎమ్.టి.పి. చేసి, వారికి రావలసిన డబ్బు ఇచ్చి ఇంటికి పంపించే పరిస్థితులు నెలకొని ఉన్నాయని చెప్పారు. అటువంటి చర్యలు ఇండియాలో ఎట్టి పరిస్థితుల్లోనూ చేపట్టలేము. అయినా మనం పాజిటివ్‌గానే ముందుకువెళుతూ దేశంలోనే ఫస్ట్ స్టేజ్‌లో నిల్చున్నాము. చైనాలో చేపడుతున్న చర్యల స్థాయికి మనం వెళ్లవలసిన అవసరంలేదు. అందరూ కూడా సహకరించి ముందుకువస్తే తప్పకుండా ఈ ఫ్యామిలీ ప్లానింగ్ విజయవంతం అవుతుంది. ఆవిధంగా మనం ముందుకెళ్లే అవకాశం ఉంది. With a determination, we are travelling. So we can succeed in this aspect. అదేవిధంగా డాక్టర్స్ లేని పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. ఆ విషయాలన్నీ నోట్‌చేసుకున్నాను, అటువంటిదేదైనా ఉంటే తప్పకుండా పరిశీలిస్తాను. పార్థసారధిగారు మాట్లాడుతూ ఎమ్.ఆర్.ఓ. సర్టిఫికెట్ గురించి తెలియచేశారు. ఆ విషయం ఒక్కసారి వెరిఫైచేయమని కోరుతున్నాను. ఎందుకంటే that is only for the people who do not have white ration cards. అటువంటిదేమైనా ఉంటే అక్కడ ఉన్న డాక్టర్స్‌తో మాట్లాడి సరిదిద్దుతాను. పి.హెచ్.సి. సెంటర్స్‌లో ఇన్సెంటివ్స్ ఇవ్వటంలేదని, వేలిముద్రలు వేస్తున్నారని, తప్పకుండా ఆ విషయాలు పరిశీలించాలని అన్నారు. హాస్పటల్ అడ్వయిజరీ కమిటీలో ప్రజాప్రతినిధులను కూడా వేశాము కాబట్టి ఒక కన్ను మీరు కూడా వేసి ఉంచితే, నా బాధ్యతను మీరు కూడా తీసుకున్నట్లయితే బాగుంటుంది. ఇది ఒకరి బాధ్యత కాకుండా మన సభ మొత్తం బాధ్యతగా తీసుకుంటే ఎటువంటి అవకతవకలు జరగకుండా ఉంటాయని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తూ ముగిస్తున్నాను.

CHAIRMAN: Now we shall take up the second matter posted under Rule 304.

## 2. రాష్ట్రంలో విద్యుత్ రంగ సంస్కరణలపై ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు చేసిన ప్రకటన గురించి

శ్రీ జి. రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, మీరు మాట్లాడటానికి అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

CHAIRMAN: You connot get a chance like that. It is not the way. Clarifications are over. Subject is over. If you want any further clarification, you get it registered and seek clarification.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. నిన్న మా పార్టీ తరపున ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. అప్పుడు స్పీకర్‌గారు వేరే ఫామ్‌లో వస్తే పర్మిషన్ ఇస్తామని చెప్పటం జరిగింది. దానిపై మేము 304 ఇచ్చాము. వరల్డ్ బ్యాంక్ అధ్యక్షులు ఇచ్చిన స్టేట్‌మెంట్ పేపర్లో వచ్చింది. ఆ స్టేట్‌మెంట్ మీద మేము 304 ఇచ్చాము. ఇది మా పార్టీ తరపున పోజ్ చేశారు. తరువాత చాలామంది తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులను కూడా పోజ్‌చేశారు. మేము మాట్లాడే సబ్జక్ట్ వేరు, వారు మాట్లాడే సబ్జక్ట్ వేరు. వారు ఇచ్చిన నోటీసు మీరు ఒక్కసారి చూడండి. ఇద్దరి నోటీసులు క్లబ్‌చేసి పోజ్‌చేయటం న్యాయం కాదు, భావ్యం

కాదు. వారికి కావాలంటే సపరేట్‌గా పోజ్‌చేయండి, మాకు అభ్యంతరం లేదు. మేము మాట్లాడదలచిన సబ్జక్ట్ వేరు, వారు మాట్లాడదలచిన సబ్జక్ట్ వేరు. కాబట్టి రెండూ క్లబ్‌చేసి పోజ్‌చేయటం మంచిది కాదు, మంచి సాంప్రదాయం కాదు. మా పార్టీ తరపున ఇచ్చాము కాబట్టి మా పార్టీ మెంబర్స్‌నే మీరు పోజ్‌చేయవలసి వస్తుంది. ఒకవేళ ఇద్దరం ఒకే విషయం మీద మాట్లాడాలనుకుంటుంటే మీరు క్లబ్‌చేసి పోజ్‌చేయవచ్చు. కాని ఇక్కడ మా సబ్జక్ట్ వేరు, వారి సబ్జక్ట్ వేరు. మీరు కావాలంటే ఒకసారి నోటీసులు పరిశీలించండి, చదవండి. వారు ఇచ్చిన నోటీసు, మేము ఇచ్చిన నోటీసు చూడండి, చదవండి. దీనిపై మీరు రూలింగ్ ఇవ్వండి. డిఫరెంట్ నోటీసులు, డిఫరెంట్ సబ్జక్ట్, డిఫరెంట్ డిస్కషన్‌లు ఉన్నాయి కాబట్టి ఇవన్నీ క్లబ్‌చేయటం న్యాయం కాదు, సాంప్రదాయం కాదు. ఒకసారి మీరు నోటీసులు చూసి రూలింగ్ ఇవ్వండి.

ఛైర్మన్: మైసూరారెడ్డిగారూ, 304లో సిగ్నటరీస్ అందరూ ఒకేవిధంగా ఎప్పుడూ మాట్లాడలేదు. Their attitudes were different.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: లేదు సర్, ఇంతకు ముందు సాంప్రదాయం లేదు. మేము ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. స్పీకర్‌గారు మాకు పర్మిషన్ ఇచ్చారు. అటువంటప్పుడు మమ్మల్ని పోజ్‌చేయాలిగాని ఇతరులను పోజ్‌చేయటం న్యాయం కాదు. ఒకే సబ్జక్ట్ మీద మాట్లాడదలచుకుంటే మీరు ఆవిధంగా పోజ్‌చేసినా బాగుంటుంది. మేము మాట్లాడే సబ్జక్ట్ వేరు, వారు మాట్లాడే సబ్జక్ట్ వేరు. కాబట్టి ఇద్దరిని క్లబ్‌చేయటం న్యాయం కాదు, భావ్యం కాదు, మంచి సాంప్రదాయం కాదు. సబ్జక్ట్ డైవర్ట్ అవ్వటానికి అవకాశం ఉంటుంది. మీరు 304 చూడండి, ఒక్కసారి చదవండి సర్.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి: కావాలంటే మీరొక్కసారి రీడ్ అవుట్ చేయండి సర్. మేము ఇచ్చిన నోటీస్, వారు ఇచ్చిన నోటీస్ పరిశీలించండి.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: మేము వరల్డ్ బ్యాంక్ అధ్యక్షుడు ఇచ్చిన స్టేట్‌మెంట్ మీద 304 ఇచ్చాము. ఒక్క నిమిషం పరిశీలించండి. వారు కావాలంటే వారి నోటీస్ రేపు పోస్ట్ చేయండి. మమ్మల్ని, వారిని క్లబ్ చేయటం న్యాయం కాదు, భావ్యం కాదు.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవసభ్యులు మైసూరారెడ్డిగారు చెప్పినట్లు నిన్న వారు ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. దానిని ఎలౌచేయాలని వారు ప్రెస్ చేసినప్పుడు 304 క్రింద నోటీస్ ఇస్తే ఎలౌ చేస్తామని చెప్పారు. ఆ ప్రకారమే ఈరోజు ఎడ్మిట్‌చేశారు. నిన్న వారు నోటీసు ఇస్తామని చెప్పినప్పుడే టైమ్ ప్రకారమే మిగతా మెంబర్స్ కూడా నోటీసెస్ ఇచ్చారు. ప్రతిపక్షం నుండి, అదేవిధంగా ట్రెజరీ బెంచెస్ వైపునుండి నోటీసెస్ ఇచ్చారు. మనకు ఉన్న సాంప్రదాయాల ప్రకారం ఏ మెంబర్‌కైనా టైమ్ లోపల నోటీస్ ఇవ్వటానికి అధికారం ఉందనే గౌరవసభ్యులకు కూడా తెలుసు. రెండు నోటీసులయొక్క crux of the matter దృష్టిలో ఉంచుకుని, మనం పోజ్‌చేసింది మాడిఫైచేసే అధికారం ఛైర్‌కు ఉంది. ఇది రూల్స్‌లో కూడా ఉంది. వీరు, వారు పోజ్ చేసిన నోటీసుల crux of the matter ఒకటే కాబట్టి దానిమీదే డిస్కషన్ జరుగుతుంది, వేరే దాని మీద జరగటానికి అవకాశమే లేదు. ఇటువైపునుండి ఇచ్చిన మెంబర్స్ నోటీసులలో కూడా సేమ్ ప్రాబ్లం ఉంది, మీరిచ్చిన నోటీసుల్లో కూడా అదే ప్రాబ్లం ఉంది. దానిని చూసిన తరువాతే మాడిఫైచేసి ఇక్కడ పోజ్‌చేశారు. డిఫరెన్స్ లేదు, డిస్కషన్ మొదలుపెట్టవచ్చు.

DR. Y.S. RAJASEKHAR REDDY: Please read out the notices.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: మేము ఇచ్చిన నోటీసు, వారు ఇచ్చిన నోటీసు చదవండి.

ఛైర్మన్: టి.డి.పి. వారు ఇచ్చింది "Interference of the World Bank in the Implementation of the Power Reforms in the State of Andhra Pradesh." బి.జె.పి. వారు ఇచ్చింది ''ప్రపంచబ్యాంక్ షరతులు -- ఆంధ్రప్రదేశ్‌లో జరిగే విద్యుత్ సంస్కరణలపై మాట్లాడవద్దు -- విద్యుదుత్పత్తిపై పెట్టే ఖర్చును వినియోగదారులనుండి పూర్తిగా వసూలుచేయాలని చేసిన ప్రకటనపై రాష్ట్రంలోని ప్రజానీకం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కనుక ఈ విషయం అత్యంత ప్రాముఖ్యతకల అంశంగా పరిగణించి చర్చకు అనుమతించండి'' .

మ.12.10

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: దయచేసి బి.జె.పి. తరపున ఇచ్చిన నోటీసు మరొకసారి చదవండి.

ఛైర్మన్:- బిజెపి వాళ్లు ఇచ్చిన నోటీసు ఏమంటే 'To raise the issue regarding the World Bank conditions.' You have given in manuscript and it is not legible. 'imposed on this Government and to revise the electricity charges'. This is better.

కాంగ్రెస్ వాళ్లు ఇచ్చిన నోటీసు ఏమంటే, '' ప్రపంచబ్యాంకు అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్‌రంగ సంస్కరణల అమలుపట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యుత్ ఉత్పత్తికి పెట్టిన ఖర్చును వినియోగదారుల నుంచి ఛార్జీల రూపంలో పూర్తిగా వసూలు చేయాలని ఆయన చేసిన ప్రకటనపై రాష్ట్ర ప్రజానీకమంతా ఆందోళనకు గురవుతున్నారు, రాష్ట్ర వ్యవహారాల్లో ప్రపంచబ్యాంకు జోక్యాన్ని ప్రజలు విపరీతంగా వ్యతిరేకిస్తున్నారు. కావున ఈ విషయాన్ని చర్చించేందుకు సభా కార్యక్రమాన్ని వాయిదా వేయాలని కోరుతున్నాం''.

డా.ఎం .వి.మైసూరారెడ్డి:- అధ్యక్షా, మేము ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు చేసిన కామెంట్ మీద నోటీసు ఇచ్చి డిస్‌కషన్ ఎలౌ చేయమని అడిగాము, మేము మాట్లాడే విషయాలు వేరు, తెలుగుదేశం, బిజెపి వారు చెప్పే విషయాలు వేరు, రెండూ క్లబ్ చేయడం మంచిది కాదు. అధ్యక్షా, పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్, మేము ప్రపంచబ్యాంకు అధ్యక్షులు చేసిన కామెంట్ మీద నోటీసు ఇచ్చాము. ఆ అంశం మీద మా సభ్యులు ప్రస్తావిస్తే, మంత్రిగారు తప్పకుండా సమాధానం ఇస్తారు, ఆ టాలెంట్ ఆయనకుంది, ఆయన సమాధానం ఇవ్వలేకపోతే ముఖ్యమంత్రిగారు ఇస్తారు. మాకు రిప్లై ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. మా సబ్జెక్ట్ వేరు, వాళ్ల సబ్జెక్ట్ వేరు, అటువంటపుడు ఆ రెండింటిని క్లబ్ చేయవలసిన అవసరం లేదు, ఆవిధంగా చేయడం మంచిది కాదు, మేము అడుగుతున్న విషయంపై రిప్లై ఇచ్చుకోవడానికి ప్రభుత్వానికి చాలా అవకాశాలున్నాయి. మంత్రిగారు రిప్లై ఇవ్వవచ్చు, లేదా ముఖ్యమంత్రిగారైనా ఇవ్వవచ్చు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, ఈహౌస్‌లో ఒకరు వేసిన ప్రశ్నకు, అదే ప్రశ్నను మరొకరు వేసినపుడు వెర్బాటిమ్ ఒకేలా వుండదు. 304వ నియమం క్రింద ఇచ్చిన అన్ని నోటీసుల్లోని కాంటెంట్ ఒకటే వుంటే వాటిని క్లబ్ చేయడమన్నది చాలా సంవత్సరాలనుంచి వస్తున్న సాంప్రదాయం .

డా.ఎం వి.మైసూరారెడ్డి:- ఇంతకుముందు ఆవిధంగా లేదు, 10 వ అసెంబ్లీ నుంచే ఈ పద్ధతి మొదలైంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి:- 1983 నుంచి చూస్తున్నాను, సబ్జెక్ట్ ఒకటే అయినపుడు ఇచ్చినటువంటి అన్ని నోటీసులను క్లబ్ చేసే ఆచారం మొదటి నుంచీ వుంది. వెర్బాటిమ్ కలువడం లేదని చెప్పి వేరువేరుగా ఎలౌ చేసిన సందర్భాలు ఎప్పుడూ లేవు. ప్రశ్నలు, 304, కాల్ అటెన్షన్ మోషన్, షార్ట్ క్వశ్చన్స్ మొదలైన వాటిల్లో విషయం ఒకటే అయినపుడు, ఎన్ని నోటీసులు ఇచ్చినా వాటిని క్లబ్ చేసే అవకాశం వుంది కాబట్టి, దీనిపై మీ అభిప్రాయం తెలియజేసి రూలింగ్ ఇచ్చి ముగింపు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, మైసూరారెడ్డిగారు చెప్పేది ఎలా వుందంటే, తాము ఇచ్చిన నోటీసులను మాత్రమే ఎలౌ చేసి సమాధానం ఇవ్వాలని, వేరేవాళ్లు ఇచ్చిన నోటీసులకు ఇవ్వవలసిన అవసరం లేదనే విధంగా మాట్లాడుతున్నారు.

Dr.M.V. MYSOORA REDDY: I did not say that. The Minister is diverting the issue. Sorry to comment. The Minister is diverting the issue.

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, మైసూరారెడ్డిగారు నిన్న 304 కింద నోటీసు ఇచ్చారు. You are a Member of the House and you have got a right to give notice whatever it might be. మీరు నోటీసు ఇచ్చిన తర్వాత, అదే అంశంపై మూడు, నాలుగు పార్టీల వారు కూడా నోటీసులు ఇచ్చినపుడు దాన్ని ఏవిధంగా పోస్ట్ చేయాలన్నది స్పీకర్ ఇష్టం . You see Rule 264 of the Assembly Rules. 'If in the opinion of the Speaker any notice contains words, phrases or expressions which are argumentative, unparliamentary, ironical, irrelevant, verbose or otherwise inappropriate, he or she may, in his or her discretion amend such notice before it is circulated.' వివిధ పార్టీల వారు ఒకే అంశంపై ఇచ్చిన నోటీసులను కన్సాలిడేట్ చేసి, ఎందుకంటే crux of the issue ఒకటే కాబట్టి, వాటిని ఒకేసారి పోస్ట్ చేయడం జరుగుతుంది. ఒకే ఇష్యూను నాలుగైదుసార్లు పోస్ట్ చేసి దాన్ని డిస్కస్ చేయడానికి ఈ హౌస్ రూల్స్ ఒప్పుకోవు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, ఇంతకుముందు మీరు చదివింది కాంగ్రెస్ వాళ్లు ఇచ్చిన అడ్జోర్న్‌మెంట్ మోషన్ అయివుంటుంది, అది 304 కాదు, బహుశా చదవడంలో పొరపాటు జరిగిందేమో. ఎందుకంటే 304 కు సంబంధించి they have given separately. మీరు చదివింది అడ్జోర్న్‌మెంట్ మోషన్. నిన్న వాళ్లు నోటీసు ఇచ్చినపుడు స్పీకర్‌గారు వేరే ఫార్మ్‌లో రమ్మంటే they might have given a separate notice under Rule 304. మీరు చదివిన దాంట్లో '' హౌస్‌ను అడ్జోర్న్ '' చేసి దీన్ని టేకప్ చేయండనే పదము ఉంది.

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, ఈవిధంగా టైమ్ వేస్ట్ చేయడం మంచిది కాదు. ఇప్పటికే 12.15 గంటలైంది, ఒక గంటలో ఈ ఇష్యూను పూర్తి చేయాలి, ఇంకా చాలా ఎజెండా వుంది. ఒకే ఇష్యూ కాబట్టి గౌరవ సభ్యులందరూ మాట్లాడాలి, పార్టీకి ఒకరి చొప్పున 304 కింద మాట్లాడతారు. కావున ఫర్‌దర్ టెక్నికాలిటీస్‌కు పోయి విలువైన సభా సమయాన్ని వేస్ట్ చేయడం మంచిది కాదు.

SRI ASADUDDIN OWAISI: How will they come to know? It is not a good thing. When notice under Rule 304 is given how will they come to know?

SRI Y. RAMAKRISHNUDU: It is open secret. They have published it. It is raised here. It is open secret. What is the need of getting information from the Office?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి:- ఏదైనా ఒక విషయంపై నోటీసు ఇచ్చినపుడు, స్పీకర్‌గారు మరో ఫార్మ్‌లో రావాలని చెప్పినపుడు మేమంతా అదేవిధంగా చేయడం జరుగుతోంది. కాంగ్రెస్ వాళ్లు నోటీసు యిచ్చారు, మేము కూడా ఇచ్చాం, అదేవిధంగా నిజాంషుగర్ ఫ్యాక్టరీ గురించి నోటీసు ఇచ్చాం, ఎవ్వరినీ అడిగి తెలుసుకోనవసరం లేదు. మీరు నోటీసును చదవడంలో పొరపాటు జరిగినట్లుంది, రెక్టిఫై చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే కాంగ్రెస్ వాళ్లు ఇచ్చిన నోటీసులో హౌస్ ను అడ్జోర్న్ చేయాలని కోరినట్లు మీరు చదివారు, కాని 304కింద ఇచ్చే నోటీసుల్లో హౌస్‌ను అడ్జోర్న్ చేయాలనే పదము రాదు.

CHAIRMAN: No. I read only matters under Rule 304. The Speaker has already clubbed notices. It is totally in order and we go according to it.

Dr.Y.S. RAJASEKHARA REDDY: I seek your indulgence to see that the subject is not diverted. ప్రతి ఒక్కరూ కూడా సబ్జెక్ట్ మీదే మాట్లాడే విధంగా మీరు ప్రయత్నం చేయండి. అధ్యక్షా, ప్రపంచ బ్యాంకు అధ్యక్షులు జేమ్స్ ఉల్ఫెన్సన్‌గారు చేసిన వివాదాస్పదమైన స్టేట్‌మెంటుకు సంబంధించి ఇపుడు చర్చ జరుగుతోంది. జూన్ 4వ తారీఖునుంచి, లేటెస్ట్ పవర్ టారిఫ్ హైక్ తర్వాత కూడా ఇది ఏమాత్రం చాలడం లేదు, రాష్ట్ర ప్రభుత్వం రూ.1656 కోట్లు సబ్సిడీ ఇస్తోంది, వినియోగదారులకు ఇస్తున్న విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాస్ట్ రికవరీ కావడం లేదు , ఎ.పి. జనరేషన్ కార్పోరేషన్ ఇంకా నష్టాల ఊబిలోనే వుంది.

మ.12.20

అతి త్వరలో ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని తగ్గించవలసిన అవసరం ఉందనే విధంగా వరల్డ్ బ్యాంక్ ఛైర్మన్‌గారు మాట్లాడుతున్నారు. అధ్యక్షా, నేను ఒకటే అడుగుతున్నాను. ఈ రాష్ట్రానికి సంబందించిన ప్రయివేటు పవర్ ప్రొడ్యూసర్స్‌కు ఇస్తున్న కరెంటు చార్జీలు చాలినంత ఇవ్వడం లేదని ప్రపంచబ్యాంకు అధ్యక్షుల వారు అంటున్నారు. మేము సోదాహరణముగా చెప్పాము. ఒకసారి ఒకే ప్యూయల్‌తో, ఒకే పద్ధతికి సబంధించిన పవర్ ప్లాంట్స్ జివికెకి, స్పెక్ట్రమ్‌కు సంబంధించిన ప్లాంట్సుకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్న, కరెంటు చార్జీల రేట్లు పెరిగినా ఎపి జెన్‌కో కంటే రు.200కోట్లు అధికంగా చెల్లిస్తున్నారా? చాలా అన్యాయం జరుగుతోంది. సుప్రీమ్‌కోర్ట్ జడ్జి హోదా గల కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నిర్ద్వందంగా చెప్పారు. 1999వ సంవత్సరం మార్చి 31 వ తేదిన రాష్ట్ర అసెంబ్లీకి ఇచ్చిన రిపోర్టులో ఈ అగ్రిమెంటును తిరిగి వ్రాసుకోండి, చాలా అన్యాయం జరుగుతోంది, రాష్ట్ర ప్రజలు నష్టపోతున్నారు, ఇది ప్రజల పైన పడుతున్న భారమని అన్నారు. సుప్రీంకోర్టు జడ్జికి సమానమైన హోదా గల కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ చెప్పినా, ఈ ప్రభుత్వం ముందు చెవిటి వారి ముందు శంఖం ఊదినట్లుగానే ఉంది. మరల అతనే మార్చి 31వ తేదిన మరొక రిపోర్టులో కూడా దీని గురించి రెండవసారి చెప్పినా ఉలుకు, పలుకు లేదు. కారణమేమిటి? దయచేసి ఆలోచించండి. రు.200కోట్లు ప్రయివేటు ఉత్పత్తిదారులకు చెల్లిస్తున్నారు. వరల్డ్ బ్యాంకు వారు, వారికి ఇస్తున్నది తక్కువగా ఇస్తున్నారు, దానిని పెంచే కార్యక్రమాలు చేయాలంటున్నారు. మేము ఇంతకుముందే చెప్పడం జరిగింది. ఇది ఏదో, ఈ సంవత్సరం పెంచినా, ఈ కరెంటు రేట్లను ఒకసారి పెంచడమేకాదు, ప్రతి సంవత్సరం పెరిగిపోతున్నాయి. ఈ మేరకు పెంపుదల మరొక నాలుగైదు సంవత్సరాలు ఉండబోతున్నాయి. ఏ మాత్రం తగ్గకుండా, రాష్ట్ర ప్రజల నడ్డి విరిచేటట్టు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతున్నాయి. ప్రపంచబ్యాంకుతో అగ్రిమెంటులో ఎంటర్ అయ్యాక, దానిలో భాగంగా ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. మేము చాలా విశదంగా చెప్పాము. ప్రపంచబ్యాంకు అధ్యక్షుల వారు అదే విధంగా మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రు.1600కోట్లు సబ్సిడీ ఇస్తామని చెప్పింది . ఈ సబ్సిడీ ఏ మేరకు తగ్గినా , ప్రజల నుంచి వసూలు చేస్తామని అంటుంది. ఇది న్యాయమా? అని ఒకసారి ఆలోచించండి. మనం ఒకటి గమనించాలి. ఈ విధంగా ప్రపంచబ్యాంకుకు సంబంధించిన జేమ్స్ ఉల్ఫెన్సన్, ప్రపంచబ్యాంకు అధ్యక్షులు మరొక డైరెక్షన్ ఇచ్చి, దీని ప్రకారం పనిచేయాలంటే, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన సార్వభౌమాధికారాన్ని ప్రపంచబ్యాంకుకు తాకట్టు పెట్టినట్టు కాదా? ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో, ప్రజలు ప్రభుత్వానికి ఇచ్చిన అధికారాన్ని తాకట్టు పెట్టే అధికారం వీరికి ఎవరు ఇచ్చారు? కేవలం ప్రపంచ బ్యాంకు నుంచి తీసుకువస్తున్న అప్పుల కోసమై, ఎన్నో రకాలుగా వారు అడుగులకు మడుగులొత్తే ప్రయత్నాలు చేస్తున్నారు.

అధ్యక్షా ఉదాహరణకు చెబుతున్నాను. ఈ ప్రపంచబ్యాంకు నుంచి తెచ్చిన అప్పు కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎలక్ట్రిసిటీ బోర్డుకు పోతే, దీనికి సంబంధించిన రీపేమెంట్సు మరల మనం రూపాయలలో చేయాలా? డాలర్లలో చేయాలా? దీని గురించి ఎప్పుడైనా గమనించారా? రాష్ట్ర అసెంబ్లీని, రాష్ట్ర ప్రజలను విశ్వాసంలోకి తీసుకున్నారా? ఒక్క క్షణం ఆలోచన

చేయండి. ఉదాహరణకు ఒక లక్ష డాలర్లు అప్పు తెచ్చామనుకోండి. దానిని పది సంవత్సరాల లోపల కట్టాలంటే, ఒక్క సంవత్సరం పదివేల డాలర్లు కట్టాము. వచ్చే సంవత్సరానికి తొంబైవేల డాలర్లు కట్టవలసి ఉంటుంది. తొంబై ఒకటవ సంవత్సరం నుండి .........

శ్రీ ఎస్.చంద్రమోహన్ రెడ్డి: అధ్యక్షా, మై సబ్‌మిషన్. 304లో ఏమి నోటీసు ఇచ్చారో దాని గురించి మాట్లాడమనండి.

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: అయామ్ నాట్ ఈల్డింగ్. హౌస్‌ను ఆర్డర్‌లో ఉంచండి. అధ్యక్షా ఎట్టి పరిస్థితులలోను సబ్జక్ట్ డీవియేట్ అయ్యే సమస్య లేదు. ఒకటి మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

తెలుగు దేశం శాసనసభ్యులకు అంత ఉలుకు ఎందుకో అర్థం కావడం లేదు. గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకుంటున్నారు. వారికెందుకంత ఉలుకుపాటు అంటున్నాను. 1991 నుంచి 2000 వరకు డాలర్ల ఫ్లక్చుయేషన్ గమనిస్తే రూపాయి యొక్క మారక విలువ ఏ మేరకు తగ్గిందంటే, గడచిన పది సంవత్సరాలలో రూపాయి మారక విలువ పది నుంచి పన్నెండు శాతం తగ్గిందని మనవి చేస్తున్నాను. ఇక్కడ ఒకటి గమనించండి. మరల ప్రపంచబ్యాంకు డాలర్లలో కట్టాలంటే, ఉదాహరణకు చెప్పిన లక్ష డాలర్లు అప్పు ఉంటే, పది వేల డాలర్లు ఈ సంవత్సరం కడితే మామూలుగా ఎవరైనా అనుకుంటాము, వచ్చే సంవత్సరానికి తొంబైవేల డాలర్లు అప్పు ఉంటుందని అనుకుంటాము. కాని రూపాయి మారక విలువలలో తగ్గిన విషయాన్ని గమనిస్తే, వచ్చే సంవత్సరానికి కూడా ఆ పది నుంచి పన్నెండు శాతం తగ్గిపోతే, రూపాయి విలువలో అదే అప్పు నిలకడగా ఉండదా అని మనవి చేస్తున్నాను. దీని గురించి ఆలోచన చేశారా? ఏదో ఒక విషయంలో ఇంతకు ముందు సంవత్సరంలో ప్రపంచబ్యాంకు అప్పుకు సంబందించి రోడ్లకు సంబందించిన దానిలో ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. దానిలో అప్పటి రూపాయి మారక విలువ రు.33లు ఉంది. ఇప్పుడు రు.38 లేదా రు.40లు ఉంటుంది. అయినప్పుడు ఎక్కువ వస్తుందన్నారు. ఆ విధంగా ఎక్కువ రూపాయల అప్పు వచ్చింది. తిరిగి కట్టేటప్పుడు మనకు ఎక్కువవుతుంది. ఈ పరిస్థితులలో రాష్ట్రాన్ని అమ్మి కట్టినా చాలని పరిస్థితులు, ప్రపంచబ్యాంకుకు సంబందించి ఉన్నాయని చెబుతున్నాను.

మ.12.30

అధ్యక్షా, ప్రపంచబ్యాంకు అనుకుంటోంది . The panacia, total solution is – జిందాతిలిస్మాత్ లాగా సర్వరోగనివారిణి ప్రైవేటైజేషన్ అంటున్నారు . ప్రైవేటైజేషన్ చేయండి? ఏ విధమైన ఇబ్బంధులు వుండవు అంటున్నారు . అది ప్రాజెక్టు డాక్యుమెంటు, ఆంధ్ర రాష్ట్ర అసెంబ్లికి ఇవ్వలేదు . ఇవ్వండి? దీంట్లో మాట్లాడుతూ చెప్పారు వారు & The sale of equity in A.P.GENCO or direct privatisation of some other generation plants may initially face opposition and may become more controversial. The Andhra Pradesh Generation Plants generally performed well and some have received national awards for their excellence. Their sales need not be justified on efficiency or performance ground, but on the financial need of the State. అధ్యక్షా, ఈ రాష్ట్రానికి సంబంధించిన ఇంజనీర్లు చాలా కష్టపడి వారియొక్క ఆలోచనను, కష్టాన్ని స్వేద బింధువులను రాష్ట్రప్రభుత్వానికి, రాష్ట్రప్రజలకు మేలుకొరకు వాడుతూ, ఎ.సి . స్టేటుకు సంబంధించి జనరేషన్ యూనిట్ బాగా పని చేస్తుంటె, దేశంలోనే ప్లాంటు లోడ్ ఫ్యాక్టర్ బాగా సాగుతుంటె, ప్రైవేటెజేషన్ చేసే కార్యక్రమం మానుకోవాలి . ఎవరెవరికో మ్మాలనే ప్రపంచ బ్యాంకు ఆలోచనా విధానంగా ఈ రాష్ట్రప్రభుత్వం వుందని మనవి చేస్తున్నాను . దయచేసి గమనించాలి . ప్రైవేటైజేషన్ మటుకు టోటల్ సొల్యూషన్ అయితే , ఈ రాష్ట్రానికి, ఈ దేశానికి సంబంధించిన అన్ని రకాల ఇబ్బంధులకు, రుగ్మతులకు దానిని వాడుకోవచ్చు అని నేను

అడుగుచున్నాను . బి.ఐఎఫ్ ఆర్ . లో కొన్ని వందల సిక్ యూనిట్లు వున్నాయి – పెద్దపెద్ద పరిశ్రమలు మూలుగుతున్నాయి . ఒకటి గమనించాలి – 'సేల్ ' ఇది భారత ప్రభుత్వ సంస్థ, టిస్కో అదేవిధంగా ఇతర సంస్థలు వున్నాయి . స్టీల్ ప్రాజెక్ట్సు విషయం చూస్తే, టాటా కూడా ఒక ప్రైవేటు సంస్థగా వుంది . అధ్యక్షా, మార్కెట్‌లో బాగా వున్న 'సేల్ ' నష్టాల ఊబిలో ఎందుకు పోయింది? టిస్కో కుడా నష్టాల్లో ఎందుకు పోయింది . మార్కెట్ కండిషన్స్ బాగా వున్న సేల్ – లాభాలలో వున్నది . టిస్కో కూడా లాభాలలో వుంది . దయచేసి, గమనించండి . చాలా పెద్దపెద్ద సంస్థలు ప్రైవేట్ మేనేజ్‌మెంటు కంద పనిచేస్తున్న సంస్థలున్నాయి . టెల్కో లాంటి సంస్థలు మార్కెట్ కండిషన్స్ సరిగా లేకుండా అవి కూడా నష్టాల్లో వున్నాయి . అల్టిమేట్‌గా – ప్రైవేటు సుస్థగాని, ప్రభుత్వ సంస్థగాని, దానికున్న మేనేజ్‌మెంటు ఏమేరకు ఎఫిషియెన్సిగా పనిచేస్తున్నది చూడాలి . ప్రతిపని ట్రాన్స్పరెంటుగా పని చేస్తున్నారా లేదా అని చూడాలి. వారి ఆలోచన లో ప్రతి అధికారి ఆ సంస్థయొక్క లాభాలను గురించి ఆలోచన చేస్తున్నారాయనే విషయాన్ని బట్టి వుంటుంది . లేక ఆనాడు మార్కెట్ పరిస్థితులుబట్టి ఆ సంస్థ లాభనష్టాలుంటాయి . కాని, ప్రైవేటైజేషన్ ఒక్కటే జవాబు అంటె కాదు . కనీసం ప్రభుత్వ రంగ సంస్థలు లాభాలలో వున్నాయో వాటిని ప్రైవేటైజేషన్ చేస్తారా? ఎందుకు నష్టం వస్తుందని నేను అడుగుచున్నాను . ఇప్పటికి కుడా దయచేసి గమనించండి? ఈ ప్రశ్నకు రాష్ట్రప్రభుత్వం దగ్గరగాని, ఎలక్ట్రిసిటి బోర్డు దగ్గరగాని, ఏ ఒక్కరి దగ్గరగాని జవాబు లేదు . 1994 సంవత్సరం వరకు లాభాల బాటలో పనిచేస్తున్నిది – 1994 సంవత్సరానికి రు 87 కోట్లు
లాభాలలో ఉన్నదానికి గడచిన 5 సంవత్సరాలలో నాలుగు సార్లు పవర్ టారిఫ్‌ను హైక్ చేసి, ఇబ్బడిముబ్బడిగా పెంచి, అటువంటి ఎలక్ట్రిసిటి బోర్డు రు 3,652 కోట్లు నష్టాలలో వుండడానికి కారణం ఈవిధంగా మీ ఇనెఫిషియెన్సికాదా? దయచేసి ఆలోచించండి?

శ్రీ వై . రామకృష్ణుడు :– పాయింటు ఆఫ్ ఆర్డర్ –– అధ్యక్షా, నిన్న ఎడ్జరన్‌మెంటు మోషన్ నోటీసు ఇచ్చారు .వరల్డు బ్యాంకు అధ్యక్షులు ఏమి చెప్పారనేదానికి నోటీసు ఇచ్చారు . పవర్ టారిఫ్‌ను పెంచడానికి మేము కారణం అన్నట్లుగా మేము డైరెక్షన్ ఇచ్చినట్లుగా పబ్లిష్ అయితే, దానిని బేస్ చేసుకొని ఎడ్జరన్‌మెంటు నోటీసు ఇచ్చారు . తరువాత తమరు దానిని 304 కిరిద ఎలౌ చేస్తామని చేశారు . కంటెంటు ఆఫ్‌ది నోటీసు చూస్తే, ఏది అయితే వరల్డు బ్యాంకు చెప్పారో, దాని కంటెంటు తీసుకొని నోటీసు ఇచ్చారు . ఆ ఫ్యాక్ట్సు మాత్రమే మాట్లాడితే ఎవరికి ఏ విధమైన అభ్యంతరం వుండదు . దానికి సమాధానం చెపుతాము . ఏది అయితె వరల్డు బ్యాంకు ప్రెసిడెంటు మాట్లాడారో దానికి నేను తెప్పించి, ఇస్తాను – ఆ స్టేట్‌మెంటు గౌరవసభ్యులకు ఇస్తాము . దీనికి దానికి చాలా డిస్టార్షన్స్ వున్నాయి . డిస్టార్షన్ స్టేటుమెంటు మీద నోటీసు ఇచ్చారు . డిస్టార్షన్ స్టేటుమెంటు మీద మాట్లాడి టైమ్ అంతా తీసుకుంటామంటే, హౌసు టైమ్ వృధా అవుతుంది . ఇప్పటికే 7 రోజులు విద్యుత్ గురించి డిస్కస్ చేశాము . అన్ని విషయాలు చెప్పారు . అన్ని విషయాలకు కూడా ప్రభుత్వం ఆన్సర్‌చెప్పింది . మెంబర్సు చాలా ఇష్యూస్ రేజ్‌చేశారు . ప్రభుత్వం కూడా చెప్పింది . ఈరోజు మన ముందు వున్నది , వరల్డు బ్యాంకు ప్రెసిడెంటు ఏమి చెప్పారనేది మాత్రమే . దానికి సంబంధించిన రికార్డు సబ్‌మిట్ చేశాము . అది సభ్యుల దగ్గర వుంది . మీరు ఇచ్చిన దానికి, దీనికి ఏవిధమైన తేడా వుందో తెలుసు . దాని మీద ప్రభుత్వం ఆన్సర్ చెబుతుంది . దిస్ ఈజ్ మై పాయింటు ఆఫ్ ఆర్డర్ .

CHAIRMAN: Rajasekhara Reddy Garu, my request is that the subject is very clear. Kindly confine to it.

డా . వై .ఎ స్ . రాజశేఖరరెడ్డి:– థాంక్యు ఈ సబ్జెక్టుకు సంబంధించిన పూర్వాపరాలలోనికి నేను పోవడం లేదు . ఈ రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన ఇనెఫిషియెన్సీని మీరు గుర్తించలేకపోయినా, ప్రపంచబ్యాంకు అధ్యక్షులు గుర్తించారు

– వారి స్టేట్‌మెంటు చాలా క్లియర్‌గా వుంది . వారు అన్నారు –– ఈ రాష్ట్రంలో They have what is called line losses which is basically stealing, which is done by people who put wires on tower lines and steal power. అధ్యక్షా, 1994 సంవత్సరంలో లాభాలలో వున్న సంస్థ ఈరోజుకు నష్టాలు రావడానికి కారణం ఏమిటో వారికి తెలియకపోయినా, వారికి, వరల్డుబ్యాంకు వారికి తెలిసింది . ఆరోజు అధికారంలో ఉన్న ప్రభుత్వం యొక్క ఎఫిషియెన్సీతో ఎలక్ట్రిసిటి బోర్డును రన్‌చేయడం జరిగింది . కాబట్టి లాభాలు వచ్చాయి . ఈరోజు నష్టాలు వస్తున్నాయి . దయచేసి దీనిని గమనించాలి . ప్రపంచబ్యాంకు అధ్యక్షులు మన సబ్సిడి గురించి మాట్లాడారు . ముఖ్యమంత్రిగారు చాలాసార్లు సబ్సిడి గురించి మాట్లాడారు . మొత్తం దేశంలో ఏ రకంగా, ఇస్తున్నది, ఈ రాష్ట్రంలో ఏరకంగా ఇస్తున్నది చెప్పారు . ఈ సంవత్సరం –– 2000 – 2001 కి రు. 1650 కోట్లు సబ్సిడి ఇస్తున్నామని, అంతకు ముందు సంవత్సరానికి 600–700 కోట్లు బకాయిలు ఇస్తూ, మొత్తం రు. 2,300 సబ్సిడీ ఇస్తున్నామని అంటున్నారు .

మ.12.40

అధ్యక్షా, నేను అంటున్నాను. ఈ సబ్సిడీలు ఇవ్వవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఒక్క క్షణం ఆలోచించారా? మొత్తం దేశంలో వరస్ట్ మేనేజ్డ్ ఎలక్ట్రిసిటీ బోర్డు మన ఆంధ్రప్రదేశ్‌దే. ఎక్కడా లేని నష్టాలు వస్తున్నది ఆంధ్రప్రదేశ్‌లోనే.అందుకే ఎక్కడా ఇవ్వనంతగా సబ్సిడీలు ఇవ్వవలసి వస్తున్నది మన ఆంధ్రప్రదేశ్‌లోనే.'ప్రతి రోజూ నా కంప్యూటర్‌లో మానిటర్ చేస్తున్నాను, ఎక్కడ ఎంత ఉత్పత్తి అవుతోంది,ఎంత ట్రాన్స్‌మిట్ అవుతోంది, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ ఎంత' అనేది గమనిస్తున్నాననే ముఖ్యమంత్రి, ఇంత పెద్ద యెత్తున గడచిన 5 సంవత్సరాలుగా నష్టాల ఊబిలోకి పోతుంటే, దాని కోసం ప్రభుత్వం సబ్సిడీలు ఇవ్వవలసి వస్తుంటే చేస్తున్న నిర్వాకం ఏమిటి?

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

పేద ప్రజల నడ్డి విరిగేట్లు ఛార్జీలను పెంచవలసి వస్తున్నది. ఇది న్యాయమా, దయచేసి ఒక్క క్షణం ఆలోచించండి.

(ఇంటరప్షన్స్)

CHAIRMAN: What is this? No clarifications. Please take your seats.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ప్రపంచ బ్యాంకుకు సంబంధించిన అధ్యక్షులు ఆ రకమైన ప్రకటనలు ఎందుకు చేస్తున్నారు?

ఛైర్మన్ః రాజశేఖర రెడ్డిగారూ, ఎంత సేపటిలో క్లోజ్ చేస్తారు? 20 నిమిషాలయింది. సబ్జెక్ట్‌కు రండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఇన్ని రకాల రెస్ట్రిక్షన్స్ ఎందుకు పెడుతున్నారు అనేది ఆలోచించవలసిన అవసరం వుంది. వారికి ఏమయినా అల్టీరియల్ మోటివ్స్ ఏమయినా ఉన్నాయా? ఈ రాష్ట్ర ప్రజలకో, వినియోగదారులకో లేక పారిశ్రామిక వేత్తలకో ఎలక్ట్రిసిటీ పూర్తిగా అన్‌అఫర్డబుల్ రేట్స్‌కు సరఫరా చేసే విషయంలో అల్టీరియల్ మోటివ్స్ ఉన్నాయా అనేది ఆలోచించకపోతే, ఈ సభ పూర్తి కానే కాదు. దయచేసి గమనించండి. ఈ సోకాల్డ్ ప్రపంచ బ్యాంకు, ఒక గ్రూప్ ఆఫ్ 8 కంట్రీస్. అమెరికా, ఇంగ్లాండ్, జర్మనీ, జపాన్ వంటి ఏడెనిమిది దేశాలకు సంబంధించిన డబ్బుతో ప్రపంచ బ్యాంకు అనే సంస్థ ద్వారా అంతో, ఇంతో రేటింగ్ బాగా ఉన్న ప్రపంచ దేశాలకు అప్పు ఇవ్వడం జరుగుతుంది. భారతదేశానికి రేటింగ్ బి ++ ఉంది. ఈ విధమైన దేశాలకు అప్పులు ఇస్తారు. ఆఫ్రికా వంటి దేశాల కంటే భారత దేశానికి ఇవ్వడం ఎందుకంటే, ఇక్కడ గల డెమాక్రటిక్ వ్యవస్థ, న్యాయవ్యవస్థ వల్ల అప్పులు ఇస్తే, తప్పకుండా వెనక్కి వస్తుందనే నమ్మకం . కాబట్టి ఇటువంటి దేశాలకు అప్పులు ఇస్తున్నారు. కానీ వారు

చేస్తున్నదేమిటి? ఇదేమయినా తక్కువ వడ్డీనా? 13.5 శాతం వడ్డీ. ఈ విధంగా వారు ఇచ్చిన అప్పులతో జరుగుతున్నదేమిటి అనేది ఒక్క క్షణం ఆలోచిస్తే, ఈ రాష్ట్రానికి సంబంధించి పారిశ్రామిక వేత్తల మీద వేస్తున్న కరెంటు ఛార్జీల వల్ల క్రొత్తగా పరిశ్రమలు పెట్టే వారు ఈ రాష్ట్రానికి రావడం లేదనేది నిర్వివాదాంశము. ప్రతి రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వ అధినేతలు చెబుతూ ఉంటారు. విపరీతంగా విదేశాల నుంచి డబ్బు వస్తుందని అంటారు. గడచిన 5 సంవత్సరాలుగా చూస్తే ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్స్ ఈ రాష్ట్రానికి వచ్చినది కేవలం రు. 530 కోట్లు మాత్రమే. రు. 1 లక్ష కోట్లు వస్తాయని అనుకుని టార్గెట్ పెట్టుకుంటే, అందులో వచ్చింది కేవలం రు. 530 కోట్లు మాత్రమే. ఇతర దేశాల నుంచి కంపేర్ చేసుకోగలిగితే, జర్మనీకి సంబంధించి చూసినట్లయితే, అక్కడి జనాభా మన రాష్ట్ర జనాభాతో సమానంగా ఉంటుంది. మన రాష్ట్ర జనాభా 8 కోట్లు అయితే, తూర్పు, పశ్చిమ జర్మనీలు కలసిన తరువాత కూడా వారి జనాభా 8 కోట్లు మాత్రమే. జర్మనీకి సంబంధించిన ఎక్స్పోర్ట్స్ 540 బిలియన్ డాలర్స్ అంటే మన రూపాయలలో చూస్తే, రు.24 లక్షల 30 వేల కోట్లు వారు తమ దేశం నుంచి ఎగుమతి చేస్తున్నారు. మరి భారతదేశానికి సంబంధించి – ఆంధ్ర ప్రదేశ్ గురించి చెప్పడం లేదు, మనం చేస్తున్న ఎగుమతులు 34 బిలియన్ డాలర్స్ అంటే రూపాయలలో రు. 1 లక్షా 53 వేల కోట్లు. వారిది ర్లు 24 లక్షల కోట్లు అయితే, మనది రు. 1.50 లక్షల కోట్లు.

శ్రీ రెడ్డి సత్యనారాయణ(మాడుగుల)ః క్లారిఫికేషన్ సర్.

(అంతరాయం)

ఛైర్మన్ః నో క్లారిఫికేషన్. కూర్చోండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః కేవలం ఆంధ్ర ప్రదేశ్ జనాభా అంతే ఉంది. ఇటువంటి పరిస్థితులలో ప్రపంచ బ్యాంకు చేసే నిర్వాకం వల్ల మనకు వారు ఇచ్చే అప్పుల వల్ల, జనరేషన్ కాస్ట్ పెరుగుతున్నది. దీనిపై ఆలోచించాలని కోరుతున్నాను. ఇప్పటికే ఎగుమతులు తక్కువగా ఉండే ఈ రాష్ట్రంలో క్రొత్తగా పెట్టుబడులు రావు. క్రొత్తగా ఎగుమతులకు అవకాశం లేకుండా పోతోంది. బహుశా అల్టీరియం మోటివ్స్ ఉన్నాయేమో తెలియదు. అంతకు ముందు సామ్రాజ్యవాదం వేళ్లూనుకున్న పరిస్థితులలో, ప్రత్తి మన వద్ద నుండి మాంచెస్టర్కు పోయి, బట్టగా తయారయి, మళ్లీ ఈ దేశానికి బట్టగా వచ్చిన పరిస్థితి ఉంది. అటువంటి పరిస్థితి మళ్లీ దాపురిస్తోంది. దయచేసి ఆలోచించాలి. ముఖ్యమంత్రిగారు ఎప్పుడు, ఎక్కడ మాట్లాడినా మలేషియా ఎక్స్పర్ట్స్ గురించి, ఏషియన్ టైగర్స్ గురించి మాట్లాడుతారు. ప్రపంచ బ్యాంకు అడ్వయిజెస్ను అమలు చేసిన మెక్సికో, మలేషియా, బ్రెజిల్, ఇండొనేషియా, అర్జెంటీనా దేశాల ఆర్థిక స్థితిగతులను దయచేసి ఒక్కసారి మననం చేసుకోండి. వారు కూడా ఇదే విధంగా ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తెచ్చారు. ఆర్థిక సంస్కరణలను బాగా ముందుకు తీసుకుపోయామన్నారు. చివరకు వారి ఎకానమీ ఏమయింది? తిరిగి డబ్బు కట్టవలసి వచ్చినప్పుడు వారు ఎన్ని కష్టాలు, నష్టాలు పడ్డారు? దయచేసి ఆలోచించాలని కోరుతున్నాను. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు గుర్తించిన మేరకయినా కూడా ఇప్పుడయినా, కనీసం ఈ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి సంబంధించిన జెన్కో, ట్రాన్స్కో లు ట్రాన్స్మిషన్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ గురించి ఎఫర్ట్స్ తీసుకుంటారా? ప్రపంచ బ్యాంకు అగ్రిమెంటులో ఇవి ఉన్నాయి అనే విషయాన్ని మాకు తెలుపడం లేదు. ఈ సభను ఈ ప్రభుత్వం విశ్వాసంలోకి తీసుకోవడం లేదు. కానీ అంతకు ముందు జరిగిన డిస్కషన్స్ మేరకు ఖచ్చితంగా రేట్లు ప్రతి సంవత్సరం పెంచుతామని అన్నారు. ఇది నిజం అవునా, కాదా? ఈ ప్రభుత్వం అసెంబ్లీని పూర్తిగా విశ్వాసంలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. నూటికి నూరు శాతం ప్రపంచ బ్యాంకు అగ్రిమెంటును ఎందుకు హవుస్లో పెట్టరు? రిఫార్మ్స్ గురించి ప్రతి చోట ఈ ప్రభుత్వం మాట్లాడుతున్నది. కానీ రిఫార్మ్స్ అంటే అర్థం ప్రపంచంలో ఇతర దేశాలలో వేరేగా ఉంది కానీ మన రాష్ట్రంలో మాత్రం ధరలు పెరగాలి, క్వాలిటీ ఉండరాదు, పేద ప్రజల నడ్డి విరిగేలా చెయ్యడం తప్ప వేరే అర్థం లేదు. కనీసం ఇప్పుడయినా కూడా, ఇన్ని రకాలు ఇబ్బందులు జరిగిన తరువాత అయినా కూడా, ప్రపంచ బ్యాంకుకు సంబంధించిన అధ్యక్షుడు డిక్టేట్ చేస్తారు. ఆ డిక్టేషన్ ప్రకారం పోతారా? లేకపోతే

మనకు సార్వభౌమాధికారం ఉందంటే, ఎలక్ట్రిసిటీ బోర్డును సక్రమంగా నిర్వహించే ప్రయత్నం చేస్తాము, సామాన్యుడి నడ్డి విరగ్గొట్టము అనే విధంగా ఆలోచిస్తారా? దీనికి ప్రభుత్వం జవాబు చెప్పవలసిన అవసరం ఉంది. వచ్చే 4 సంవత్సరాలలో ఏ మేరకు పన్నులు పెంచబోతున్నారు అనే విషయాన్ని చెబితే బాగుంటుంది. రాష్ట్ర అసెంబ్లీని తప్పకుండా విశ్వాసంలోకి తీసుకుని, ప్రపంచ బ్యాంకు అగ్రిమెంట్‌ను పూర్తిగా బయలుపరచవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రాష్ట్ర ప్రజలు తెలుసుకొనవలసిన అవసరం ఉంది. ప్రపంచ బ్యాంకుకో, మరొకరికో ఊడిగం చెయ్యవలసిన అవసరం లేదు. రైతులకు కానీ పేద ప్రజలకు కానీ భారం కాని విధంగా కరెంటు సరఫరా చేసే అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇంకా చాలా క్లారిఫికేషన్స్ అడగవలసిన అవసరం ఉంది. క్లారిఫికేషన్స్‌కు మాకు కొంత సమయం ఎక్కువ ఇవ్వాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

మ. 12.50

**శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:-** అధ్యక్షా, రెండు రోజుల క్రితం పేపర్లో వచ్చిన వార్త చూసిన తరువాత ప్రపంచ బ్యాంకు మన యొక్క సార్వభౌమాధికారాన్ని హరించేట్లుగా, ప్రశ్నించేటట్లుగా అనిపించింది. ఆ వార్త చూసిన తరువాత అందరికీ ఆందోళన కలుగుతుంది. ఈ విషయం ఇంతకు ముందు నేను బడ్జెటు స్పీచ్‌లో మాట్లాడినప్పుడు, అంతకు ముందు గవర్నరు గారి స్పీచ్‌లో మాట్లాడినప్పుడు కూడా ఈ గవర్నమెంట్‌కు కాషన్ చేయడం జరిగింది. మొన్న బడ్జెటు స్పీచ్‌లో కూడా వరల్డ్ బ్యాంకు యొక్క కండిషన్స్‌కి, దాని యొక్క అగ్రిమెంట్‌కు అనుకూలంగానే నిన్న రామకృష్ణుడు గారు తెచ్చిన జీరో బేస్డ్ బడ్జెటు ప్రవేశ పెట్టినట్లుగా అనిపించింది. 1998 లో వారితో అగ్రిమెంట్ అయినట్లుగా, వారు కండిషన్స్ పెట్టినట్లుగా లేదా మన ప్రభుత్వం కమిట్‌మెంట్ ఇచ్చినట్లు ఇంతకు ముందు పేపర్లలో వచ్చింది. దానికి ఆధారంగానే మళ్లీ కూడా మనం జీరో బేస్డ్ బడ్జెటు ప్రవేశ పెడుతున్నాము అన్నట్లుగా, అందులో భాగంగానే మనం పెట్టినట్లు కనిపించింది.

ఈ రోజు వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ ఉల్ఫెన్సన్ ఎవరైతే ఉన్నారో, వారు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. నేను ఈ రోజు మీరు ప్రవేశ పెట్టిన జీరో బేస్డ్ బడ్జెటు యొక్క శాంక్టిటీ ఏమిటీ అని అడగదలచుకున్నాను. ఆ కండిషన్స్ ద్వారానే పెట్టినట్లయితే గత రెండు, మూడు నెలలుగా మీరు మాట్లాడుతున్నటువంటి, పత్రికలలో చెప్పినటువంటి, హౌస్‌లో మాట్లాడుతున్నటువంటి మిగతా విషయాలు అన్నీ కూడా వాస్తవ దూరం అని చెప్పి మమ్ములను తప్పుదోవ పట్టించినట్లు నాకు అనిపిస్తున్నది. గతంలో అనేకసార్లు వరల్డ్ బ్యాంక్ ఫండ్స్ ఎన్ని వచ్చాయి? దానిలో ఎంత ఖర్చు చేశారు, దేనికి ఖర్చు చేశారు, వాటి ఫలితాలు ఏమిటీ అని ఇవన్నీ అడిగాము. వరల్డ్ బ్యాంక్ వారు మనకు కావలసిన వాటికి డబ్బు ఇవ్వకుండా వారి యొక్క ఫ్రేమ్డ్ దానిలో ఫలానా దానికే ఇస్తారు. అది కూడా ఇందులో ఇంత ఖర్చు అవుతుంది అంటే దానికి మాత్రం వారు ఒప్పుకోకుండా ఇది సరిపోదు, ఇంకా కొంత ఖర్చు పెట్టండి అంటారు. దాని వర్క్ ఏదయితే ఎక్జిక్యూట్ చేసేవారు ఉంటారో వారు చెప్పిన దానికే ఇవ్వాలని అంటారు. దాని మీద వారు టెండర్ వేస్తే ఇది ఎక్సెస్ ఎమౌంట్ ఉంటే మాత్రం అది మేము ఇవ్వము మీరే ఖర్చు పెట్టుకోవాలి అని చెబుతారు. ఈ కండిషన్స్ వల్ల మనకు దుబారా ఖర్చు, కరప్షన్ అన్నీ కూడా దానిలో పెరుగుతున్నాయి. ఈ విషయం ఇంతకు ముందు అనేకసార్లు చెప్పాము. ఈ ప్రభుత్వం దాని ఆదేశాల మేరకు పని చేస్తున్నది కానీ ఇంకో రకంగా కాదు అని స్పష్టంగా అనిపిస్తున్నది. అదే నా ఆందోళన అని ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను.

అధ్యక్షా, మన సభలో కొత్తపల్లి సుబ్బారాయుడు అనే వ్యక్తి ఉన్నారు. వారు ఆ మధ్య స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారు మన మంత్రి గారు. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్ ఏమి ఉన్నాయో అవన్నీ అందరూ చూడవచ్చు అని చెప్పారు. అందరికీ చూపిస్తాము అని చెప్పారు.

**(అంతరాయం)**

నేను తప్పు ఏమీ మాట్లాడ లేదు.

**శ్రీ వై. రామకృష్ణుడు:-** అధ్యక్షా, ఇంద్రసేనా రెడ్డి గారు బాగా అనుభవం ఉన్నటువంటి సభ్యులు. అంతే కాకుండా ఇప్పుడు లీడర్ ఆఫ్‌ది పర్టిక్యులర్ గ్రూప్ ఉన్నారు. అటువంటి సందర్భంలో మినిస్టర్ ఫ్ పవర్‌ని పట్టుకుని కొత్తపల్లి సుబ్బారాయుడు అనే వ్యక్తి అని అనడం మంచి సంప్రదాయం కాదు. ఆ విధంగా ఉచ్ఛరించడం మంచి పద్ధతి కాదు. అదే విధంగా ఆయన హౌస్‌లో ఉన్నారు. గౌరవ మంత్రివర్యులు, గౌరవ అని ఇంకో రకంగా అనవచ్చు కానీ 'అనే వ్యక్తి' అంటే అది మంచి సంప్రదాయం కాదు. ఇప్పటికే ఒంటి గంట అయింది. టైం కూడా దగ్గరకు వచ్చింది సబ్జెక్టు మీద మాట్లాడితే, ఇది త్వరగా ముగిస్తే మంచిదని నా అభిప్రాయం.

SRI K. VIJAYA RAMA RAO : Sir, the Hon'ble Member had made a mention about the Minister who is sitting in the House as " Kothapalli Subbarayudu". I think the expression is a bit deragatory. I, therefore, appeal to the Member through you to kindly withdraw the word.

శ్రీఎన్. ఇంద్రసేనా రెడ్డి:- సర్, కొత్తపల్లి సుబ్బారాయుడు గారు, మంత్రి గారు అని కూడా తరువాత చెప్పాను. లెట్ మి కంప్లీట్. నేను కంప్లీట్ చేయకుండానే మధ్యలో నుంచే అందుకుని మాట్లాడితే ఎలా సర్?

(అంతరాయం)

వారిని ఏ రకమైన దురభిప్రాయంతో కానీ వేరే రకంగా ఏమీ చెప్పలేదు. కానీ అధ్యక్షా, వారు చెప్పిన మాటలు, వారితో జరిగిన కాన్వర్సేషన్ కొంచెం చెప్పదలచుకున్నాను. వారు ప్రకటన ఇచ్చారు. పి.పి.ఏ లు ఏవైతే ఉన్నాయో ప్రజాప్రతినిధుల కోసం సెక్రటేరియట్‌లో ఉంచుతాము. వాటిని చూడవచ్చు అని చెప్పారు. వారికి గుర్తు చేస్తున్నాను. అవి చూద్దామని రెండు సార్లు వెళ్లాము. ఫోన్ లో మాట్లాడాను. నేను ఇప్పుడు బయటకు వెళుతున్నాను, ఇంకో సారి వచ్చి చూడండి అని చెప్పారు. మళ్లీ ఇంకో సారి అడిగినా కూడా ఆ రోజు ఇంతవరకూ రాలేదు. ఈ విషయం ఇంతకు ముందు అసెంబ్లీలో చెప్పాము. మాకు చూపుతాము అన్నారు. చూప లేదు. ట్రాన్స్పరన్సీ అని పదే పదే అంటున్నారు. వారు చెప్పిన ట్రాన్స్పరన్సీ ఎందుకు చేయలేదని చెప్పి నేను ఈ సందర్భంగా అడుగుతున్నాను.

అధ్యక్షా , మనకు ఈ ఛార్జీల యొక్క పెంపుదల అంశాలను ఏ ప్రామాణికంగా తీసుకున్నారు? ఇ.ఆర్. సి వెల్లడించ లేదు. విద్యుత్ ఛార్జీల పెంపుదలకు సంబంధించిన పత్రాలు చూపలేదు. చూపించాలిఅంటే ట్రాన్స్‌కోకు రు.500 లు చెల్లించాలి అనే నిబంధన విధించారు. పారదర్శకత అంటే ఇదేనా?

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధర రావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. నేను ఇంద్రసేనా రెడ్డి గారినుంచి చాలా ఎక్స్‌పెక్ట్ చేశాను. నోటీసు ఏమి ఉంది? వారు మాట్లాడుతున్నది ఏమిటి? రెగ్యులేటరీ కమీషన్ ఇవన్నీ 7 రోజులు డిస్కస్ చేశాము. Sir, I have lot of respect for Sri Indrasena Reddy Garu. But it is unfortunate, that he has misquoted the facts. He has

misquoted the statement given by the World Bank. రాజశేఖరరెడ్డి గారు కూడా మిస్‌గైడ్ చేశారు. రు. 500 కోట్లు అయితే రు. 1300 కోట్లు అని ఇవన్నీ కూడా ఇవన్నీ కూడా డీవియేట్ చేసి చెప్పారు. హౌసేని మిస్‌లీడ్ చేసి వాల్యుబుల్ సమయాన్ని మిస్‌యూజ్ చేయడం సమంజసం కాదు. దయచేసి వారికి చెప్పవలసిందిగా కోరుతున్నాను.
మ. 1-00

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- ఇక్కడ విద్యుత్ ఛార్జీలు పెంచమని మేము చెబితే మా మాటలు వారు ఆలకించారనే ధోరణిలో ప్రపంచ బ్యాంక్ అధ్యక్షులు ఇచ్చిన స్టేట్‌మెంట్ వున్నది. దానికి సంబంధించి ఈ రోజు చర్చ చేయాలని అనుకున్నాము. నేను ఇప్పుడు మాట్లాడిన సబ్జెక్ట్‌లో ఒక్క సెంటెన్స్ అయినా సైడ్‌ట్రాక్ అయిందా అని అడుగుతున్నాను. కాబట్టి ఇదంతా చూస్తూ వుంటే నాకు ఒక ప్రక్క భయం, ఇంకో ప్రక్క ఆందోళన కలుగుతున్నది. ఎందుకంటే ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నది ప్రపంచ బ్యాంకా లేకపోతే టి.డి.పి.నా అనే అనుమానం కలుగుతున్నది.

(ప్రతిపక్ష సభ్యుల నుండి 'షేమ్, షేమ్ ' )

నేను స్టేట్‌మెంట్ మీదనే చెబుతున్నాను. ఎ.పి.ఇ.ఆర్.పి. క్రింద డబ్బులు తెస్తున్న ఫలితంగా మనం వారు చెప్పినట్లు ఆడవలసి వస్తున్నది.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినప్పటికి కూడా తెచ్చే ప్రతి వంద రూపాయలలో ముప్పది రూపాయలు కేంద్ర ప్రభుత్వానికి వెడుతుంది. అంటే వంద రూపాయలలో బి.జె.పి. ప్రభుత్వానికి ముప్పది రూపాయలు వెడుతుంది. ఈనాడు కేంద్రప్రభుత్వం అప్పులు చూస్తే 9 లక్షల కోట్ల రూపాయలకు పైన వున్నదంటే-- బి.జె.పి. ప్రభుత్వం కూడా ప్రపంచ బ్యాంకు చేత పరిపాలించబడుతున్నదని మనం అనుకోవాలా?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, వారు ఏ రకంగా అయితే రియాక్ట్ అయి ఎవరికి ఏ రకంగా షేర్ వున్నది, కేంద్రప్రభుత్వం షేర్ ఎంత? ఇక్కడి షేర్ ఎంత అని చెప్పారో అదే రకంగా ప్రపంచ బ్యాంకు షరతులుకూడా ప్రజల ముందు పెట్టమనండి. అప్పుడు ప్రాబ్లమే వుండదు గదా? ఈ ఇష్యూ చర్చకే రాదు. ఇన్ని రోజులు చర్చించే అవసరమే లేదు. కాబట్టి అక్కడి నుంచి వచ్చే డబ్బులు కేంద్రప్రభుత్వం దగ్గర నుంచి ఏమి తీసుకుంటున్నారు, కేంద్రప్రభుత్వ అనుమతి లేనిదే తెచ్చుకుంటున్నారా, లేదా అనే ఆలోచన లేకుండా నేను మాట్లాడడం లేదు. నాకు అవన్నీ తెలుసు. వీరి దగ్గర నుంచి నేను ఇప్పుడు ఏమీ తెలుసుకోవలసిన అవసరం లేదు. కానీ ఈ విషయాలు చెప్పినప్పుడు ఆ అగ్రిమెంటు ఏమిటో ప్రజలకు చెప్పండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- అధ్యక్షా, ఇప్పుడు మనం అత్యంత విలువైన సమయాన్ని ఈ విధంగా వృధా చేయడం అనేది సరైన పద్ధతి కాదు. సబ్జెక్ట్ డీవియేట్ అవుతున్నది

శ్రీ పి. గోవర్థనరెడ్డి:- గొడవ మేము చేయడం కాదు. వాళ్లే మాట్లాడే వాళ్లకు అడ్డుతగులుతున్నారు. ఇప్పుడు ఆయన లేచి మాట్లాడవలసిన అవసరం ఏమి వచ్చింది?

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- వారికి వినపడదు. మేము ఏమి చేయాలి? మనం దేనికయితే సమయాన్ని వెచ్చిస్తున్నామో ఆ సబ్జెక్ట్ డీవియేట్ అవుతున్నది. ప్రపంచ బ్యాంకు షరతుల మీద చర్చిస్తున్నాము. దయచేసి ఇంద్రసేనారెడ్డిగారి వర్పాటాన్ని

మార్చుకుంటే బాగుంటుంది. వారు పెళ్లికి, చావుకు, శోభనానికి అన్నిటికీ ఒకే మంత్రం చదువుతామంటే ఎలాగండీ? ఏ మంత్రాలు ఎక్కడ చదివితే బాగుంటుందో అవే చదవాలి. ఉల్ఫెన్సన్‌గారు ఎలా చెప్పారో దానిని చదివి వినిపించండి.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు:– బుచ్చయ్యచౌదరిగారికి ఏ విధంగా అవకాశం ఇచ్చారో ఆ విధంగా ఇప్పుడు మాకు కూడా అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్:– రామమోహనరావుగారు కూర్చోండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:–అధ్యక్షా, పెళ్లికి, చావుకు ఏ మంత్రాలు చదవవలయునో మాకు తెలుసు. కానీ అన్నిటికి ఒక్కటే మంత్రం క్రింద లేచి అరవడం ఈ బుచ్చయ్యచౌదరిగారికే తెలుసు. ఈ రోజు విద్యను, ఇరిగేషన్‌ను, ప్రైవేటైజేషన్ చేశాము. వాటర్ యూజర్స్ అసోషియేషన్ అనే పేరు మీద దీనిని కుడా ప్రైవేటైజేషన్ చేసే దిశలో వున్నాము. వైద్యం ప్రైవేటైజేషన్ చేస్తున్నాము. ఈ ప్రభుత్వం సోషల్ ఆబ్లిగేషన్స్‌ను ఎంతవరకు చేస్తున్నది? ప్రభుత్వం తన బాధ్యతలు నిర్వహించడంలో నీటి నుంచి తప్పించుకుంటుందనే అభిప్రాయం నాకు కలుగుతున్నది. నీటి తీరువా పెంచాము. విద్యుత్ ఛార్జీలు పెంచాము. ఇంకో వైపు పరిశ్రమలు మూసి వేస్తున్నారు. కార్పొరేషన్లు కొన్ని మూసి వేసే దశలో వున్నాము. మెల్లమెల్లగా ఆర్థిక బానిసత్వం దారిలో ప్రభుత్వం పయనిస్తున్నదని అనిపిస్తున్నది. అందుచేత మనం జాగ్రత్తగా వుండవలసిన అవసరం వున్నదని ఈ సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాను. ప్రపంచ బ్యాంకు ఫండ్స్ ఆధారంగా వస్తున్న అవినీతిని అరికట్టవలసిన అవసరం వున్నది. ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తీసుకున్న దేశాలన్నీ కూడా ఆర్థికంగా చితికిపోతున్నాయనేది గుర్తుంచుకోవాలి. చిలీ, బ్రెజిల్, మెక్సికో, ఏషియన్ టైగర్స్ అనబడే సింగపూర్, మలేషియా ఇలాంటి దేశాల ప్రధానులు ఈ రోజు ప్రపంచ బ్యాంకుకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రపంచ బ్యాంకు ఇనుప పాదాల క్రింద పడి, ఆ పిడికిళ్లలో బిగించుకుని గిల,గిలలాడిపోతున్నామనే విషయాన్ని వారు పదే, పదే చెబుతున్నారు కాబట్టి ఈ ప్రపంచ బ్యాంకు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని వారు చెబుతున్నారు.

(అంతరాయం)

అధ్యక్షా, ఈ రోజు వీరికి వ్యతిరేకంగా మాట్లాడడం లేదు. నేను ప్రపంచ బ్యాంకును గురించి అంటూవుంటే వీళ్లకు ఎందుకు బాధ? కాబట్టి ప్రపంచ బ్యాంకు నినాదాలకు వ్యతిరేకంగా పోరాడాలని నేను చెబుతున్నాను. కాబట్టి ఈ రోజు జరగబోయే ప్రపంచ బ్యాంకు కాన్ఫరెన్స్ మీటింగ్‌లో వీరందరు నిరశన తెల్పుతున్నారు. దీనిని కూడా గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గత అనేక నెలలుగా నేను ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిక చేస్తూ వచ్చాను. ప్రపంచ బ్యాంకు కండిషన్స్‌ను ప్రజల ముందు పెట్టండి. పవర్‌కు, ఇరిగేషన్‌కు, అగ్రికల్చర్‌కు, సర్వీసెస్‌కు, మరియు కనీస వసతులకు సంబంధించి తెచ్చిన డబ్బు వివరాలన్నీ కూడా ప్రజల ముందు వుంచవలసిన అవసరం వున్నదని చెబుతున్నాను. ఎంత డబ్బు వచ్చింది? దాని వలన ప్రయోజనాలు ఎంతవరకు అనేది ఆలోచన చేయాలి. ఈ సందర్భంగా నేను ఒక్కటే అడగదలచుకున్నాను. ప్రపంచ బ్యాంకు అప్పులకు ఆల్టర్నేట్‌గా మనం ఇంకో రకంగా సంపాదించుకోలేక పోయామా అని అడుగుతున్నాను. మనం ప్రపంచ బ్యాంకు ఫండ్స్ విషయంలో ఎవాల్యుయేట్ చేయవలసిన అవసరం వున్నదని, ఆ రకంగా ప్రతి విషయంలో ఆలోచించుకోవలసిన అవసరం వున్నదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ రోజు పవర్ విషయంలో నష్టాలు తగ్గిస్తే 1500 కోట్ల రూపాయలు మిగులుతాయని చెబుతున్నారు. బకాయిలు వసూలు చేయగలిగితే 1200 కోట్ల రూపాయలు వస్తాయని చెబుతున్నారు. దీనికి తోడుగటా కరప్షన్ అరికట్టగలిగితే వేల కోట్ల రూపాయలను మనం తెచ్చుకోగలుగుతాము. కాబట్టి ఓవరాల్‌గా మొత్తం పిక్చర్‌ను గురించి మరల చర్చ క్రింద పెట్టి ఆలోచించవలసిన అవసరం వున్నదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ప్రజలను ఎడ్యుకేట్ చేసినట్లయితే వాళ్లు మనతో వస్తారు, అవసరం అయితే ఈ నష్టం విషయంలో కానీ వాళ్లు త్యాగం చేయడానికి సిద్ధపడతారని

ముఖ్యమంత్రిగారు చెబుతూ వుంటారు . ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తెచ్చుకోవడం కంటే మనం సొంత వనరులను పెంచుకోవాలని, ఆ ప్రయత్నమే రామకృష్ణుడుగారు చేసినజీరో బేస్డ్ బడ్జెట్‌లో చేస్తారని ఆశించాను, కానీ నా ఆశలు అన్నీ అడియాశలు అయ్యాయి కాబట్టి ఈ ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు చేతిలో కీలుబొమ్మ కాదని నిరూపించుకోవాలని, దాని కొరకు వారు ఏమి చేస్తారో చెప్పాలని నేను కోరుతున్నాను. ఎందుకంటే 40 వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకువచ్చామని చెబుతున్నారు. కానీ ఇప్పటివరకు చూస్తే ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. అగ్రికల్చర్‌లో ఎంకరేజ్ తగ్గిపోతున్నది.

మ.1.10

చివరి భూములకు నీరు రావడం లేదు. విద్యుత్ ఉత్పత్తి పెరగలేదు. నష్టాలు అలాగే వున్నాయి. వరల్డ్ బ్యాంక్ ఆర్థికంగా మనలను నిర్వీర్యం చేసి మనపైన పెత్తనం సంపాదించుకునే ప్రయత్నం చేస్తోంది. ఆ ప్రయత్నంలో మనం, ముఖ్యంగా మన రాష్ట్ర ప్రభుత్వం వుండడం దురదృష్టకరం . గతంలో ఈస్ట్ ఇండియా కంపెనీ వారు వ్యాపారం కోసం మన దేశానికి వచ్చి , 200 సంవత్సరాల కాలం మనలను ఎలా పరిపాలించారో, ఆ దిశలోకి పోకుండా వుండాలని, ఆ రకంగా జాగ్రత్తపడాలని ఈ సందర్భంగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను. తస్మాత్ జాగ్రత్త .

శ్రీ కె . విద్యాధరరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు హౌస్‌ను మిస్‌లీడ్ చేసే విధంగా మాట్లాడడం సమంజసం కాదు. ఏషియన్ గేమ్స్ గురించి, అమెరికన్ కంట్రీస్ గురించి వారు మాట్లాడారు. వారు అప్పు తేవడం వల్ల ఎకానమీ పూర్తిగా కొలాప్స్ అయిందని వారు చెప్పారు. But at the same time some countries have taken nearly eight hundred billion dollars of loan from the World Bank. They had an inflation of six thousand percent at one time but they had shot back, their economies bounced back. Their growth rate is going up and their economies have survived because of privatisation. మిత్రులు ఇంద్రసేనారెడ్డిగారు ప్రైవెటైజేషన్ గురించి మాట్లాడుతున్నారు. కేంద్రప్రభుత్వంలో ప్రత్యేకంగా ఒక మినిస్ట్రీని డిజ్‌యిన్‌వెస్ట్‌మెంట్ కొరకు పెట్టారు. వీరు ప్రైవెటైజేషన్ గురించి విమర్శించడం కంటే దురదృష్టం మరొకటి లేదు. దయచేసి ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ తెలుసుకొని మాట్లాడవలసిందిగా వారిని కోరుతున్నాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా వారు చెప్పారు, వరల్డ్ బ్యాంక్ నుండి అప్పు తెచ్చుకున్న దేశాలు ముందు క్రిందకు పోయినా యిప్పుడు పైకి లేచాయని బ్రహ్మాండంగా వున్నాయని చెబుతున్నారు. వారు ఒక విషయం గుర్తుంచుకోవాలి . వరల్డ్ బ్యాంక్ వారు బ్రెజిల్‌కు వెళ్లి వారితో వ్యవసాయం కాకుండా రబ్బర్ తోటలు వేసుకుంటే బ్రహ్మాండంగా ఫారిన్ కరెన్సీ వస్తుందని చెప్పి ఆ రకంగా వేయించడం వల్ల , ఆ రకంగా క్రాప్ ప్యాటర్న్ మార్చడం వల్ల వారు విదేశాల నుండి తినడానికి తిండి అడుక్కోవలసిన పరిస్థితి వచ్చింది. ఆ పరిస్థితి రావాలని నువ్వు కోరుతున్నావా? ఆ దేశాలను గురించి చర్చ పెట్టండి. డిస్కస్ చేద్దాం .

చైర్మన్: సబ్జెక్ట్‌కు కన్‌ఫైన్ కండి .

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి: అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్. ఇండోనేషియాలో మాదిరిగా వారు చేయదలచుకున్నారా? లేక ఎలా చేయదలచుకున్నారు?

SRI P. ASHOK GAJAPATHI RAJU; I am not going into clarifications of any kind. What is being discussed here is as to whether the World Bank is an angel or a devil. We are not discussing here about the World Bank. We are discussing about the financial institutions extending a loan which has to be repaid with interest to the energy sector in the State. If they want a general discussion on the externally aided projects, we have no objection for it. But first of all, Andhra Pradesh is at the sub

national level. We are a State, We cannot bring dollars directly to our State. It has to come through the Government of India. The Government of India has its own interest rates which are offered to the States.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: వారు సబ్జెక్ట్ డీవియేట్ అయి మాట్లాడుతున్నారు. వరల్డ్ బ్యాంక్ అధ్యక్షు డు యిచ్చిన స్టేట్‌మెంట్‌కు అనుకూలంగా మీరు యిచ్చిన అగ్రిమెంట్‌ను బయటపెడితే సమస్యే వుండదు. దాని గురించి ఒక్క మాట చెప్పరు.

CHAIRMAN: The Hon'ble Minister will reply to it.

శ్రీ పి. అశోకగజపతిరాజు: అధ్యక్షా, వరల్డ్ బ్యాంక్ అగ్రిమెంట్‌ను నేను ఆర్థికమంత్రిగా వుండగా తమ టేబుల్ పైన పెట్టాను. అగ్రిమెంట్ కాపీస్ పెట్టాను. ప్రాజెక్ట్ అగ్రిమెంట్, లోన్ అగ్రిమెంట్, క్రెడిట్ అగ్రిమెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సైన్ చేసింది, నేను సైన్ చేసింది టేబుల్ పైన పెట్టాను అధ్యక్షా.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: పవర్ గురించి కూడా సబ్‌మిట్ చేయమనండి . డిస్కస్ చేద్దాము.

శ్రీ డి . శ్రీనివాస్: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. డిస్కషన్ జరుగుతోంది . రెవిన్యూ మినిష్టర్ గారు, మేజర్ ఇండస్ట్రీస్ మినిష్టర్ గారు, ఫైనాన్స్ మినిష్టర్ గారు లేస్తారు. హౌస్‌లో పవర్ మినిష్టర్ గారు వున్నారు. విషయం వచ్చినప్పుడు పవర్ మినిష్టర్ గారు ఒక్కసారి కూడా స్పందించలేదు. వారు కూడానా సైజులో వున్నారు. అంత వ్యక్తిని యిగ్నోర్ చేస్తే ఎలా?

శ్రీ దాడి వీరభద్రరావు(అనకాపల్లి): అధ్యక్షా, అభిమన్యుడు తల్లియగు సుభద్ర పొట్టలో వున్నప్పుడు కృష్ణుడు పద్మవ్యూహంలోకి ఎలా ప్రవేశించాలో చెప్పాడట.

(ఇంటరప్షన్స్ )

పొట్టలో వున్న అభిమన్యుడు వింటున్నాడనే విషయం కృష్ణుడికి తెలుసు. అభిమన్యుడు సరదాపడి కురుక్షేత్ర యుద్ధం జరుగుతున్నప్పుడు పద్మవ్యూహంలోకి ప్రవేశించాడు.

ఒక ప్రతిపక్ష సభ్యుడుః వరల్డ్ బ్యాంక్ సంగతి చెప్ప ండి.

శ్రీ దాడి వీరభద్రరావు:కానీ అభిమన్యుడు కురుక్షేత్రం నుండి బయటకు వచ్చే దారి తెలియక బలి అయినాడు. కాంగ్రెస్ వారు కూడా విద్యుత్ అనే కురుక్షేత్రంలోకి ప్రవేశించారు అధ్యక్షా. విజయం సాధించాలనే వుద్దేశంతో లోపలికి ప్రవేశించారు. బయటపడే త్రోవ తెలియక అల్లాడుతున్నారు.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: ఇది సబ్జెక్ట్ పైన మాట్లాడడం అంటారా? రామకృష్ణుడు గారు, అశోకగజపతిరాజు గారూ, చెప్పండి .

శ్రీ దాడి వీరభద్రరావు: వారు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యిస్తే ఏడు రోజులు చర్చించాము. చెప్పిందే చెప్పడం లాగా చర్చ కొనసాగింది. ఇదే సబ్జెక్ట్ మీద వారు నిరాహారదీక్షలు కూడా చేశారు. అసెంబ్లీని ముట్టడించారు. ఆఖరికి నిమ్మరసం త్రాగారు. ఎన్నో చర్చలు జరిగాయి . అన్నీ అయిపోయిన తరువాత యిప్పుడు వరల్డ్ బ్యాంక్ యిస్యూలో మరలా వాకౌట్ చేశారు.

ఛైర్మన్: సబ్జెక్ట్ పైన మాట్లాడండి .

శ్రీ దాడి వీరభద్రరావు: వరల్డ్ బ్యాంక్ అధ్యక్షుడు ఒక ప్రెస్ స్టేట్‌మెంట్ యిచ్చినందుకు రభస చేస్తున్నారు. ఏ స్టేట్‌మెంట్‌కు సంబంధించి ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చారనేది చెబుతాను.

( ప్రతిపక్షాల నుండి ఇంటరప్షన్స్ )

ఛైర్మన్: లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్ గారూ, చెప్పండి .

SRI Y.RAMAKRUSHNUDU: In the beginning itself I have categorically told that every Member who wants to speak on the subject should confine to the subject. I advise the Member also to confine to the subject.

శ్రీ డి . నాగేందర్: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

ఛైర్మన్: మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి?

SRI N.INDRASENA REDDY: Let the Minister for Agriculture say that he is talking on the subject, let the Minister for Revenue say that he is talking on the subject, let the Minister for Finance say that the Hon'ble Minister is talking on the subject. Can they defend that he is talking on the subject?

// INTERRUPTIONS //

CHAIRMAN: Please resume your seats.

SRI N.RAGHUVEERA REDDY: I want a point of clarification.

CHAIRMAN: No clarification please.

SRI D.SRINIVAS: I am on point of order.

// INTERRUPTIONS //

What is this? This is most unfortunate.

CHAIRMAN: I am asking the Member to please confine to the subject. The Minister for Legislative Affairs is also asking him to confine to the subject.

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా తమరు చైర్ నుండి చాలాసార్లు రూలింగ్ యిచ్చారు. లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రిగారు కూడా చాలా కేటగారికల్‌గా చెప్పారు.

మ.1.20

మొన్న కూడ వీరభద్రరావుగారు మాట్లాడేటప్పుడు మొత్తం సబ్జెక్టు డీవియెట్ అయ్యాడు . ఇవ్వాళ కూడ అదే పద్ధతి ..

(అంతరాయం)

మీరు చెప్పండి సార్. ఈనాడు వరల్డ్ బ్యాంక్ అధ్యక్షుడే స్వయంగా చెప్పాడు. దాని గురించి చెప్పమనండి.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు ఇచ్చిన స్టేట్‌మెంట్ మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. అయితే ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు ఇచ్చిన యాక్చ్యువల్ స్టేట్‌మెంట్‌ను కనుక చూసినట్లయితే,ఆయన రాష్ట్ర ప్రభుత్వం మీద ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. బ్యాంకు తాలూకు పాలసీ గురించి కాని, కస్టమర్స్‌తో ఎలా బిహేవ్ చేయాలో చెప్పారే తప్ప ఆంధ్రప్రదేశ్‌ను పర్టిక్యులర్‌గా మీరు ఇలా చేయాలి, అలా చేయకూడదని ఎక్కడా చెప్పలేదు. ఆయన చెప్పిన విషయాల్ని ఒక్కొక్క పత్రికలో ఒక్కొక్కరకంగా వచ్చింది. కాబట్టి I will read out the actual script.

' Well, they do, but if you take your country, for example, to build power plants in India today is an impossibility because you have a structure that is totally uneconomic. Your power plants, broadly, not completely, but significantly, not recovering their costs. They have what's called as line losses, which is basically stealing, which people put wires up to the tower, lines, and steal it. It's not limited to India. I mean, this is not unknown in other countries either. But you get what you pay for, and if you don't pay for power, nobody invests in it. Then you don't have power at all. And then everybody screams. "

SRI D.NAGENDER: We are expecting answer from the Hon'ble Minister but not from him.

// INTERRUPTIONS //

SRI DADI VEERABHADRA RAO: " And so what we've been suggesting to the governments is, that over -- with in an appropriate time frame, you've got to create conditions under which you have atleast economic power plants. And Andhra Pradesh(?) where you've got these demonstrations, even with the new program, the annual subsidy is going to 360 million dollars a year. The new tariffs are below cost, below cost. So it's not dramatic what they are doing. What they are doing is trying gradually

-- and they're subsidizing agricultural use. Well, we would say when you go into a place, you'd be better off to try to set up a tariff project, which will atleast allow you to have operating power plants. We're not saying make huge profit. We're saying atleast go  on a basis where you can carry your costs.

And if you want to subsidize poor people, subsidize them directly, don't do it through power, because if you do it through power, there are a lot of rich people who will also be subsidized. And that's a fact.

The problem that you have in India and that they have in Pakistan, as you know -- and it was announced today, but has yet to be confirmed, that the House project has now finally become an agreement. I don't know whether it's true or not, but it was in the  press. And the thing that you have to do is to readjust to get some rational pricing on power, because if you don't you won't have investment in power, and you want to attract investment in power. It's not a revolutionary idea it seems to me. "
ఇందులో ఏమి ఉంది అధ్యక్షా?  ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని  ఉద్దేశించి, మేము చెప్పింది ఏదీ చేయడం లేదు అన్నారు.  ఆయన ఏమి చెప్పాడంటే పూరెస్ట్ ఆఫ్ ది పూర్‌కు డైరక్టుగా మీరు ఏదైనా ఇవ్వండి కాని, పవర్ విషయంలో మాత్రం వద్దని చెప్పారు. అది తప్ప వేరే విధంగా చెప్పినట్లుగా ఇందులో కనబడటం లేదు.

ఈనాడు బడ్జెట్‌లో అధిక మొత్తం పవర్ సెక్టార్‌కే కేటాయించడం జరిగింది.  పవర్ హైక్ ఉండకూడదనే ఉద్దేశ్యంతోనే గత 50 ఏళ్లల్లో ఎన్నడూ లేని విధంగా ఈసారి అధిక మొత్తంలో బడ్జెట్ కేటాయింపు చేయడం జరిగింది.  సామాన్య మానవుడికి బర్డన్ పడకూడదనే ఉద్దేశ్యంతోనే చేయడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో , ప్రపంచ బ్యాంక్ అంటే అదేదో  ఒక భూతంగా చూస్తూ, దానిని తరిమేయాలని అంటున్నారు.  ప్రపంచ బ్యాంక్ నుండి ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రమే ఫైనాన్స్ తీసుకొంటున్నదా? ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు కలిసి ఏర్పాటు చేసుకున్న ఆర్థిక వ్యవస్థ ఇది. ప్రపంచ బ్యాంక్ వారు కేవలం మనీ మేకింగ్ కోసమే ఈ విధంగా లోన్స్ ఇస్తున్నారని అని అనుకొని దానిపై వచ్చే ఇంటరెస్టుతోనే బ్రతకాలనుకొంటే, వాళ్లు ఏ కార్లో, స్కూటర్లో తయారుచేసుకొనేందుకు అప్పులు ఇచ్చి లాభాలు గడించి ఉండేవాళ్లు. కాని అది ఒక డెవలప్‌మెంట్  ఏజెన్సీ.  వారి ఉద్దేశ్యం కేవలం ప్రపంచంలోని ఇతర దేశాలు, రాష్ట్రాలు  అభివృద్ధి చెందాలనేటువంటి ఉద్దేశ్యంతోనే వారు ఫైనాన్స్ చేస్తున్నారు.  ఈనాడు అన్ని దేశాలు ప్రపంచ బ్యాంక్ నుండి లోన్స్ తీసుకొంటున్నాయి.  వాటిని ఉపయోగించుకొంటున్నాయి.  అన్ని రాష్ట్రాలు కూడ వాటిని ఉపయోగించుకొంటున్నాయి.  ఇందులోని అగ్రిమెంట్ ఏ విధంగాను సీక్రెట్ కాదు . వారితో అగ్రిమెంట్ ఎంటర్ కాగానే, దానిని వారు వెబ్‌సైట్‌లో పెడతారు.  దానిని ప్రపంచమంతా చూసుకోవచ్చు .  ప్రపంచ బ్యాంక్ నుండి ఋణం తెచ్చుకోవడం ఈనాడు కొత్తేమి కాదు.  1990లో ఆంధ్రప్రదేశ్‌లో ఫ్లడ్స్ వచ్చినప్పుడు  ఆనాటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు తన యొక్క ఇన్‌ఫ్లూయన్స్ ఉపయోగించి, వరల్డ్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్‌తో మాట్లాడి, లోన్ తీసుకొనివచ్చినపుడు, ఇదే అసెంబ్లీలో శాసనసభ్యులందరూ కూడ చెన్నారెడ్డిని అభినందించిన విషయం మనం మరచిపోతామా?  అయితే దురదృష్టవశాత్తు ఆనాడు ప్రభుత్వ యంత్రాంగంలోని వారు కంట్రాక్టర్లతో కుమ్మక్కు కావడం వల్ల 100, 120 పర్సెంట్ ఎక్సెస్‌తో టెండర్లు వేసి, ప్రపంచ బ్యాంక్ నిధులు దుర్వినియోగం చేసిన విషయం  మనం మరచిపోకూడదు.

(అంతరాయం)

అటువంటి పరిస్థితుల్లో ప్రపంచబ్యాంక్ ఆంధ్రప్రదేశ్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడం జరిగింది. ఆనాటి నుండి ఈనాటి వరకు ఆంధ్రప్రదేశ్ క్రెడిబిలిటీ పోతే, పోయిన క్రెడిబిలిటీని తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొనివచ్చింది...

(ట్రెజరీ బెంచీల నుండి హర్షధ్వానాలు)

ఆనాడు ఫైనాన్స్ అండ్ పవర్ మినిస్టర్ అయినరోశయ్యగారు ఇదే హౌజ్‌లో చెప్పారు. దయచేసి రికార్డుల్లోకి వెళ్లండి. ఆయన ఏమి చెప్పారంటే, మనం చీకట్లోకి పోతున్నాం, మనకు వేరే దారి ఏదీ కనబడటం లేదు, లైట్స్ కనబడటం లేదు, అవసరమయితే ప్రయివేటేజషన్‌కు కూడ వెళ్లవలసి వస్తుంది, మీ అందరి తాలూకు సహకారం కావాలని ఆనాడు రోశయ్యగారు ఇదే ముందు బెంచీలో కూర్చొని చెప్పారు.

అయితే సబ్––నేషనల్ లెవల్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను మన రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని రకాల ఇన్‌ఫ్లూయన్స్ ఉపయోగించి ఆంధ్రప్రదేశ్‌ను నేషనల్ లెవెల్‌లోకి తీసుకొచ్చారు. 9 గంటలపాటు కరెంట్ ఇచ్చే పరిస్థితి ఈనాడు ఉంటే, 3గంటల్లో, 6 గంటల్లో ఇవ్వమంటారా? లేదా, 12,18 గంటలపాటు నిరంతరాయంగా కరెంట్ ఇచ్చే పరిస్థితిని కల్పించమంటారా? ఈ వేళ రాష్ట్ర ముఖ్యమంత్రి తాలూకు పర్‌ఫార్మెన్స్‌ను, ఇన్‌ఫ్లూయన్స్ ఉపయోగించి, పరపతిని తీసుకొని రావడం జరిగింది .

ఈనాడు మనకు స్కూల్స్ బిల్డింగ్స్ లేవు, రోడ్సు లేవు, బ్రిడ్జిస్ లేవు, హాస్పిటల్ భవనాలు లేవు, మంచినీరు లేదు . మనమందరం కూడ ఇస్తాం, ఇస్తామనే అంటున్నాం కాని ఏ ఒక్క దానిని సక్రమంగా ప్రొవైడ్ చేయలేకపోతున్నాం . అయితే ప్రజలకు ఇచ్చిన కమింట్‌మెంట్స్‌ను నెరవేర్చడం కోసం అప్పులు చేయాలా వద్దా అని ప్రశ్నిస్తున్నాను . బి.జె.పి. సభ్యులు మాట్లాడుతూ, ప్రపంచ బ్యాంక్‌కు వెళ్లకుండా ఏదైనా ఆల్టర్‌నేటివ్ గా ఆలోచన చేస్తే బాగుంటుందన్నారు.
మ.1.30

ప్రపంచ బ్యాంకు కాకపోతే ఏదో ఒక బ్యాంకు. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్, ఇతర బ్యాంకులు ఉన్నాయి. ఏదో ఒక బ్యాంకు నుంచి లోనింగ్ చేయాల్సిన అవసరం ఉంది. అయితే వేరే ఆల్టర్‌నేటివ్ ఎరేంజ్‌మెంట్సు చూడాలని బీజేపీ వారన్నారు. ఆల్టర్నేటివ్ చూడటానికి మనకి, ఇటలీ నుంచి , స్విడ్జర్లాండు నుంచి డబ్బు తేవడానికి అవకాశం లేదు కదా! వస్తే బాగానే ఉండేది. కాని తెచ్చే పరిస్థితిలో లేము. వరల్డు బ్యాంకు అంటే అదేదో ఒక చిట్‌ఫండ్ కంపెనీ అనుకుంటే ఏమీ చేయలేము. అది ఒక లీడింగ్ ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషను. వారి నుంచి తెస్తే అప్పు తెచ్చారని, చిట్ తెచ్చారని, కాబూలీవాలా నుంచి తెచ్చారనే పద్ధతుల్లో అంటున్నారు. మనం ఒక్కరమే కాదు, ఈ ప్రపంచం అంతా ప్రపంచ బ్యాంకు నిధులు వాడుకోవడం జరుగుతోంది. అది తెలిసి కూడా అలా మాట్లాడితే బాధ కలుగుతుంది. కేవలం ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద, పార్టీ మీద ఈర్ష్యాద్వేషాలు వదలుకోవాలి. రాష్ట్ర ప్రజల తాలూకు ఇంట్రెస్టు చూడాల్సిన అవసరం ఉంది. అంతేకాని రోల్ బ్యాక్, రోల్ బ్యాక్ అంటే ఎలా? ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే రెగ్యులేటరీ కమిషన్ ఉందా? 13 రాష్ట్రాలలో ఉంది. 13 రాష్ట్రాలలో రెగ్యులేటరీ కమిషన్సు ఉన్నాయి. అవి కాంగ్రెసు, బీజేపీ, కమ్యూనిస్టుల ప్రభుత్వాలున్న చోట్ల ఉన్నాయి. అంతేకాదు, ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 1996లో కామన్ మినిమమ్ నేషనల్ యాక్షన్ ప్లాన్ వారు అందరు ముఖ్యమంత్రులతో కూర్చుని ఒక నిర్ణయం తీసుకున్నారు. అన్ని రాష్ట్రాలలో రెగ్యులేటరీ కమిషను ఏర్పాటు చేయండి, రీస్ట్రక్చరింగ్, టారిఫ్ రెగ్యులేషను ఏర్పాటు చేయమని చెప్పారు. అంతే కాదు 11వ ఫైనాన్సు కమిషను కూడా – 13 రాష్ట్రాలలో మాత్రమే రెగ్యులేటరీ కమిషన్సు ఏర్పాటు చేయబడ్డాయి, మిగిలిన రాష్ట్రాలలో కూడా ఏ ర్పాటు చేసి, వాటిని పూర్తి చేయండని చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం వారు కూడ ఆ రిపోర్టును అంగీకరించారు. మరి ఈ సభలో మాత్రం దానికి వ్యతిరేకంగా మాట్లాడితే ఎట్లా? అంతే కాదు కర్ణాటక ప్రభుత్వం వారు ఒక యాక్టు పాస్ చేశారు. ఎంఓయులు సైన్ చేశారు. కర్ణాటక వారు ఒక అడుగు ముందుకు వేసి, ర్ఫీ్చట్ఫ జౌషీజజౌట ఇటజీర్ఫిజీట్ఫజోే అని చెప్పడం జరిగింది. Privatisation

of distribution of the companies అని అగ్రిమెంటు మీద సంతకం చేశారు.  మేము ప్రైవేటైజేషను అనలేదు.  రెగ్యులేటరీ కమిషన్ అన్నాము. ట్రాన్స్‌కో అన్నాము.  మీరున్న మహారాష్ట్ర ప్రభుత్వంలో  ఒక సిటింగ్ జడ్జి  ఛైర్మన్‌గా రెగ్యులేటరీ కమిషన్ ఉంది. ప్రభుత్వం వారు 20 శాతం టారిఫ్ హైక్‌ను చేయాలంటే, కమిషను 6.5 శాతం మాత్రమే పెంచారు.  ప్రభుత్వం కోరినట్లు వారు పెంచలేదని చెప్పి, ఇంకా పెంచాలనే ఉద్దేశంతో మీరున్న  ఆ రాష్ట్రప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించి, కమిషను నిర్ణయానికి వ్యతిరేకంగా వెళ్లింది.  అదింకా సబ్‌జుడిస్.  అంతే కాకుండా, మనం వరల్డు బ్యాంకు నుంచి తెచ్చామంటే, అది 12.75 శాతం వడ్డీకి తెచ్చాము.  మనమేమీ ఎక్కువ రేటుకి తేలేదు.  ఎక్కడో ఒక చోటు నుండి తేవాలి.  రీపేమెంటు 15 సంవత్సరాలలో తీర్చే సిస్టం. ఎస్‌బిఐ, ఆప్కో‌బ్యాంక్సు  నుంచి 16.5 శాతానికి తీసుకుంటున్నాము.  ఎల్ఐసి నుంచి 14 శాతానికి, వైశ్యా బ్యాంకు నుంచి 18 శాతానికి తీసుకుంటున్నాం . ఎపిఎస్ఇబి బాండ్సు ద్వారా 15 శాతం పే చేస్తున్నాం .  ఇటువంటి పరిస్థితులలో తక్కువ వడ్డీరేటుకి అనగా 12.75 శాతానికి తీసుకున్నాం .  ప్రపంచబ్యాంకు షరతుల తాలూకు స్టేట్‌మెంట్ మనకు వ్యతిరేకం గా లేదు. అది మ్యాన్‌డేటరీ కాదు.  వారు చెప్పినట్లు మనం చేయడం లేదు.  మన కిష్టమైనట్లే చేస్తున్నాము.  మన రాష్ట్రం పేద ప్రజల సంక్షేమం కోసం సబ్సిడీ ఇవ్వడం జరిగింది.  వాళ్లు వద్దన్నా మనం ఇస్తున్నాము.  రాష్ట్రాభివృద్ధిని పట్టించుకోకుండా రోల్‌బ్యాక్, రోల్ బ్యాక్ అంటూ స్లోగన్సు చేస్తే, కాంగ్రెసు పార్టీయే ఈ రాష్ట్రంలోను, దేశంలోనూ రోల్‌బ్యాక్ అయింది.  కాబట్టి ఆ స్లోగన్సును కట్టిపెట్టి, ఈ రాష్ట్ర ప్రగతికి ఉపయోగపడతారని ఆశిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ఎన్. నరసింహయ్య :- అధ్యక్షా, ఈ రోజు 304కి సంబంధించి మంత్రివర్యులు ఇచ్చిన సమాధానంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్థిక పెట్టుబడుల గురించి సంపూర్ణంగా జాగ్రత్త వహిస్తోందని, ప్రపంచబ్యాంకు గాని, మరెవ్వరూ గాని దీనిలో ఇంటర్‌ఫియర్ అయితే ఊరుకునేది లేదని, సహించేది లేదని అంటున్నారు.  కాకపోతే, ప్రపంచబ్యాంకు  అధ్యక్షుడు మాత్రం ఎంతయితే ఖర్చు పెడుతున్నారో, అంత లాభం రావడం లేదని, దీని కథ ఏమిటని అడుగుతున్నారని సవినయంగా మనవి చేస్తున్నాను.  సభ దృష్టికి తెచ్చేదేమిటంటే,  ఇదే మాదిరిగా ప్రపంచబ్యాంకు వెస్టు బెంగాల్ విషయంలో రియాక్టు అయితే, ఏమి జరిగిందో ఆలోచించాలని కోరుతున్నాను.  ఇందులో మనం గొడవ పడాల్సిన అవసరం లేదు.  ఒకటే కోరుతున్నాను.  ఈరోజు ఎవరు ఇంటర్‌ఫియర్ అయినా మన సార్వభౌమాధికారం, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యానికి ముప్పు తేనివ్వము అంటున్నారు.  ఇది మంచిదే.  కాని మేము అడుగుతున్నాం .  ఆంధ్రప్రదేశ్‌లో అందరూ ఘోషిస్తున్నారు.  ఇక్కడున్నటువంటి మొత్తం పవర్ ప్రాజెక్ట్సు అగ్రిమెంట్సు, ఫేజ్ 1,2,3,4 వరకు  అప్రయిజల్సు ఇక్కడున్నాయి,  వీటిని రెండుగా విడగొట్టామే తప్ప ఏమీ చేయలేదు అంటున్నారు.  అప్రయిజల్సు రిలేటింగ్ టు పవర్ టారిఫ్, పవర్ ట్రాన్సాక్షన్సు.  వీటికి సంబంధించి  కంప్లీట్ డాక్యుమెంట్సు లేవు. మేమడుగుతున్నాం . అశోకగజపతిరాజు గారు అన్నారు. అయ్యా, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పునర్నిర్మాణ పథకానికి సంబంధించిన అప్రయిజల్ డాక్యుమెంట్సు, అగ్రిమెంట్సు సభ ముందు ఉంచారు, సభ్యుల ముందుంచారు.   కాని దీనికి సంబంధించినవి ఉంచడానికి ఎందుకింత భీతిల్లుతున్నారు?   అధ్యక్షా, ఇంతకు ముందు చెప్పాము. మనం స్వాతంత్ర్యం పోతుంది. సార్వభౌమాధికారం పోతుంది.   ప్రపంచ బ్యాంకు మేనేజరు అంటున్నాడు, తలలు పగిలి, ఎకె 47, ఎస్సెల్లార్‌లతో చంపివేయబడుతున్నా'' ఎక్కువ చేశావనుకోకు ఎపి సీఎం గారూ,  అది తక్కువగానే ఉంది '' అని హెచ్చరికలు  ఇస్తున్నాడు తప్ప మరొకటి కాదు.

అధ్యక్షా, నేను గౌరవ సభ్యులకు మనవి చేసేది ఒకటే.  నిన్న, మొన్న జరిగిన తెలుగుదేశం పొలిట్ బ్యూరో లో అధికార పక్ష సభ్యులు సమర్థవంతంగా ఎదుర్కొన్నారని అనుకోవడం ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా చూశాను.  దయచేసి గమనించాల్సింది, మీరు ఎంత ఎదుర్కొన్నారని కాదు, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఏమి ఎదుర్కొంటున్నారో, ఏది కాదంటున్నారో అది చెప్పాలంటున్నాను. ఈరోజున్న పరిస్థితి తమకు మనవి చేస్తున్నాను.  భావి తరాలకు ఉద్దేశించి చేస్తున్నటువంటి 4 ఫేజ్ లకు సంబంధించిన విద్యుత్ సంస్కరణలలో, అవునన్నా కాదన్నా , అగ్రిమెంటు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పునర్నిర్మాణ పథకం ప్రకారం క్లియర్‌గా ఉంది.

మ . 1 40

ఎక్కడ రా మెటీరియల్ తీసుకోవాలో, ఎందుకు తీసుకోవాలో, ఏ వెరయిటీ తీసుకోవాలో, కిలోమీటరు రోడ్డు వేస్తే 1 కోటి 20 లక్షలు ఇవ్వాలని ఇలాంటి కండిషన్లు ఎన్నో వున్నాయి . దీనివలన ఆంధ్రదేశం అధోగతి పాలవుతుంది . అప్పు తేవడం తప్పు అని అనడం లేదు.. దయచేసి షరతులతో కూడిన అప్పు మనలను అన్ని రకాలుగా అధోగతి పాలుచేస్తుందనే విషయానికి సోదరులు మరొకరకంగా ఆలోచించవద్దని తమరిద్వారా సవినయంగా మనవిచేస్తున్నాను . మొదటి ఫేజుకే ఇంత ఇబ్బంది అయింది విభజన జరిగింది రెగ్యులేటరీ కమిషన్ ఏర్పడింది . ట్యారిఫ్ ఒకేసారి పెంచారు.. ఇంత తలలు పగిలినాయి ఆటో వెపన్స్‌తో కాల్చారు రేపు న్యాయాన్యాయాలు తేల్చడానికి న్యాయస్థానం ఉంది ఇతర ఫోరమ్స్ ఉన్నాయి . తమరు పారదర్శకత కోసం వున్నారు. ఇంతకుముందు ఆంధ్రప్రదేశ ఆర్థిక పునర్నిర్మాణ పథకానికి సంబంధించి ఏ రకంగా బయటపెట్టారో అదే రకంగా ఈ ఎగ్రిమెంట్‌ను కూడా బయటపెట్టండి .. లేదా అప్రయిజల్ డాక్యుమెంట్ తో సహా మేము బయటపెట్టడానికి సిద్ధంగా వున్నాము . దీనిమీద ఆలోచించండి . కానీ ఏడురోజులు చేశారు, మూడు రోజులు చేశారు మీరు అపర అభిమన్యులు అనడం కాదు మీరు చేస్తున్న విషయాలు మేము తప్పు పట్టడంలేదు . తరతరాల కోసం అక్కరలేని దానిని గురించి ఆలోచించమని, కొద్దిమంది చూచిన ఎగ్రిమెంట్ ద్వారా మనకున్న స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమాధికారాన్ని, ప్రజాస్వామ్యాన్ని మంట కలపడం సరైనది కాదని సవినయంగా మనవి చేస్తున్నాను . అభివృద్ధికి సంబంధించిన, డైరెక్షన్ విషయంలో వరల్డ్ బ్యాంకు ఇస్తూనే వుంది World Bank is not supposed to give directions. అందరికీ అప్పులు పెడుతున్నారు . మనకు పెడుతున్నారు ఆ మేరకు ఉండకుండా మీరు చేస్తున్న ప్రతివిషయంలో వాస్తవంగా చూస్తే, నీవు ప్రైవేటైజేషన్‌చేస్తున్నావా లేదా, ఈ విధంగా వారు చెప్పినదాంట్లో వివరంగా ఉంది . నాలుగు ఫేజులలో దీనిని చేయాలని వివరంగా చెప్పారు నాలుగు ఫేజులు ప్రభుత్వానికి సంబంధించినంతవరకు నచ్చక ఒప్పుకోలేదా ? వారు ఒక్కరే రాసుకున్నారు, వారి సంతకాలు ఉన్నాయి కదా, ఎగ్రిమెంట్ ఉంది దాని ప్రకారం మొదటి ఫేజు డివిజన్, రెండవ ఫేజు రెగ్యులేటరీ కమిషన్, కార్పొరేట్ ఎంటిటి ఫుల్‌ఫంక్షనల్ ప్రైవేటైజేషన్, మూడవ ఫేజు కంప్లీషన్ ఆఫ్ ప్రైవేటైజేషన్, నాలుగవ ఫేజు టోటల్ ప్రైవేటైజేషన్ అని తమద్వారా మనవి చేస్తూ, ఇక్కడ ఒకటి ఉంది, క్రాస్ సబ్సిడీ ఇస్తున్నారు ఇప్పుడు దాడి వీరభద్రరావుగారు చాలా విషయాలు చెప్పారు . వారు ఎన్నడూ లేనంత సబ్సిడీ ఇచ్చారని అంటున్నారు . నీకు నేను అప్పు ఇవ్వను అంటున్నారు అందుకోసం క్రాస్ సబ్సిడీ ఇస్తున్నందుకు నిన్ను ఈ పద్ధతిలో చేయాలని చెప్పారు తప్పు మరొకటి కానే కాదు విద్యుత్‌రంగానికి ఎటువంటి సదుపాయాలు లేకుండా మొత్తం ప్రైవేటురంగానికి ధారాదత్తం చేస్తున్నాము . వీటన్నింటినీ కలిపి ప్రైవేటుకు ఇస్తున్నాము . నాలుగుసార్లు 15,10,13 శాతం టోటల్‌గా పెంచిన తరువాత బంగారుపళ్లెంలో పెట్టి ప్రైవేటువారికి ఇచ్చిన తరువాత, ఇది పేదప్రజలకు సేవ చేయడమా, పారిశ్రామికాధిపతులకు సేవ చేయడమా దయచేసి అర్థం చేసుకోవాలని సభలో వున్న మిత్రులను ప్రభుత్వాని కోరుతున్నాను . ఈ రోజు వున్న పరిస్థితిలో ప్రజలు చెబుతున్నారు . మేము భరించలేము, మేము మోయలేము, అనేక రకాలుగా భారం మామీద పడింది, కరువు వచ్చింది అంటున్నారు కానీ ప్రపంచబ్యాంకు మేనేజరు మాత్రం మెర్సీలెస్‌గా ఏ మాత్రం మనమీద దయ, జాలి లేకుండా ఐపోయింది అనుకొంటున్నాము . ప్రభుత్వానికి హెచ్చరిక చేసినట్లు చెబుతున్నారు . ఎన్నో విధాల మిస్‌లీడ్ చేసినట్లు గౌరవసభ్యులు చెబుతున్నదానిని బట్టి నాకు అర్థం అవుతున్నది . మిస్‌లీడ్ చేస్తే మరి ఈనాడు పేపర్ రాసింది మొదటి పేజీలో . తమరి ద్వారా కోరేది ఒకటే ఏదయినా మిస్‌లీడ్ చేస్తే we can prosecute them. తిరిగి వెనక్కు వస్తారా ? ఏ కొద్దిమంది ముందు చేసే నిర్ధారణ కాదు వెంటనే ఆ రిపోర్టు బయట పెట్టండి ఎనక్స్యూర్ ఎగ్రిమెంట్ బయటపెట్టండి . ఇంతవరకు ఇది సభదృష్టికి రాలేదు . భావితరాల కోసం 53 సంవత్సరాల స్వాతంత్ర్య సిద్ధించి వచ్చిన సహజవనరులను మనం ప్రైవేటువారికి అప్పగించుతున్నాము . ఇంతకుముందు వ్యాపారం పేరుతోవచ్చారు ఈస్ట్ ఇండియా కంపెనీ, ప్రపంచబ్యాంకు పేరుతో కనీసం పబ్లిక్ సెక్టారులను సైతం వదిలివేసే పరిస్థితి లేని , టాలరేట్ చేసే స్వభావం లేని ఇంపీరియలిస్టిక్ దుర్మార్గులు మన ఆంధ్రదేశాన్ని కబళించాలని చూస్తున్నారు .

ఆంధ్రదేశానికి ఉన్న సార్వభౌమానికారాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి దయచేసి మీ ఎగ్రిమెంట్ సభ ముందు పెట్టండి . మీ ప్రభుత్వాన్ని చిత్తశుద్ధి లేదని మేమనడంలేదు అప్రయిజల్ డాక్యుమెంటు సభముందు పెట్టండి . వాస్తవాలు బయటకు వస్తాయి . గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు దులుపుకున్నారట . అలా కాకుండా మీరు మేము కలిసి వాస్తవాలు చర్చిద్దాము . అందరం కలిసి ఆంధ్రదేశం కోసం చేయాల్సిన వాళ్లం . చెన్నారెడ్డిగారు అప్పుతెస్తే, బ్లాక్‌లిస్టులో పెట్టారని అన్నారు మరి మీరు వైట్ లిస్టులో పెడుతున్నారా ? మీరు తెచ్చిన అప్పువలన ఏది అభివృద్ధి చెందింది ? ఎపిఎస్ఇబి ఏర్పడిన తరువాత సుమారు 60 వేల కోట్లు సంపాదించి పెట్టింది మరి ఇప్పుడు మీరు ఏమి పొడుగు చేద్దామని ? ఇది ప్రజలకు అందుబాటులోకి లేకుండా పోతున్నది పేదవాడు ఎక్కడికక్కడ విద్యుత్తును వాడుతున్నాడు . కీర్తిశేషులు రామారావుగారి పుణ్యమా అని అందరూ కరంటు విషయంలో రైతాంగం ముందున్నారు . సాగు పెరిగింది ఆ పేరుతో వచ్చారే, ఆ ఆశయాలు అంటున్నారే, ఆ జెండా మోస్తున్నారే, అందుకోసమయినా, వారి ఆశయసిద్ధి కోసమైనా పనిచేయండి తప్ప అందుకు వ్యతిరేకంగా చేసి ప్రజలలో కనీసం చరిత్రలేని వాళ్లు కావద్దని అంటున్నాము

ఛైర్మన్ : సబ్జక్టుకు రండి .

శ్రీ నోముల నర్సింహయ్య : సబ్జక్టుకే వస్తున్నాను . 304 కు సంబంధించిన విషయమే మాట్లాడుతున్నాను . ప్రపంచబ్యాంకు ఇంటర్‌ఫియరెన్స్ విషయంలో క్యాటగరికల్‌గా It is none of the business of the World Bank Manager. It is the business of the AP Government. అది మర్చిపోయి, ఆయన అంతేమి అనలేదు, ఇంతేమి అనలేదు అంటే మీ ఇద్దరూ కలిసి చేసుకొన్న ఏదో ఒప్పందం ఉంది అదే బయటపెట్టమని అంటున్నాము . అది మర్చిపోయి, మీరు అది చేశారు, ఇంతకంటే ఎక్కువ చేశారు అంటే వారు చేశారు కాబట్టి ప్రతిపక్షంలో వున్నారు మీరు నామరూపాలు లేకుండా చరిత్రహీనులు కాబోతున్నారు . ఎకె 47, ఎస్ఎల్ఆర్ తో, ఆటో వెపన్స్‌తో ప్రజలను కాల్చిన పాలకులు ఇప్పటివరకు ప్రపంచంలో ఎవరూ లేరు ప్రపంచబ్యాంకు షరతులతో ఇంత దుర్మార్గానికి దిగబాడ్డారు మీరు మీ ప్రపంచబ్యాంకు షరతులు ఇంకా ఎంతో నాశనం చేయబోతున్నాయి . అందుకు ఆలోచించమని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూ, దయచేసి ఈ ఎగ్రిమెంట్ కాగితాలు బయటపెడితేనే సభనుండి బయటకు వెళతాము తప్ప లేకుంటే వెళ్లమని ఈ సందర్భంగా డిక్లేర్ చేస్తున్నాను .

మ.1.50

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

SRI ASADUDDIN OWAISI: Mr. Chairman, Sir, you have given me a chance yesterday.

శ్రీ కె.సుబ్బారాయుడు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంతవరకు ఈ 304 మీద మాట్లాడారు ..............

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

CHAIRMAN: Please resume your seats. You will get a chance.

శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి : స్పీకర్ గారూ, అసదుద్దీన్ ఒవైసీ గారు ఫ్లోర్ లీడర్. నిన్నటికీ, ఈవాల్టికీ చట్టాలు మారిపోయాయా? నిన్న ప్రిసిడెంట్ వుంది. మీరు నిన్న అవకాశం ఇచ్చారు. ఈవాల్టికి, నిన్నటికీ చట్టాలు ఎందుకు మారతాయి? ఎవరికి ఎలా కావాలంటే అలా మారిపోతాయా?

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

ఛైర్మన్ః నిన్నటి వరకు ఇటువంటి ప్రిసిడెంట్స్ లేవు. స్పీకర్ గారి దగ్గరకు వెళ్లి ఆవిడకు చెప్పి పేరు ఇన్‌క్లూడ్ చేయించుకున్నారు. నేను ఆ విషయమే చెబుతున్నాను. నిన్న చేసారని చెప్పి మీరు ప్రిసిడెంట్స్ రెయిజ్ చేస్తున్నారు. ఈవాళ ఇది అలౌ చేస్తే, రేపటినుంచి ప్రతివారూ అలాగే అడుగుతారు.

(అంతరాయం)

SRI ASADUDDIN OWAISI: Otherwise, Mr. Chairman, Sir, you please announce a uniform rule.

ఛైర్మన్ ః ప్లీజ్ టేక్ యువర్ సీట్స్. మీరు నన్ను మాట్లాడనివ్వరా? .........

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

DR. M.V. MYSOORA REDDY: Mr. Chairman, Sir, one suggestion. Please give me mike.

ఛైర్మన్ ః లెట్ మి టెల్ యు ఇప్పుడు మినిస్టర్‌గారి స్పీచ్ అవగానే ఆయనకు క్లారిఫికేషన్లలో అవకాశం ఇస్తానని చెప్పాను.

(తిరిగి ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

శ్రీ డి.నాగేందర్ః స్పీకర్ సర్, ఇంతకు ముందు ఇలాంటి సందర్భాలు వచ్చినపుడు చాలా మంది సభ్యులు మాట్లాడారు. ఇంతకు ముందు తెలుగుదేశం పార్టీ సభ్యులు సిగ్నేటరీలు అయిన వారూ, కాని వారూ మాట్లాడారు. మేము 304 క్రింద నోటీసు ఇస్తే అప్పటికప్పుడు నేమ్ ఇన్‌క్లూడ్ చేయించుకుని మాట్లాడిన సందర్భాలు కూడా చాలా వున్నాయి. ఎం .ఐ.ఎం . తరపున వారు ఫ్లోర్ లీడర్‌గా కూడా వున్నారు. అందుచేత దయచేసి వారికి అవకాశం ఇవ్వండి.

CHAIRMAN: No, this is not the procedure. He is not the Floor Leader. ఈవాళ ఆయనకు ఇస్తే రేపు ప్రతివారూ అడుగుతారు. Everybody is equal.

శ్రీ డి.నాగేందర్ః నేను చెప్పేది వినండి. సిగ్నేటరీస్ కాని వారు ట్రెజరీ బెంచెస్ నుంచి చాలా సందర్భాలలో, మేము 304 ఇస్తే, వారు మాట్లాడిన సందర్భాలున్నాయి. ఇప్పుడు కూడా, he is a floor leader. You please allow him. ఇంతకు ముందు ఫామిలీ ప్లానింగ్ సబ్జక్ట్ మీద సిగ్నేటరీలు అయినవారూ, కాని వారూ మాట్లాడారు. ఆయన ఫ్లోర్ లీడర్ కాబట్టి ఆయనకు అవకాశం ఇవ్వండి.

CHAIRMAN.: Mr. Owaisi garu, I will allow you after Minister's reply. You can ask for a clarification.

శ్రీ డి.నాగేందర్ : సర్, నా ఉద్దేశ్యం ఏమిటంటే, ఈ సభ సజావుగా నడవాలనే వుద్దేశ్యంతో అందరూ మాట్లాడారు. మేము కాంట్రావర్సీ చేయాలని కాదు .........

CHAIRMAN: I am telling you, please listen to me. If the House agrees for it, I have no objection.

శ్రీ డి.నాగేందర్ : సర్, మీరు దీనిని ప్రిస్టేజ్‌గా తీసుకోకండి. This is an important issue. There is a procedure also. Earlier, whenever such important issues came up for discussion, you have allowed him to speak.

CHAIRMAN: Please take your seat. I will allow him to seek a clarification from the Minister.

SRI D. NAGENDER: You please fix a time limit. సర్, మీరు ఆయనకు కొంత సమయం కేటాయించండి, మీరు ఎంత సమయం కేటాయిస్తే ఆయన అంతసేపే మాట్లాడతారు.

( ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం )

SRI D. SRINIVAS: Mr. Chairman, Sir, it is a very important issue. Mr. Owaisi is representing a political party and more over he is a Floor Leader. More so, it is such an important issue that the World Bank Chief has made a statement and I am sure, Mr. Owaisi, having studied in London, he will be able to enlighten the House much more than many other speakers. Therefore, you please give him mike. ఆయన ఒక ఫ్లోర్ లీడర్. ఆయన పెర్ఫార్మెన్స్ చూస్తే చాలా బాగుంది. ఇది ఆయనకు సంబంధించిన సబ్జక్ట్. Please givem him mike.

CHAIRMAN: Please take your seats. ఇప్పుడు నేను చెబుతున్నాను, నేను ఈవాళ ఛాన్స్ ఇస్తే, రేపటినుంచి ప్రతి పార్టీ నుంచీ ప్రతి ఒక్కరూ అడిగే అవకాశం వుంది. How are you going to prevent it?

(తిరిగి అంతరాయం )

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, నేను చెప్పేది ఒక్కటే.. ఇందులో నార్మ్ ప్రాక్టీస్ చేయమని అనడం లేదు. There are precedents. In view of the importance of the subject and being a Floor Leader, Mr. Owaisi, should be given an opportunity to speak. తరువాత వారే అంటున్నారు, యూనిఫార్మిటీ మెయిన్టెయిన్ చేయమని. We will abide by it. As a special case, he may please be allowed to speak.

డా. డి.శివరామ్ (కందుకూర్): అధ్యక్షా, తమరు ఇక్కడ నోటీసు చూడాలి. మేమందరము సిగ్నేటరీస్ వున్నాము. ప్రతిరోజూ ఇలాగే జరుగుతోంది. మీరు వారికి ఇవ్వదలచుకుంటే ఇవ్వండి, మాకు అభ్యంతరం లేదు కాని, వారికి ఇస్తే, మాకందరికీ కూడా తరువాత అవకాశం ఇవ్వాలి. దీనిపై మీరు రూలింగ్ ఇవ్వవలసిన అవసరం వుంది.అందుచేత మీరు మాకు కూడా అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. దయచేసి సిగ్నెటరీలను అలౌ చేయండి.

SRI D. NAGENDER: As I am also one of the signatories of the notice given, I may be given a chance. ట్రెజరీ బెంచెస్‌కు ఇస్తే, మళ్లీ ఇటువైపు నాకు అవకాశం ఇవ్వండి.

మ. 2.00

(అంతరాయం)

అధ్యక్షా, ప్రతి పార్టీ నుండి ఒక సభ్యుని మాట్లాడడానికి అలౌ చేస్తానని మీరు చెప్పారు. సంతకం చేసిన ఇతర సభ్యులందరికీ క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశం ఇవ్వండని అడిగాము. ఫ్లోర్ లీడర్స్ అందరికీ ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ పార్టీ మాట్లాడడానికి అవకాశం మీరు ఇవ్వాలి.

(అంతరాయం)

SRI K. VIDYADHARA RAO: In what way is he concerned? Every time, he is disturbing the proceedings. Mr. Owaisi is not Floor Leader.

SRI D. NAGENDER: It is none of your business. Why do you interfere?

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, ఇప్పటికే సమయం రెండయ్యింది. సభ 1.30 ని. లకు ముగించాలని నిన్న శ్రీ రాజశేఖరరెడ్డి గారు చెప్పారు.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్ :- మీ పార్టీ సభ్యుడు ఇందాక దాదాపు 45 నిమిషాలు మాట్లాడారు. మా వారు మాట్లాడడానికి సమయం ఇవ్వరా ?

(అంతరాయం)

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, ఇది మంచి సాంప్రదాయం కాదు. నాగేందర్ గారు మీరు గొడవపడాల్సిన అవసరం లేదు. 304 నిబంధన ప్రకారంగా ఎవరైతే సభ్యులు సంతకాలు చేశారో వారి వారి పార్టీ తరఫున ఒక్కొక్కరు చొప్పున మాట్లాడడానికి అవకాశం ఇవ్వడం ఆనవాయితీ. ఆ విధింగానే గత శాసనసభలోనూ, నేటి సభలోనూ జరుగుతోంది. కాకపోతే, నిన్న జరిగిన విషయాన్ని చూసినట్లయితే, అబ్‌నార్మల్‌గా మార్నింగ్ ఉన్న 304 నిబంధన క్రింది చర్చ సాయంత్రం కూడా జరిగింది. ఒకటిన్నర గంటల సేపు చర్చ జరిగింది. కాబట్టి, నేను ఈ రోజు 304 తీసుకొనే ముందే స్పష్టముగా చెప్పడం జరిగింది. ఈ 304 నిబంధనపై స్పెసిఫిక్ గా టైమ్ కేటాయించుకొని చర్చించుకోవాలనీ, లేకపోతే ఎజండా ప్రకారంగా వెళ్ల లేకపోవడం జరుగుతోందనీ, డిమాండ్స్ డిస్కషన్‌కి రావడం లేదని వీటిని చర్చించాల్సిన అవసరం ఉందని చెప్పాను. సభా సాంప్రదాయాల ప్రకారంగా పార్టీకి ఒక్కరు చొప్పున సంతకం చేసిన వారు మాట్లాడవచ్చు. ఫ్లోర్ లీడర్స్ ఎవరైనా సంతకం చేయకపోయినట్లయితే వారడిగితే కూడా మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. కానీ ఇక్కడ ఎమ్.ఐ.ఎమ్. కి, సి.పి.ఐ.ఎమ్. కి ఫ్లోర్ లీడర్ స్టేటస్ లేదు. వారు కూడా మిగతా మెంబర్స్‌తో సమానమే. వారికి ఇప్పుడు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిన అవసరం లేదు.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, సి.పి.ఐ.ఎమ్.కి ఎమ్.ఐ.ఎమ్. కి, ఫ్లోర్ లీడర్ స్టేటస్ లేదని మంత్రి గారు చెప్పారు. మేము ఒక్కరే సభ్యులున్న నాయని నర్సింహారెడ్డి గారి కాలం చూశాము. ఒక్కరే సభ్యులున్న ఓంకార్ గారి కాలం చూశాము, గత శాసనసభలో ఇద్దరే సభ్యులున్న బి.జె.పి. వారి కాలం చూశాము, ఒక్కరే సభ్యులున్న లక్ష్మీ పార్వతి గారి కాలం చూశాము. నేను మనవి చేసేదేమంటే మూడు రాష్ట్రాలలో అధికారంలో మా పార్టీ ఉంది. జాతీయ పార్టీగా విధానాలను కలిగి ఉన్నాము. దయచేసి ఆ రకమైన మెర్సీతో మమ్మల్ని చూడవద్దని తెలియజేస్తున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, 9వ అసెంబ్లీ సమావేశాల్లో ఇక్కడ 10 మంది ఫ్లోర్ లీడర్లు ఉంటే 10 మందికీ అవకాశం ఇస్తూ ఉంటే సమయం చాలా వృధా అవుతూ వచ్చింది. పార్లమెంటులో 10 మంది సభ్యులు ఉంటేనే ఫ్లోర్ లీడర్‌గా స్టేటస్ ఆ పార్టీకి ఇవ్వడం జరుగుతుంది. ఇక్కడ ఐదుగురు సభ్యులుంటేనే ఫ్లోర్ లీడర్ స్టేటస్ ఇవ్వాలని 10వ శాసన సభలో రూల్స్ పెట్టుకొన్నాము. అలాగే నేడు వెళుతున్నామని తెలియజేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Mr. Chairman, Sir, I will abide by your ruling. O.K. I will speak after the Minister's reply. But, my request to you is that please don't make us to lose confidence in the Chair.

(Interruptions)

Mr. Chairman, Sir, Mr. Y. Ramakrishnudu has rightly pointed out about the rule position. But, what I would like to say here is that at the fag end of the last Assembly session, an obnoxious rule was made, I call it 'obnoxious' and as per that rule, a political party must have five Legislators in the House to have a Floor Leader status. But, the present Speaker need not be bound by the ruling of the last Speaker. Moreover, when Mr. Y. Ramakrishnudu was the Speaker, many a time, the Members from Congress, CPI, CPIM and TDP, whose names were not there in the notice, were allowed to speak. Now the present Speaker can take a decision and as a parliamentarian, I will abide by it. If that is the case, from now let the Speaker categorically say that any person whose name is not there in the notice, should not be allowed to speak.

(Interruptions)

Mr. Chairman, Sir, the reason being that it is a very important issue. It pertains to the people of Andhra Pradesh and it is a matter of their life and death. I am very proud of the solidarity and integrity of my country. We are four members in this House. Kindly consider my request and give us an opportunity to speak. You are the repository of the powers of this august House, hence you can take any decision.

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, 304 చర్చ మొదలయ్యే ముందు గౌరవ సభ్యులు శ్రీ మైసూరారెడ్డి గారు లేచి, 304ని తాము ఇవ్వడం జరిగిందనీ, పాలకపక్ష నాయకులు సంతకాలు పెట్టి వారొక డైరెక్షన్‌లో, మేమొక డైరెక్షన్‌లో మాట్లాడడం సరైనది కాదు. అని అన్నారు. వారి ఉద్దేశ్యమేమంటే, ఎవరైతే సిగ్నిటరీలు కాదో, 304లో ఒరిజినల్‌గా వున్నవారు తప్ప ఇతరులు మాట్లాడడానికి వీలు లేదని, ఇతర పార్టీలు మాట్లాడడానికి వీలు లేదని స్పష్టముగా ఆ విధమైన భావం వచ్చేట్లు చెప్పారు.

(అంతరాయం)

Our intention of giving a notice under rule 304 was different and it was counter signed by others in a different manner, like that they are clearly telling. గౌరవ సభ్యులు లేచి ఎవరైతే సిగ్నిటరీలు కాదో, 304 నిబంధన ప్రకారం ఫ్లోర్ లీడర్, లేకపోతే లీడర్స్ ఆఫ్ ది పొలిటికల్ పార్టీ అని అవకాశం ఇవ్వాలని ఇప్పుడు అడ్డు పడడం సబబు కాదు. I am not questioning the powers of the Chair. But, when the Chair desires to elicit the views of any political party, it is upto the Chair.

మ.2.10

అటువంటి సందర్భంలో పొలిటికల్ పార్టీస్ కాని లీడర్సుకు కాని అవకాశం ఇచ్చారు కాని 304లో ఎప్పుడు పొలిటికల్ పార్టీస్ మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు. Only those signatories were allowed to speak. Only those signatories were allowed to seek clarification. దయచేసి తమరు శాశ్వతంగా అందరి అనుమానాలు తీరే విధంగా రూలింగ్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి .గోవర్ధనరెడ్డి: అధ్యక్షా, 304 క్రింద ఎవరు సంతకాలు పెడతారో వాళ్లతోనే మాట్లాడనివ్వాలని అన్నారు. ఇప్పుడే "Implementation of Family Planning Schemes in the State" అనే అంశంపై ఎంతో మంది సభ్యులు సంతకాలు పెట్టని వాళ్లు మాట్లాడినారు. దాంట్లో మాట్లాడినప్పుడు దీంట్లో ఎందుకు మాట్లాడనీయరండి. దీనిలో కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్: క్లారిఫికేషన్సుకు ఎలో చేశాము.

శ్రీ పి గోవర్ధనరెడ్డి : అధ్యక్షా, 304లు రెండు ఉన్నాయి. ఒక దాని మీద మాట్లాడడానికి మీరు ఎంతోమందిని ఎలో చేశారు. రెండవ దాని మీద ఎందుకు మాట్లాడకూడదండీ? అతను ఒక పార్టీకి లీడరుగా ఉన్నారు. మీరు ఒట్టిఒట్టి వాళ్ల అందరితోను మాట్లాడనిచ్చారు కాబట్టి దీంట్లో వీళ్లని కూడా మాట్లాడనీయాలి.

డా. ఎం వి.మైసూరారెడ్డి: అధ్యక్షా, 304లో సంతకాలు పెట్టిన వారే మాట్లాడాలి అనేది నిర్వివాదాంశ... . As the issue pertains to the sovereignty of the country, the Hon'ble Member wants to speak. ఈ కాంట్రవర్సీ ముగించి మంత్రిగారిని సమాధానం ఇవ్వమనండి. మాకు కొంచము క్లారిఫికేషన్సుకు ఎక్కువ టైము ఇవ్వండి.

CHAIRMAN: I will give you time when you seek clarifications.

గుమ్మడి నరసయ్య(ఎల్లందు): అధ్యక్షా, మన బ్రతుకు ఏమిటో ప్రపంచ బ్యాంకు చైర్మన్ మొన్న 3వ తారీఖు నాడు క్లియర్ చేశారు. మాయలఫకీర్ ఆయుష్యు ఎక్కడ ఉన్నది అంటే 7 సముద్రాల అవతల మర్రి చెట్టులో ఉందని చెప్పారు. ఆ మర్రి చెట్టులో ఉన్న చిలక ప్రపంచ బ్యాంకు. ఆ బ్యాంకు మనల్ని పరిపాలిస్తుంది. ఈ విధ్యుత్ చార్జీల పెంపు మీద 7 రోజుల దాకా అసెంబ్లీలో చర్చించాము కాని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రం స్పందించలేదు. 28 తేదీ నాడు వేలాదిమంది తన్నులు తిన్న తరువాత ప్రపంచ బ్యాంకు చైర్మన్ స్పందించి ఈ తన్నులు తినిపించింది మేమే ఇవి అన్నీ మా ఆదేశాలే అని చెప్పడం జరిగింది. అంతే కాకుండా ప్రతి సంవత్సరం 15 శాతం విద్యుత్ చార్జీలు పెరుగుతాయి జాగ్రత్త అని హెచ్చరిక చేశారు. మన ప్రజలను రక్షించుకోవాలి, కాపాడుకోవాలి, మన దగ్గర ఉండాలి కాని ఈ ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు మాట వింటున్నది తప్ప ప్రజలమాట వినడం లేదు. ప్రపంచ బ్యాంకు షరతులను సభ ముందు పెట్టండి జాగ్రత్తగా పరిశీలిద్దాము. ప్రపంచ బ్యాంకు జోక్యం ఉన్నంతవరకు మన దరిద్రం ఇంతే ఉంటుంది. మనం ఇప్పటికే దరిద్రంలో కూరుకుపోయి ఉన్నాము. మనం వెనుకబడి ఉండడానికి కారణం కూడా ఇదే. ఈ ప్రపంచ బ్యాంకు షరతులకు అనుగుణంగా ఆలోచించారు కాని 26 రూపాలలో ఉద్యమాలు చేసి ఆందోళన చెందుతున్న ఓట్లు వేసి గెలిపించిన ప్రజల గురించి ఆలోచించలేదు. మొన్న హైద్రాబాదులో వేలాదిమందిని తన్ని తగలేసి తప్పుడు కేసుల్లో ఇరికించారు కాని ఇప్పటికైనా విద్యుత్ చార్జీలు తగ్గించే దానికి ఆలోచించండి, తన్నులతిన్న వాళ్ల మీద తప్పుడు కేసులు ఎత్తివేయడానికి ఆలోచించండి. చచ్చిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి, ప్రపంచ బ్యాంకు మాటలు వినకుండా ప్రజల మాటలు వినండి. బిడ్డా జాగ్రత్త మా చంద్రబాబునాయుడుకు ఎవరు ఎదురు తిరిగినా ఇంతే అనుభవాలు ఉంటాయని చెప్పి మొన్న 3వ తారీఖు నాడు ప్రపంచ బ్యాంకు చైర్మన్ హెచ్చరిక చేశారు. ప్రపంచ బ్యాంకు షరతులు ప్రక్కన పెట్టి వాళ్ల మాటలు వినకుండా ప్రజల మాటలు వినమని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె .సుబ్బారాయుడు: అధ్యక్షా, ఈ 304 మీద 5గురు గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. నిన్నటి రోజున గౌరవ సభ్యులు లేవతీసిన విషయం మీద స్పీకర్‌గారి ఆదేశాల మేరకు పవర్ సెక్టారు యొక్క ఇంపార్టెన్సును దృష్టిలో పెట్టుకొని చర్చించడం జరిగింది. ప్రతి చిన్న విషయానికి ఏదో ఒక చిన్న బూచి చూపించి ప్రజలను వేరే మార్గంలో పెడుతున్నారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్నటువంటి ఆందోళనకు జాప్యం లేకుండా ప్రభుత్వ పరంగా సరైనటువంటి సమాచారం ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి అందించాలనే సదుద్దేశ్యంతోనే ఈ చర్చ చేపట్టడం జరిగింది. ఈ ప్రభుత్వం నూటికి నూరు శాతం ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం సంక్షేమ కోసం కృషి చేస్తుంది అని ప్రతిపక్షపార్టీలు చేస్తున్నటువంటి ఆరోపణలు, అవాస్తవాలు, సత్యదూరాలు, అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏ ఇతర రాష్ట్రాలలో లేని విధంగా 4 సంవత్సరాల కాలంలో 40 శాతం పవర్‌యొక్క డిమాండు పెంచి పవర్ సప్లయి చేస్తున్నట్టి విషయాన్ని తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

మ.2.20

ప్రపంచ బ్యాంక్ అధ్యక్షులవారు ఒకచోట మాట్లాడుతూ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఒకటి పత్రికల్లో వచ్చింది. దానిని గౌరవసభ్యులు ఏవిధంగా మలచారో మీకు తెలుసు. ఈనాడు గౌరవసభ్యులు చేసిన ఆరోపణలు ఎంతవరకు వాస్తవాలో, అసలు ఏమి జరిగిందో మనం యావత్ ఆంధ్రరాష్ట్ర ప్రజానీకం అందరకూ తెలియచేయాలనే సదుద్దేశ్యంతో వెంటనే ఢిల్లీలో ఉన్న వరల్డ్‌బ్యాంక్ వారికి మనం ఫోన్‌చేయగా, వారు వెంటనే వరల్డ్‌బ్యాంక్ అధ్యక్షులతో మాట్లాడి వారిచ్చిన ప్రెస్ స్టేట్‌మెంట్‌ను తెప్పించటం జరిగింది. ఆవిధంగా దానిని గౌరవసభ్యులకు సభలో ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. వరల్డ్‌బ్యాంక్ అధ్యక్షులు ఒకటి, రెండు విషయాలు చాలా క్షుణ్ణంగా తెలియపరచారు. వారు మాట్లాడుతూ పవర్ జనరేషన్‌కు తగినట్లు రిటర్న్స్ కూడా కరెక్ట్‌గా వచ్చినట్లయితేనే ఆ సంస్థ బాగుంటుందని అన్నారు. పెట్టిన పెట్టుబడులతో పవర్ జనరేషన్ చేసుకుంటూ, మరలా పెట్టుబడులు పెట్టకుండా, కన్‌జ్యూమర్స్‌ద్వారా ఏ స్థాయిలో దీనికి ఖర్చవుతుందో ఆ స్థాయిలోనే రిటర్న్స్ వస్తేనే బాగా ముందుకువెళ్లవచ్చుననే సూచన ఒకటి వారు చేశారు. సబిడీల విషయంలో కూడా ఆయన ఎక్కడా ఖచ్చితంగా వద్దని చెప్పలేదనే విషయాన్ని గౌరవసభ్యులు తెలుసుకోవాలి. ఏదోరకంగా పవర్ సప్లై ఖచ్చితంగా చేయకపోతే ప్రజల్లో ఇంకా ఎక్కువ ఆందోళన వస్తుందనే

విషయాన్ని కూడా వారు క్లియర్‌గా చెప్పారు. ప్రతిపక్షాలన్నీ ఈ వరల్డ్‌బ్యాంక్‌ను ఒక బూచిలాగా చూపిస్తూ అదేదోరకమైన సంస్థలా ఈనాడు ఆంధ్ర ప్రజానీకానికి వేరే విధానంలో వెళ్లి చెప్పటం సరైనది కాదు. ఈనాడు గౌరవ ప్రతిపక్ష నాయకులు, మిగిలిన పార్టీల నాయకులు మరియు సభ్యులందరూ తెలుసుకోవాలి. వరల్డ్‌బ్యాంక్‌లో భారతదేశానికి కూడా మెంబర్‌షిప్ ఉన్న విషయం అందరూ తెలుసుకోవాలి. మన భారతదేశానికి సంబంధించిన ఒక డైరెక్టర్ కూడా అందులో ఉన్న విషయం గౌరవసభ్యులందరూ తెలుసుకోవాలి. భారతదేశంయొక్క పెట్టుబడి కూడా కొంత అందులో ఉన్నది. అటువంటి ఈ సంస్థద్వారా మనం ఈనాడు కొద్దిపాటి ఋణాన్ని తీసుకుని పవర్ సెక్టార్‌లో పెట్టి దానిని ఉన్నతమైన రీతిలో ముందుకు తీసుకుపోవాలని, ఆంధ్రరాష్ట్ర ప్రజానీకానికి క్వాలిటి పవర్ అందించాలని, పవర్‌కట్ లేకుండా చేయాలని, రైతాంగానికి 9 గంటలపాటు నిరంతరాయంగా పవర్ అందించితీరాలనే ఉద్దేశ్యంతో ఈనాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గడచిన కొద్దికాలంగా ప్రభుత్వపరంగా ఏవిధమైన సేవలు అందించారో అందరికీ తెలుసు. ఉత్పత్తి కూడా ఏవిధంగా పెరిగిందో అందరికీ తెలుసు. ఇది మా పనితనానికి ఒక నిదర్శనం. ఒక మంచి ఉద్దేశ్యంతో, ఒక మంచి ఆశయంతో ఎక్కడా రాజకీయాలకు తావులేకుండా ప్రజలు మాకిచ్చిన అధికారాన్ని, ప్రజలు మాకు అప్పచెప్పిన బాధ్యతను ఖచ్చితంగా నిర్వహించాలనే విధంగా ముందుకుపోతున్నాము. ప్రజలు మాకిచ్చిన బాధ్యతను నూటికి నూరు శాతం ఒక సమర్థవంతమైన రీతిలో నిర్వహించాలి, రానున్న కాలంలో భావిభారత పౌరులందరికీ పవర్‌కట్, లోఓల్టేజ్ సమస్యలు లేకుండా చేయాలనేదే మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి ఉద్దేశ్యం. ఈవిధంగా మనం కార్యక్రమాలు నిర్వహించుకుంటూ ముందుకుపోతున్నాము.

శ్రీ నోముల నరసింహయ్య: సబ్జక్ట్ ఏమిటి అధ్యక్షా?

శ్రీ ఎస్. రాజయ్య: వరల్డ్ బ్యాంక్ అగ్రిమెంట్ తీసుకుని రమ్మని చెప్పండి. ఆ అగ్రిమెంట్ సభలో పెట్టమని చెప్పండి.

శ్రీ కె. సుబ్బారాయుడు: వినండి సర్. లోఓల్టేజ్ విషయంలో మేము చెబుతూ వచ్చాము. భవిష్యత్తులో వందకు వంద శాత లోఓల్టేజ్ సమస్య లేకుండా చేయాలన్నదే మా ఉద్దేశ్యం. ఆవిధంగా చేయటానికి ట్రాన్స్‌కోపరంగా, ప్రభుత్వపరంగా మేము సంపూర్ణంగా ప్రయత్నంచేస్తున్నాము. గౌరవ ప్రతిపక్ష నాయకులు రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ అంధ్రరాష్ట్రంలో 1994 తరువాత నుండి అధికారంలో ఉన్న ప్రభుత్వ అసమర్థత మూలంగా పవర్ సెక్టార్ ఈవిధంగా అప్పులపాలైనదని, ఇది సరైన విధానం కాదని మనవిచేశారు. గౌరవ రాజశేఖరరెడ్డిగారు ఒకసారి ఆలోచనచేయాలి. వారు ఉన్న పరిస్థితులను ఒక్కసారి అవగాహన చేసుకోవాలని మీద్వారా నేను కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మొదట్లో గృహ వినియోగానికి, వ్యవసాయానికి మొత్తం పవర్ సెక్టార్‌లో 20 శాతం ఉపయోగించగా రమారమి 70 శాతం పైబడి ఇండస్ట్రీస్‌కు పవర్ సప్లైచేసేవారని, కనుక ఆనాడు ఉన్న పరిస్థితిని గమనించమని నేను గౌరవసభ్యులను మీద్వారా కోరుతున్నాను. ఆనాడు హైడల్ పవర్ 77% ఉండగా థర్మల్ పవర్ కేవలం 23%గా ఉన్న విషయాన్ని కూడా గౌరవసభ్యులు గమనించాలి. ఇదేదో ఆనాడు ఉన్న ప్రభుత్వాల గొప్పతనంగా, ఈనాడు ఉన్న ప్రభుత్వాల అసమర్థతగా భావించటం సరైన విధానం కాదని చెప్పటానికే ఈ ఉదాహరణను మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఆనాడు ఇండస్ట్రీస్‌కు పవర్ సెక్టార్‌నుండి ఎక్కువగా ఇవ్వటం మూలంగా, క్రాస్ సబ్సిడి ఎక్కువగా రావటంవల్ల ప్రభుత్వం ఆనాడు పవర్ సప్లైచేయగలిగింది. ఈనాడు ఉన్న పరిస్థితులు మీరు ఒకసారి గమనిస్తే పరిశ్రమలకు మనం ఇస్తున్న పవర్ మొత్తం పవర్‌సప్లైలో కేవలం 31 శాతమే.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. వరల్డ్ బ్యాంక్ స్టేట్‌మెంట్ మన రాష్ట్ర ప్రభుత్వ సార్వభౌమాధికారానికి ఆటంకం కలిగించేదిగా ఉన్నదనే దాని మీద చర్చ జరగాలి. దానిపై మంత్రిగారిని మాట్లాడమని చెప్పండి. మరలా ఎప్పుడైనా చర్చ పెట్టుకుని కావాలంటే ఏమైనా అప్పుడు మాట్లాడుకోవచ్చు. పవర్ లోడ్ ఫ్యాక్టర్, జనరేషన్‌లగురించి వారు మాట్లాడుతున్నారు, తరువాత మాట్లాడుకోవచ్చు.

CHAIRMAN: Please confine to the subject.

శ్రీ కె. సుబ్బారాయుడు: గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడేప్పుడు గౌరవసభ్యులు మైసూరారెడ్డిగారు సభలోనే ఉన్నారు. అప్పుడు వారు మాట్లాడలేదు. 304కు కన్ఫైన్ కావాలనే మా ఉద్దేశ్యం కూడా. అడిగారు కాబట్టి ఉన్నటువంటి సమాచారాన్ని తెలియపరచాలనే ఉద్దేశ్యంతోనే చెప్పాను.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: వరల్డ్‌బ్యాంక్ అగ్రిమెంట్‌గురించి మీవద్ద ఏమైనా సమాచారం ఉంటే చెప్పండి.

శ్రీ కె. సుబ్బారాయుడు: అన్ని విషయాలు మేము కూలంకషంగా చెప్పాము, ఏదీ దాచుకోవలసిన అవసరం లేదు. ముఖ్యంగా లైన్ లాసెస్‌గురించి కూడా రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పటం జరిగింది. మీ అందరికీ తెలుసు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు పైబడింది. ఈ మొత్తం కాలంలో ప్రస్తుత 5 సంవత్సరాలు మరియు 1980 నుండి 1989 వరకు ఉన్న కాలాన్ని తీసేస్తే వారున్న మొత్తం కాలంలో కేవలం 1500 సబ్‌స్టేషన్లు మాత్రమే వారు కట్టగా ఈ 5 సంవత్సరాల కాలంలో మేము 540 సబ్‌స్టేషన్లు కట్టి లైన్ లాసెస్ తగ్గించటానికి ప్రయత్నం చేస్తున్నాము.

## మ. 2.30

అదేవిధంగా మొట్టమొదటిసారిగా ఆంధ్రరాష్ట్రంలో 400 కెవి సబ్‌స్టేషన్స్‌ను ఈ ప్రభుత్వం హయాంలోనే నిర్మాణం చేస్తున్న విషయాన్ని మీఅందరూ తెలుసుకోవాలి. లైన్ లాస్‌ను కంట్రోల్ చేయడానికి, దీని సత్వర పరిష్కారం కోసం, రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పకుండానే ఈ ప్రభుత్వం ముందుగానే ప్రయత్నం చేయడం మూలంగా ఈరోజు ఆరు 400 కెవి సబ్‌స్టేషన్స్ నిర్మాణంలో వున్నాయి. ఒకటి పూర్తయింది, రెండవది పూర్తి అయ్యే దశలో వుంది, మిగతా నాలుగింటిని త్వరలోనే మొదలు పెట్టి పూర్తి చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 400 కెవి సబ్‌స్టేషన్స్ మూలనా లైన్ లాస్ తగ్గడానికి ఎక్కువ అవకాశం వుందని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీరు నా స్పీచ్‌ను వినడం లేదు. గౌరవ సభ్యులందరూ మాట్లాడినపుడు మీరంతా హౌస్‌లోనే వున్నారు, వారిని అడ్డుకోకుండా నా స్పీచ్‌ను అడ్డుకోవడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను.

ఇంద్రసేనారెడ్డిగారు, రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, వరల్డ్ బ్యాంకు లోన్, దాని వడ్డీ గురించి కచ్చితమైన సమాధానం కావాలని కోరారు. డాలర్ విలువ పెరిగిపోతోంది, రానున్న రోజుల్లో మన డబ్బు, రాష్ట్ర బడ్జెట్ అంతా ఈ డాలర్‌కే సరిపోతుందని రాజశేఖర్‌రెడ్డిగారు అన్నారు. ఈసందర్భంగా నేను మనవి చేసేదేమంటే, వరల్డ్ బ్యాంకు నుంచి పవర్ సెక్టార్ రీఫార్మ్స్ కోసం లోన్ తెచ్చాం . ఆ లోన్ ను వరల్డ్ బ్యాంకు నుంచి కేంద్ర ప్రభుత్వం తీసుకుని, వాళ్లు మన ఆంధ్రరాష్ట్రానికి ఇస్తే, మనం ట్రాన్స్‌కోకు ఇస్తున్న విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తీసుకున్నటువంటి లోనులో 70శాతం ఆంధ్రప్రదేశ్‌కు ఇస్తారు, 30శాతం భారత ప్రభుత్వం తీసుకుంటుంది. భారతప్రభుత్వం కూడా ఈలోనులో 30శాతం తీసుకుంటున్నపుడు ఇంద్రసేనారెడ్డిగారు ఇక్కడ ఈవిధంగా మాట్లాడడం సరైనది కాదు. డాలర్ విషయంలో మనకెటువంటి సంబంధం లేదు. అదంతా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చూసుకుంటుంది, మనం రూపాయల్లో 12.5 శాతం ఇంట్రెస్ట్‌తో లోన్ పే చేస్తామని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు పి.పి.ఏ .ల గురించి అడిగారు. వీటి విషయంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మేము చేశాం, సభలో కూడా చెప్పడం జరిగింది, మా పేషీకి కూడా వచ్చి చూసుకోవచ్చని చెప్పాం . కాంగ్రెస్ పార్టీ సభ్యులు చాలామంది వచ్చి వారికి ఉన్నటువంటి అనుమానాలను నివృత్తి చేసుకున్న విషయాన్ని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను. బి.జె.పి. వారు కూడా వస్తామన్నారు, రండని చెప్పాము, తర్వాత వారు రాలేదు, ఎక్కడా కూడా ఈ విషయాన్ని ప్రస్తావించలేదు. ఇప్పుడేమో మేము పి.పి.ఏ .లను చూపించలేదని అంటున్నారు, ఇది సరైంది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి:- ప్రపంచ బ్యాంకు అగ్రిమెంట్‌ను హౌస్‌లో పెడతారో లేదో చెప్పండి.

శ్రీ కె.సుబ్బారాయుడు:- అన్ని విషయాలు చెబుతాం సార్, ఎందుకు తొందరపడతారు. గౌరవ నోముల నర్సింహయ్యగారు మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం సరిగా పవర్ సప్లై చేయడం లేదు, ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది, పవర్ సప్లై లేదు, పవర్ జనరేషన్ లేదు, రాష్ట్రమంతా అంధకారంలో వుందన్నారు. నేను డీటెయిల్స్‌లోకి పోవడం లేదు, అంకెలు చెప్పడం లేదు. మీరు ఫ్రీగా వున్నపుడు ఒకసారి నా ఆఫీసుకు రండి, మనకు వెస్ట్ బెంగాలుకు వుండే వ్యత్యాసం చూపిస్తాను. ఈ నాలుగు సంవత్సరాల్లో మనం ఎంత పవర్ జనరేట్ చేశాం, వారెంత చేశారు, అదేవిధంగా వారు అగ్రికల్చర్‌కు ఏ రేట్లతో పవర్‌ను సప్లై చేస్తున్నారు, మనం ఏ రేట్లతో చేస్తున్నామో చూద్దురుగాని. దయచేసి ఒకసారి వచ్చి ఆ విషయాలన్నింటినీ చూసుకోవాలని కోరుతున్నాను.

(అంతరాయం)

మీరు మాట్లాడుతున్నపుడు ఎక్కడా కూడా ఇంటరప్ట్ చేయలేదు, మీరు ఏమి చెప్పినా విన్నాం, మేము చెప్పేది కూడా వినండి . నాదగ్గర కూడా వెస్ట్ బెంగాల్ డాక్యుమెంట్సు వున్నాయి. మీరు అడిగిన విషయాలే చెబుతున్నాను, ఆంధ్రరాష్ట్ర ప్రజలు కూడా తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతోటే ఇవన్నీ చెబుతున్నాను, వేరే ఉద్దేశ్యమేమీ లేదు.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. రాష్ట్రమంతా అంధకారంలో వుందనడం కాదు. ఒక ఫేజ్‌లోనే తలలు పగులగొట్టారు, ఇంకా మూడు ఫేజుల్లో ఏమి చేస్తారో చెప్పండి . మంత్రిగారు బెంగాల్ గురించి చెబుతున్నారు, దానికి సెపరేట్‌గా మరొక వేదికను పెట్టండి, దాన్ని బయట చర్చిద్దాం, దీని గురించి అనేకమార్లు చెప్పాం, ''ఆడలేక మొద్ది గజ్జెలు'' అని అంటున్నారు. దయచేసి వరల్డ్ బ్యాంకు అగ్రిమెంటును ఈ సభ ముందు పెడతారా? లేదా? చెప్పండి.

శ్రీ కె.సుబ్బారాయుడు:- గౌరవ సభ్యులు దాడి వీరభద్రరావుగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. ఒక మంచి ఉద్దేశ్యంతో, ఆశయంతో ఆంధ్రరాష్ట్ర ప్రజానీకమంతా సంపూర్ణ విశ్వాసంతో, నమ్మకంతో రెండవసారి తిరిగి ఈ ప్రభుత్వానికి అధికారాన్ని కట్టబెట్టిన విషయం మీకందరికీ తెలుసు. ఎన్నికల సమయంలో కూడా ముఖ్యమంత్రిగారు చాలా కచ్చితంగా చెప్పడం జరిగింది. పవర్ సప్లై సజావుగా చేయగలుగుతాం, మాకు మళ్లీ అధికారం ఇస్తే క్వాలిటీ పవర్ సప్లై చేయడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తుందని కచ్చితంగా చెప్పడం జరిగింది. వేరే పార్టీల మాదిరిగా ఫ్రీ గా పవర్‌ను ఇస్తామని మాత్రం ఏ మీటింగులో కూడా చెప్పలేదని మనవి చేస్తున్నాను. ప్రజలు మామీద నమ్మకం వుంచారు కాబట్టే, వారి నమ్మకాలను వమ్ము చేయకుండా, నూటికి నూరు శాతం న్యాయం చేయడానికి ఈ పవర్ సెక్టార్‌లో రీఫార్మ్స్ తీసుకొచ్చి ముందుక పోవడానికి ప్రయత్నం చేస్తున్నాం . మిగిలిన రాష్ట్రాలతో పోల్చుకున్నపుడు, అక్కడ 40 శాతం పవర్ కట్ వుంటే, ఇక్కడ మాత్రం మేము కచ్చితంగా పవర్ సప్లై చేయగలుగుతున్నాం . గౌరవ సభ్యులు ఈవిషయం గురించి ఆలోచించకుండా, రాష్ట్ర ప్రజానీకానికి తప్పుడు సమాచారాన్ని పంపించడం సరైన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. వరల్డ్ బ్యాంకు అధ్యక్షులు చెప్పిన విషయంలో

కూడా వేరే విధానం ఏదీ లేదని తెలియజేస్తున్నాను. ఆయన చెప్పిన విషయాన్ని అందరికీ తెలియజేశాం . ఆంధ్ర రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీగా వున్న తెలుగుదేశం పార్టీకి జాతీయస్థాయి విధానాలు కూడా వున్నాయి. జాతీయ స్థాయిలో ఏ సమస్య వచ్చినా, మా నాయకత్వం ముందుకు వచ్చి పరిష్కారం చేసిన విషయం మీకందరికీ తెలుసు . ఈ విశాల ఆంధ్రావని భారతదేశంలో అంతర్భాగం, ఎట్టి పరిస్థితుల్లో ఈరాష్ట్ర సార్వభౌమత్వానికి విఘాతం కలుగకుండా చూసి రాష్ట్ర ప్రజానీకానికి మంచి పరిపాలన అందించి తీరుతామని తెలియజేస్తూ, వరల్డ్ బ్యాంకు బూచీ చూపెట్టి రాష్ట్ర ప్రజలను మోసం చేయాలనే విధానాలకు ప్రతిపక్షాలు స్వస్తి చెప్పాలని కోరుకుంటూ, మీ అందరి దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

మ. 2.40

SRI ASADUDDIN OWAISI**:** Sir, I would like to seek one clarification. Whenever the Chief Minister finishes his speech he says 'Jai Janma Bhoomi'. In the light of the statement made by the World Bank Chief from now onwards whenever the Chief Minister finishes his speech he should say 'Jai World Bank.' What I want to be clarified is this: The World Bank has given us a loan. You have entered into an agreement with them. You have accepted those conditions which are far-reaching and unreasonable. What I want to know from the Hon'ble Minister is how you are going to balance the things. You are getting one billion dollar loan over a period of ten years. You got 210 million dollars as the first instalment. My question is what sort of fiscal prudence is this that for a loan of Rs.4,500 crores you have imposed a burden of Rs.800 crores on the people.You are doing this because you have signed agreement with the World Bank. It is one of the conditions.

The most important thing is in the last page of the Statement of the World Bank it is like this:'What we have been suggesting to the State Government is that over an appropriate time frame you have got to create conditions under which you have least economic power plants.Sir, no problem on this. Problem arises now. He asked:'In Andhra Pradesh whether you have faced demonstrations'? Who is he to comment on our democratic right to agitate? Who is he? Is he an Indian to comment on our demonstrations?

(Interruptions)

The Hon'ble Minister Sri K. Vidyadhara Rao is saying this and that. The point which I have been trying to make out is that this is my country and I have taken oath on the Constitution.I have every right to agitate in this democracy. May be in the World Bank rules and regulations there is no democracy. This is a democratic country and I have got all rights to agitate against the anti-people's policies. He is asking whether in Andhra Pradesh you have got demonstrations. Even with the new programmes the annual subsidy is going to be 360 million dollars a year. The new tariffs are below

cost. In the penultimate paragraph he said: 'If you want to subsidise the poor people subsidise them directly. Do not do it through power because if you do through power there are a lot of poor people who have to be subsidised'. This is fact. Our contention is that the World Bank dictates will only help rich people and it is proved here. He is asking the Government even directly

(Interruptions)

I am making it clear. Is the World Bank Chief asking you even to take away 360 million dollar subsidy which you have given? Is he pressurising you? Is he forcing you to do it? Is it fiscal prudence that to get a loan of Rs.4,500 crores you want to sell away the assets of the APSEB worth about Rs.17,000 crores? Is this fiscal prudence? One more point I want to raise.

(Interruptions)

No. I am not yielding.

SRI B. JANARDHAN (Chinnur) :Sir, Point of Order.

CHAIRMAN: Mr. Janardhan, what is your Point of Order?

శ్రీ బి.జనార్ధన్ః అధ్యక్షా, మినిస్టరుగారు రిప్లై ఇచ్చాక, సభ్యుడు స్పీచ్ ఇవ్వడం మొదలు పెట్టారు. క్లారిఫికేషన్ ఉంటే అడగమని చెప్పండి.

SRI ASADUDDIN OWAISI:Mr.Chairman, Sir, the World Bank loan involves five phases. In the first instalment you have got around 210 million dollars for bifurcating APSEB into AP TRANSCO and AP GENCO. In the second dose you have got 100 million dollars.What I want to know from the Hon'ble Minister for Power is this. According to Page 11 of the Project Appraisal Document the Third APL Adoptable lending programme talks that the 250 million dollar loan would be considered when there is an addition to the continued and satisfactory compliance to the agreement. Under adoptable lending programme (1) and APL (2) at least one or two distribution companies representing at least 1/3rd distribution system should be converted into joint venture with majority equity and management control transferred to the private sector. Sir, in this connection, I would like to remind the august House that this Government has given assurance to the AP TRANSCO employees that it would be a joint venture. Ironically, here they are saying that majority equity will be in private sector. It will be privatised. Your APL (5) says that subsidy will be given by the year 2005.Are you going to take away subsidy from the agriculture sector or not? In Page 27 of the Project Appraisal Document the World Bank official has

said that in the State of Andhra Pradesh the power connections are still low. In rural areas there are 20% connections only and that the poor typically do not have power connections, they commented. You clarify on these things. For adoptable programme borrowing you are taking steps.In our Urdu literature there is a saying.

جناب اسدالدین اویسی- نئے فقیر کو بھیک کی جلدی -

---

This is what is happening over here.To suit the World Bank interests you are mortgaging everything.I want to know whether the adoptable lending programme is right or wrong. Have you agreed to it or not? I do not mind if you sacrifice your self-esteem. But, I am a proud Indian. I would not like a foreigner to tell me what to do with my country and my State. That is the question here. I would not tolerate if he tells me that democracy should not survive. In a way, the World Bank is furious that this Government has given 360 million dollars towards subsidy. If you read the statement carefully you will come to know that he is asking that next year in January the power tariff should be increased. Can he clarify that no more power tariff will be effected in January or March of next year?

Lastly, if you want to sink you sink. But, for God's sake, do not take the people of Andhra Pradesh along with you and sink them. I end the opportunity which you have given to me to seek clarification by citing a very famous Urdu quotation as to how this Government is doing as far as the power sector is concerned.

.

جناب اسدالدین اویسی- ھم تو ڈوبے ہیں صنم تم کو بھی ساتھ لے کر ڈوبینگے - ھم ڈوبنا نہیں چاھتے آپ ڈوبو-
آپ تباہ ھو جاؤ- ھماری غیرت زندہ ھے- ھم اپنا ایمان بیچنے کیلئے تیار نہیں ہیں - ھم ھمارے گریباں کے تار بیچنے کیلئے
تیار نہیں ہیں- آپ ورلڈ بنک کے پاس جاؤ پیر پڑھو بھیک مانگو مگر آندھرا پردیش کی عوام اپنا ضمیر بیچنے کیلئے تیار نہیں
ھیں-

---

This Government sold away the State to the World Bank.

Thank you for the opportunity that you have given to me.

మ. 2.50

డా . ఎం .వి . మైసూరారెడ్డి :- అధ్యక్షా, మాది పెద్ద పార్టీ కాబట్టి, ఒక్కరికి ఇచ్చారు . కొంచెం టైమ్ ఇవ్వాలని అడుగుచున్నాను . ఇస్తామని ఒప్పుకున్నారు . ప్రపంచ బ్యాంకు అధ్యక్షులు మన పరిపాలనా వ్యవహారాల్లో జరుగుచున్న విషయాల మీద మాట్లాడారు . కాబట్టి, ఇది మన సార్వభౌమాధికారానికి సంబంధించిన వ్యవహారమని మేము చెప్పాము . 304 కు అనుమతి ఇవ్వడం మంచిదే . ప్రభుత్వం వారు కూడా నోట్ ఇచ్చారు . మంత్రిగారి రిప్లయి It may be seen from the contents of the transcript that there is no evidence of any intention on the part of the World Bank to interfere in the affairs of the State of Andhra Pradesh. The mere expression of views with regard to the state of tariff situation and recovery of costs cannot be construed as an interference in the affairs of the State or a State Government. Sir, if you come further down, "The Government will not brook any interference from any quarter, leave alone the World Bank, nor will the Government lose sight of the interests of the people of the State, which are of paramount importance to this Government." చాలా సంతోషం అధ్యక్షా, లైన్ లాసెస్‌లో మాత్రం ఈ ట్రాన్సుకో ట్రాన్సపరెంటుగా వుండాలి . ఫాక్ట్సు అండ్ ఫిగర్స్ మిస్‌యుజ్ కాకుండా అందులో కూడా పెట్టాలి . They have what is called the line losses, which is basically stealing People put wires up to tower lines and steal it. ఒక ప్రపంచ బ్యాంకు అధినేత మన రాష్ట్రంలో జరుగుతున్నటువంటి విగాని దేశంలో జరుగుతున్నటువంటివి వాటపై ఈ మాదిరిగా కామెంటు చేస్తే మనం సిగ్గు పడాల్సిన అవసరం లేదాయని అడుగుచున్నాను . ఇది మన గౌరవము పోయే విషయం కాదాని అడుగుచున్నాను . ఆల్‌రెడి వారు చేస్తున్నారు . ఈ ఉదయం పేపర్‌లో అడ్వర్టయిజ్‌మెంటు వచ్చింది . ఆంధ్రభూమి పేపర్‌లో వచ్చింది . ఆ డీటేల్సులోకి నేను పోవడం లేదు .

New tariffs are below cost, below cost. So it is not dramatic what they are doing. What they are doing is trying gradually. ఈ మాటలు అనడం కూడా తప్పు కాదా? ప్రజాస్వామ్యంలో మిత్రులు చెప్పినట్లుగా ప్రొటెస్టు చేసే హక్కు వుంది . ఇది కూడా వాస్తవమని ఎలా నమ్మాలి – నమ్మడానికి అవకాశం లేదు .

(అంతరాయం )

ఇది నమ్మరు – ప్రభుత్వం టేబుల్ మీద పెట్టాలి . నేనిది బిలీవ్ చేయడం లేదు అధ్యక్షా . ఇది సత్యదూరం అయింది అంటున్నాను . ఎందుకు చెపుతున్నా ను అంటె, మేము ఇది పిటిఐ నుంచి తెప్పించాము . ఒరిజినల్ ట్రాన్సుక్రిప్షన్ తెప్పించాము . పిటిఐ కూడా రెప్యూటెడ్ సంస్థ –– ఈ దేశంలోని అన్ని పేపర్లు కూడా ఈ సంస్థను ఉపయోగించుకుంటారు .

In Andhra Pradesh where people have opposed power tariff hike, the annual subsidy was going to 360 million dollars. Even with the new programme, the new operations also below cost, the World Bank Chief said. He said " State was not doing anything dramatic", adding that the Bank would rather advise it to have a tariff structure which will at least recover its cost. "If you want to subsidise poor people, subsidise them directly". ఇది కాకుండా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క పాలసీలో ప్రపంచబ్యాంకు

ఇన్‌వాల్యు అయినట్లు కాదాయని అడుగుచున్నాను. పూర్ మాన్‌కు ఇచ్చే సబ్సిడీ ఇవ్వడానికి మీ స్ట్రక్చర్‌లో వుందాయని క్లారిఫై చేయాలని అడుగుచున్నాను. ప్రపంచ బ్యాంకుతో ఏ ఒప్పందం అయితే ఈ ప్రభుత్వం చేసుకున్నదో, దానిని గురించి క్లారిఫై చేయాలని అడుగుచున్నాను. మంత్రిగారు సమాధానంచెపుతూ కొన్ని విషయాలు చెప్పారు. Andhra Pradesh Power Sector Restructuring Project in respect of the first phase of Andhra Pradesh Power Sector Restructuring Programme, January 25,1999.

ఇందులో సంతకాలు కూడా వున్నాయి. కొత్తవి ఏమీ కావు. 294 మంది సభ్యులకు కాపీ పంపుతాను. ప్రజలకు కూడా పంపుతాను. మీ ప్రభుత్వానికి ఏమాత్రము అయినా సంస్కారం వుంటె, ఈ కాపీని టేబుల మీద పెడతాను. కాపీచేసి పత్రికలకు కూడా ఇస్తాను. 294 మంది సభ్యులకు కూడా పంచుతాను. -- మీ సభ్యులకు కూడా పంచుతాను. ఈ ఎగ్రిమెంటులో వారి సంతకాలు కూడా వున్నాయి. ఇవన్ని కూడా వున్నాయి అధ్యక్షా. గవర్నమెంటు డాక్యుమెంటు ఇది. బ్యాంకు ఇస్తున్న పర్సెంటేజ్ ఆఫ్ లోన్ ఎంత అని అడుగుచున్నాను. The main agencies financing this project are I.P.R.D., i.e., World Bank -19%, O.E.C.F.-11%, Andhra Pradesh Government-21% and D.F.I.D.-2%. The balance funding from the Indian financial institutions such as I.C.I., I.D.B.I., L.I.C. and R.E.C. , all put together 30%.

{INTERRUPTIONS]

70 శాతం మన దేశంలో వుండె, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ మనకు ఆర్థిక సహాయం అందిస్తుంటె, ఈ ప్రపంచబ్యాంకు ఛైర్మన్ మన సార్వభౌమాధికారాన్ని ప్రశ్నిస్తున్నట్లు కాదా? బయటి వారిది 30 శాతం మాత్రమే కాదా? ఇది వాస్తవంకాదాయని అడుగుచున్నాను. క్లారిఫికేషన్ రూపంలో రావాలి కాబట్టి, క్లారిఫికేషన్ రూపంలో అడుగుచున్నాను. 5 – 6 క్లారిఫికేషన్స్ అడుగుచున్నాను. మంత్రిగారు చాలా సమయం సభలో మాట్లాడుతున్నప్పుడు నేను మాత్రం ఓపికగా విన్నాను. వారికి సభ్యుల మీద ఏమాత్రం గౌరవము వున్నా, సహచరుల మీద గౌరవం వున్నా సబ్జెక్టు డీవియేట్ కాకుండా వుండాలి. సబ్జెక్టు నుంచి ప్రక్కదారి పట్టకుండా చూడాలి. ఏ ప్రజలుఐతే ఓటు ఇచ్చి ఈ ప్రభుత్వాన్ని ఇక్కడికి పంపించారో వారికి జవాబు చెప్పవలసిన అవసరం వుంది. వారి తరఫున నేను ప్రశ్నలు వేస్తున్నాను. 10 నిముషాలు ఓపికగా వినండి? ఇది చాలా ఇంపార్టెంటు – రాష్ట్రానికి సంబంధించింది, రాజ్యాంగానికి సంబంధించింది, ఇటువంటి సమస్యమీద దీనికి ఓపిక లేదు అంటె, మీరు అపహాస్యం చేస్తున్నారు. మేము ఏమి చెప్పది లేదు. నిజంగా ఈ సమస్య 8 కోట్ల ఆంధ్రుల సమస్య కాబట్టి కొంచెం ఓపికగా వినండి? మంత్రులకు కూడా చెప్పుతున్నాను. ఇవన్ని చూసుకున్నారా లేదా? ఇప్పుడు అయినా చూసుకోండి? జవాబు చెప్పవలసిన అవసరం వుంది. జవాబు చెప్పండి ప్రభుత్వం తరఫున. బాధపడవలసిన అవసరం లేదు. చాలా మంది ప్రజలు ఉత్సాహంతో ఉన్నారు. ప్రజలను మభ్యపెట్టేందుకు ఒక ప్లాను ప్రకారం చేశారు – కాదాయని నేను అడుగుచున్నాను.

In April,1995, the report of the high level committee appointed by Andhra Pradesh Government to provide guidelines for restructuring and privatisation of power sector and power tariff was widely discussed in this State. In June,1996, a White Paper on the finances of A.P.S.E.B. along with another on the State finances was issued by the State Government and both were very widely debated upon in the press and by the civil society. In February,1997, the Government issued a policy statement on the power sector reforms and on October 30,1998 issued a detailed policy statement on its reform programme.

CHAIRMAN: Ten minutes are over. Please conclude.

మ. 3.00

డా. ఎం .వి. మైసూరారెడ్డిః ఏ సభలోనయినా సరే వినాలి, ఓపిక లేకపోతే ఎట్లా? కూర్చోమంటే కూర్చుంటాను. ఇంత మౌళిక సమస్యను, రాష్ట్రాన్ని తాకట్టు పెట్టే సమస్యని వినే ఓపిక లేకపోతే ఎట్లా? ఇంగ్లీషు రాకపోతే అధికారులున్నారు, చదివించుకోమనండి. అభ్యంతరం లేదు. సిగ్గుతో తలవంచుకోవాలి. దీనిని రేపు ఉదయానికల్లా ఇక్కడ పెడితే మర్యాదగా ఉంటుంది. సంస్కారంగా ఉంటుంది. ఇది చాలా పెద్ద సమస్య. 5 నిమిషాలు వినే ఓపిక లేకపోతే ఎట్లా? Andhra Pradesh has notified the A.P.Electricity Reform Bill on 29th October,1998. Approval of Reform Bill by the Legislature in April,1998 triggered the state-wide strike of APSEB workers. The Government had to mobilise large contingents of police force and get the army stand-by to protect installations and keep the systems running అని ప్రపంచ బ్యాంకు చెప్పిన మాట వాస్తవం అవునా, కాదా? అడిగేలోగానే తొందర పడితే ఎట్లా? రెండు ప్రశ్నలున్నాయి.

(అంతరాయం)

The APSEB will be split into two companies, the A.P.Power Generating Corporation, AP GENCO for generation and A.P.Transmission Corporation, i.e., AP TRANSCO for transmission of the system, operation and distribution. Andhra Pradesh has announced that these companies will be established by the end of January,1999. Both the companies will be initially state-owned and later the State would list their shares in stock-market. The AP TRANSCO will sufficiently transfer the distribution functioning to a number of distribution companies expected to be established by the year 2000. The companies will be initially state-owned, but they will be privatised in the course of the implementation of the reform programme.

CHAIRMAN: Please conclude. You have taken fifteen minutes.

డా. ఎం .వి. మైసూరా రెడ్డిః వీరు స్వతహాగా ప్రజాస్వామ్యబద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే వీరినే అడిగేవారము. ప్రపంచ బ్యాంకుకు చెప్పుకున్నారు. అవునా, కాదా? మన సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టారా, లేదా? Detailed description of future financial performance of the NTTs and of the assumption underlying projection. Annual average tariff increase 12%. The next four years 15% each in year 2001-2002 after which marginal increase would suffice for the company to meet their financial activities. The gradual reduction in cross subsidy avoids tariff shock. They also mentioned about privatisation of distribution, Sir. The Regulatory Commission expected to be established by April,1999 should be able to decide tariff requirement for the year 2001 onwards. After separate distribution companies are formed, the detailed tariff may vary from one region to another based on the cost structure of each company. రాష్ట్రంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా ట్యారిఫ్ ఉంటుందని ప్రపంచ బ్యాంకు ఒప్పందంలో అగ్రిమెంట్ చేసుకున్న మాట వాస్తవం అవునా, కాదా?

(అంతరాయం)

Consulting teams, TWC, ICICI have already been fielded and are providing assistance to the APSEB. The consultants for providing support to the Regulatory Commission are expected to be engaged soon.

Sir, the Government issued a white paper on power sector reforms and placed before the legislature its proposed power sector policy statement. This resulted in wide ranging public debate. To build up consensus on Government reform strategy, a comprehensive communication and participation programme was launched. The print media and electronic media showing all over the State specially produced video films in local languages have been extensively used for information. The Chief Minister personally made presentation to the legislators, non-government organizations, labour unions and appeared several times on phoning programme to explain about the answers for the questions from the public about the need for strategy restructuring. The Chief Minister and his Cabinet colleagues have held these things …

[Interruptions]

The task force would carry out close review and monitoring of the programme through their monthly review meetings in which the Bank, donors, consultants and other experts will participate. ఇవన్నీ ప్రపంచ బ్యాంకు అగ్రిమెంటులో ఉన్నాయి. అంటే ఈ రాష్ట్రంలో ఏం జరుగుతోందో ప్రజలు ఎన్నుకున్న శాసన సభ్యులకు చెప్పకుండా చెయ్యడం ఏమిటి? ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉండదా? అగ్రిమెంటు పెట్టారు. ప్రపంచ బ్యాంకు వారు ఏం చెప్పారో దానిని తూచా తప్పకుండా అగ్రిమెంటుకు వెళ్లారు. ఆత్మగౌరవం కాలిపోయినట్లు కాదా? వరల్డ్ బ్యాంకు ముందు మోకాళ్లతో సాష్టాంగపడినట్లు కాదా? మన సార్వభౌమాధికారాన్ని వారు డిక్టేట్ చేస్తున్నట్లు కాదా? ఇదొకటే చాలు. మన రాష్ట్రప్రభుత్వం మన సార్వభౌమాధికారాన్ని ప్రపంచ బ్యాంకుకు కుదువు పెట్టడం క్రిందకు వస్తుందని చెప్పవచ్చు.

## ప్రకటన

CHAIRMAN: I am to announce to the House that the Hon'ble Chief Minister will inaugurate the Sports Meet at 5.30 p.m. instead of 3.30 p.m. today at the L.B.Stadium.

(అంతరాయం)

I am telling you that at 3.25 p.m. I am going to adjourn the House.

## 304వ నియమం క్రింద ప్రస్తావించబడిన అంశము
## 2. రాష్ట్రంలో విద్యుత్‌రంగ సంస్కరణలపై ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు చేసిన ప్రకటనను గురించి

(కొనసాగింపు)

డా. ఎం .వి. మైసూరారెడ్డిః నాకు మైక్ కట్ చేశారు. ఒకటే ఒక లైన్ చెప్పనివ్వండి.

(అంతరాయం)

మ.3.10

నేను కంప్లీట్ చేయలేదు సార్. మైకు కట్ చేశారు. అబ్‌రప్ట్‌గా మైకు కట్ చేస్తే ఎలా? నేను కన్‌క్లూడ్ చేయలేదు. ఇది మీకు న్యాయం అనుకుంటే సరే. నేను ఒక్క సెకండ్‌లో వైండప్ చేస్తాను. ఒక్క సెంటెన్స్ చెప్పి ముగిస్తాను.

చైర్మన్:– మీరు ఇప్పటికే 20 నిముషాలు తీసుకున్నారు.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:– ఒక్క నిముషమే సార్. మన రాష్ట్రానికి ఛీఫ్ సెక్రటరీగా అప్పుడు ఉన్న మాధవ రావు గారు, మన ముఖ్యమంత్రి గారు ఇద్దరూ కలసి వరల్డ్ బ్యాంక్ చైర్మన్ గారికి ఉత్తరాలు వ్రాశారు. అయ్యా మీరు చెప్పిన ప్రోగ్రామ్స్ అన్నీ ఇంప్లిమెంట్ చేశాము, మీరు చెప్పినట్లే నడుచుకున్నాము, మీరు మాకు లోన్ ఇవ్వండి అని లెటర్స్ వ్రాసినది వాస్తవం కాదా? క్లారిఫై చేయమని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:– సార్, నేను మొట్టమొదట పవర్ మినిస్టరు సుబ్బారాయుడు గారిని అభినందిస్తున్నాను. వారికి ఈ రోజు మాట్లాడే దానికి సభలో అవకాశం వచ్చింది. కనీసం మా వల్లనైనా చివరకు వారికి స్వేఛ్ఛ వచ్చింది. ఇప్పుడు ఎంత మనం మాట్లాడినా కూడా 'వడ్లగింజలోబియ్యపు గింజే' అధ్యక్షా.

(అంతరాయం)

దేవాదాయ శాఖా మంత్రి గారు కూడా చెబుతున్నారు. కరక్టేను అని. వరల్డ్ బ్యాంక్ అగ్రిమెంట్ మా ముందు ఉంచితే బాగుంటుంది. మీరు ఇక్కడ పెట్టండి. దీనికి అంతటికీ పరిష్కారం అవుతుంది. చిన్న క్లారిఫికేషన్ అడుగుతాను. వరల్డ్ బ్యాంక్ అగ్రిమెంట్ మంత్రి గారు ఈ రోజు సభ ముందు ఉంచుతారా? లేకపోతే రేపు ఉంచుతారా? మీకు ఏమైనా అనుమతి కావాలీ అంటే ముఖ్యమంత్రి గారు పక్కనే ఉన్నారు. మేము మాట్లాడే లోపల వెళ్లి అనుమతి తీసుకుని రండి. ఈ రాష్ట్రంలో ప్రజలు వారికి భారం అనుకున్నటువంటిది, వారికి వ్యతిరేక నిర్ణయం అనుకున్నది దాని పైన ఉద్యమించే హక్కు వారికి ఉంది. ఫండమెంటల్‌గా, కాన్‌స్టిట్యూషనల్‌గా ఉంది దానిని ప్రశ్నించే హక్కు లేదు. వరల్డ్ బ్యాంక్ వారితో క్షమాపణ చెప్పిస్తారా? లేకపోతే వారి షరతులకు లోబడి గులాములైన ఈ ప్రభుత్వం మీరే క్షమాపణ చెబుతారా ప్రజలకు. దయచేసి క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

అంతకంటే ముఖ్యమైన విషయం తెలుగు దేశం ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం, వారి ప్రణాళికలో ఉంది. ఆ వాగ్దానం ఏ విధంగా భంగపరిచారో ఒక విషయం మాత్రం చెబుతాను. ‘‘రాష్ట్ర ప్రగతికి అవసరమైన విద్యుత్తును ఉత్పత్తి చేయడమే కాక వినియోగదారులకు మెరుగైన సేవలను, నాణ్యతతో కూడిన విద్యుత్తును సప్లయ్ చేసేందుకు సంస్కరణలు చేపట్టామని రానున్న 5 సంవత్సరాల కాలంలో కావాలన్న రైతులందరికీ విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వబడతాయని, కరెంటు కోత లేకుండా చూడబడుతుందని అందువల్లనే ప్రపంచ బ్యాంకు నుంచి పొందిన నిధులను అత్యధిక భాగం సామాజిక రంగానికి ఖర్చు చేస్తున్నామని చెబుతూ, సబ్సిడీ పైన విద్యుత్తును వ్యవసాయ రంగానికి అందించడం జరుగుతుందని వాగ్ధానం చేశారు. వోట్లు వేయించుకున్నారు. ప్రజలను మోసం చేసారు. ఈ రోజు వరల్డ్ బ్యాంక్ కండిషన్స్ పెట్టింది. సబ్సిడీ ఎట్లా ఇస్తున్నారు? రు.1600 కోట్లు ఇవ్వడానికి వీలు లేదు అనే విధంగా – ఇటీజ్ ఎ కాషన్ టు దెమ్. సిగ్గు లేదా? ప్రపంచ బ్యాంకు ఆ విధంగా అక్షింతలు వేస్తే ఇంకా దానిని బాగుందీ ప్రపంచ బ్యాంకు ఏమీ తప్పుపట్టడం లేదు. ప్రపంచ బ్యాంకు మాకు సర్టిఫై చేసిందీ అని చెప్పుకున్నారు. ఇంతకన్నా హీనాతి హీనమైన విషయం లేదు. ఈ రోజు భారత దేశ సార్వభౌమాధికారాన్ని ఫణంగా పెట్టింది. దేశ ద్రోహులుగా మిగిలారు. అందువల్లనే నేను చెబుతున్నాను. ఈ రోజు ప్రపంచ బ్యాంకుతోనైనా క్షమాపణ చెప్పించండి. లేకపోతే మీరైనా క్షమాపణ చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:– అధ్యక్షా, ప్రాజెక్టు అప్రయిజల్ డాక్యుమెంట్‌కు సంబంధించి లేక ఫైనాన్షియల్ రిపోర్టుకు సంబంధించి అనేక విషయాలు సభలో తమరి ద్వారా సవివరంగా తెలియజేయడం జరిగింది. దాని మీద అగ్రిమెంట్‌కు సంబంధించి ఏమైనా సిగ్నేచర్స్ చేశారా? ఏమైనా ఒప్పుకున్నారా? ఆంధ్ర ప్రజలకు ఇంకా మూడు మార్లు వేయవలసిన భారం ఎట్లా వేస్తారు.. ఆ డాక్యుమెంట్ అగ్రిమెంట్ గురించి మాత్రం ప్రభు భక్తిని మంత్రివర్యులు చాటుకున్నారు తప్ప ఈ అగ్రిమెంట్ గురించి మాత్రం చెప్పలేదు. దయచేసి సభ ముందు ఉంచండి. దానికి వారు సిద్ధంగా లేరు. అందువల్ల వారు చెప్పిన వాస్తవాలు సత్య దూరం. మేము అన్ని రకాలుగా ఎజిటేట్ చేస్తున్నాము. వారు వాస్తవాలు దాచి పెడితే ప్రజలు ఈ భారాన్ని మోయలేక తుపాకీ గుళ్లకు గురయ్యారు. ఇద్దరు చనిపోయారు. ఎంతో మంది దళితులు తుపాకీ గుళ్లకు బాధ పడుతున్నారు. తలలు పగిలాయి. దయచేసి అగ్రిమెంట్ తీసుకు రమ్మని చెబుతున్నాము. తేకుండా మభ్యపెడుతున్నారు. పైగా అనేక విషయాలు చెబుతున్నారు. సోదరులు ఎంతో ఆందోళన పడుతున్నారు. మేము కోరేది వాస్తవాలు చెప్పమనండి. ప్రపంచ బ్యాంకుకు ఆంధ్ర దేశాన్ని కుదువ పెట్టకండి. ప్రపంచ బ్యాంకుకు ఆంధ్రులు వీరత్వం గల వారు అని, సార్వభౌమాధికారం తప్ప ఆంధ్రపాలకులు జీతగాళ్లు కాదు అని మనం మరొకసారి చెప్పాలి. అందుకోసంఅగ్రిమెంట్ బయట పెట్టాలని తమరి ద్వారా కోరినా ప్రభుత్వం దానిని పెట్టడానికి సిద్ధంగా లేదు. అందుకని ప్రభుత్వం ఇచ్చిన దానికి మేము సమ్మతం కాదు. వుయ్ వాంట్ ది డాక్యుమెంట్ ఇమీడియట్లీ.

(శ్రీ సున్నం రాజయ్య గారు, శ్రీ గుమ్మడి నర్సయ్య గార్ల నుంచి వెంటనే డాక్యుమెంట్‌ను సభ ముందు ఉంచాలి అంటూ పోడియం వద్దకు వెళ్లి డిమాండ్ చేయ సాగారు.)

ఛైర్మన్:– మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– అధ్యక్షా, అగ్రిమెంట్‌ను పబ్లిసైజ్ చేయమని, సభ ప్రాపర్టీ కావాలని చాలా గట్టిగా అడుగుతున్నాము. ఆ కార్యక్రమం చేయడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు. ఒకటి దయచేసి గమనించండి. 1982 సంవత్సరంలో తెలుగు దేశం పార్టీ అధికారం లోకి వచ్చింది. తెలుగు ఆత్మ గౌరవం పేరుతో తెలుగు ప్రైడ్ పేరుతో వచ్చారు. అధ్యక్షా, తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాంగ్రెస్ పార్టీ వారు ఢిల్లీ నడి వీధులలో అమ్ముతున్నారని మా మీద అవాకులూ, చెవాకులూ మాట్లాడి అధికారంలోకి వచ్చిన వారు ఇవ్వాళ తెలుగు ఆత్మగౌరవాన్ని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుల ముందు మోకాళ్లొని తాకట్టు

పెడుతున్నారు అంటే ఎవరు మీకు ఈ అధికారం ఇచ్చారు? ఇది న్యాయమా? ధర్మ బద్ధమా? (షేమ్, షేమ్) దయచేసి ఆలోచించండి. దయచేసి గమనించండి.

శ్రీ కె. సుబ్బారాయుడు:– హౌస్ ఆర్డర్‌లో లేదు సార్.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– మొన్న ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఆయనను ప్రపంచ బ్యాంకు జీతగాళ్లు అన్నారు అని చాలా బాధ పడ్డారు. మరి ఇవ్వాళ ఏమి అనాలి? బానిసలు అనాలా? ఊడిగం చేస్తున్నారు అంటే తప్పా? అయ్యా ప్రపంచ బ్యాంకుకు అగ్రిమెంటు వ్రాయించి తాకట్టు పెడుతున్నారు.

(అంతరాయం)

ప్రతి సంవత్సరం ఈ మేరకు వడ్డింపులు చేస్తున్నారు. రాష్ట్రానికి సంబంధించిన పేద ప్రజల గురించి ఒకసారి ఆలోచించండి. ఎన్ని రకాల ఇబ్బందులు వచ్చినా, ఇది తప్పు, తప్పు. ఆ విధంగా దయచేసి ప్రపంచ బ్యాంకు ఊడిగం చేయవద్దండి. ఆత్మ గౌరవాన్ని అమ్మ వద్దండి.

(అంతరాయం)

మ. 3–20

డా. ఎం . వి. మైసూరారెడ్డి: మాకు మైక్ ఇవ్వండి

శ్రీ డి . శ్రీనివాస్: మా నాయకుడికి మైక్ ఇవ్వండి మేడం

శ్రీ కె. సుబ్బారాయుడు:– ఉన్న విషయాన్ని వారు తేలికగా తీసుకుంటున్నారు. సభలో మేము ఇచ్చే సమాధానం మీద ఏమీ చేయలేక ఈ విధంగా అల్లరి చేయడం సరైన విధానం కాదు. క్లారిఫికేషన్స్‌కు సమాధానం ఇవ్వడం జరుగుతున్నది . గౌరవ సభ్యులందరు కూడా మేము ఇచ్చే సమధానం వినాలని కోరుతున్నాను. ఈనాడు ప్రపంచ బ్యాంకు గురించి నేను చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఈనాడు ప్రపంచ బ్యాంకు నుంచి మొదటి విడత తీసుకున్నాము. కొంతవరకు ఖర్చు పెట్టడం జరిగింది. నూటికి నూరు శాతం ప్రజలకు ఉపయోగపడే విధంగా ఖర్చు పెట్టడానికి మేము అన్ని రకాలుగా చర్చలు తీసుకుంటున్నాము. ఈ రోజు ప్రపంచ బ్యాంకు నుంచి రుణం తీసుకోవద్దంటే అవసరం అయితే అది డ్రాప్ చేసి , వారు ఏదయినా సంస్థ ద్వారా ఇంతకన్నా తక్కువ వడ్డీకి ఇప్పించగలిగితే తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది. అంతే కానీ విజ్ఞత లేకుండా అల్లరి చేయాలనేది మంచి పద్ధతి కాదు. అసదుద్దీన్ ఒవైసీగారు, మైసూరారెడ్డిగారు ఆత్మగౌరవం గురించి మాట్లాడడం జరిగింది.

(ఈ దశలో కాంగ్రెసుపార్టీకి చెందిన పలువురు గౌరవసభ్యులు పోడియం వద్దకు వచ్చారు )

గౌరవసభ్యులు: మా నాయకుడికి మైక్ ఇవ్వండి. ఇదేమిటి?

ఛైర్మన్:- ఇంత మంది ఒకేసారి మాట్లాడితే ఎలాగ? మీరే మాట్లాడుతారా? నేను మాట్లాడవలసిన పని లేదా? ఎన్ని గంటలు మాట్లాడుతారు. ఆయనను పూర్తి చేయనియ్యండి. దయచేసి వెళ్లి కూర్చోండి.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు గౌరవ సభ్యులు వారి స్థానాలకు వెళ్లి కూర్చోవడం జరిగింది)

(పోడియం దగ్గర కూర్చున్న గౌరవసభ్యులు ఎస్. రాజయ్య, సి.పి.ఎం., గుమ్మడి నరసయ్యగార్ల నుంచి, సి.పి.ఐ. (ఎం.ఎల్) ''సభను తప్పుత్రోవ పట్టిస్తునారు'',''ప్రపంచ బ్యాంకు షరతులను సభ ముందు పెట్టండి'' అనే నినాదాలు )

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్స్‌కు తమరు సమయం ఇచ్చారు. క్లారిఫికేషన్స్ అడగవచ్చు. వాటికి కూడా సమాధానం చెప్పడానికి మంత్రిగారు రడీగా వున్నారు. వరల్డ్ బ్యాంకు అనేది ఒక ఫైనాన్షియల్ ఆర్గనైజేషన్. ప్రభుత్వం కొన్ని స్కీమ్స్ పెట్టి ఎకనామిక్‌గా ముందుకుపోవాలనుకుంటున్నది. అందుచేత ట్రాన్స్‌కో ద్వారా కానీ, లేకపోతే ఇంకో ఆర్గనైజేషన్ ద్వారా కానీ డెవలప్‌మెంట్స్ చేయాలని ప్రభుత్వం అనుకుంటున్నది. ప్రభుత్వమే చేయాలనుకున్నప్పుడు ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు. డబ్బు లేనప్పుడు ఎక్కడనో ఒక దగ్గర నుంచి తక్కువ వడ్డీకి ఇచ్చే చోటు నుంచి ఎల్.ఐ.సి.నుంచో లేక ప్రపంచ బ్యాంకు నుంచో తెచ్చుకోవాలి గదా. ఏషియా బ్యాంకు, ఎ.డి.బి. బ్యాంకు ఇస్తున్నందున అన్ని బ్యాంకులను కన్సల్ట్ చేసిన తరువాతనే తక్కువ వడ్డీకి ఇస్తున్నందున అక్కడి నుంచి తెచ్చుకోవడం జరిగింది. మన ఎకానమీని డెవలప్ చేసుకోవాలని అన్ని విధాల మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఒక ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూట్ డబ్బు ఇస్తే దానికి ఇంత రాద్ధాంతం చేయవలసిన అవసరం లేదు. ఇప్పుడే కాదు, ఇది దాదాపుగా కొన్ని సంవత్సరాల నుంచీ నడుస్తున్న తతంగం. మన రాష్ట్రంలోనే కాదు అన్ని రాష్ట్రాలు, ప్రపంచంలోని అన్ని దేశాలు కూడా అప్పు తెచ్చుకుంటున్నాయి. మనం కూడాస్వతహాగా అప్పు తెచ్చుకుంటున్నాము. ఎందుచేతనంటే మనం డెవలప్‌మెంట్ చేయాలి అనుకున్నప్పుడు మన వైపు నుంచి రిసోర్సెస్ కావాలి. రిసోర్సెస్ కావాలంటే రిసీట్స్ పెరగాలి. రిసీట్స్ పెరగాలంటే ప్రజల మీద ట్యాక్సేషన్ వేయాలి. ప్రజల మీద ట్యాక్సేషన్ వేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. అందుచేత ఏదో ఒక విధంగా లోన్ తెచ్చుకుని అది ప్రొడెక్టివ్ యాక్టివిటీస్ మీద ఖర్చు పెట్టినట్లయితే దాని వలన మనకు ఎకానమీ పెరిగి అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశ్యంతోటి లోను తీసుకువస్తే, ఒక ఇనిస్టిట్యూషన్ లోను ఇస్తే దానికి ఇంత రాద్ధాంతం చేయవలసిన అవసరం లేదు. క్లారిఫికేషన్స్ అడగమనండి. ప్రభుత్వం సమాధానం చెబుతుంది. ఆ తరువాత వైండప్ చేయండి.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, డ్యాక్యుమెంట్‌ను సభ ముందు వుంచుతారా, లేదా? సభను సక్రమంగా నిర్వహిస్తారా, లేదా?

(అధికార పక్షం నుంచి అంతరాయం)

( గౌరవ సభ్యులు ఎస్. రాజయ్యగారు, సి.పి.ఎం. మరియు గుమ్మడి నరసయ్యగారు పోడియం దగ్గర కూర్చునే, మా మీద కాల్పులు జరిగాయి. మూడు కండిషన్స్ వున్నాయి. సభ ముందు అవాస్తవాలు చెబుతున్నారు. ప్రపంచ బ్యాంకు షరతులను సభ ముందు పెట్టండి అని నినాదాలు చేయసాగారు)

శ్రీ ఎన్. ఆంజనేయులు:- సభ ఆర్డర్‌లో లేదు అధ్యక్షా.

శ్రీ కాగిత వెంకట్రావు:- సభా సమయాన్ని ఈ విధంగా వృధా చేయడమనేది ఎంతవరకు సబబు. సభా మర్యాదలు పాటించాలి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, ప్రపంచ బ్యాంకు నుంచో లేక ఏ ఇతర ఆర్థిక సంస్థల నుంచో అప్పు తీసుకోవడం తప్పని మేము అనడం లేదు. ఇంతకు ముందు కాంగ్రెసు పార్టీ అధికారంలో వుండగా స్వాతంత్రం వచ్చిన మొదటి 48 సంవత్సరాలు కూడా ఈ రాష్ట్రానికి సంబంధించన మొత్తం అప్పులు 11 వేల కోట్ల రూపాయలు దానిని గడచిన అయిదు సంవత్సరాలలో 34 వేల కోట్ల రూపాయలకు తీసుకువచ్చిన ఘనకీర్తి చంద్రబాబునాయుడుగారిది. అప్పులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఆ అప్పులు రెవిన్యూ డెఫిసీట్ క్రిందకుపోతున్నాయి. విపరీతమైన అప్పులతో రాష్ట్రంలో కనీసం జీత భత్యాలకు డబ్బులు లేని పరిస్థితి వచ్చింది. దీనికి కారణంకేవలం వారి మిస్ అడ్మినిస్ట్రేషనే తప్ప మరొకటి కానే కాదు.

(అంతరాయం)

ఇప్పుడర్థమవుతున్న విషయం ప్రపంచ బ్యాంకుకు పూర్తిగా ఊడిగం చేసి అయినా ఈ రాష్ట్ర ప్రజల నడ్డివిరిచి అయినా కూడా ఈ రోజు కాదు, మరో నాలుగు సంవత్సరాలు వరుసగా రేట్లు పెంచుతాము, ఛార్జీలు పెంచుతాము, ఇంతకంటే తక్కువ లేకుండా పెంచుతామని అంటున్నారు. రాష్ట్ర ప్రజలను పూర్తిగా ఇబ్బంది పెట్టే పరిస్థితి. దయచేసి ఈ ప్రభుత్వం ఇప్పటికి అయినా అసెంబ్లీ సభ్యులను విశ్వాసంలోకి తీసుకోవలసిన అవసరం ఎంతైనా వున్నది. ఇప్పటికైనా ప్రపంచ బ్యాంకు షరతులను బయట పెట్టండి. వ్యవసాయానికి కానీ, మరి ఏ ఇతర అవసరాలకు కానీ పెంచారా, లేదా? ప్రపంచ బ్యాంకు ఏ విధమైన కండిషన్స్ పెట్టిందనే విషయాలు తెలుసుకునే హక్కు రాష్ట్ర ప్రజలందరికి వున్నది. దయచేసి బయట పెట్టండి. విషయ పరిజ్ఞానం అందరికి వున్నది కాబట్టి తెలిసే విధంగా చేయండి. కేవలం రహస్యాలు ఆపేయండి. ట్రాన్స్‌ఫరెంట్ గవర్నమెంటని నిరూపించుకోవడానికి ఖచ్చితంగా ప్రపంచ బ్యాంకు షరతులను బయట పెట్టవలసిన అవసరం వున్నది.

శ్రీ నోముల నర్సింహయ్య:- ప్రపంచ బ్యాంక్ డాక్యుమెంట్‌ను సభ ముందు పెట్టమనండి. అది పబ్లిక్ డాక్యుమెంట్.

శ్రీ కె. సుబ్బారాయుడు:-అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఈ రోజున ప్రపంచ బ్యాంకు అప్పు కూడా రావడం అనేది అంత సాధారణమైన విషయం కాదు. ఈనాడు మన రాష్ట్రానికి వున్న ఇమేజ్‌ని, మనకు వున్న వనరులను, రిటర్న్‌సును ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారియొక్క విధానాలను దృష్టిలో పెట్టుకుని వారు అప్పు ఇచ్చారు. ఈనాడు ఎన్నో రాష్ట్రాలు ప్రపంచ బ్యాంకు లోన్ గురించి ప్రయత్నాలు చేస్తూ వుంటే మరి ముఖ్యంగా ఆంధ్రరాష్ట్రానికే ఆ లోన్ వచ్చిన విషయాన్ని మనవిచేస్తున్నాను.

(శ్రీ ఎస్. రాజయ్య, శ్రీ గుమ్మడి నరసయ్య నుండి'' సభను మిస్‌గైడ్ చేస్తున్నారు''. ''ప్రపంచ బ్యాంకు షరతులను ప్రజల ముందు పెట్టాలి'' అనే నినాదాలు)

చట్టాన్ని సర్వైవ్ చేయాలని ఈచట్టంలో ఏదయినా ఇబ్బందులు వుంటే వాటన్నిటిని కూడా రెక్టిపై చేయాలని ఒక మంచి ఉద్దేశ్యంతో, ఒక మంచి ఆశయంతో ఈనాడు ప్రపంచ బ్యాంకు దగ్గర అప్పు తేవడం జరిగిందే తప్ప వేరే ఉద్దేశ్యం కాదు. అదే విధంగా ఈ సభ ద్వారా సభ్యులందరిని కోరుతున్నాను. ప్రపంచ బ్యాంకు డబ్బు కాకపోతే వేరే ఆర్థిక సంస్థల నుంచి కానీ లేక ఎక్కడ నుంచి

అయినా సరే వారు ఇప్పించినట్లయితే తప్పనిసరిగా ప్రపంచ బ్యాంక్ దగ్గర మిగిలిన డబ్బు తీసుకోకుండా వారు చెప్పిన ఆర్థిక సంస్థల ద్వారా తీసుకోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వున్నది.

ము.3. 30

అధ్యక్షా, ఈనాడు మన రాష్ట్రానికి వున్న యిమేజ్‌ని దృష్టిలో వుంచుకొని , మనకున్నటువంటి వనరులను దృష్టిలో వుంచుకొని , మనకున్న రిటర్న్స్ దృష్టిలో వుంచుకొని , ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి విధానాలను దృష్టిలో వుంచుకొని , ఈనాడు ఎన్నో రాష్ట్రాలు వరల్డ్ బ్యాంక్ లోన్ గురించి ప్రయత్నం చేస్తూ వున్నా , ముఖ్యంగా ఆంధ్రరాష్ట్రానికే యివ్వడం జరిగింది. ఈనాడు ఒక మంచి వుద్దేశంతో, ఒక మంచి ఆశయంతో ఈ చట్టాన్ని సర్వయివ్ చేయడం కోసం, లోవోల్టేజ్ సమస్యలు లేకుండా చేయడం కోసం ఒక మంచి ఆశయంతో ప్రపంచ బ్యాంక్ నుండి అప్పు తేవడం జరిగింది తప్ప వేరే వుద్దేశం కాదని మనవి చేస్తున్నాను.

( ప్రతిపక్షాల సభ్యుల నుంచి ప్రపంచ బ్యాంక్ కండిషన్స్‌ను సభముందు పెట్టాలి అని నినాదాలు )

ఏదయినా ఆర్థిక సంస్థ నుంచి వారు యిప్పించగలుగుతే వరల్డ్ బ్యాంక్ నుండి డబ్బు తీసుకోకుండా వారు సూచించిన ఆర్థిక సంస్థల నుండి అప్పు తీసుకోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుంది. మిగతా ఫైనాన్షియల్ సంస్థలలో కంటే తక్కువ వడ్డీకి యిప్పించినట్లయితే తీసుకోవడానికి సిద్ధంగా వున్నాము. ఓవైసి గారు కమ్యూనిస్టు నాయకులు, అదేవిధంగా మైసూరారెడ్డి గారు మాట్లాడుతూ భారతదేశం యొక్క సార్వభౌమాధికారం గురించి చెప్పారు. మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ విషయాలు తెలియకపోతే అధికారులను అడిగి తెలుసుకొని మాట్లాడండి అని అన్నారు. నేనే కాదు, మా సభ్యులు కూడా తెలిసిన విషయాలైనా కూడా యింకా తెలుసుకోవలసింది ఏమయినా వుంటుందేమోనని పది మందిని అడిగి తెలుసుకొని కార్యక్రమాలు నిర్వహిస్తూ వుంటాము. అధ్యక్షా, ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. ఇదే మైసూరారెడ్డిగారు అనేకసార్లు సభలో చదివారు. ఇంటర్‌నెట్‌లో కూడా వున్న విషయం వారికి తెలుసు. గత శాసనసభలో పవర్ పర్‌ఛేజ్ ఎగ్రిమెంట్స్ గురించి అడుగుతే ప్రభుత్వం ముందుకు వచ్చి ఆఫీసుకు వచ్చి చూసుకోవలసిందిగా చెప్పడం జరిగింది. తరువాత వారు చేసింది ఏమిటి? వారు ఛీఫ్ ఇంజనీర్‌ను సబ్జెక్ట్ తెలుసుకోవడం కోసం సహకరించడం కోసం ఏర్పాటు చేయవలసిందిగా కోరితే ఆ విధంగా అరేంజ్ చేశాము. అదే విధంగా ఉదయం నుండి సాయంత్రం దాకా ఒకటే మాట చూడాలని అంటున్నారు. ఇదే మైసూరారెడ్డిగారు ఆరోజు సమాధానం చెప్పలేకపోయారు. తెలియపరచలేని స్థాయిలో వారున్నారనే విషయం గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

అదే విధంగామాది ప్రాంతీయ పార్టీ అయినా, చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో మేము ఈ ఆంధ్ర రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెడుతూ భారతదేశం యొక్క సర్వసత్తాక ప్రతిపత్తిని కాపాడుతున్నామని తెలియజేస్తున్నాను. ఆంధ్ర రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు అందరికీ న్యాయం చేస్తాము. మిగతా రాష్ట్రాల కంటే ఆంధ్ర రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్లితీరతామని మీ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. వరల్డ్ బ్యాంక్ మీద వారు పూర్తిగా అభాండాలు వేస్తున్నారు. వారు చెప్పేది పూర్తిగా అబద్ధమని ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(ఇంటరప్షన్స్ )

డా. యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు చాలా ఉదారంగా చెప్పారు. పిపిఏస్ మేము అడిగినప్పుడు చూపుతామని అన్నారు. చూసినప్పుడు డ్యాన్స్ చేస్తానని ఆయన అన్నారు. ఇప్పటికైనా పెట్టమనండి . మరలా చర్చిద్దాము, వాళ్ల బండారం బయట పెడదాము. ఆరోజు మేము భయపడలేదు. పుస్తకాలన్నీ టేబుల్ పైన పెడితే యిక్కడే చూద్దాము . ముసుగులో పెట్టడం ఎందుకు? ఇంటర్‌నెట్‌లో పెట్టి టేబుల్ పైన పెట్టండి . ఇప్పుడైనా చర్చకు మేము సిద్ధమే. ఈరోజు చర్చించడానికైనా సిద్ధమే . మేము భయపడలేదు, వెనక్కి పోలేదు. సబ్జెక్ట్ తెలియదని వారు అనుకుంటున్నారు. పిపిఏస్ మీద చర్చకు మేము సిద్ధం . మేము భయపడి వెనక్కుపోయామని వారన్నారు. మిమ్ముల‌ను ఒక్క క్లారిఫికేషన్ అడగలేదు. పిపిఏస్‌కు సంబంధించి టెక్నికల్ అసిస్టెంట్ కూడా లేకుండా ఎంఎల్ఏలము వెళ్లి చూసుకొని వచ్చాము. ఆడిటర్ చూడవలసిన సబ్జెక్ట్ అయినా, ఇంజనీరింగ్ సబ్జెక్ట్ అయినా మేము చూసుకొని వచ్చాము. ఈరోజైనా చర్చకు మేము సిద్ధమే. ధైర్యం వుంటే పిపిఏస్ టేబుల్ పైన పెట్టి చర్చకు పెట్టండి. ఆసంస్కృతి మీకు వుంటే, ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్ అవుతే పెట్టమనండి .

(అధికార పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్ )

ప్రపంచ బ్యాంక్‌కు ఊడిగం చేయడం లేదంటున్నారు. అయితే సభముందు పెట్టమనండి .ఎందుకు భయపడుతున్నారు?

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, దీనిమీదడిస్కషన్ జరుగుతూ వుంది. నేను ఇంతకుముందే చెప్పాను, ఫైనాన్షియల్ యిన్‌స్టిట్యూషన్స్ నుండి లోన్ తెచ్చుకుంటే తప్పు లేదు. వరల్డ్ బ్యాంక్ టెరమ్స్ ఆఫ్ లోనింగ్ గురించి రికార్డులు పెట్టవలసిందిగా అడూగుతున్నారు. నేను గౌరవసభ్యులను తమ ద్వారా అడుగుతున్నాను. మిగతా ఏ బ్యాంక్ దగ్గర గాని, ఫైనాన్షియల్ యిన్‌స్టిట్యూషన్ దగ్గర గాని యింతకంటే తక్కువ వడ్డీకి యిప్పిస్తామంటే మాకు అభ్యంతరం లేదు. వరల్డ్ బ్యాంక్ దగ్గరకు పోము. వారు సూచించిన యిన్‌స్టిట్యూషన్ దగ్గరకే పోతాము. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి డబ్బు కావాలి. అప్పు తెచ్చే ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి. భవిష్యత్తులో మన ఎకానమీని బాగు చేయాలనే వుద్దేశంతో వేరే యిన్‌స్టిట్యూషన్స్ దగ్గరకు పోతున్నాము. గౌరవసభ్యులు యింతకంటే తక్కువ యింటరెస్టుకు, ఇంతకంటే మెరుగైన టెరమ్స్ ఆఫ్ లోనింగ్ కండిషన్స్‌తో రీజనబుల్‌గా వుంటే చెప్పమనండి. వరల్డ్ బ్యాంక్ దగ్గరకు కాకుండా వారు సూచించిన యిన్‌స్టిట్యూషన్ దగ్గరకు పోతాము. వారు స్పందించవలసిన అవసరం వుంది. దీన్ని రాజకీయం చేసి ప్రపంచబ్యాంకును భూతం క్రింద చూపడం సబబు కాదు. రాష్ట్ర ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో వుంది. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి. పేదవారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచాలి. అన్ని సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలనే ఆలోచనతో పోతూ వుంటే దీనికి రాజకీయం పులిమి ఈరకంగా చేయడం న్యాయం కాదు. డాక్యుమెంట్స్ మైసూరారెడ్డిగారు చూపించారు. వారి దగ్గర డాక్యుమెంట్ వుందని చెప్పారు. ఇంటర్‌నెట్‌లో కూడా వుంది. ఎవరైనా చూడవచ్చు. లేదా డాక్యుమెంట్ మేము సబ్‌మిట్ చేస్తాము, మీరు చూసుకోండి. ఇంటకంటే బెటర్ టెరమ్స్ ఆఫ్ లోనింగ్ కండిషన్స్ వుంటే చెప్పండి . తప్పకుండా మీరు చెప్పినట్లు అక్కడినుండి తీసుకురావడానికి అవకాశం వుంటుంది.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, వరల్డ్ బ్యాంక్ నుండి తీసుకున్న లోన్‌కు సంబంధించి ప్రభుత్వం క్లియర్‌గా చెబుతోంది. తక్కువ వడ్డీకి మీరు యిప్పించగలుగుతే తదుపరి లోన్ వరల్డ్ బ్యాంక్ నుండి తీసుకోకుండా మీరు చెప్పిన సంస్థనుండే తీసుకోవడానికి సిద్ధంగా వున్నాము. గౌరవసభ్యులు మాట్లాడుతూ ' వీరికి ఇండిపెండెన్స్ లేదు. అన్నిటికీ పర్మిషన్ తీసుకొని మాట్లాడవలసి వుంటుంది ' అనే మాట అన్నారు. మీ ద్వారా వారికి మనవి చేస్తున్నాను. మేము మా నాయకులను ఎన్నుకునే కార్యక్రమం కానివ్వండి, మంత్రులుగా నిర్వహించవలసిన కార్యక్రమాలు కానివ్వండి, మేమే చేస్తాము. నాయకత్వాన్ని స్వయంగా ఎన్నుకుంటాము. మీకు ఢిల్లీ నుండి - దిక్కుమాలిన సంస్కృతి - ఢిల్లీ నుండి దిగుమతి కావలసి వుంటుంది.

( ఇంటరప్షన్స్ )

మా పార్టీ, మా ప్రభుత్వం అంతకు దిగజారలేదని మనవి చేస్తున్నాను.

( ఇంటరప్షన్స్ )

చైర్మన్: నేను సభను రేపు ఉదయం 8 . 30 గంటలకు వాయిదా వేస్తున్నాను .

( సభ తిరిగి సెప్టెంబర్ 6, 2000 ఉదయం 8. 30 గంటలకు సమావేశమగుటకు గాను మధ్యాహ్నం 3. 38 నిముషములకు వాయిదా పడింది. )

-------